శ్రీ

వాస్తువిద్యా మహౌషధి

(సాంద్రవివరణ వాస్తుశాస్త్రసూత్రములు)

720.28
VEN

గ్రంథకర్త:
ద్రోవేజ్జి పోతురాజు వేంకటేశ్వరశాస్త్రి

٤٦

శ్రీః

వాస్తు విద్యా మహోదధి

(సాంధ్ర వివరణ వాస్తుశాస్త్ర సూత్రములు)

ప్రణేత:

దైవజ్ఞ పోతుకూచి వేంకటేశ్వర శాస్త్రి

జాతక చంద్రికాంధ్రవ్యాఖ్యాత, తెనాలి.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY

N11282

సర్వస్వామ్య సంకలితము

1960
(శార్వరి-ఆశ్వయుజము)

మూల్యము
రు. 10—00

ప్రథమ ముద్రణ

శార్వరి - ఆశ్వయుజము

1960

T
720.28
YEN

మూల్యము

రు. 10—00

భారతీప్రెస్, తెనాలి.

1960

5

AOVA102B123

Sri Bangalore Venkata Raman, D. Sc., F. R. A. S.
Editor : The Astrological Magazine, Bangalore 20.

FOREWORD

I have been asked to write a *'Foreword'* to VASTU VIDYA MAHODADHI, which I gladly do. The author Pothukuchi Venkateswara Sastri, has already made his mark through out Andhra by the inimitable commentry — KALYANA PRABHA–he has written to JATAKA CHANDRIKA

The present work has a special merit of its own. It is written in SUTRAS of aphorisms — a method of presentation generally adopted by ancient sages. While the sutra method of writing has the advantage of brevity of expression, there is also the difficulty of the meaning of the sutras not being clearly deciphered without the aid of suitable commentaries. However, the sutras compiled by Sri Sastriar are simple and capable of being underestood without difficulty as suitable explanations have been given.

VASTU SASTRA has mainly to do with the bulding of houses and a lot of useful literature composed by great sages in extant on this most improtant subject.

It must be within the experince of a number of persons that in India so strong is the sentiment that even the most educated and cultured man would not afford to take risks in laying the foundation–stone or entering a new house without reference to astrological factors. Astrology as applied to engineering goes under the special name of VASTU SASTRA and its study is very material to the securing of permanency and prosperity to the buildings constructed.

In Sanskrit, there are a number of works on the subject such as VASTUVIDYA, MANUSHYALAYA – CHNDRIKA, VASTU RAJAVALLABHA, etc. Most of these ancient works are not accessible to the educated public because of their non–publication.

There are often contradictions in the principles given in different works. Sri Venkateswara Sastry has dealt with the subject in a systematic manner bringing within the range of the books all matters pertaining to the astrological aspect of building-construction, avoiding as far as possible controversial issues and sticking to authoritative exposition. The author is eminently qualified to deal with the subject because he reveals a clear grip over the various principles of VASTUSASTRA. He has inherited the tradition from his forefathers besides specialising in the subject himself.

The prosperity of a house depends upon the builder (who), the place (where), the mode of construction (how), and the time of construction (when). The entire science of engineering – astrology rests on these four factors and the author has elaborately delt with all these aspects so as to be intelligible even to laymen. Mr. Venkateswara Sastry seems to possess the gift to write and carry his readers along and in this book he has been able to do full justice to the subject of Vastu Sastra.

I commend the work to the attention of not only students of astrology but also to all lovers of ancient Indian Culture and wish him god–speed in his lauble efforts to bring to light such valuable treatises.

Bangalore
17—8—60

— B. V. RAMAN.

శ్రీ బెంగుళూరు వెంకట్రామన్, D. Sc., F. R. A. S.
'సంపాదకులు'-ఎస్ట్రలాజికల్ మ్యాగ్జైన్, బెంగుళూరు.

తొలిపలుకు

ఈ 'వాస్తు విద్యామహోదధి'కి తొలిపలుకు వ్రాయమని కోరిరి. దానిని సంతోషముతో నిర్వర్తించెదను. గ్రంథకర్త పోతుకూచి వేంకటేశ్వరశాస్త్రి 'జాతకచంద్రిక'కు, అనుకరించుటకు శక్యముగాని 'కళ్యాణప్రభ' అను వ్యాఖ్యానము వ్రాసి ఆంధ్రావని యందు తనపేరు చిరస్థాయి చేసికొని యున్నారు.

ఈ ప్రస్తుత గ్రంథరాజమునకు దాని కుండదగిన ప్రత్యేకత యున్నది. ఇది పూర్వకాలపు ఋషుల సాంప్రదాయము ననుసరించి సూత్రములలో రచియింపబడినది. సూత్రపద్ధతి విషయమును క్లుప్త పరచుటకు దోడ్పడినను, అర్థమగుటకు దగిన వ్యాఖ్యానములు కావలయును. కాని, శ్రీ శాస్త్రిగారి సూత్రప్రాయమైన ఈ గ్రంథము యుక్తమైన వివరణలతో నిండియున్న కారణమున సులభముగా అర్థము జేసికొనుటకు వీలుగా నున్నది.

గృహనిర్మాణమునకు ఎక్కువగా నుపయోగపడు వాస్తు శాస్త్రమునుగూర్చి కావలసినంత గ్రంథము ఋషిప్రోక్తమై యున్నది.

గృహారంభమున గాని, గృహ ప్రవేశమునగాని, వాస్తు శాస్త్రము ననుసరించు పద్ధతి హిందూదేశమందు విద్వాధికులయందు సంస్కారులయందును గూడ గట్టి ఆచారముగా నున్నది. జ్యోతిశ్శాస్త్రము గృహనిర్మాణ ప్రక్రియకు అనుబంధించుట వాస్తుశాస్త్రమగుచున్నది. అందుచే గృహములకు ఐశ్వర్యము, శాశ్వతత్వము గలుగజేయుటకు వాస్తుశాస్త్రము ఎక్కువగా దోడ్పడును.

'వాస్తువిద్య' 'మనుష్యాలయచంద్రిక' 'వాస్తురాజ వల్లభ" మొదలగు గ్రంథములు సంస్కృతమున వాస్తుశాస్త్రమును

గూర్చి ఎక్కువగా ప్రశంసించునవి యగుచున్నవి. ఈ గ్రంథరాజములు ముద్రితములుకాని లోపముచే, విద్వాధికులకు గూడ అందుపాటులో లేకున్నవి.

వాస్తుశాస్త్ర గ్రంథములు ముఖ్యసూత్రముల యందు మతవైవిధ్యము గలిగియున్నవి. ఈ గ్రంథరాజములో శ్రీ వేంకటేశ్వర శాస్త్రిగారు విరుద్ధ ధర్మములను విసర్జించి, వివిధ వాస్తుశాస్త్ర ముఖ్యాంశముల నన్నిటిని స్వీకరించి, క్రమప్రకారముగా సమీక్షించి, సప్రమాణముగా ప్రమాణించియున్నారు. వాస్తు శాస్త్రముయొక్క అనేక ముఖ్యసూత్రములమీద వీరికున్న స్పష్టమైన అవగాహనచే, వీరు ఈ గ్రంథమును రచియించుటకు గొప్ప అర్హత గలిగియున్నారు. ఎక్కువగా వీరి విజ్ఞానోపార్జనమునకు గల స్వయం ప్రజ్ఞకు, వంశపారంపర్యముగా వచ్చుచున్న వాస్తుశాస్త్ర విజ్ఞానము వన్నె తెచ్చినది.

ఒక గృహముయొక్క క్షేమము, కర్త, ప్రదేశము, నిర్మాణ విధానము, కాలము అను నాలుగు ముఖ్యవిషయములపై నాధారపడి యున్నది. ఈ నాలుగు ముఖ్యసూత్రముల మీద నాధారపడియున్న సమస్త వాస్తుశాస్త్ర విజ్ఞానమును సమగ్రముగా చర్చించి, గ్రంథకర్త అందరకు అవగాహనమగునట్లు వ్రాసియుండిరి. వేంకటేశ్వరశాస్త్రిగారి యొక్క ప్రత్యేకత, పాఠకుల నాకర్షించి, వారికి విషయగ్రహణమగు రీతి రచియించి, వాస్తుశాస్త్రమునకు సాంప్రదాయబద్ధముగా సంపూర్ణమైన న్యాయమొనర్చుటలో గన్పడుచున్నది.

అందుచే వీరి గ్రంథము వాస్తుశాస్త్రమును అర్థించు విద్యార్థులకేగాక, హైందవ విజ్ఞానము నపేక్షించువారందరకు దోడ్పడు వని ఆశించుచు, శ్లాఘాపాత్రమైన వీరికృషి ద్విగుణీకృతమై బహుముఖముగా ప్రకాశించుటకు పరాత్పరుడు దోడ్పడుగాక !

బెంగుళూరు
17—8—60

— బి. వి. రామన్

(ఆంధ్రానువాదము)

సమర్పణ:

అస్మత్పితృపాదులు

అభినవసనత్కుమార, వాస్తుశాస్త్రవిశారద,

బుతంభరాప్రజ్ఞాధన, వాస్తువిద్యామహోదధి,

కీ. శే. పోతుకూచి వేంకట

సుబ్బయ్యశౌస్త్రిగారికి

కృతికర్త:

దైవజ్ఞ పోతుకూచి వేంకటేశ్వరశాస్త్రి

జాతక చంద్రికాంధ్రవ్యాఖ్యాత, తెనాలి.

శ్రీ

అస్మద్వచనమ్

శ్లో॥ సుమంగళీంచ జననీం భర్తృభావానుగాం మమ।
పుత్రధన్యాం వంశపూతాం మహాలక్ష్మీ సమాం భజే ॥

మయాకృత మిదం వాస్తుశాస్త్రం సిద్ధాంత సమ్మతమ్ ।
సమగ్ర కారణా దత్ర బుధాఽమోదకరం సదా ॥

పరంపరాగతం శాస్త్రం నూత్నభావైశ్చ సంయుతమ్ ।
మయాప్రస్తారితం సాధు బుధాఽమోదకరం సదా ॥

గురౌ గురుత్వమాసాద్య శాస్త్రం స్వేచ్ఛాను సంధితమ్ ।
గురుణాశాణితం యస్మాద్బుధాఽమోదకరం సదా ॥

ఛిన్నం భిన్నం పూర్వవాస్తు మత వైవిధ్య దుర్గమమ్।
తస్మాత్కృతం మయాసాఖ్యం దుర్గమత్వం నజాయతే ॥

బహూని పూర్వపక్షాని శాస్త్రే సంశోధ్య శక్తితః।
కృతం మృదుతమం శాస్త్రం గ్రంథోఽయం వేదప్రశ్నకః ॥

యుక్తి యుక్తం శాస్త్రబద్ధం దేశకాలానుసారతః ।
మయాప్రపూరితం శాస్త్రం బుధహృత్పద్మసంస్థితమ్ ॥

సమస్తవాస్తు శాస్త్రం యత్సంస్కృతే సూత్రితంమయా ।
షష్ట్యుత్తరసహస్రాక మాంధ్ర వ్యాఖ్యానసంయుతమ్ ॥

విశ్వాసోవా ప్యవిశ్వాసః శాస్త్రే స విషయాంతరః ।
విశ్వాసేచకథం శాస్త్రం ? తత్సత్యం పోషితం మయా ॥

యతశ్చ సర్వశాస్త్రాణి విరచ్యంతే సమాసతః ।
నాఽత్రన్యూనాధికం సర్వం చక్రనేమి క్రమానుగమ్ ॥

శ్లో॥ వాస్తుసర్వం సమాలోక్య సిద్ధాంతం కృతవానహమ్ ।
సత్యముక్తం నమేగర్వాః శాస్త్రాధ్యయన కారణాత్ ॥

గృహస్య సర్వవస్తూనాం ప్రాధాన్యం వివృతం యతః ।
తస్మాత్పరిశ్రమం కృత్స్నం స్వీకార్యం మమసాదరాత్ ॥

కృతంచ పూర్వపక్షం యత్సిద్ధాంతస్యతు సాధకమ్ !
మత్కృతం సిద్ధమర్థం యత్సిద్ధాంతం వాస్తుసమ్మతమ్ ॥

వంశేమే పోతుకూచౌచగోత్రే శ్రీహరితేపిచ ।
నారంభట్టారకః ప్రాజ్ఞః కాలజ్ఞః ప్రపితామహాః ॥

సమగ్ర మంత్రశాస్త్రజ్ఞో వాస్తువిచ్చ పితామహాః ।
పాపం భట్టాఖ్య విఖ్యాతః సుజనో బంధుపూజితః ॥

వాస్తువిద్యామహోదధిర్మోపితా లోకపూజితః ।
విజ్ఞో వేంకటసుబ్బార్యః సదా శ్రీరామభక్తిమాన్ ॥

మందవారే కుంభలగ్నే ఉత్తరాభాద్ర బుధుకే ।
సర్వజిత్యశ్వి పూర్ణిమ్యాం జన్మాభూన్మే పితుశ్చవై ॥

అస్తే కుజో ధనే చంద్రః నిధనే రవి భార్గవా ।
శని రాహూతు షష్ఠేమే పితుర్భాగ్యేతు శేషితౌ

తత్పుత్రాణాం ద్వితీయోఽహం వేంకటేశ్వరనామకః ।
శశ్వద్గణపతిం ధ్యాయన్ జగత్కళ్యాణకారకమ్ ॥

వ్యాఖ్యాతాసాచ వికృతౌ మయా జాతకచంద్రికా ।
వికారౌ చ కృతస్నాఽర్థోవాస్తువిద్యా మహోదధిః ॥

నభౌభాద్రపదేమాసి చాఽష్టమ్యాం కృష్ణపక్షకే ।
కుజవారే చమిథునేచాఽభూన్మే జన్మచాఽర్కికే ॥

లగ్నేచంద్రః మృతౌరాహుః ముఖస్థౌ చ సితాఽసితౌ ।
ధీ లాభయో ర్కుజ గురూ సుఖస్థౌ శేషితౌగ్రహా ॥

శ్లో॥ ఆంధ్రోపన్యాసకో జ్యేష్ఠో భాషాయాం పట్టభద్రకః ।
అస్యాం నాగార్జున కళాశాలాయాం శ్యామపర్వతే ॥
సకుటుంబీ యథాచాఽహం పితృవాక్యప్రపాలకః ।
గుణీ వేంకటరామాఖ్యః శ్రీబాలాధ్యానతత్పరః ॥
అనుజాతాశ్చమే పంచ సన్మార్గాస్సత్కుటుంబినః ।
సోదర్యాద్యాచమే శ్లాఘ్య గౌరీసమనిభే సదా ॥
పితాచ మేదేశికశ్చ వాస్తువిద్యామహోదధిః ।
వాస్తువిద్యామహోదధిస్త్వాచార్యాణాం సమర్పితః ॥
తనుశ్మేవిష్ణురాజాయ హృదయం సుముఖాయమే ।
కృతం సర్వంగీఃప్రదాయ శ్రీ గణేశాయ మంగళమ్ ॥

ఇటుల ప్రథమంబుగా మాతృస్తవ మొనర్చి, వక్ష్యమాణగ్రంథావశ్యకతను, వంశక్రమంబును విశదపరచి, మత్కృతము సార్థకమగుటకు పితృపాదులకు ఇష్టదైవమునకు నివేదించితిని.

వాస్తుశాస్త్రము ఋషిప్రోక్తము, పురాతనము, బృహద్గ్రంథ విస్తృతము, సుఖదాయకము, సామాన్య జనదుర్విజ్ఞేయమునైయున్నది. గృహము మానవుల సుఖాపాదక ద్రవ్యములలో ముఖ్యమైనది. ఈ శాస్త్ర మద్దాని రచనావైచిత్రిని బోధించును. 'గృహ' శబ్దమునకు దేవాలయములను, సామాన్య గృహములనుండి మహారాజ మందిరముల వరకునైన నివాసములను, గోమహిషాశ్వాది పశునివాసములను అర్థముగా తెలియవలసియున్నది. వాస్తువిదులు, వాస్తుశాస్త్ర సంకేతములను నిత్యావశ్యక శాస్త్రవిషయములను "విశ్వకర్మ ప్రకాశిక" "వాస్తు రత్నావళి", 'సనత్కుమారాది' గ్రంథములయందు సంక్షేపముగా బోధ పరచిరి. వారి సంకల్పాదార్యములు ప్రశంసార్హములు. కాని శాస్త్ర ప్రక్రమము, విషయ పరామర్శ, లక్ష్యములు సాధింప బడకుండుటచే మతవైవిధ్యము గలిగి ప్రమాణబుద్ధి కృశించినది. ఆకారణమున వర్తమాన గ్రంథములింకను శాస్త్రాంతర్యమునకు పరాఙ్ముఖములగుచున్నవి.

వాస్తుశాస్త్రాధ్యయనము మావంశమునందు మూడు నాలుగు తరములనుండి క్రమముగా జరుగుచున్నది. మా తండ్రిగారు షుమారు నలుబది వత్సరము లీ శాస్త్రమున కృషిసల్పి, మార్గమును సుగమ మొనర్చి, నిష్ణాతశేషులైరి. శ్రీవారి ముఖమున గ్రహించినదియును, శాస్త్రాధ్యయనమున నాకేర్పడిన అవిరుద్ధములైన భావములను నిర్మాణ విధానములయందు పాశ్చాత్య దేశాచారాగత నవీనభావములను కలిపి ఆచరించుటలో పరస్పర విరోధము లేకుండునట్లుగా సమన్వయించి వాస్తుశాస్త్రమున కొక లక్షణమును గల్పింపవలెనని సంకల్పించి వక్ష్య మాణ గ్రంథముం గావించితిని.

శాస్త్రవిషయములను తేలికగా ధారణముసేయుటకును, సందర్భశక్తి కనువుగా నుండుటకును సంస్కృతమున సూత్రముగావించి, యథాశక్తి నాంధ్రమున వివరించితిని. గ్రంథము సర్వాంగ సమృద్ధముగా నుండుటకు, నా యొనర్చిన కృషిని, ప్రాజ్ఞత, కాలము క్రమముగా గుర్తింపగలదనియు, శాస్త్రప్రయోజనమును సర్వులు పొందగలరనియు నా విశ్వాసము.

గ్రంథము ఎవరు, ఎచ్చట, ఎట్లు, ఎపుడు అను నాలుగు ప్రశ్నలతో నున్నది. దేవాలయ నిర్మాణావశ్యకములైన విషయములు సమగ్రములై తృతీయ ప్రశ్నానుబంధములై యున్నవి. తృతీయప్రశ్నం తర్గతమగు గణిత విధానము ప్రత్యేకముగా 1200 చ. గజములవరకు 880 గృహపదములుగాను, 34 దేవాలయ గణితములుగాను, 135 సర్వాయ గణితములుగాను ప్రస్తరింపబడినది.

గృహరచనా విధానమును గూర్చి కొంత ప్రస్తావింతును. దీనిలో ముఖ్యముగా గుర్తింపదగినది భాగజ్ఞానము. గృహమందలి ప్రతివస్తువు యొక్క ప్రాధాన్యము, ఆంతర్యము, దాని నిర్వచన జ్ఞానముండిన ఎట్టి కఠినతమ మైన విషయమునైనను శాస్త్రగౌరవములను గాపాడుచు సమన్వయింప వచ్చును.

"ధూమజ్యోతిస్సలిల మరుతాం సన్నిపాతః క్వమేఘుః" అని కాళిదాస మహాకవి మేఘమున కొక నిర్వచన మొసంగినాడు. దీనివలన మేఘుమందలి పదార్థములు గోచరించుచున్నవని పదార్థవిజ్ఞాన వేత్తలకు మాత్రమే దెలియునుగాని, సామాన్యులకు మేఘము జలమయమని భావము. గృహముగూడ స్థూలముగా వర్షాతపరక్షకమగుట సామాన్య వస్తువుగా గుర్తింపబడుచున్నది. కాని గృహరచనయందు సంయుక్తమగు వివిధవస్తు పరామర్శ, ఆంతర్యము నిర్వచనము అజ్ఞాతమగుటచే వస్తు ప్రాధాన్యమిట్టిదని దెలియక గృహములు వైకల్యములగుట గుర్తింప బడుటలేదు. గృహములకు గల వైకల్యమే దోషము. క్రమ, సురూప త్వమే గుణము. ఈగుణదోషములే క్రమముగా సుఖదుఃఖకారణములు.

కావున గృహమునకు గూడ నొకనిర్వచనమూహించిన, "భిత్తి ద్వార విశాలచ్ఛాదనైర్గృహం" అని సారాంశముగా దెలియుచున్నది. ఇంకను "పృష్ఠహీనాన్నగృహం" పృష్ఠద్వారాచ్ఛనాలయః" "స్తంభైశ్చ కల్యాణమండపః" "గుహాలయాః పరస్పరసదృశాః" అని విషయములను ప్రస్తరించు కొనవలయును. అనగా నుచితమర్యాదలతో భిత్తి, ముఖ పృష్ఠద్వారములు, విశాలాచ్ఛాదనములు గలది గృహమనియు, పృష్ఠ ద్వారా భావమున మానవ గృహమగుటలేదనియు, పృష్ఠద్వారయుత మైన దేవాలయమగుటలేదనియు, స్తంభాలంకృతమైనది కల్యాణ మండప మనియు, సంస్కారవిశేషములచే గుహలే దేవాలయములగుచున్నవనియు వస్తుతత్వమును పరిశీలించిన దెలియుచున్నది. "పీఠాభావాన్న ద్వారం భవతి" ఇటుల ప్రతివస్తువుయొక్క ఆంతర్యమును మూలవిఘాతము గాకుండగసాధించుకొనవలయును. అపుడే అంతటనుఏకత్వముసిద్ధించును.

దేవాలయములో మూర్తి గర్భమున ఉచిత స్థానమందు ద్వారాభిముఖముగా ప్రతిష్ఠింపబడును. ఇటుల గృహాద్వారాభి ముఖముగా నేవస్తువును స్థిరముగా నుంచుట జరుగదు. దేవాలయ ద్వారాభిముఖముగా ధ్వజము ప్రతిష్ఠింప బడుచున్నది. ఈ విషయము గృహవిధానమున దోషము. ఈ తారతమ్యమును గుర్తింపవలయును. దేవతాదర్శనముతో తదాలయ ప్రయోజనము ముగియుచున్నది. గృహా

విషయమున ప్రవేశ నిష్క్రమణములు ధారాళముగా నుండవలసి యున్నది. గృహములయందు గూడ ప్రభుత్వములు ధనాగారములను ప్రవేశ నిష్క్రమణముల కొకేద్వారమునుంచి ధనమును పదిలపరచుట జరుగుచున్నది. ఇటులనే భగవత్తత్వమును నిగూఢపరచిరని దెలియ నగును. కావున ప్రతివస్తువుయొక్క సృష్టి స్థితులను గమనించిన శాస్త్ర తత్వము దెలియగలదు. గృహభాగతత్వము నందు క్రమత్వ లక్షణము, భాగప్రమాణము, ఏ గృహ మెన్ని భాగములు గావలయును. గర్భనిర్ణయము, గర్భము విభక్తమా? అవిభక్తమా ? సింహద్వార ప్రాధాన్యము దానికిని ఇతరద్వారములకు గల భేదము, నిక్షిప్తమానముల బుజువు చేయుటకు సమ, హీనభుజన్యాయములు, మానములు భిత్తి మధ్యకగుట యందుగల సహజత్వము, దేవాలయములకుగూడ మానము లను భిత్తిమధ్యకే జేయవలయునను విషయము, ముహూర్త విషయకముగా గ్రహములకుఆధిపత్య, దృష్టి, ఉచ్చనీచాదులులేవనియు, వ్యవహార శుక్ల, కృష్ణపక్ష నిర్ణయము, దాని ప్రయోజనము మొదలు గాగలవెన్నియో సమగ్రముగ చర్చించి పాఠకులకు నివేదించుకొన్నాను "ప్రాయేణ సామగ్ర్య విధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజ: ప్రవృత్తిః" అనువిధి యున్నను, ఉన్నంతలో సమగ్రతను సాధించు ప్రయత్నమునకు విముఖము కారాదని ప్రాజ్ఞులు గుర్తింతురు గాక. ప్రతిసూత్రమేదో యొక నూతన విషయమును, సత్యమును వెల్లడిసేయు రీతిలో రచియింపబడినదని నా విశ్వాసము.

నా రచనలను సాంగముగా విని ఆశీర్వదించిన సర్వజ్ఞశ్రీ త్రిపురారి భొట్ల వీరరాఘవస్వామివారికి, నాకృషిని సాకల్యముగా తిలకించి ఉపోద్ఘాతమును గూర్చిన పండితశేఖరులైన శ్రీ బి. వి. రామన్ గారికి, కోరినంతనే తమ అమూల్యాభిప్రాయముల నంపిన బండితవర్యులకును, గ్రంథసముద్ధరణకు ధనసహాయము సల్పిన శాస్త్రాభిమానముగల దాతలకును, దీర్ఘకాల శ్రమకోర్చి గ్రంథమును పరిశుద్ధముగా ముద్రించిన భారతీప్రెస్సు వారికిని నా కృతజ్ఞతాభివందనములు.

ఇట్లు,
గ్రంథకర్త

15

పండితాభిప్రాయములు

I

మహామహోపాధ్యాయ, కవిసార్వభౌమ,

ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు, రాజమహేంద్రవరము.

చిరంజీవికి — ఆశీర్వచనములు !

మీరు పంపిన "వాస్తువిద్యా మహోదధి"ని అచ్చటచ్చట జూచితిని. ఈ గ్రంథము గృహస్థుల కెంతయు ముఖ్యమైనది ..... విపులముగా దెలుపు గ్రంథము తెలుగున లేనిలోటును తీర్చదలచి ఈ గ్రంథకర్త తన ప్రతిభా విశేషముచే వాస్తువిషయములనెల్ల పరిశీలించి సమగ్రమైన రచన గావించియున్నాడు.

ఈ రచయిత తండ్రిగారైన కీ. శే. పోతుకూచి వెంకటసుబ్బయ్య శాస్త్రిగారు నాకు చిరపరిచితులు. వారు అనేక దేవాలయములను, గొప్పభవనములను ఆగమశాస్త్రమును, వాస్తుశాస్త్రమును అనుసరించి నిర్మాణము చేయించినారు. ఈ గ్రంథకర్తయున్ను తగిన కృషిచేసి తండ్రిగారి శుశ్రూషచే, వాస్తుశాస్త్రమందేమి, ఆగమ శాస్త్రమందేమి నిశితమైన ప్రజ్ఞను సంపాదించి ఇట్టి మహోత్కృష్టమగు గ్రంథమును రచియించి పితృపాదుల కంకితము గావించి చరితార్థుడైనాడు.... ఇట్టి శాస్త్రగ్రంథముల రచియించి లోకోపకార మొనర్పగలడని ఆశించుచున్నాను.

— శ్రీపాద కృష్ణ[illegible] శాస్త్రి —

ఆంధ్రప్రదేశ్ ప్ర[illegible]

2

మహోపాధ్యాయ, శతావధాని

మధ్వశ్రీ కాశీకృష్ణాచార్యగారు, గుంటూరు.

మహాశయా !

వాస్తు గ్రంథములు సంస్కృత భాషలో వాస్తురత్నాకరం మయ వాస్తు మున్నగునవి కొన్ని గలవు. అది సామాన్యులకు కొరకరానివి. ఆభావముతోనే కొందరు ఆంధ్రీకరించిన వాస్తుగ్రంథములును బయల్దేరినవి. సూత్రరూపముగా సంస్కృతమున వ్రాసి ఆంధ్రములో అర్థము వ్రాసినది మీ గ్రంథము ఒకటే నాకడకు వచ్చినది. అందరికిని అందుబాటులో నున్నది, సంతోషించితిని. మీరురచించిన సూత్రములకు, మూల, ఆర్ష ప్రమా ణములను గూడ జేర్చి అచ్చొత్తినచో లోకోత్తర గ్రంథమిదియే ఇప్పటికని చెప్పగలను. అవి వ్రాయకున్నను, మీగ్రంథము మహోపకారకమనకు తప్పదు. ఇతినతియుఃు.

— కాశీకృష్ణాచార్య

3

దైవజ్ఞసార్వభౌమ, వేదార్థప్రవీణ

బ్ర. శ్రీ చివుకుల వేంకట రమణశాస్త్రిగారు, వేమూరు.

మీరు వ్రాసిన "వాస్తువిద్యామహోదధి"ని స్థాలీపులాకన్యాయముగా పరిశీలించితిని. గృహమును ఎవరు, ఏప్రదేశమందు, ఎట్లు, ఎపుడు నిర్మించవలెనను జిజ్ఞాసకు ఆనువంశిక ప్రసిద్ధ వాస్తు విజ్ఞానవేత్త వ్రాయురీతితో రచింపబడి యున్నది. దేవాలయ నిర్మాణ విషయక వాస్తువిద్యయు, గృహవాస్తు గణితరీతులున్ను సంప్రదాయ సిద్ధముగా రచింపబడినవి. దేశములోని వాస్తు విద్యాజిజ్ఞాసువులకు మీ గ్రంథము "వాస్తువిద్యా మహోదధి" ఉపకారి కాగలదు. వాస్తువిద్యా సంప్రదాయముగా మీ గ్రంథము రచింపబడియున్నది.

— చివుకుల వేంకటరమణశాస్త్రి

16

4

విద్యాభూషణ, సాహిత్యరత్న, వేదాంతరత్న, పండితశిరోమణి

శ్రీమాన్ వేదాన్తం జగన్నాధాచార్యులుగారు

తిరుపతి, తిరుమల దేవస్థానం ఆస్థాన విద్వాన్, అప్పికట్ల.

ఆర్యా !

తాముపంపిన "వాస్తువిద్యా మహోదధి" అను గ్రంథము నామూలచూడము తిలకించినాడను. సాభిప్రాయ నామముగలది యగుటచే సంతసించుచూ రత్నాకరముగా భావించినాడను.

ఈ గ్రంథము సంస్కృత భాషచే సూత్రములను, ఆంధ్రభాషచే నర్థమును ప్రకాశింపజేయుచు, దేశ, కాల, అధికారి, విధి భాగముల ప్రాధాన్యముగా గైకొని విశేషగణిత భాగముల ననుబంధముగా గ్రహించి యున్నది.

ఈ వాస్తు విజ్ఞానము పితృపితామహ ప్రాప్తంబగుటచే సంపత్ దాయ పారిశుధ్యమును వెల్లడించుచున్నది. ఈ వాస్తు విద్యాజిజ్ఞాసాయుతమగు ప్రజానీకమున కెంతయు, గుర్వన్వేషణము లేకనే యతి సులముగా విజ్ఞానమును సమకూర్చు గౌరవము నొందగలిగియుండుటచే అపూర్వ గ్రంథరాజముగా పరిగణింపవలసియున్నది.

ఈ గ్రంథరాజము ప్రచురణ ప్రచారముగలదై వర్ధిల్లుగాక యని అభిలషించు చున్నాడను.

— వేదాన్తం జగన్నాధాచార్యులు

5

శ్రీరామకథామృత కవికుమారులు

శ్రీ తాడేపల్లి రాఘవనారాయణ శాస్త్రిగారు, చం

'వాస్తువిద్యా మహోదధి' అను సీగ్రంథము

చదివితిని. శ్రీ పోతుకూచి వేంకటేశ్వర సిద్ధాంతి

నెల్ల నొక్కచో ప్రోవుచేసి, విశదముగా విభాగించి, ప్రస్తుత కాలోప
యుక్తముగ రచించి ప్రకటించినందుల కానందదంతురితాంతరుండ
నయితిని. ఇది వంశ క్రమాగతమైన కులవిద్య యగుటచే వీరికిట్లు సాధ్య
మైనది. సంస్కృతభాషలో సూత్రపద్ధతి నిట్లువ్రాయుట నెప్పుడభ్యాసము
చేసిరో ! వీరి గ్రంథవిమర్శాపాటవమూహించి మెచ్చదగినది. ఇట్టి
గ్రంథకర్తలకు నీ గ్రంథకర్తకు, నీయన వంశపరిపాటికి సర్వేశ్వరుడు చిర
ప్రతిష్ఠ పరిపాదించుగాత!

— తాడేపల్లి రాఘవనారాయణశాస్త్రి

6

శ్రీ త్రిపురారిభట్ల వీరరాఘవస్వామిగారు

Ex. ప్రిన్సిపాల్ - సంస్కృతకళాశాల, తెనాలి.

చి. దైవజ్ఞ శ్రీపోతుకూచి వేంకటేశ్వరశాస్త్రి రచించిన వాస్తువిద్యామహోదధిని ఆమూలాగ్రము పరిశీలించితిని. జ్యోతిషము, వాస్తువిజ్ఞానము వీరికి వంశపరంపరానుగతములైనవి. వీరి పితృదేవులు వాస్తువిద్యామహోదధి బిరుదాంచితులు. ఆ బిరుదమునే ఈ గ్రంథ నామముగా వెలయించి పితృపితామహాదుల వాస్తు విజ్ఞానానుభవము లతో తమ శాస్త్రాధ్యయనానుభవములను అధునిక వైదేశికపద్ధతీ సమ న్వయ సామరస్యమును మేళవించి ఈగ్రంథ రత్నముతో ఆంధ్రసరస్వతి నలం[illegible]రినారు.

[illegible]స్తువిద్యామహోదధి వాస్తువిజ్ఞాన నాయకమణివంటిది. [illegible]థవికీర్ణములగు విషయ ధీధితులు ద్యోతించుచుండుటయే [illegible]విషయములు శోభిల్లుచు గ్రంథమునకు సమగ్రత్వము అందుచేత వాస్తువిద్యా మహోదధి అనునామ [illegible]ర్థకమగుచున్నది.

ఇందు గృహనిర్మాణాధికారులెవరు, ఎవరు నిర్మించిన గృహ మెవరికి వాసయోగ్యము, ఎవరి కనిష్టము, నిర్మాణ విధానమున ప్రతి వస్తు ప్రాధాన్య ప్రదర్శనము, ప్రబల దుర్బలాయ నిరూపణము, విశాల నిర్ణయము, ముహూర్తగత గ్రహస్థితి ప్రాధాన్యము, తద్దృష్టి నిరసనము, వివిధదేవాలయ నిర్మాణవిధానము, తద్భేదము - ఇత్యాదులు సయుక్తికముగా, సవిమర్శముగా, సప్రమాణముగా, సరసముగా భిన్నమతసంవాదముతో విస్తృతములైనవి వాస్తువిద్యాభిమానుల కీగ్రంథ మాదర్శము కాదగినది. ఇందలి స్వోపజ్ఞావిలసితములగు సంస్కృత సూత్రములు పఠనధారణముల కనువై, ఆంధ్రవివరణముతో సుబోధకములై విరాజిల్లుచున్నవి. ఈ గ్రంథకర్త ఇట్టి లోకోపకారక గ్రంథము లింకను రచించునట్లు పరమేశ్వరి అనుగ్రహించు గాక ! ఇతి శుభాశీఃశ.

— త్రి. వీరరాఘవస్వామి

7

డాక్టరు పి. యస్. శాస్త్రి, M. A., M. Litt., Ph. D.

రీడరు ఇన్ ఇంగ్లీషు, నాగపూరు విశ్వవిద్యాలయము.

శ్రీ పోతుకూచి వేంకటేశ్వర దైవజ్ఞ విరచితమగు 'వాస్తువిద్యా మహోదధి' వాస్తుశాస్త్రమునకు ప్రామాణికమైన గ్రంథరాజము. మొదటి నాల్గుప్రశ్నలలో సామాన్యుల గృహాది నిర్మాణమునకు సబంధించిన విషయ మంతయు సామాన్యునికి సహితము సులభముగ బోధపడగలదు. ఈ గ్రంథము వచ్చిన తర్వాత అశాస్త్రీయమైన కట్టడము లుండుటకు వీలుకన్పించదు. వాస్తుశాస్త్ర మర్యాదను పాటించని నేటి ఇంజనీర్లు భ్రాంతానంగల్ లో సంభవించిన దురంతమును స్మరించుకొని, ఇకనైనా సంప్రదాయ సిద్ధమైన వాస్తుశాస్త్రమును పరిశీలించుకతప్పదు. వాస్తువిద్యకు కావలసిన ముహూర్తభాగమును సుస్పష్టముగ నీ గ్రంథ

మున నున్నది. దేవాలయ నిర్మాణమునకు చెందినప్రకరణమును చేర్చు టతో నీ పుస్తకము పూర్ణమైనది. చివర చేర్చబడిన గృహగణితములు అత్యంతము ఉపకరించగలవు.

శ్రీ వేంకటేశ్వర దైవజ్ఞులిట్టి ఉద్గ్రంథములను పాఠకలోకమునకు అందజేసి, వారి కృతజ్ఞతకు పాత్రులు కాగలరను విశ్వాసము ఎక్కువ అగుచున్నది.

— పో. సుబ్రహ్మణ్యశాస్త్రి

8

బ్ర. శ్రీ. రాళ్ళభండి సుబ్బరామశాస్త్రిగారు, చిలకలూరిపేట.

ఆశీస్సు

చ॥ మునికృతమైన నెందులనొ మూలల నిల్చిన వాస్తుశాస్త్రమున్
ఘనతర శక్తిచే జగతి కంతయు నందగ జేయజాలి పా
వనమగు పోతుకూచియను వంశజుడై వెలుగందినట్టి ధీ
రుని నుతియింపగా దరమె రూఢిగ వేంకటసుబ్బశాస్త్రినిన్ ॥

మ॥ పుడమింగల్గిన వాస్తుగ్రంథముల బెంపుంజెంది సత్సూత్రపున్
నడకన్ వాస్తుమహోదధి ప్రథిత సన్నామంబుచే కీర్తి నొ
ప్పెడు యీ గ్రంథము తద్వితీయ సుతుడై పేర్గాంచి యున్నట్టి పా
రుడు శ్రీ వేంకటనాథనాము డిటులన్ రూఢిన్ రచించెన్ దగన్ ॥

క॥ ఇటులీ గ్రంథము నెంతయు
పటిమగ రచియించి జగతిభాసించిన సం
ఘటకుండాయు శ్రీలు
త్కటముగ దానంది వెలుగుతన్ నిరతంబున్ ॥

— రాళ్లభండి సుబ్బరామశాస్త్రి

గ్రంథముద్రణకు సాయమొనర్చిన దాతలు

రు. 116—00 యిచ్చినవారు

శ్రీ	సంకా వెంకటేశ్వర్లు	తెనాలి
,,	సంకా వీరభద్రయ్య	,,
,,	గుట్టుం వెంకటసుబ్బారావు	,,
,,	రాచంశెట్టి కోటివీరయ్య	దుగ్గిరాల
,,	జాష్టి వేంకట సుబ్బారావు	కూచిపూడి
,,	కొల్లిపర వెంకటస్వామి & కంపెనీ	తెనాలి
,,	వెంకటేశ్వర రైస్ వర్కింగ్ కంపెనీ	వేమూరు
,,	క్రొత్తపల్లి సుబ్బారెడ్డి	తెనాలి
,,	తడవర్తి రామమోహనరావు	రేపల్లె
,,	తుమ్మల జగన్మోహన్‌రావు	కూచిపూడి
,,	చల్లా సుబ్బారావు	మల్లేశ్వరం
,,	బుడ్డ పుల్లయ్య	తెనాలి
,,	కంభంపాటి పురుషోత్తం	,,
,,	తెల్లాకుల జాలయ్య, M. L. A.	గుంటూరు
,,	ఈదర వెంకట్రావు పంతులు	ఏలూరు

రు. 100 లు యిచ్చినవారు

శ్రీ	వేణుగోపాల్ రైస్‌మిల్	తెనాలి
,,	రామలింగేశ్వర రైస్‌మిల్	,,
,,	కె. డి. పి. యమ్. బోర్డు	విజయవాడ

రు. 75 లు యిచ్చినవారు

శ్రీ	షా జమునా దాస్	దుగ్గిరాల

రు. 58 లు యిచ్చినవారు

శ్రీ	ప్రభాకర ఇంజనీరింగ్ వర్క్స్	తెనాలి
,,	కంచెర్ల వెంకటేశ్వర్లు	తెనాలి
,,	మేకా వెంకటరత్నం	కూచిపూడి

రు. 58 లు యిచ్చినవారు

(శ్రీ)	గుట్టుం ఉమామహేశ్వరరావు	తెనాలి
,,	వీరాంజనేయ చేనేత వస్త్రాలయం	తెనాలి
,,	నందిపాటి ఆదినారాయణ	దుగ్గిరాల
,,	పొన్నూరు వెంకట సుబ్బారావు	తెనాలి
,,	చుండూరు లక్ష్మీనరసింహారావు	తెనాలి
,,	గుడివాడ హనుమంతరావు	తెనాలి
,,	సూర్యదేవర గురవయ్య కడియాల గోపాలరావు & కంపెనీ	దుగ్గిరాల
,,	తాడికొండ వెంకట సుబ్రహ్మణ్యం	పెరవలి
,,	మేకా గన్నయ్య చౌదరి	కూచిపూడి
,,	బూరగడ్డ సత్యనారాయణ	తెనాలి
,,	జొన్నవిత్తుల చంద్రమౌళి	విజయవాడ
,,	పొత్తూరి వెంకటరత్నం	తెనాలి
,,	జొన్నవిత్తుల సీతారామాంజనేయులు	విజయవాడ
,,	భృగుమళ్ళ రాధాక్రిష్ణ & కంపెనీ	గుంటూరు
,,	భృగుమళ్ల వెంకటప్పయ్య సన్ & కంపెనీ	,,
,,	జమిళి గోపాలరావు	గుంటూరు
,,	రాచపూడి వెంకటప్పయ్య	గుంటూరు
,,	గొడవర్తి చెంచయ్య	తెనాలి

రు. 50 లు యిచ్చినవారు

(శ్రీ)	వి. సత్యనారాయణరాజు	తెనాలి
,,	బచ్చు వెంకటేశ్వర్లు	విజయవాడ

రు. 29 లు యిచ్చినవారు

(శ్రీ) మద్దాళి వీరయ్య — తెనాలి

రు. 25 లు యిచ్చినవారు

శ్రీ	గంగిశెట్టి పున్నయ్య	తేనాలి
,,	వెచ్చా రాధాక్రిష్ణమూర్తి	తెనాలి
,,	తడవర్తి సుబ్బయ్య	వేమూరు
,,	కొమ్మూరి వుళక్కి	తెనాలి

విషయసూచిక

	పుటలు.
1. గోగృహం కుర్యాత్	1— 10
2. కుత్రగృహం కుర్యాత్	11— 40
3. కథం గృహం కుర్యాత్	41—123
4. కదాగృహం కుర్యాత్	124—159
5. కథం దేవాలయం కుర్యాత్	160—206
6. కథం గణితం కుర్యాత్	207—295
దేవాలయ, సర్వాయగణితములు విశేష సూత్రములు	296—312

వాస్తు విద్యా మహోదధి

(సాంధ్ర వివరణ వాస్తుశాస్త్ర సూత్రములు)

*

కో గృహమ్ కుర్యాత్

*

సూత్రమ్:– భజే గురుచరణ మాదౌ. ౧

'ఆదా శాస్త్రిదా విత్యర్థః.' గ్రంథ రచనారంభమందు విద్యాగురువు లైన మజ్జనకు మంగళచరణ ద్వయంబును భజించుచున్నాను. గురువు మూర్తిత్రయ స్వరూపుండు గావున గురువందనంబున బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ధ్యానించినట్లగునని గురువందనంబు బ్రధమంబున గావించితి.

అధ గణేశమ్. ౨

'అధ గురో ర్గురుకటాక్ష సముపార్జనానంతర మితి భావః.' తరువాత వక్ష్యమాణగ్రంథము కల్పాంతము మనుటకు నా యిష్టదైవమైన గణేశుని స్మరించుచున్నాను.

వాస్తుశాస్త్ర మిదం సూత్రముఖం సమగ్రంచ. ౩

ఈ వాస్తుశాస్త్రగ్రంథము సమగ్రమై సూత్రముఖమున నున్నది.

సూత్రాణి విస్తరాణి సవిశేషాని. ౪

వాస్తుసూత్రములు విస్తరములై శాస్త్రవిశేషములతో నున్నవి.

తాని సంస్కృతాని సాంధ్ర వివరణాని. ౩

ఆ సూత్రములు సంస్కృతమయములై యాంధ్ర వివరణముతోగూడి యున్నవని భావము.

బహుళం వాస్తుశాస్త్రమ్. ౪

వాస్తుశాస్త్రము బహుళముగా నున్నది. అనగా గ్రంథములనేకములు గలవని భావము. అవి మయమతము, సమరాంగణము, వాస్తురాజ వల్లభము, శిల్పరత్నము, వసిష్ఠ సంహిత మొదలగు మూలగ్రంథములు గాను, వాస్తురత్నావళి, విశ్వకర్మ ప్రకాశిక, సనత్కుమారము మొదలగు సంక్షిప్త గ్రంథములుగాను గలవు.

తథాపి కృతం సమన్వయ రూపమ్. ౭

వాస్తు శాస్త్రమున గ్రంథబాహుళ్యముండియు, మత వైవిధ్యమున నాచరణపాత్రమగు సిద్ధాంతమార్గము లేనందున సర్వమత సమన్వయ రూపంబును, నాచరణపాత్రంబును నగు నొక శాస్త్రమార్గంబు నూహించి యథాశక్తి పూర్వశాస్త్రజ్ఞులకు నమస్కరించి గ్రంథరూపమున విన్నవించు కొనుచున్నాను.

తత్సుహృదాం ప్రత్యక్షం సిద్ధాంతం చ. ౮

అటుల నే నూహించిన శాస్త్రమార్గము సుహృద్వరుల కాచరణపాత్ర మైనందున ప్రత్యక్షమై తత్కారణమున సిద్ధాంతమార్గముగూడ గాగల దని విశ్వసించుచున్నాను.

విశ్వశ్రేయః శాస్త్రమ్. ౯

ఈ వాస్తుశాస్త్రము నాలుగైదు తరములనుండి మా వంశమున క్రమ ముగా నభ్యసింపబడుచున్నది. అట్లగుటంజేసి మాకును శాస్త్రము నకును పరస్పర సంబంధ మేర్పడినది. సంబంధవిశేషముననో, గురుకటాక్ష ముననో, దైవకృపనో నా కహర్నిశము శాస్త్రసంబంధమైన పూర్వపక్ష సిద్ధాంత పూర్వకములైన విశేషములు స్ఫురించుచునేయుండును. అది యునుగాక, ఈ శాస్త్రము దరిద్రునినుండి మహారాజు వరకును నిత్యోప

యుక్తము. ప్రతిమనుజునకు కనీసములైన భాగ్యములు గృహిణీ గృహములుకదా! గృహములేనిచో గృహిణికి, తనకు రక్షయే లేదు. కావున మానవుని భాగ్యము, రక్షయు నగు గృహశాస్త్రవిశేషములను విశ్వశ్రేయస్సు కొరకు గ్రంథరూపమున నివేదించుకొనుచున్నాను.

వాస్తు నామ గృహమ్. ౧౦

'ధిష్ణ్యమోకో నివసనం స్థానావసథ వాస్తుచ'. 'వాస్తునఃశాస్త్రం వాస్తు శాస్త్రం.' మొదలగు ప్రమాణముల ననుసరించి 'వాస్తు' అనగా గృహమని తెలియుచున్నది. కావున వాస్తుశాస్త్రమున గృహ రచనా విధానమును తెలియజేయునది యని భావము.

తచ్చ కర్తృస్థాన విధాన కాలాశ్రయమ్. ౧౧

అట్టి గృహము కర్తను, స్థానమును, రచనావిధానమును, కాలమును నాశ్రయించి యున్నది.

తన్నామ కోవా కుత్ర కథంకదా
గృహం కుర్యాదితి సర్వం శాస్త్రమ్. ౧౨

వాస్తుశాస్త్రము సర్వము నాలు గంశములమీద నాధారపడియున్నది. అనగా ఎవరు, ఎచ్చట, ఎట్లు, ఎపుడు గృహమును నిర్మింపవలయునను విషయములతో బద్ధమైనదని భావము. ఇంతకుమించి శాస్త్రమునకు ప్రవృత్తి లేదు. కావున నీ గ్రంథము చతుర్విధముగా విభజింపబడినది.

గృహం ద్వివిధం – శ్రౌతం స్మార్తంచ. ౧౩

గృహములు రెండు విధములు : శ్రౌతగృహములుగాను, స్మార్త గృహములుగాను తెలియబడుచున్నవి.

ప్రథమం నైమిత్తికం యజ్ఞయాగాదీనాంచ. ౧౪

మొదటిదైన శ్రౌతగృహము యజ్ఞయాగాదికముల నిర్వర్తించుటకు మాత్రమే నిర్మింపబడును. కాన నైమిత్తిక గృహమగుచున్నది. అనగా నొక నిమిత్తము ననుసరించుటచే నైమిత్తికమైనదని భావము.

ద్వితీయం నిత్యం, సర్వజనానాం గృహస్థానాంచ. ౧౫

రెండవదైన స్మార్తగృహము సర్వజనులకును, విశేషించి గృహస్థులకును నిత్యమైన దగుచున్నది. నిత్యమనుటలో గృహాభావమున జీవయాత్రయే కుంటువడునని భావము.

శ్రౌతం కదాచిత్స్మార్తేఽపి. ౧౬

ఒక్కొకపుడు కొన్ని శ్రౌతకర్మలను స్మార్తగృహమున నాచరింప వచ్చును. అనగా ఇష్ట్యాదికములని భావము.

శ్రౌతే న స్మార్తం కదాచన. ౧౭

శ్రౌతగృహమునం దెపుడును స్మార్తకర్మల నాచరింపరాదు. అనగా వివాహాదికములని భావము.

ద్వితీయం ముఖ్యం తతః. ౧౮

స్మార్త గృహము శ్రౌత స్మార్తముల కుపయుక్తమైన దగుటచేతను, సర్వజనులకు నిత్యాశ్రయమైన దగుటచేతను ముఖ్యమైన దగుచున్నది.

స్వగృహాత్కర్మసిద్ధిః. ౧౯

'పరగేహ కృతాస్సర్వా శ్రౌతస్మార్తక్రియాః నిష్ఫలాః.' అనగా నితర గృహములయం దాచరింపబడు శ్రౌత స్మార్త క్రియాకలాపములు నిష్ఫలము లగుటచే ననగా ' భూమ్యాశః ఫలమశ్నుతే ' అను ప్రమాణమును ననుసరించి కర్మఫలము గృహస్వామి కగుచుండుటచే జనులు స్వగృహమున గలవారు గావలయునని తెలియుచున్నది. అదియునుగాక 'గృహస్థస్య క్రియాస్సర్వా న సిద్ధ్యంతి గృహం వినా' అను ప్రమాణము ననుసరించి గృహస్థుని క్రియాకలాపము లన్నియు, స్వగృహములేక సిద్ధించుటలేదు. కావున స్వగృహమువలన కర్మసిద్ధి గలుగుచున్నదని భావము.

వివాహాద్గార్హస్థ్య సిద్ధిః. ౨౦

వివాహమువలన మనుజుడు గృహస్థుడగుచున్నాడు. గృహస్థునిధర్మము గార్హస్థ్యము. కావున వివాహమువలన గార్హస్థ్యసిద్ధి గలుగుచున్నది. ఇవ్విధము స్త్రీకిని వర్తించును.

కో గృహం కుర్యాత్

గృహస్థస్యైవాన్య నిర్మాణాధికారః. ౨౧

గృహస్థునకే గృహనిర్మాణాధికారము గలుగుచున్నది. ఇటులనే స్త్రీ యందును తెలియనగును.

గృహం గృహిణీతి. ౨౨

'గృహిణీ గృహముచ్యతే' అను ప్రమాణము ననుసరించి గృహము గృహిణీరూపమని తెలియవలయును. వివాహానంతరము తాను గృహిణియై తనతోడ గృహమును లేక తత్సిద్ధిని గలుగజేయుచున్నది. కావుననే గృహమును గృహిణిగా తెలియదగినది.

తతః గృహం ద్వితీయం కళత్రమ్. ౨౩

ఏ కారణమున గృహిణీగృహములు గృహగృహిణులుగా నగుచున్నవో నా కారణమున గృహమును రెండవ కళత్రముగా తెలియనగును.

తతస్తే షాంచ పరస్పరాశ్రయమ్. ౨౪

గృహిణీ గృహముల యభేదకారణమున గృహస్థ గృహిణీగృహములకు పరస్పరాశ్రయము గలదు.

పర్యవసానే సర్వజనో వివాహాద్భార్యాం,
తస్యాః గృహం, తస్మా ద్దంపత్యోః
సుఖం కర్మసిద్ధించ. ౨౫

పర్యవసానముగా ప్రతి మనుజుడు వివాహకర్మవలన భార్యను, భార్య వలన గృహమును, గృహము వలన సుఖమును, నైహికాముష్మిక కారకమగు కర్మసిద్ధిని పొందుచున్నాడని భావము.

గృహిణీ మానసికా. ౨౬

గృహిణి కేవలము భౌతికానందములకే గాక గృహస్థుని మనో బుద్ధీంద్రియాదికములకు భాగస్వామినియై యనేక విధములుగా దోహద మగుచుండును.

గృహం భౌతికమ్. ౨౭

గృహము ప్రధానముగా భౌతికానందములకు కారణమగుచు మానసిక వికాసములకు గూడ కారణమగుచుండును.

గృహంచ వాతవర్షాతపేభ్యో రక్షతి. ౨౮

'శీతాంబు ఘర్మాపహం' అను ప్రమాణము ననుసరించి గృహము సర్వ సుఖసంపదలకు కారణమగుటయేగాక కాలజనితములగు నతిశీతలవాతవర్షా తపములకు రక్షకమగుచున్నది. అప్రత్యక్షముగా శాస్త్రీయగృహము దంపతుల వృద్ధికి కారణమగుచున్నదని గూడ తెలియవలయును.

ఆశ్రమేషు గృహస్థాశ్రమం ముఖ్యమ్. ౨౯

బ్రహ్మచర్య గార్హస్థ్య వానప్రస్థ యత్యాశ్రమములలో గృహస్థాశ్రమ మును చాల ముఖ్యమైన దానినిగా తెలియవలయును.

యథా ద్వితీయ మాశ్రమ మాశ్రమస్థానా
మితరాణాం చాశ్రయం తథా ముఖ్యమ్. ౩౦

ఎట్లుగా గృహస్థాశ్రమ మితరాశ్రమస్థులకును పంగ్వంధాది జనుల కును నాశ్రయమగుచున్నదో నట్లుగా సర్వమునకు గృహస్థాశ్రమము ముఖ్యమైనదని భావము.

యథా శ్రౌతస్మార్తయో ర్ద్వితీయం
ముఖ్యం తథాశ్రమేష్వపి. ౩౧

శ్రౌత స్మార్త గృహములలో రెండవదైన స్మార్తగృహము ముఖ్య మైనట్లు చతురాశ్రమములలో రెండవదైన గృహస్థాశ్రమము ముఖ్యమగు చున్నది. ద్వితీయమునకుగల యద్వితీయత సూచింపబడినది.

దంపత్యోరేవ గృహనిర్మాణాధికారః. ౩౨

గృహనిర్మాణాధికారము దంపతులకు మాత్రమే కలదు. దంపతులలో నే యొకరికో నీ యధికారము నీయుట యశాస్త్రీయము.

ఏషతు న యతీనామ్. ౩౩

యతీశ్వరులకు గృహనిర్మాణాధికారము లేదు.

బ్రహ్మచారిణా మపి. 3౪

బ్రహ్మచారులకు గూడ గృహనిర్మాణాధికారము లేదు.

న భర్తృవిహీనాయాః కన్యాయాశ్చ. 3౫

భర్తృవిహీనకు అవివాహితకును గృహాధికారము లేదు.

న భార్యావిహీనస్యాఽపి. 3౬

భార్యా విహీనునకు గూడ గృహాధికారము లేదు.

న భ్రాతృణాం సమష్టి గృహనిర్మాణమ్. 3౭

అన్నదమ్ములకు సమష్టి గృహనిర్మాణావకాశము లేదు. కొన్నిప్రత్యేక విధులయందు మాత్రము గలదు. విశేషములు 'కథం గృహంకుర్యాత్' లో తెలియనగును.

పిత్రీయే సామష్ట్యం యథామాతృత్వమ్. 3౮

తండ్రి నిర్మించిన గృహమునందు భ్రాతృవులందరకు నివాసమున కధికారము గలుగుచున్నది. మాతృత్వమున భేదములేనట్లనిభావము. గృహము గృహిణీస్వరూపమని పూర్వోక్తము. అట్లగుటంజేసి సంతానమునకు తల్లి యెట్లో గృహముగూడ నట్లే యని తెలియవలయును.

పితా స్వకర్తృత్వే పుత్రాణాం వ్యష్టిగృహమ్. 3౯

తల్లి దండ్రులు తమ కర్తృత్వమున గృహముల నిర్మించి కొడుకుల కొక్కొక్కరి కొక్కొక గృహ మీయవచ్చును.

సోఽపి పుత్రాణాంచ కర్తృత్వే తేషాంచ గృహమ్. ౪౦

తల్లిదండ్రులు పుత్రులయొక్క కర్తృత్వమున గృహముల నిర్మించి వారల కొసంగవచ్చును. తల్లి దండ్రులు సాక్షీభూతు లగుదురని తెలియవలయును. అనగా వివాహమెట్లో గృహముగూడ నట్లేనని భావము.

న జ్యేష్ఠ భ్రాతా స్వకర్తృత్వే కనిష్ఠానాం గృహమ్. ౪౧

జ్యేష్ఠసోదరుడు స్వకర్తృత్వమున గృహమును నిర్మించి కనిష్ఠసోదరులకు భాగింపరాదు. స్వకర్తృత్వమున గృహముల నిర్మించి కనిష్ఠుల కీయ

రాదు. 'జ్యేష్ఠః పిత్రసమోపి'. జ్యేష్ఠుడు పిత్రసముడైనను పై యధికారములు లేవని తెలియవలయును. కాని జ్యేష్ఠుడు కనిష్ఠుల కర్తృత్వమున గృహముల నిర్మించి యొసంగవచ్చును.

గృహబహుత్వం ధనరూపమ్. ౪౨

అనేకగృహము లుండుట ధనలక్షణ మగుచున్నది. గార్హస్థ్యమున కొక గృహము చాలునని భావము.

అనధికారాణామపి. ౪౩

అనధికారుల గృహము గూడ ధనరూప మగుచున్నది. అనధికారులు పూర్వ విదితులు.

గర్భవత్యాం పంచమాసాత్పరే నారంభః. ౪౪

భార్య గర్భవతియై యుండగా పంచాధికమాసకాలమునందు గృహారంభము జేయరాదు. 'భార్యా గర్భిణీచే ద్వాస్తు కర్మోపనాయనం షణ్మాసాత్పరతః న కుర్యాదితి' అను ప్రమాణానుసారముగ నారవ మాసము గ్రాహ్యాగ్రాహ్యమునం దనిశ్చితమైనందున నారవమాసము నుండి పరిత్యాజ్యకాలముగా గ్రహింపవలయునని భావము.

జాతకబలాద్గృహమ్. ౪౫

గృహ సిద్ధికి జాతకాదుల విచారించి యోగ్యతాయోగ్యతలను గుర్తించి గృహనిర్మాణము జేయవలయును.

సామర్థ్యాను సారిచ. ౪౬

సామర్థ్యానుసారియైన గృహమే యోగ్యమగు గృహమగుచున్నది. అయోగ్యముగా గృహమును నిర్మింపరాదు. అనగా గృహము శక్తికి దగినట్లుండవలయునని భావము.

గృహం న కదాపి ఖేదకారణమ్. ౪౭

గృహ మెపుడును దుఃఖమునకు కారణము కాకూడదు.

సదా మోదకారణమేవ. ౪౮

గృహ మెల్ల వేళలయందును సంతోషమునకు కారణము గావలయును. అనగా సంతోషకారకమగునటుల గృహమును నిర్మించుకొనవలయునని భావము.

గృహనిర్మాణానంతరం పుత్రాణాంచ వివాహమ్. ౪౯

తల్లిదండ్రులు తమకు గృహమును నిర్మించుకొని పుత్రాదులకు వివాహము జేయవలయును. వివాహితులకు గృహ మావశ్యకముగావున.

వీత దాను పూర్వికమ్. ౫౦

వివాహసిద్ధి గృహము నపేక్షించుట పారంపర్యసమాగతమైన ధర్మము. వివాహమునగాని తమకు గృహసిద్ధి యేర్పడదు. వివాహాంగముగా పితృ గృహమే స్వగృహమగును. వివాహము జేసికొని తమకొరకు గృహ మును నిర్మించుకొనవలయును. గృహమును నిర్మించి పుత్రాదులకు వివాహము జేయవలయును. ఈ విధానమే యానుపూర్విక విధాన మగుచున్నదని భావము.

నాన్యై ర్గృహారంభః. ౫౧

తమ తమ గృహారంభము లితరులచే జేయింపరాదు. గృహారంభమధి కార గౌరవ పూర్వకముగాదు. క్వాచిత్కముగా పితృపూర్వకము గావచ్చును. స్వవ్యతిరిక్తు లంద రనధికారులని తెలియవలయును.

ఏష గార్హస్థ్య ధర్మ విరుద్ధః. ౫౨

అనధికారులచే గృహారంభము జేయించుట గృహస్థాశ్రమ ధర్మవిరుద్ధ మని గట్టిగా నెరుగవలయును.

పిత్రు కృతం సర్వం పుత్రాణాం,
భ్రాతృ కృతం తు స్వస్యైవ. ౫౩

మాతా పితృకృతమైన గృహాదికములు పుత్రులకగు. భ్రాతృకృతమైన గృహము తమకే యెప్పు. అనగా నితర సోదరులకు గాదని భావము.

ధర్మపత్న్యాచ గృహమ్. ౫౪

అగ్ని సాక్షిగా లేక తత్తుల్యముగా వివాహమాడిన భార్యకే గృహాధికారము గలదు. కాని, కనిష్ఠ కళత్రములకు గాని యుపకళత్రములకుగాని తదధికారము లేదు. కళత్ర బహుత్వమందు తత్తత్కళత్రపూర్వకమైన గృహము తత్తత్సంబంధ మగునుగాని, భిన్నకళత్రపూర్వకమైన సంతాన మునకు కాదని తెలియవలయును. జ్యేష్ఠపత్నిపూర్వకమైన గృహము కనిష్ఠకళత్రజుల కైనను యొప్పగు.

యథా భవనాధిపై స్సమస్తం జాతకవిహితం
తథాచ దంపతీభి స్సమస్తం గృహవిహితం విచింతయేత్. ౫౫

భవనాధిపతులు జాతకవిహితమున కంతకు నెట్లు విహితులో గృహ విహితమున కంతకును దంపతులును నట్లే యని తెలియవలయును. అనగా గృహవిషయమున సర్వమును దంపతులకే విచారింప వలయునని భావము.

అస్మిన్ శ్రీ పోతుకూచి వేంకటేశ్వరదైవజ్ఞ విరచితే
వాస్తువిద్యామహోదధౌ 'కో గృహం కుర్యాత్'
ఇతి ప్రథమః ప్రశ్నః.

—:—

ఓం

వాస్తువిద్యా మహోదధి

(సాంధ్ర వివరణ వాస్తుశాస్త్ర సూత్రములు)

*

కుత్రి గృహం కుర్యాత్

*

అథ గృహనిర్మాణార్థం భూపరిక్షా. ౧

కర్తృత్వ నిర్ణయానంతరము గృహనిర్మాణమునకు గృహ భూమిని పరీక్షింపవలయును. పరీక్షా విధానమున రస గంధ జల మృత్పరీక్షాదికముల నాచరించినను నాచరింపవచ్చును.

సాఽతు న కేవలశల్యజ్ఞానా. ౨

భూపరీక్ష కేవలము శల్యాదికముల దెలియుటయే కాదు. ఏలనన: భూమిని త్రవ్వి యుద్ధరించునపుడు తత్సంబంధమైన శంకకే యవకాశము లేదు. అనగా శల్యాదికముల యథావకాశముగా నుద్ధరింప పనిలేదను భావముగాదు.

ఆకార విజ్ఞానమపి. 3

గృహభూమియొక్క యాకారమునుగూర్చిన విజ్ఞానము చాల ముఖ్యమైనది. రేఖాగణిత నిర్మితములవలె భూములుండవలయునని సిద్ధాంతము లేదు. భూము లట్లెన్నడును సృష్టింపబడవు. ఒకవేళ సృష్టింపబడినను నట్టి గృహభూములు స్వల్పముగా నుండును గాని బహుళముగా నుండ

జాలవు. కావున ముఖ్యముగా భూ పరిసర క్షేత్రములను తద్గతగృహా ములను నిర్ణయింపబడిన గృహభూమియందు నిర్మింపనున్న గృహమునకు తత్సంబంధమైన దృష్టిసామ్యము మొదలగు వానిని విచారింపవలయును.

చతురశ్రా దీర్ఘచతురశ్రా చోత్తమా. ౪

చతురశ్ర దీర్ఘచతురశ్ర భూములు గృహముల కుత్తమములగుచున్నవి. భూభుజములయం దీషద్వ్యత్యాసముండినను ప్రమాదములేదు. అనగా చతురశ్ర దీర్ఘచతురశ్ర ధర్మము భంగమగుటలేదని భావము.

ఇతరాచ మధ్యమా. ౫

ఇతరములైన గృహక్షేత్రములు మధ్యమములగుచున్నవి. పరిత్యాజ్య ములు గావని భావము. గృహరచనయందు సామర్థ్య ముండవలయును కాని, ముచ్చటయైనభూమిని సంపాదించినంత మాత్రమున గృహప్రయో జనము సిద్ధించుటలేదని గ్రాహ్యము.

క్వచి ద్బహుకోణాచ. ౬

బహుకోణసంయుతమైన భూమిని క్వాచిత్కముగా గ్రహింపవచ్చును. క్వచిచ్ఛబ్దము పరిత్యాజ్యమునకు గూడ కారణమగుచున్నది. గృహ భూమి కోణబహుత్వయుతమైనను, నిర్మింపనున్న గృహకోణములను భూ కోణములతో దృష్టిసామ్యము జెందించిన ప్రమాదములేదు. అట్లు చేయుటకును నొక్కొకసారి సాధ్యముకాదు. అపు డా భూమిని పరిత్య జింపవలయును. భూభుజము లెట్లున్నను సమన్వయించి సారగుణముగా గృహమును చిత్రింపవలయును. భూమి యీశాన్యమున వృద్ధిజెందియున్న దనియును, మరియొకదిశను క్షీణించియున్నదను సారహీన సిద్ధాంతములతో భూమిని సంస్కరించి పాడుచేయరాదు. ఇట్లనుచితచికిత్సానులచే నుచితములకు విఘాతమును కల్పించుటయే యగుచున్నది. కావున గృహ భూముల నంత తేలికగా పరిత్యజింపరాదు.

స త్రికోణాభూమిః. ౭

త్రికోణాకారమైన భూమిని పరిత్యజింపవలయును.

సంస్కారాత్కదాచిద్గ్రాహ్య. ౮

త్రికోణాకారమైన భూమిని సంస్కరించి గ్రహింపవచ్చును. హీనకోణమును విసర్జించి యధికభుజ తృతీయాంశమానమునగాని నవమాంశమునగాని, చతుర్వాస్త్ర ప్రమాణమునగాని భుజమును సృజించి గ్రహింప వలయును. త్రికోణభూమియందుమాత్రమే యిది యుక్తము. త్యజించుట యన భిత్తిచే భిన్నావరణము జేయుట యని భావము.

దృఢ సారయుతభూమి ర్నివాసయోగ్యా. ౯

ధృఢమైనట్టియు, సారవంతమైనట్టియు భూములు నివాసయోగ్యము లగుచున్నవి. ధృఢశబ్దమున భూ జల శోధనల కనువైనదని భావము.

భయరహితా చాఽర్హా. ౧౦

భయరహితములైన భూములు నివాసార్హములగుచున్నవి. భయరహిత మనగా గ్రామమున కతిబాహ్యము కానట్టియు, పర్వతపాదములు కానట్టియు, పర్వతాగ్రములు కానట్టియు, క్రూరమృగ బాధితములు కానట్టియు నని భావము. ఈభూములైనను భయరహితములైన నివాసార్హములే యగుచున్నవి.

స్వాదు జలసంయుతాపి. ౧౧

మధురజలములతోగూడిన భూములు నివాసయోగ్యము లగుచున్నవి.

న స్మశాన సమీపా యోగ్యా. ౧౨

స్మశాన సమీపమునం దుండినభూమి నివాసానర్హమగుచున్నది.

న మహావృక్షచ్ఛాదితా. ౧౩

మహావృక్షముల నీడచేత నాక్రమింపబడిన భూమియు నివాసానర్హమగుచున్నది.

న దైపచిహ్నిత వృక్షసహితా. ౧౪

దేవతావృక్షములుగలభూమియు నివాసమున కయోగ్యమగుచున్నది. గృహముల కా నీడ పనికిరాదని భావము.

న మార్గవేధాసంయుతాచ. ౧౫

మార్గ వేధలతో గూడియుండు భూమియు నివాసమున కనర్హా మగు చున్నది. ఈ భూములయందు గృహాముల నిర్మింపరాదని భావము.

అపిచ క్వచిద్గృహ్యతే. ౧౬

మార్గవేధాదూషితమైనను క్వాచిత్కముగా భూమిని గ్రహింప వీలగు చున్నది. ఎట్లనగా వేధాబాధిత ప్రదేశమును విసర్జించి శేషించిన భూమి యందు గృహామును నిర్మింప వీలగుచున్నది.

మోహాదావరణే యతి పూజ్యానాంచ న ఖననమ్. ౧౭

యతీశ్వరులనియు, పూజ్యులనియు, ప్రేమాస్పదులనియు మోహావశ మున గృహావరణమునందు ఖననము జేయరాదు. అట్టిపనికి స్మశానమే యర్హామైనది. పూర్వోక్త ఖననమునకు ప్రదేశములు నిర్ణయింపబడినవి. అనగా గ్రామబహిఃపరిదేశములు, దేవాలయార్హా పరిదేశములని భావము.

గ్రామ ప్రవేశేచ గ్రామార్వణమ్. ౧౮

గ్రామార్వణ మనగా జన్మభూమిని పరిత్యజించి, జీవయాత్రి కొరకు పరివేశించెడి గ్రామమును గూర్చిన శుభాశుభ విచారణ మగుచున్నది. అనగా తన వృద్ధిని గూర్చిన విచారణమని భావము. ఈ గ్రామార్వణ మును రెండు విధములుగా విచారించుకొనవలయును. 'వర్గ పరత్వా ద్వా, వర్ణ సంఖ్యాద్వా'— అనగా స్వవర్గమున కుచితమైన వర్గదిశయందు గాని 'సాధ్యాఖ్యా పరిధమాశురోక్త గణనాం సంలిఖ్య తద్వామత స్తద్వత్సాధక నామచ పరివిభజేన్నాగైశ్చ శిష్టం ధనం, తద్విపర్యయే ఋణం' అను పరిమాణము ననుసరించి పరివేశింపనున్న గ్రామాద్య క్షర సంఖ్యకు కర్తనామాద్యక్షర సంఖ్యను 'అంకానాం వామతో గతిః' అనుదాని ననుసరించి వామభాగమునందుంచి యెనిమిదిచే హరించిన శేషము ధనముగాను, కర్త సంఖ్యకు గ్రామ సంఖ్యను వామ భాగము నందుంచి యెనిమిదిచే హరించిన శేషము ఋణముగాను తెలియబడు చున్నది. 'దగ్విద్యాధికం భోగదం' అను దాని ననుసరించి ధన మధిక

మగు గ్రామము పరివేశార్హమగుచున్నది. క్వాచిత్కముగా వర్గవిధా నమును అనగా స్వవర్గ శత్రువర్గముల నాశ్రయించుటను పరిత్యజించినను వర్ణసంఖ్యావిధానమును ముఖ్యముగా గమనింపవలయును. కావున నిట్టి విచారణపూర్వకముగా నూతన గ్రామమును పరివేశింపవలయును. జన్మ గ్రామ విషయమునను చిరకాలముగా నివసించు గ్రామవిషయ మునను గ్రామార్వణముజేయ పనిలేదు. ఉక్తవ్యతిరిక్త విధానము లనావశ్యకములగుచున్నవి.

గ్రామే నివాసః కుత్రేతి న. ౧౯

గ్రామమున నెవరేదిక్కున నివసింపవలయునను సిద్ధాంతము లేదు. అకా రాది వర్గ విధానము ననుసరించి గ్రామమునందు నివసింపవలయు ననియును, అకారాదికములు గృహావరణమునకు గాదనియును, వ్యతిరేకముగా నన్వయింపబడుచున్నది. అకారాది వర్గముల ననుసరించి యోగ్యముగా కల్పించుకొనిన నివాసదిశ కొంతకాలమునకు గ్రామము వృద్ధిజెంది మారు చుండును. అపుడు నివాసయోగ్యముగా నిర్ణయించుకొనిన దిశ నివాస మున కయోగ్యమగుచున్నది. కావున గ్రామమున నెచ్చటనైనను నివసింప వచ్చును. గృహావరణమునందు మాత్రమే వర్గవిధాన పూర్వకముగా గృహనిర్మాణము జేయవలయును. ఈ విధానమే వాస్తుశాస్త్రమునకు మూల సిద్ధాంతము.

సోఽస్తి గృహభూమౌ. ౨౦

గృహనిర్మాణమునకై నిర్ణయింపబడిన క్షేత్రమునందు అకారాదివర్గవిధా నము ననుసరించి, యోగ్యాయోగ్యముల నిర్ణయించి గృహ నిర్మాణము జేయవలయును. ఈ విషయమున రాశికల్పనకూడ గలదు. కాని యిది ముఖ్యముకాదు. కర్తనామాద్యక్షరము ననుసరించి వర్గతత్వ మేర్పడు చున్నది. తద్వర్ణాశ్రయమునక్షేత్రము, తదాశ్రయమున రాశియు నేర్పడు చున్నది. వర్గము సన్నిహితము, ప్రత్యక్షము. రాశి కల్పనము దూరస్థ విధానమగుచున్నది. 'మేషస్య చోత్తరే హానిః' 'ఈశే కుంభస్య వినశ్యతి' 'న గృహం వృశ్చికానాంచ పూర్వే' అను ప్రమాణముల

ననుసరించి విచారింపగా మేషరాశికి సంబంధించిన నక్షత్రానుగతమైన 'ల' వర్ణపూర్వకకర్త లేక మనుజు డుత్తరమున గృహము గట్టరాదనియు, కుంభరాశికి సంబంధించిన నక్షత్రానుగతమైన 'స'వర్ణపూర్వక కర్త యీశాన్యమున గృహముంచరాదనియు, వృశ్చికరాశికి సంబంధించిన నక్షత్రానుగతమైన 'య'వర్ణపూర్వక కర్త తూర్పున గృహము నిర్మింపరాదనియు తెలియుచున్నది. పై నిషేధస్థానములన్నియు, వర్గపరత్వమున స్వవర్గభోగాదికములై నివాసమున కర్హములగుచున్నవి. వర్గరాసులకు పరస్పరవిరోధముగా నుండుటవలన నొకదానినే సిద్ధాంతముగా గ్రహింపవలసి యున్నది. వర్గరాసులలో ప్రత్యక్షము సన్నిహితమునైన వర్గ విధానమునే గ్రహింపవలయును.

భూమిర్నవధా సమ విభాజితా. ౨౧

గృహార్థమైన భూమి తొమ్మిది సమభాగములు గావలయును.

అష్టదిక్ష్వష్టభాగాః. ౨౨

ప్రాగాద్యష్ట దిక్కులకష్టభాగము లగును.

నవమంతు మధ్యే. ౨౩

మిగిలిన నవమభాగ మావరణ మధ్యప్రదేశమున కగు.

మధ్యం బ్రహ్మస్థానమితి. ౨౪

నవమ భాగాక్రాంతమైన క్షేత్రమధ్యమును బ్రహ్మస్థానముగా నెరుంగవలయును.

అష్టౌ పర్గాః. ౨౫

వర్గము లెనిమిది.

అకచటతపయశాస్తే. ౨౬

వర్గములు 'అ'కారాది 'క్ష'కారాంతమువరకునైన వర్ణపూర్వకములై అకచటతపయశలుగా దెలియబడుచున్నవి.

ప్రాచస్తేషాం న్వస్థానమ్. ౨౭

అ క చ ట త ప యశలను వర్గములకు ప్రాగాది దిక్కులు స్వస్థానము లగుచున్నవి.

పూర్వే షోడశవర్ణైర వర్గః. ౨౮

అట్లగుటచేత తూర్పుదిక్కున అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః యను వర్ణషోడశముతోడ 'అ'వర్గముండును.

ఆగ్నే పంచవర్ణైః క వర్గః. ౨౯

ఆగ్నేయమున క ఖ గ ఘ ఙ యను వర్ణ పంచకముతోడ 'క' వర్గ ముండును.

తథాచ దక్షిణే చ వర్గః. ౩౦

దక్షిణమున గూడ చ ఛ జ ఝ ఞ యను వర్ణపంచకము తోడ 'చ'వర్గముండును.

నైఋత్యాం ట వర్గోఽపి. ౩౧

నైఋతియందు ట ఠ డ ఢ ణ యను వర్ణపంచకముతోడ 'ట' వర్గ ముండును.

తథైవాఽపరే త వర్గః. ౩౨

పశ్చిమమున త థ ద ధ న యను వర్ణపంచకముతోడ 'త' వర్గ ముండును.

పవనే పవర్గోఽపి. ౩౩

వాయవ్యమున ప ఫ బ భ మ యను వర్ణపంచకముతొడ 'ప' వర్గ ముండును.

ఉత్తరే చతుర్వర్ణైర్యవర్గః. ౩౪

ఉత్తరమున య ర ల వ యను వర్ణ చతుష్టయముతోడ 'య' వర్గ ముండును.

ఈశే పంచవర్ణైశ్శవర్గః. 33

ఈశాన్యమున శ ష స హ క్ష యను వర్ణపంచకముతోడ 'శ' వర్గ ముండును.

బ్రహ్మస్థానస్య వర్గ వర్ణ రహితత్వాదత్రగృహమ్. 34

బ్రహ్మస్థానము వర్గవర్ణములు లేనిదగుటవలన నా స్థానమునం దంద ర్ను గృహమును నిర్మింపవచ్చును. రాశి విధానమున కొన్ని రాసుల వారి కది నిషేధమగుచున్నది. కాని దానిని సిద్ధాంతముగా గ్రహింప లేదని పూర్వోక్తము.

వర్ణరహితమున రాశి కల్పనయే లేదు. అపుడు బ్రహ్మస్థానమునకు రాసులెట్లు సంక్రమించును? కాక రాశికల్పనమున నెనిమిది దిక్కులకెనిమిది రాసులను కల్పించి మిగిలిన నాలుగురాసులు బ్రహ్మస్థానము నకు బంధింపబడినవి. ఈ విధాన మన్యాయము గుదురక జేసినట్లున్నది. ఎట్లనగా: 'న గృహం వృశ్చికః పూర్వే' అను ప్రమాణము ననుసరించి వృశ్చికరాశిగతమైన కొన్ని వర్ణములుగలవారికిమాత్రమే తూర్పు శత్రు స్థానమగుచున్నది. కాని యన్ని వర్ణముల కది నిషేధమగుటలేదు. ఇటులనే రాశిసంబంధములైన సూత్రము లన్నియు సంధిగ్ధాన్యాయము లగుటను గుర్తింపనగును. అదియునుగాక ప్రాగాది దిక్కులకును మేషాది రాసుల క్రమమునకును క్రమానుబంధములేదు. కావున రాశి కల్పన సప్రమాణము కాదని నిషేధింపబడినది.

వర్గాణా మధిపా స్సంతి. 35

అ క చ ట ా ద్యష్టవర్గముల కధిపతులు గలరు.

'అ'స్య ఖగరాట్. 36

'అ' వర్గమునకు గరుడపక్షి యధిపతి యగుచున్నది.

'క'స్య బిడాలః. 37

'క' వర్గమునకు మార్జాల మధిపతి యగుచున్నది.

'చ'స్య మృగరాట్. ౪౦

'చ' వర్గమునకు సింహ మధిపతియగుచున్నది.

'ట'స్య శునకః. ౪౧

'ట' వర్గమునకు శునక మధిపతియగుచున్నది.

'త'స్య సర్పః ౪౨

'త' వర్గమునకు సర్ప మధిపతియగుచున్నది.

'ప'స్యాఽఖుః. ౪౩

'ప' వర్గమునకు మూషిక మధిపతియగుచున్నది.

'య'స్య నాగః. ౪౪

'య' వర్గమునకు గజ మధిపతియగుచున్నది.

'శ'స్య శశః. ౪౫

'శ' వర్గమునకు కుందే లధిపతియగుచున్నది.

న్యపర్గాత్పంచమోఽరిః. ౪౬

కర్తయొక్క నామాద్యక్షర మేవర్గమునం దుండునో నా వర్గము కర్తకు స్వవర్గమగుచున్నది. అట్టి స్వవర్గమున కయిదవ వర్గము శత్రు వర్గమగును. వర్గమనగా తద్గతస్థానము లేక దిక్కు నగుచున్నది.

వర్గ తదధిపయోశ్చ పరస్పరం యోని శత్రుత్వ మతః. ౪౭

వర్గముల కధిపతులైన జంతువులకుండు సహజ శత్రుత్వము వర్గపర మగుచున్నది. కావుననే వర్గమునకు మరియొక వర్గమునకు, వర్గాధిపతికి మరియొక వర్గాధిపతికి శత్రుత్వమగుచున్నది. వర్గాధిపతుల శత్రుత్వమే యోని శత్రుత్వమగుచున్నది.

న తు తద్గతాఽఽయానామ్. ౪౮

వర్గగతములగు నాయములకు శత్రుత్వము లేదు.

అకచటానాం తపయశైః క్రమాచ్ఛత్రుత్వమ్. ౪౯

'అ క చ ట' వర్గములకు 'త ప య శ' వర్గములతోడను 'త ప య శ' వర్గములకు 'అ క చ ట' వర్గములతోడను పరస్పరము క్రమముగా శత్రుత్వము గలదు. అనగా 'అ' వర్గమునకు 'త' వర్గముతోడను, 'క' వర్గమునకు 'ప' వర్గముతోడను, 'చ' వర్గమునకు 'య' వర్గముతోడను 'ట' వర్గమునకు 'శ' వర్గముతోడను శాశ్వతముగా శత్రుత్వముండునని భావము.

అకచటా హ్యధికబలాః పూర్వార్ధాః. ౫౦

'అ క చ ట' వర్గములు నాలుగును నధిక బలముగలవగుచున్నవి. ఎనిమిది వర్గములు పూర్వార్ధోత్తరార్ధములుగా విభాజితములైనవి. అందు 'అ క చ ట'లు పూర్వార్ధ వర్గములగుచున్నవి.

తపయాస్త్వల్ప బలా ఉత్తరార్ధాః. ౫౧

'త ప య శ'లను నాలుగు వర్గములు నల్పబలము గలవగుచున్నవి. ఈ నాలు గుత్తరార్ధ వర్గములు.

పూర్వార్ధ ఉత్తరార్ధే పనంతి. ౫౨

పూర్వార్ధవర్గము లుత్తరార్ధవర్గములయం దుండగలవు. బలవంతుడు బలహీనునియం దుండగలడు గావున. వర్గములనగా తదధిపతులనిభావము.

స తూత్తరార్ధః పూర్వార్ధే. ౫౩

ఉత్తరార్ధ వర్గములు పూర్వార్ధ వర్గములయం దుండజాలవు. ఇది సహజము. బలహీనుడు బలవంతునియం దుండలేడు గావున. ఇచ్చట బలతారతమ్యమున శత్రుత్వమును విస్మరింపరాదు.

అతః అధిక శత్రుభాగాః పరిత్యాజ్యాః. ౫౪

పూర్వోక్తముననుసరించి యధిక శత్రుభాగములు లేక వర్గములు లేక తత్సంబంధిస్థానములు లేక దిశలు సంపూర్ణముగా పరిత్యాజ్యము లగుచున్నవి.

నాఽల్పాస్తు. ౫౫

అల్ప శత్రుభాగములు పరిగ్రాహ్యము లగుచున్నవి. హానిదములు కావు గావున. అనగా నల్ప శత్రుభాగములయందు గృహమును గట్టి నను ప్రమాదములేదనియు, నధిక శత్రుభాగములయందు గట్టిగా ప్రమాదమగుననియు భావము. దీనికే 'శత్రువర్గం పరిత్యజ్య శేష వర్గా శ్శుభప్రదాఃా' 'న కర్తవ్యమరేః పదే' అను ప్రమాణములు విషయమును స్పష్టపరచుచున్నవి.

అదియును గాక పూర్వోక్తప్రమాణముల ననుసరించి శత్రుభాగ ములు నివాసానర్హములనితెలియుచున్నది. అల్పశత్రుత్వమున నీషద్దోష ముండుననియు నధిక శత్రుత్వమును గట్టిగా విసర్జింపవలయుననియు తెలియుట సామాన్యము. కావున పూర్వోక్తప్రమాణముల యందలి 'శత్రు' శబ్దము నధిక శత్రుత్వమని తెలియుచు నధిక శత్రువర్గములను పూర్తిగా విడువవలయును.

అష్టౌ ఆయాఃా. ౫౬

ఆయము లెనిమిది. ఆయములనగా నాయామములయొక్క శుభా శుభములను నిర్ణయించు సంఖ్యాపూర్వక చిహ్నములని భావము.

ధ్వజ ధూమ సింహ శునకోక్ష ఖర గజ కాకా స్తే. ౫౭

అవి ధ్వజాయము, ధూమాయము, సింహాయము, శునకాయము, వృషభాయము, ఖరాయము, గజాయము, కాకాయము లగుచున్నవి.

ఏతే ప్రాగాద్యష్టదిక్షు క్రమాచ్ఛ్యాఃా. ౫౮

ధ్వజాద్యాయములు ప్రాగాద్యష్టదిక్కులయం దుండును. అనగా నా యా దిక్కు లా యా యాయములతో చిహ్నితములగునని భావము. కావున తూర్పున ధ్వజాయము, నాగ్నేయమున ధూమాయము, దక్షిణ మున సింహాయము, నైఋతియందు శునకాయము, భాయము, వాయవ్యమున ఖరాయము, నుత్తరమ వ్యమున కాకాయము నుండును.

ఆయాస్వస్థానేష్వేవ బలిన ఇతి సూ. ౫౯

ధ్వజాదాయములు స్వస్థానమునందుమాత్రమే బలముగలవగుచున్న వను సిద్ధాంతములేదు.

తేపు కేచి చ్ఛుభాః కేచి దశుభాః. ౬౦

ఆయములయందు కొన్ని శుభఫలమిచ్చునవిగాను కొన్ని యశుభ ఫల మిచ్చునవిగాను నిర్ణయింపబడినవి.

విషమసంఖ్యా శ్శుభాః. ౬౧

విషమసంఖ్యాపూర్వకములైన ధ్వజ సింహ వృషభ గజాయములు శుభాయము లగుచున్నవి. అనగా 1, 3, 5, 7 సంఖ్యలుగల విషమా యములని భావము.

న తు సమ సంఖ్యాః. ౬౨

సమసంఖ్యాపూర్వకములైన ధూమ శ్వాన ఖర కాకాయము లశుభా యములగుచున్నవి. అనగా 2, 4, 6, 8 సంఖ్యలుగల సమాయములని భావము.

శుభా స్సర్వత్ర పూజ్యంతే. ౬౩

శుభాయము లంతటను ననగా నన్నివర్గములయందును ననగా నన్ని దిక్కులయందును పూజింపబడుచున్నవి.

నాఽశుభాస్స్వస్థానేష్వపి. ౬౪

అశుభాయము లెచ్చటను, కనీసము స్వస్థానమునందైనను పూజింప బడుటలేదు.

యస్మా దశుభాయ వర్గజోఽపి శుభాఽయం
వాంఛతి తస్మాదాయేషు యోని శత్రుత్వం నాస్తీతి. ౬౫

ఏకారణమున నశుభాయ వర్గజుడైనను శుభాయమునే కోరు
కారణమునను యాయములయందు యోని శత్రుత్వము
మాత్రము గలదు. ఎట్లనగా 'క'వర్గజుడైనను

'క'వర్గ సంబంధమైన ధూమాయమున గృహాదికముల జేయుటలేదు. 'క'వర్గజుడు 'క'వర్గమునందు గృహాదికములజేసికొనుచున్నాడు. 'క'వర్గజునకు 'ప' వర్గము శత్రువర్గము. శత్రుత్వములయందలి యధికాల్పతలు పూర్వోక్తములు. ఇటులనే యూహింపనగు. వర్గమనగా స్థానము.

సర్వేషుచ సర్వత్ర విషమాయాస్తతః. ౬౬

సర్వప్రాణులయం దనగా మానవులయందును పశువులయందును, సర్వగృహములయం దనగా గృహములయందును గృహేతర నిర్మాణముల యందును, నైమిత్తిక గృహములయందును జాతిమత వివక్షతతో పనిలేక ధ్వజాదిశుభాయములే శుభప్రదములగుచున్నవి.

య ఆయః తద్వర్గే గృహం నైవ. ౬౭

అర్హములైన శుభాయముల ననుసరించి తత్తద్వర్గములయందే గృహముల జేయవలయుననిలేదు. ఉచితాయములతో నుచిత ప్రదేశములయందు గృహముల నుంచవచ్చును. అనగా ధ్వజాయమును ధ్వజాయస్థానమైన తూర్పుదిశయందే చేయబనిలేదు. క్వాచిత్కముగా జేయుటకును వీలుపడదు. ఎట్లనగా ధ్వజాయమున 'త'వర్గజుడు తూర్పున గృహమునుంచరాదు. ధ్వజాయమునకు దూర్పుస్వస్థానమైనను 'త'వర్గజునకు దూర్వాధిక శత్రువర్గమగుటచే దూర్పున గృహముల నుంచరాదు. ఇదేవిధమున ఇతర దిక్కులకు నూహించుకొనవలయును.

వర్గజ స్వవర్గే గృహమ్. ౬౮

ఏ వర్గజు డావర్గమునందుగాని, నధిక శత్రువర్గముకాని వర్గమునందు గాని గృహమును రచియింపవలయును.

కర్తుః వ్యవహారనామ ప్రథమాక్షరం
యస్మిన్న స్వవర్గః. ౬౯

కర్తయొక్క వ్యవహారనామ ప్రథమాక్షర మే వర్గమునం దుండునో యా వర్గము స్వవర్గమగును.

వర్గోనామ స్థానం దిక్చ. 20

వర్గమనగా స్థానమనియు లేక దిశయనియు నర్థమగుచున్నది.

స్వవర్గే విజయమ్. 21

స్వవర్గమునందు గృహము విజయప్రదమగును.

వర్గాచ్చ షష్ఠే లక్ష్మీః. 22

స్వ వర్గమున కారవస్థానమునందు గృహము లక్ష్మీప్రదమగును.

తృతీయే భోగమ్. 23

స్వవర్గమునకు దృతీయస్థానమునందు గృహము భోగప్రదమగును.

నప్తమే సౌఖ్యమ్. 24

స్వవర్గమునకు సప్తమస్థానమునందు గృహము సౌఖ్యప్రదమగును.

ద్వితీయాష్టమ చతుర్థే ష్వ లక్ష్మీః. 25

ద్వితీయాష్టమ చతుర్థ స్థానములయందు గృహము ధనాభావమును కల్గించుచున్నది.

క్వచిద్ధనాధిక్యే గృహమత్ర. 26

ద్వితీయాష్టమ చతుర్థస్థానములయందు క్వాచిత్కముగా ధనాధిక్యమున గృహమును నిర్మింపవచ్చును.

యతః ధనాధిక్యేచ భోగమ్. 27

ఏకారణమున ధనాధిక్యము భోగమునకు కారణమగుచున్నదో, నా కారణమున ధనాధిక్యమున నయోగ్య చిహ్నితస్థానముల యందును గృహము నుంచవచ్చును.

క్వచిత్తృతీయ షష్ఠ సప్తమేషు ధన హీనతా. 28

క్వాచిత్కముగా తృతీయ షష్ఠ సప్తమ స్థానములయందు ధనహీనతయు గలుగుచుండును.

తదాప్యత్ర శుభసంజ్ఞాత్వా ద్గృహమ్. ౭౯

తృతీయాది స్థానములయందు ధనహీనతయందును స్థానములకుగల శుభసంజ్ఞకారణమున గృహమును నిర్మింపవచ్చును.

పర్యవసానే నాఽధిక శత్రుభాగే తు. ౮౦

పర్యవసానముగా నధిక శత్రుభాగదిక్కులయందు గృహమును నిర్మింపరాదు. అనగా 'తపయశ'లకు 'అకచట'ల యందు గృహము లేదని భావము.

గృహే వ్యవహారనామ ముఖ్యమ్. ౮౧

గృహార్వణారంభ ప్రవేశములకు వ్యవహారనామమే ముఖ్యమగున్నది.

యత్ప్రథమం తదేవ. ౮౨

జననానంతరము మనుజులకు ద్వితీయ సంస్కారము నామకరణము. లోకవ్యవహారమున నీ నామకరణము లేనిదే మానవుని గుర్తించుటయే లేదుకావున నిది చాలముఖ్యము. సంస్కారపూర్వకముగా నే నామము ప్రథమమున నీయబడినదో నదియే యా మనుజుల కగు వ్యవహార నామము.

న తూత్తరోత్తరకృతమ్. ౮౩

ప్రప్రథమముగా తల్లిదండ్రులచే నొసంగబడిన వ్యవహారనామముతో తృప్తిజెందక మార్పుజేసికొనుచుందురు. ఇట్టి క్రమ మక్రమము. ఇట్లుగా మార్పుచెందిన నామముతో నెట్టి ప్రయోజనము లేదు. వ్యవహారనామమనగా లోకవ్యవహారమునకై ప్రథమముగా నొసంగబడినదని కాని, దేశకాలపరిస్థితుల ననుసరించి సంఘ గౌరవములకొరకు మార్చుకొనిన నామముకాదని భావము.

గృహేరాశే రప్రధానతా. ౮౪

గృహవిషయమున నామనక్షత్రము ననుసరించి రాశి కల్పనజేయుట యనవసరమగుచున్నది. గణితభాగమువరకు నామము, నామనక్షత్రము

చాలును. క్వాచిత్కముగా రాశిని ముహూర్తమున గ్రహింపనగును.

తతో బ్రహ్మస్థానే గృహమ్. ౮౩

గృహవిషయమున రాశికిగల యప్రధానతను గుర్తించిన కారణమున బ్రహ్మ స్థానమునందు గృహమును నిర్మించుట కభ్యంతరము లేకపోవు చున్నది. అనగా 'రాశికల్పనం మమ నేష్టమితి పూర్వోక్తం.'

వైశాల్యే షోడశాంశ పరిమితగృహ ముత్తమోత్తమమ్. ౮౪

గృహార్థమైన భూవైశాల్యమునందు షోడశాంశ పరిమితముగా గృహ మును నిర్మించుట యుత్తమోత్తమము. ఈ విధానమున వర్గధర్మముల పూర్తిగా పాటించి గృహముల నిర్మింపవచ్చును. వర్గ ధర్మములను పూర్తిగా పాటించుట ముఖ్యమని భావము.

ద్వాదశాంశ ముత్తమమ్. ౮౫

భూవైశాల్యమునందు ద్వాదశాంశపరిమితముగా గృహము నుంచుట యుత్తమము.

అష్టమాంశంచ మధ్యమమ్. ౮౬

వైశాల్యమునం దష్టాంశపరిమితముగా గృహమునుచేయుట మధ్యమము.

అపరం త్వధమమ్. ౮౭

పూర్వోక్తభాగమానముల నతిక్రమించిన గృహము సామాన్య మగుచున్నది. వైవిధానమున కర్తలకు శత్రుత్వ మిత్రత్వములను, ధన భావాభావములను సులభముగా సమన్వయింపవచ్చును. అటుల సమ న్వయింపబడిన గృహము శుభప్రదమగునని భావము.

ఈషన్మూలదిశోన్నత మహీ ర్లక్ష్మీః. ౮౦.

గృహావరణము కొలదిగా మూలదిక్కులైన దక్షిణపశ్చిమములు తత్సంబంధములైన నైరృత్యాగ్నేయవాయవ్యములయం దున్నతముగా నుండిన లక్ష్మీప్రదమగును.

దిగభిముఖమహీ ర్యోగ్యా. ౯౧

పూర్ణముగా దిక్కుల కభిముఖమైన గృహభూమి యోగ్యమైన దగు చున్నది.

ఈశాభిముఖేపి. ౯౨

కొలదిగానైనను గృహభూమి ఈశాభిముఖముగలదైన యోగ్యమైన దగుచున్నది.

భిన్నేఽపి గృహ ముచితాచ్చ. ౯3

గృహభూమి యాగ్నేయాభిముఖముగలదైనను నందు గృహము నుచితరీతిని నిర్మింపవలయును. ప్రాగ్దక్షిణముల కాగ్నేయమే యాగ్నేయ మగును. పశ్చిమోత్తరములకు వాయవ్య మాగ్నేయమగుచున్నది.

మహీముఖం మార్గానుసరణమ్. ౯౪

గృహభూములకు ముఖనిర్ణయము మార్గముల ననుసరించియుండును. అనగా గృహభూమి కే దిశయందు మార్గముండునో 'నా మార్గమున్న దిశయే భూమికి ముఖమగును. గృహముఖ మిూ ముఖము ననుసరింప కుండినను ప్రమాదములేదు. అనుసరించిన విశేషమే యగును.

ది కూప్యార్యాచ్చ. ౯౫

భూమికి దిశలను సూర్యునిబట్టి నిర్ణయింపవలెను.

ప్రాగీశోత్తర పశ్చిమేషు చ కూపః. ౯౬

గృహభూమియందు ప్రాగీశోత్తర పశ్చిమ దిశలయందు కూపము నుంచవలయును.

న తు గృహాత్. ౯౭

కూపములు గృహముఖముల ననుసరించుటలేదు. గృహాభిముఖ మును తూర్పుగా నిర్ణయించి తదనుసరణముగా కూపము నుంచరాదు. అదియునుగాక క్షేత్రమునందు గృహము నెచ్చటనో నిర్మించుకొని యా

గృహమున కుచిత దిక్కున కూపమున్నదని భావించుట యవివేకము. కూపములు గృహముల ననుసరించుట యన గృహ సంగమభిత్త్యాది బాధారహితములు గావలయునని భావము.

న కూప మావరణ మధ్యేతు. ౯౮

కూపముల నావరణ మధ్యప్రదేశములయందు త్రవ్వరాదు. ధన నాశకములగును.

నేతర దిక్ష్వపి. ౯౯

గృహావరణమునం దాగ్నేయ దక్షిణ నైరృతి వాయవ్య దిశల యందు కూపము వినాశమునకు గారణమగుచున్నది. దుష్టదిక్కులయం దలి కూపము గుణవిఘాతకము, దోషవర్ధకము జేయునది యగును. ఇది గృహదోషములలో ముఖ్యమైనదనిగూడ భావింపవలయును.

జలమార్గస్త్వగ్రదిక్కుచ. ౧౦౦

గృహావరణమునందలి జలమగ్రదిక్కులైన ప్రాగీశోత్తర దిశలకు ప్రవహించిన శుభమగును. ఉక్తమునకు క్వాచిత్కముగా వ్యతిరేకమైనను ప్రమాదములేదు.

ప్రాచ్యాం స్నాన గృహమ్. ౧౦౧

ఆవరణమున దూర్వుదిశయందు స్నానగృహమును నిర్మింపవలయును.

పాకసదస మగ్నౌ. ౧౦౨

ఆగ్నేయమునందు పాకగృహము నుంచవలయును.

యమేచ శయనమ్. ౧౦౩

దక్షిణమున శయనగృహము నుంచవలయును.

శస్త్రంచ నైరృత్యామ్. ౧౦౪

నైరృతియందు శస్త్రగృహము నుంచవలయును. గృహానుబంధము లైన యాయుధసామగ్రిని యుంచుట కనువగును. వైద్యవిదులకు శస్త్ర

చికిత్సా గృహమును నైరృతియం దుంచుట యుత్తమమగుచున్నది. వర్గ దృష్టిని బాటింపవలయును.

పరుణేచ భోజనమ్. ౧౦౫

పశ్చిమదిశయందు భోజనగృహము నుంచవలయును.

పశుంచ వాయవ్యామ్. ౧౦౬

వాయవ్యదిశయంయ పశువులగృహము నుంచవలయును.

హాటక ముదీచ్యామ్. ౧౦౭

ఉత్తరమున ధనధాన్య గృహము నుంచవలయును.

దేవమీశే. ౧౦౮

ఈశాన్యమున దేవతాగృహము నుంచవలయును. అష్టదిక్కులా ననుసరించిన గృహములు నైమిత్తికము లగుచున్నవి. నైమిత్తికములు మహారాజుల కుచితములు. దద్భిన్నులకు తత్తత్కార్యము లర్హాగృహము నందే దర్శింపవలెను.

వితత్సర్వశాలాసు ద్రష్టవ్యామ్. ౧౦౯

పూర్వోక్తగృహముల నన్నిశాలలయందును నిర్మింపవచ్చుననిభావము. అనగా నా సౌకర్యముల బొందవచ్చునని భావము.

భూమేరేకద్విత్రిదిక్షు మార్గైశ్శ్రేష్ఠత్వమ్. ౧౧౦

గృహ క్షేత్రమున కొకటి రెండు మూడుదిక్కుల యందు మార్గ ముండుట శ్రేష్ఠత్వమునకు కారణమగుచున్నది.

చతుర్మార్గావృతభూమిర్న వాసయోగ్యా. ౧౧౧

గృహక్షేత్రమునకు నాలుగు దిశలయందును మార్గము లుండుట నివాసమున కనర్హమగుచున్నది. ఈ విధానము మహారాజ గృహభూముల కును దేవాలయావరణములకును యోగ్యమగుచున్నది.

దేవాలయములకును, మహారాజగృహములకును నాలుగు దిశల యందును మార్గములుండునట్లు జూడవలయును. ఏలనన : దోషమైన దేవాలయాదులనీడను పరిహరించుటకును, అతి విస్తృత విశాలాదులచే నొప్పారు రాజగృహముల దృష్టినుండి సామాన్య గృహముల దప్పించుట కును వీలగుచున్నది. ఇట్టి యసామాన్యవిషయము సామాన్య భూముల కనవసరమగుటను దోషముగా గుర్తింపబడినది. దృష్టి యనగా 'పారు' అని భావము.

న యజ్ఞభూమిః. ౧౧౨

యజ్ఞయాగాదికముల నిర్వర్తించిన భూమియందు గృహ నిర్మాణము జేయరాదు. పుష్కరకాలవిరామమున యజ్ఞభూమి గృహముల కనువగు చున్నది.

గో భూమిరపి. ౧౧౩

చాలకాలము గోవులను నివసింపజేసినభూమియందు గృహము గట్ట రాదు. అనగా గోశాలలని భావము. దీనికిని పుష్కరకాల విరామ ముండవలయును.

న పశువిశసనాచ. ౧౧౪

నియతముగా పశువధజేయుచుండెడి భూమియందు గృహము నుంచ రాదు. పుష్కరకాలవిరామమున భూమిని గ్రహింపవచ్చును.

న దేవాలయ పరిసరాచ. ౧౧౫

దేవాలయ పరిసర ప్రదేశములయందుగూడ గృహ నిర్మాణము జేయ రాదు. దేవాలయము మార్గాంతరితమైన పరిసరమైనను పనికివచ్చును.

న నకంటక వృక్షా చ. ౧౧౬

కంటక వృక్షములుగల భూమియందు గృహమునుంచరాదు. సంస్కా రమున గ్రహింపవచ్చును.

హరిద్రా కదళీతాళాఽర్కాస్న్వాయం
ప్రజాఽపి శోక భయప్రదాః. ౧౧౭

పసుపు, కదళీ తాళజాతులు, జిల్లేడు, ఉమ్మెత్త శిరచ్ఛేదిత దగ్ధవృక్షములు గృహావరణమునం దుండరాదు. అన్నావృక్షములను ఛేదించి గృహమును భద్రపరుపవలయును. ప్రజోపయోగముకొరకైన ధర్మవృక్షముల నరుకరారు. దేవతావృక్షములను నరుకరాదు.

పున్నాగాఽశోక తిలక వకుళ చంపక దాడిమీ
పిప్పళీ ద్రాక్షా పూగపనస సరోజ గృహ మల్లికా
పాటలీజాతీ నారీకేళతృణవృక్షాః గృహాఽవరణే మంగళప్రదాః. ౧౧౮

పై వృక్షములు గృహావరణమునం దుండిన మంగళప్రదమగు చున్నవి. 'సర్వత్ర పనసశ్శస్తః' అను ప్రమాణము ననుసరించి పనస వృక్షమావరణమున నెచ్చటనున్నను ప్రశస్తమగుటచే విధిగా పనసను గృహావరణమునం దుంచవలయును.

న కూప సంఖ్యా నియమః. ౧౧౯

గృహావరణమునందు కూపముల సంఖ్యకు నియమము లేదు. అనగా సౌకర్యముగా నెన్నిటినైనను నుంచవచ్చును.

దుష్టదిక్కూ పోచ్చాటసం న దోషాయ. ౧౨౦.

దుష్ట దిక్కులయం దుండిన కూపములను పూడ్చుట కభ్యంతరము లేదు. దోషముగాదు. క్వాచిత్కముగా సౌమ్యదిక్కుల యందలి కూపములనుకూడ గృహ సౌకర్యముల ననుసరించి పూడ్చినను ప్రమాదము లేదు. ప్రజోపయోగముకొరకైన కూపముల బూడ్చరాదు. అనగా ధర్మార్థకములైనవి పూడ్చరాదని భావము.

తదామూలాగ్రాత్. ౧౨౧

అనవసరమని భావించిన కూపములను పూర్తిగా శోధించి తీసివేయ వలయును. అనగా ననిషిద్ధ కూపమునైనను గృహసౌకర్య బాధకమైన పూడ్చినను ప్రమాదముగాదని భావము.

న కేవలం మృత్పూరణమ్. ౧౨౨

కూపముల బూడ్చుసందర్భమున పూర్తిగా శోధించక మట్టిచే పూరించుట పూడ్చుటగాదని భావము.

కీల కేశాస్థి శుద్ధ్యర్థం భూ శోధనమ్. ౧౨౩

ఇనుపమేకులు, వెండ్రుకలు, శల్యములు మొదలగు నమంగళ ద్రవ్యముల శోధించి గృహభూమిని పరిశుద్ధిచేయవలయును.

విపరం పురుషేణ వా తదర్ధమ్. ౧౨౪

భూ శోధనకై పురుష ప్రమాణమునగాని, తదర్ధప్రమాణమునగాని భూమిని త్రవ్వవలయును.

పాషాణసికతాంబుభిః పూరయేత్తచ్చ. ౧౨౫

భూశోధనకై త్రవ్విన గుంటను రాళ్లు, యిసుక, నీటిచే పూరింపవలయును. ఈ విధానమున నెట్టి భూమియైనను దృఢమగును.

హస్తద్వయం పురుషమానమ్. ౧౨౬

హస్తద్వయముచేత పురుష ప్రమాణమగును. అనగా డెబ్బదిరెండంగుళముల మానము పురుషప్రమాణ మగుచున్నదని భావము.

న పురుషాథఃస్థితశల్యాదీనాంచ దోషః. ౧౨౭

పురుషప్రమాణమున కధికమైన లోతునందుగల శల్యాదికముల దోషము మానవులకు వర్తించుటలేదు.

న భ్రాత్యాణా మపసవ్య స్థితిః. ౧౨౮

అన్నదమ్ములమధ్య గృహమునుగాని స్థలమునుగాని యపసవ్యముగా విభజించుకొని యనుభవింపరాదు. ఇట్టి నియమము పారంపర్యమునకే యొప్పుచున్నది. అనగా పిత్రీయమని భావము.

నాఽవిభక్తభూమౌ గృహమ్. ౧౨౯

సోదరుల మధ్యగాని యితరమునగాని విభక్తముకాని భూమియందు గృహారంభము జేయరాదు. విభక్తకర్మయందు వ్యత్యాసము సంభవించిన నారబ్ధగృహధర్మములైన వర్గవిధానాదులు వ్యత్యాసము జెందును. క్వాచిత్కముగా వ్యత్యాసము ప్రమాదకారణము కావచ్చును. కావున భూమికి స్పుటముగా నెల్లలుతేల్చి వర్గధర్మమెరిగి గృహారంభముజేయవలయును.

ఆపరణ విభాగేచ నియమః. ౧౩౦.

పిత్ర్యమైన నొక స్థలమునుగాని యందుండిన గృహమునుగాని అన్నదమ్ములు యథేచ్ఛగా పంచుకొనరాదు. జ్యేష్ఠ కనిష్ఠ క్రమము ననుసరించి చేయవలయును. జ్యేష్ఠులు వరుసగా దక్షిణ పశ్చిమ దిశలయందును, కనిష్ఠులు వరుసగా ప్రాగుత్తరములయందును నివసింపవలయును. ఇచ్చట దిశలకే ప్రధానముగలదు. కుడి యెడమలతో ప్రయోజనము లేదని భావము.

న గ్రామేవా కర్తృత్వేపి. ౧౩౧

గ్రామమునందును స్వార్జితమునందును జ్యేష్ఠ కనిష్ఠానుసరణములైన దిశాక్రమములతో బనిలేదు. ఒకే గ్రామమునందు పిత్రార్జితములైన భూ, గృహములను జ్యేష్ఠకనిష్ఠత్వములతో బనిలేక విభజించుకొనవచ్చును.

యమ పశ్చిమయో రగ్రజానామ్. ౧౩౨.

పిత్రార్జితము లొకేచోట ననగా మార్గాభ్యంతరము కాకుండినంత వరకు గలవగుచునుండగా నగ్రజులు దక్షిణ పశ్చిమములయందే యుండవలయును. ఇటులనే పిత్రాదులకుగూడ నూహించుకొన నగును.

మార్గో ద్వివిధః సౌరశ్చాంద్ర మస ఇతి. ౧33

మార్గములు రెండు విధములు. అవి సౌరమార్గము, చాంద్ర మార్గము లగుచున్నవి.

పూర్వాఽపరవ్యాప్తస్సారః. ౧౩౪

తూర్పునుండి పశ్చిమమునకు వ్యాపించుచున్న మార్గము సూర్య మార్గ మగును.

దక్షిణోత్తరవ్యాప్త శ్చాంద్రః. ౧౩౫

దక్షిణమునుండి యుత్తరమునకు వ్యాపించుచున్న మార్గము చంద్ర మార్గ మగును.

ఇన భాగత్రయ మధ్యే దోషః. ౧౩౬

సూర్యమార్గముయొక్క వెడల్పును మూడు సమభాగములు జేయగా మధ్యభాగమును దోషభాగముగా గుర్తింపవలయును.

శశి పంచకేపి మధ్యః. ౧౩౭

అటులనే చంద్రమార్గము నైదుభాగములు జేయగా మధ్య భాగము దోషభాగ మగుచున్నది.

మార్గ అన్య దీర్ఘమార్గేణ వా
గ్రామాంతర మార్గేణ వాఽభ్యంతరితశ్చే న్నమార్గవేధా. ౧౩౮

ఒక మార్గ సంబంధమైన వేధ, యన్య దీర్ఘమార్గముచేత గాని, గ్రామాంతరము వ్యాపించిన మార్గముచేతగాని యడ్డుపెట్టబడిన యెడల లేదు.

మార్గో దీర్ఘశ్చే దభ్యంతరమార్గో
హ్రస్వశ్చే ద్వేధా. ౧౩౯

ఒక మార్గము దీర్ఘమైన దగుచు దాని నడ్డెడు మార్గము హ్రస్వమైనదైన మార్గవేధ గలదు.

మార్గో హ్రస్వశ్చే దభ్యంతరమార్గో దీర్ఘశ్చే న్నవేధా. ౧౪౦

ఒక మార్గము హ్రస్వమైన దగుచు దాని నడ్డెడు మార్గము దీర్ఘమైనదైన మార్గవేధ గలుగుటలేదు.

మార్గాఽభ్యంతర మార్గయో స్తుల్యత్వేచవేధా. ౧౪౧

మార్గాభ్యంతర మార్గములు రెండును పరస్పర తుల్యమానము గల వైన మార్గవేధగలుగుచున్నది.

మార్గా అన్య మార్గై రసభ్యంతరితాశ్చే న్మార్గవేధా. ౧౪౨

మార్గము లన్యమార్గములచేత నడ్డుపెట్టబడనివైనచో మార్గవేధను జేయుచున్నవి.

తయో రభ్యంతరసమాప్తౌ లంబకోణే వేధాద్విధా. ౧౪౩.

రెండు మార్గములయొక్క పరిసమాప్తియందు పరస్పరాభ్యంతర ములు గలవగుచునుండ లంబకోణము లేర్పడినయెడల మార్గవేధ ద్వివిధ ముగా వ్యక్తమగుచున్నది. ద్వివిధ మనగా ద్విముఖ మని భావము.

న దీర్ఘకోణే వేధా. ౧౪౪

రెండుమార్గముల పరిసమాప్తమునందు పరస్పరాభ్యంతరముగలవగుచు సమాప్తియందు దీర్ఘకోణ మేర్పడినయెడల మార్గవేధ జనించుట లేదు.

సమాప్తౌ హ్రస్వకోణే వేధా ద్విధా. ౧౪౫

రెండు మార్గములయొక్క సమాప్తియందు పరస్పరాభ్యంతరమున హ్రస్వకోణ మేర్పడినయెడల మార్గవేధ ద్వివిధముగా వ్యక్తమగు చున్నది.

సమార్గే వర్తులే వేధా. ౧౪౬

మార్గము గుండ్రముగా నమచుచుండిన దానియం దేర్పడు ఋజు రేఖా ఖండములదృష్టి మార్గవేధకు కారణము కాదు. అభ్యంతర మార్గము గుండ్రముగానుండి యభ్యంతరమునందు లంబకోణ మేర్పడి నను మార్గవేధ జనించుటలేదు.

న వక్రేపి. ౧౪౭

మార్గము వక్రముగా నమచుచున్నయెడల మార్గమునందలి ఋజు రేఖాఖండములయొక్క దృష్టి నేధను జనింపజేయుట లేదు.

స పర్వత తటాక ప్రవాహా మభ్యంతరే వేధా. ౧౪౮

పర్వతమురొక్కగాని, తటాకమురొక్కగాని, ప్రవాహమురొక్కగాని యభ్యంతరమునందు మార్గవేధ గలుగుట లేదు. అభ్యంతరమునందు వేధ సమయునని భావము.

న విష్ణుపృష్ఠే గృహమ్. ౧౪౯

విష్ణుపృష్ఠభాగమునందు గృహము గట్టరాదు.

మార్గాభ్యంతరేవా త్రింశద్ధస్తాంతరేచ గృహమ్. ౧౫౦.

విష్ణుపృష్ఠమునందే గృహమును గట్టవలసిన మార్గాభ్యంతరమునందుగాని, ముప్పది హస్తములు లేక గజముల యంతరమునందుగాని కట్టవలయును.

న రుద్ర దృష్టౌ. ౧౫౧

ఈశ్వర దృష్టియందును గృహమును గట్టరాదు.

మార్గాభ్యంతరేవా శతహస్తాంతరేపి గృహమ్. ౧౫౨

ఈశ్వర దృష్టియందు గృహము నుంచవలసిన మార్గాభ్యంతరమునందుగాని, నూరు హస్తముల యంతరమునందుగాని యుంచవచ్చును.

శక్త్యేర్వింశతిః పార్శ్వే. ౧౫౩

శక్త్యాలయములకు పార్శ్వమునందు దోషము. పార్శ్వములయందు యిరువది హస్తముల విరామమైనను నుండవలయును.

అభావే మార్గాభ్యంతరమ్. ౧౫౪

విరామభూమి లేనపుడు మార్గాభ్యంతరమైన నుండవలయును.

గోపుర ధ్వజాదీనాంచ చ్ఛాయా దోషా. ౧౫౫

దేవాలయ గోపుర మంటప ధ్వజాదులయొక్క నీడ గృహావరణములకును వానికంటె నధికముగ గృహములకును దోష మగుచున్నది. దీని వలన వంశములు వృద్ధిజెందవు.

స మార్గాఽభ్యంతరేతు. ౧౫౬

మార్గాభ్యంతరమునందు దోషమగుట లేదు.

అభావే ద్వితీయ తృ తీయ యామ చ్ఛాయా చ దోషా. ౧౫౭

మార్గాభావమునందు రెండుమూడు ఝాములయందైన నీడ దోష మును జేయుచున్నది. అనగా ఉదయమున 9 గంటలనుండి మధ్యాహ్న మున 3 గంటలవరకునైన నీడ దోష మగుచున్నదని భావము.

నాఽఽద్యం తేతు. ౧౫౮

ప్రథమాంత్య యామములకు సంబంధించిన ఛాయ దోషమును జేయుట లేదు.

స తు దేవాభి ముఖ్యమ్. ౧౫౯

మార్గాభ్యంతరముండియు గృహాభిముఖమును దేవాభిముఖమునకు సరిజేయరాదు. గృహమును దేవతాగర్భమునకు పార్శ్వగతమగునట్లు జూడవలయును.

ఆలయ భిత్తి దృష్టిర్గ్రాహ్యా. ౧౬౦

అభిముఖ సందర్భమున నాలయభిత్తి దృష్టితో గృహభిత్తిని సామ్యముజేసిన దోష మగుటలేదు.

సుఖార్థినో నేచ్ఛంతి దాన ద్రవ్యాణి. ౧౬౧

దానముగా నీయబడిన ద్రవ్యముల ననగా సత్రములు వనములు మొదలగువానిని వృద్ధిని గోరువారు వానిని క్రయమంది ననుభవింపవల యునని గోరరాదు. అవి వంశక్షయ కారకము లగుచున్నవి.

స ధర్మశాలా నివాసంచ. ౧౬౨

ధర్మగృహములయందు దీర్ఘకాలము సుఖము గోరువారు నివసింప రాదు. నివాసము వృద్ధి నిరోధక మగుచున్నదని భావము.

ఉచిత విధానై స్తతః గృహమ్. ౧౬౩

పూర్వోక్తోచితముల నన్నిటిని లెస్సగా నెరిగి గృహ నిర్మాణమును జేసికొనవలయును. అట్టి గృహములే నివాసార్హము లగుచున్నవి. తల్లి దండ్రులు శాస్త్రబద్ధమైన గృహమును నిర్మించిన యందలి నివాసము వారలకేగాక, సంతానమునకు గూడ నొప్పగుచున్నది. అట్టి శాస్త్ర గృహము భ్రాతలమధ్య విభక్తమైనను విభక్తభాగములు మార్పు జెందనంతవరకు నివాసార్హము లగుచున్నవి. ఇట్టి విభక్తగృహముల యందలి గృహ భాగములు కర్తృత్వముల ననుసరించి విరోధ దిగ్గతము లైనను దోషము లగుటలేదు. అవిభక్త గృహ మశాస్త్రీయముగా నిర్మింపబడినను, విభక్త భాగములు పున స్సాకర్యార్హపూర్వకముగా నిర్మాణోన్ముఖములైనను కర్తృత్వముల యందలి వర్గవిరోధము బాధించును. గృహమునకు మాతృస్తన్యతుల్యత్వ ముండినను గృహము కల్పితము గాపున గృహమునొక్క- పునఃపరిశీలనమునందు కర్తృత్వముల విచారించుకొనవలసియున్నది.

సమభూమి ర్వేషాం యోగ్యా. ౧౬౪

నిమ్నోన్నతములు లేని సమతలప్రదేశము సర్వుల కుచిత మగుచున్నది.

సర్వ వర్ణాఽపి. ౧౬౫

భూవర్ణములతో బనిలేక నన్నివర్ణములవారికిని నన్ని వర్ణములుగల భూము లుచితము లగుచున్నవి. వర్ణాంతరత్వముతో బనిలేదు. ఈ విషయము సామాన్య మని భావము.

సర్వదిజ్గివాసా చ యోగ్యా. ౧౬౬

అన్ని వర్ణములవా రన్నిదిక్కు-లయంధును నివసింపవచ్చును. 'ఏతే మూలవాసినః' అను ప్రమాణములు సామాన్యములు. ఎవ రెచ్చట నివసించినను వర్గాశ్రయులు మాత్రము గావలయునని సిద్ధాంతము.

నాఽన్యక్షేత్ర జలం స్వక్షేత్రాచ్చ. ౧౬౭

ఇతరుల గృహావరణములకు సంబంధించిన జలమును తమ యావరణ ములనుండి ప్రవహింపనీయరాదు. దీనివలన కలహము, ప్రమాదము గలుగుచున్నది.

సాధకస్య **పురః** సాధ్యవర్గం ధనమ్. ౧౬౮

సాధకునియొక్క ననగా కర్తయొక్క వర్గసంఖ్య నొకచోటనుంచి దానికి ముందు సాధింపదగిన వర్గసంఖ్య లేక దిశసంఖ్యనుంచి యా మొత్తమును యెనిమిదిచే భాగింపగా మిగిలిన శేషము ధనమునకైన సంఖ్య యగుచున్నది. ఎట్లనగా : 'అ'వర్గజుని వర్గము సాధకవర్గము లేక కర్తవర్గ మగుచున్నది. సాధ్యవర్గము సాధింపదగిన వర్గ మగుచున్నది. 'అ' వర్గముయొక్క సంఖ్య యొకటి యగును. దాని ముందు సాధింప దగిన వర్గము 'అ' వర్గమేయైన దాని సంఖ్యగూడ నొకటియే యగును. అనగా నా మొత్త మేకాదశ మగుచున్నది. ఈ సంఖ్యను యెనిమిదిచే భాగింపగా మూడు శేషమగును. ఆ శేషమే ధన మగుచున్నది. ఇటు లనే నన్ని వర్గస్థానములకు ధనమును సాధించుకొనవచ్చును.

తద్వ్యత్యయా దృణమ్. ౧౬౯

ధనాగతమునకై నేర్పడిన విధానమునకు పూర్తిగా వ్యతిరేక విధా నము ఋణసాధన కగుచున్నది. అనగా సాధ్యవర్గము సాధక వర్గము గాను, సాధక వర్గము సాధ్యవర్గముగాను మారును. ఇటుల మారిన సంఖ్యను తిరిగి యెనిమిదిచే భాగింపగా మిగిలిన సంఖ్య ఋణసంఖ్య యగును. ఎట్లనగా : 'అ' వర్గమునకు సాధించిన సంఖ్యను వ్యత్యయించి యెనిమిదిచే భాగింపగా తిరిగి మూడే శేష మగుచున్నది. అనగా 'అ' వర్గమునకు ధనము ఋణముగూడ మూడే యగుచున్నది. అనగా ధన ఋణములు సమానములని భావము. అనగా స్వ వర్గములయం దెప్పు డును ధన ఋణములు తుల్యములుగా నుండును. సర్వ సమాన మే స్వవర్గ లక్షణ మగును. ధన సాధనకైన సంఖ్యను వ్యత్యయిం మిదిచే భాగించి నితర వర్గములకు ఋణములను సాధించుకొ

యథా గ్రహాణాం స్థితిర్విహితా
తథా గృహే కర్త్రాణా మపి. ౧౭౦

గ్రహముల కాధిపత్యానంతరము స్థితి లేక ప్రదేశమెంత ముఖ్యమో గృహవిషయమున కర్తృత్వానంతరము ప్రదేశజ్ఞాన మంత ముఖ్యమగు చున్నది. అనగా గ్రహములకు యోగాధిపత్యము లుండియు స్థితిమూల ముగాని భాసింపనట్లు గృహనిర్మాణమున కుచితకర్తలుండియు ప్రదేశ మున నెచ్చట గృహనిర్మాణమును జేయవలయుననునది తెలియనిచో కర్తృత్వ ప్రయోజనము వ్యర్థమగుచున్న దని భావము. కావున కర్తలు శంకారహితులై వివాహోన్ముఖు లగునటుల గృహనిర్మాణోన్ముఖులు గావలయును. 'రాశికూటాదికం సర్వం దంపత్యోరివ చింతయేత్' అను ప్రమాణమునందలి రాశికూటాదులను ప్రమాణముగా గ్రహింపకున్నను, దంపతులకు వివాహ మెంత ముఖ్యమో గృహముకూడ నంతే ముఖ్య మనియు, శుభదాయకమనియు గ్రహించుట యుక్తమైనదని భావము.

అస్మిన్ శ్రీ పోతుకూచి వేంకటేశ్వరదైవజ్ఞ విరచితే
వాస్తువిద్యామహోదధౌ 'కుత్ర గృహం కుర్యాత్'
ఇతి ద్వితీయః ప్రశ్నః.

—:—

వాస్తు విద్యా మహోదధి

(సాంధ్ర వివరణ వాస్తుశాస్త్ర సూత్రములు)

*

కథం గృహం కుర్యాత్

*

అథ రచనా కౌశల్యాచ్చ శాలా. ౧

ప్రదేశజ్ఞానానంతరము రచనాకౌశల్యమున శాల యేర్పడుచున్నది. అనగా నిర్మాణవిధానముల ననుసరించి శాలను నిర్మింపవలయునని భావము.

శాలానామ గృహమ్. ౨

శాల యనగా గృహము. శాలా గృహము లభేదములని భావము.

తదాయామ విశాలాభ్యాంచ సృజ్యతే. ౩

గృహ మాయామవిశాలములనుండి సృజింపబడుచున్నది.

విశాల త్వా చ్ఛాలా. ౪

విశాలమువలన శాల యగుచున్నది. గృహమునకు విశాలము చాల ముఖ్యమగుచున్నది. విశాల హీనాధిక్యములు శాలాధర్మవిరుద్ధములు. అనగా విశాలము వలననే గృహ మేర్పడుచున్నది.

ఆయామో నామ తులా. ౫

ఆయామ మనగా తుల. ఆయామ తుల లభేదములని భా

సాతు ద్వార కాష్ఠ భాగైశ్చ. ౬

తుల ద్వార కాష్ఠ భాగసంయుతమైన దగుచున్నది. తుల గృహాదైర్ఘ్య మును వ్యక్తపరుచుచుండును. తుల విశాలము నాశ్రయించి సంచరించు చుండును.

తుల్యత్వా త్తులా. ౭

తుల్యత్వమున తుల యగుచున్నది. అనగా పూర్వోక్తములైన ద్వార కాష్ఠ భాగములకు పరస్పర తుల్యత్వము గలదనిభావము.

సాత్వ స్థిరా. ౮

తుల యస్థిరమైనది. కర్తలను ప్రదేశమును పరిసరమును ననుసరించి మార్పు జెందుచుండును. అనగా కర్తృ ప్రదేశ పరిసరములయొక్క యోగ్యానువర్తి యగుచున్నదని భావము.

విశాలంతు స్థిరమ్. ౯

గృహవిశాలము స్థిరమైనది. కర్తృ ప్రదేశ పరిసరముల ననుసరించి మార్పు జెందదు. విశాలహీనమున శాలాహీనము గలుగుచున్నది. గృహ రచనయందొక ధర్మము స్థిరముగాను, రెండవ ధర్మ మస్థిరముగాను నున్నది. స్థిర ధర్మమున కందరు నర్హులుగావలయుననియు, నస్థిరము కర్తృవశము గావలయుననియును భావము. స్థిరాస్థిరములయొక్క వృద్ధి విషయము లుత్తరోక్తము లగును.

తదల్పా ద్రాజపర్యంత మేకమానమ్. ౧౦

గృహవిశాలమును సామాన్యమానవుని మొదలు మహారాజువరకు స్వామ్యనాధికరహిత మానముగా గూర్పవలయును. ఒకే విధానమునను, వర్తిత్వమునను దానికింత ప్రాధాన్యమబ్బినది.

రాజ్ఞాంతు వ్యత్యాసమ్. ౧౧

రాజ గృహములయందు విశాలము మార్పు జెందుచుండును. ఏకమానమున విశాలముండునని భావము.

తతస్తేషామతివిస్తృతం విశాలమ్. ౧౨

ప్రజాపాలనము జేయవలసిన మహారాజుల గృహము లతి విస్తృతమైన మానమున విశాలము నుంచవలయును. అసంఖ్యాకముగా దాసదాసీ జనాక్రాంతమగుచు నుండు సదారాజమందిరము. జనసమ్మర్దమున రాజ లాంఛనములకుగాని, మర్యాదలకుగాని గృహ మసౌకర్యముగలది కాకూడదు. అందులకై రాజమందిరములు, తదాశ్రయులు పరివారకులు నైన మంత్రి పురోహితాదుల గృహములు అతి విస్తృతముగా గృహ విశాలముగలవై యొప్పుచున్నవి. రాజాశ్రయు లందరకు నా గృహములు నైమిత్తికములుగాని నిత్యములు గావు. రాజకార్య నిర్వహణ ముండు కాలమువర కా గృహములుండి తరువాత విముక్తము లగుచున్నవి.

తత్సహ జమేవ. ౧౩

రాజకార్యముల యందుండిన రాజాశ్రయులు రాజమందిరముల యందుండి యనంతరము రాజమందిరముల యధికారములతోడ విసర్జించి నిత్యగృహములకు సంబంధించిన వారగుట సహజమేనని భావము.

రాజపర్యంతాః విస్తారాధికం నేచ్ఛంతి. ౧౪

మహారాజులు కానంతవరకు నైన జనము ననగా దరిద్రుడైనను భాగ్యవంతుడైనను విస్తారాధిక గృహమును గోరుటలేదు. ఎంత భాగ్యవంతుడైనను మహారాజు గాజాలడు. భాగ్యవంతుడు తన కుపయుక్తులైన పరిజనమును మాత్రమే పోషింపగలడు. మహారాజు ప్రకృతోపయోగముగాకపోయినను దేశరక్షణమును గుర్తించి వేలాదిసైనికులను పోషించుచుండును. ఈ తారతమ్యము పాటించి గృహముల నిర్మించుకొనవలయును.

తత్పర్యంతానాం నివాసార్థం గృహమ్. ౧౫

మహారాజ పర్యంతమైన సర్వజనులకు గృహము
నిర్వహణమునకే నని తెలియుచున్నది. మహారా

గృహస్థాశ్రమమును నిర్వహించుట లేదా? యనుప్రశ్నకు మహారాజులకు ప్రజాపోషణము ముఖ్యము. తరువాత గృహస్థాశ్రమ నిర్వహణము. గృహస్థాశ్రమమెట్లున్నను ప్రమాదము లేదను భావముకాదు. ఏదియును ప్రజాపాలనమునకు లోబడియుండును. ప్రజాపాలనమునకు మహా గృహములు కావలయును. గృహస్థాశ్రమమున కుచితమైన గృహములు చాలునని భావము.

తతస్తచ్ఛాస్త్రమస్తి. ౧౬

ఆ కారణమున నా గృహమునకు శాస్త్రముగలదు. ఒక మహారాజెంత భూమినైనను పరిపాలింపగలడు. ప్రజ కోట్లకొలదియుండును. ఒక్కనికగు నియమములకంటె ప్రజాబాహుళ్యమునకైన నియమములు బహుళముగానుండును. శాస్త్రమెప్పుడును సర్వోపయుక్తమై కొన్నివిషయముల ప్రత్యేకమై యుండవచ్చును. కావున సర్వోపయుక్తమునకును, గృహస్థాశ్రమ నిర్వహణమునకును నొక గృహమునకు మరియొక గృహము వ్యతిరేకింపకుండుటకును సర్వ విషయములు సమన్వయింపబడుట కొక శాస్త్రమవ్యాదకలదని భావము.

విశాల విస్తార వ్యాసార్జవః గర్భపర్యాయాః ౧౭

విశాలమన్నను విస్తారమన్నను వ్యాసమన్నను అర్జు యన్నను గర్భమునకు పర్యాయ నామములు. 'అర్జు' అనుశబ్దము గృహ విధానమునకగు సాంకేతిక శబ్దము. అదియును ప్రాంతమునకు సంబంధించినది కావచ్చును. గృహవిషయమున 'తులాకారులు' ప్రస్ఫుటమైన సాంకేంతిక శబ్దము లగుచున్నవి.

విస్తారాయామౌ గర్భస్య ముఖ్యాంగౌ. ౧౮

[illegible]మములు రెండును గర్భమునకు లేక గృహమునకు

[illegible]చున్నవి.

హస్తచతుష్టయా త్సర్వేషాం గర్భః. ౧౯

సర్వజనులకు గృహగర్భమును నాలుగు హస్తముల మానమునసే జేయవలయును. 'చతుర్హస్త ప్రమాణేన కర్తవ్యం గృహగర్భకం' అను ప్రమాణ మనుసరింపబడినది. గర్భము గృహమున ప్రధానము.

సచ సత్వేకో భాగః. ౨౦

నాలుగు హస్తముల ప్రమాణముగల గర్భ మొకభాగము కాదని తెలియుచున్నది.

కింతు సమభాగద్వయమేప. ౨౧

ఆ గర్భమానము రెండు సమభాగములుగా నగుచున్నది.

యతః గర్భమధ్యం కాష్ఠ స్తంభ భిత్తినాపూస్పదం. ౨౨

ఏ కారణమున గర్భ మధ్యభాగము కాష్ఠస్తంభ భిత్యాదుల కాస్పద మగుచున్నదో నా కారణమున గర్భమానము సమభాగద్వయ మగు చున్నదని భావము.

తతః హస్తద్వయో భాగః. ౨౩

గర్భమానము భాగద్వయమైన కారణమున భాగము హస్తద్వయ మానముగల దగుచున్నది. ఈ సూత్రమునసే తులామానము నందలి భాగములకుగూడ హస్తద్వయము ప్రమాణముగా ప్రమాణింప బడినది. 'గర్భమానస్య సమభాగద్వయాత్మకత్వా ద్భాగో హస్తద్వయ మానో భవతి. గర్భేభ్య విభక్తే భాగో గర్భమానో భవతి. తస్మా త్తులాభాగోఒపి హస్తచతుష్టయాత్మకో భవతీతి. తదా గృహరచనాఒ సాధ్యేతి జ్ఞాతవ్యం' భాగమానము నాలుగు హస్తములైన గృహ రచన యెట్లు సాధ్యమగునో విచారణీయము. భాగము నాలుగు హస్త ములైన యసమతలాచ్ఛాదన గృహములయందు వెన్ను వచ్చుటగాని, వచ్చినవెన్నుకు దోషముండుటగాని లేదనవలెను. గర్భమాన మవిభక్త మైనదైన గర్భమాన మాతయు నొక భాగమై నొకవస్తువును మాత్రమే

భరింప శక్తమగుచున్నది. తులాభాగములుగూడ నాలుగు హస్తముల ప్రమాణములు గలవైన వస్త్వాదులకు పూర్వమువలెనే భాగమొక వస్తువునకు మాత్రమే యర్హమగుచున్నది.

అదియునుగాక భాగము నాలుగు హస్తములైన, గృహలక్షణమునకు మూడు భాగములు కనిష్ఠమగుటచేత మూడు భాగములకు పదిరెండు హస్తము లగుట గృహ సూత్రమునకు పూర్తిగా వ్యతిరేకము. అనగా పదిరెండు హస్తములుగల గృహము కనిష్ఠ గృహమగుట లేదనియు, నది సామాన్యనకసాధ్యమనియు తెలియుచున్నది. ఇట్టి భాగక్రమమున గృహాచ్ఛాదనమును నిలుపుటగూడ నసాధ్య మగుచున్నది. ఇంకను నీ విషయమున నెంతైనను జెప్పవచ్చును. కాని యిట్టి విషయములను ప్రాసంగికముగా దెలియవచ్చును. కావున భాగము హస్తద్వయమునందే యుండవలయునని సిద్ధాంతము.

భాగత్రయా దాయామః. ౨౪

భాగత్రయముచేత ఆయామమునకు లేక తులకు లేక గృహమునకు లేక గృహదీర్ఘమునకు కనిష్ఠమానమును జేయవలయును.

అత్ర న్యూనాధికం భాగమ్. ౨౫

తులయందలి భాగము లన్నియు సమానమానముగా నుండినను నుండవచ్చును. న్యూనాధికములుగా నుండినను నుండవచ్చును. సమానము నందుగాని, న్యూనాధికమునందుగాని భాగమానము హస్తద్వయమానమున కీషద్వ్యత్యాసముగా నుండవలయును. అధిక వ్యత్యాసముగూడదు. అధిక వ్యత్యాసమున గృహ పరిసరగృహములకు పరస్పరము క్రమభంగము గలుగుచున్నది. అనగా దృష్టిసామ్య ముండదని భావము. భాగముతొక్క న్యూనాధికములు గర్భాష్టాంశ మానమున యుండవలయును.

గణితాశ్రయత్వాత్. ౨౬

తులాభాగములు సహజభాగమానమునకు న్యూనాధికములగుట తులగణితాశ్రయ మగుటచేత. తులామానము సమాన విభాగార్హ మగు

చున్నను గృహసౌకర్యార్థము భాగములను న్యూనాధికములుగా జేసి కొనవచ్చును. తులామధ్యభాగ మితర భాగములకంటె న్యూనాధిక మైనను ప్రమాదము లేదు. గణితమునందు శేషించిన సూక్ష్మ మాన మును తులా మధ్యభాగమునందే యుంచవలయును.

ఆయామస్య విషమ భాగవత్వాద్విషమా. 28

ఆయామము కనిష్ఠ ధర్మమున భాగత్రయముగల దగుటచేతను, త్రయము విషమ సంఖ్యాకమగుటచేతను ఎప్పుడును తులామానమును విషమ సంఖ్యాకముగా విభాగింపవలయును.

తత స్తులా మధ్యే భాగః. 29

విషమసంఖ్యా కారణమున తులామధ్యమునం దెప్పుడును భాగముం డును. ఇది సిద్ధాంతము.

విశాల మధ్యే భాగద్వయ సంగమ బిందుః. 2౯

విశాలమధ్యమునందు భాగద్వయము సంగమించిన సంగమ బిందు స్థానముండును. సంగమస్థానములు కాష్ఠ స్తంభ భిత్తు లుండుట కుచిత స్థానము లగుచున్నవి.

తులాయా మపి సంగమ బిందవః. 30

తులయందు ప్రతిభాగ భాగమధ్యమందు సంగమ బిందువులుండును. సంగమ బిందువులనగా భాగ సంగమస్థానములని భావము.

తయో స్తుల్యత్వమ్. 31

విశాల సంగమములకు తులాసంగమములకు పరస్పరతుల్యత్వము కలదు. భిత్తి కాష్ఠ స్తంభములకు సంగమస్థానములు తుల్యములని పూర్వోక్తము.

తేతు కుడ్య స్తంభ కాష్ఠానా మాస్పదాః. 32

సంగమస్థానములయందు గృహసౌకర్య పూర్వకములైన నైమిత్తిక గృహసృష్టికొరకు అవసరము ననుసరించి భిత్త్యాదుల నుంచవచ్చును.

నేతరంతు. 33

సంగమస్థానముగాని ప్రదేశము భిత్తిస్తంభ కాష్ఠములకు పనికిరాదు.

ద్వారాదయో భాగేషు. 34

సంగమ స్థానమునకు సంగమస్థానమునకు మధ్యప్రదేశము భాగమగు నని పూర్వోక్తము. అట్టి భాగముల యందు ద్వారములను జాలకముల నుంచవలయును.

ఏకైకస్యతు ఏకోభాగః. 35

ద్వారజాలకాదుల నొక్కొకభాగమునం దొక్కొకటియే యుంచ వలయును.

నచ భాగే ద్వయం. 36

భాగమునందు రెండువస్తువుల నుంచరాదు.

వస్తూ పరివిధానాద్వయం. 37

ఒక్కొకపుడొకే భాగమునందు వస్తువు పైభాగమునందు మరియొక వస్తువు నుంచవచ్చును. అట్లుగా వస్తుద్వయ మగుచున్నది. దీనినే వస్తూ పరివిధాన మందురు.

భుజద్వయ యుతాచ తులా. 38

తుల రెండుభుజములు గలిగియున్నది.

తులామధ్యభాగేఽపి తులా. 39

తులయొక్క మధ్యభాగముకూడ తులగానే వ్యవహరింపబడుచున్నది. అనగా 'తులా' శబ్దమునకు తుల మధ్యభాగమనిగూడ యర్థము.

భుజః క్వచిదేక భాగాత్. 40

తులాభుజము క్వాచిత్కముగా నొకభాగమున నుండును.

క్వచిద్వయేన బహునాచ. 41

ఒక్కొకపుడు భాగద్వయముచేతను భాగబహుత్వముచేతను తుల యొక్క భుజముండును.

ఏకస్మిన్భుజే విశాలసంగమే భిత్తింకృత్వాపి న దోషః. ४२

ఒక భుజమునకు సంబంధించిన విశాలసంగమ మందు గృహ రచ నావసరముల ననుసరించి కుడ్యమునుంచినను నుంచవచ్చును. అట్లుంచుట దోషము గానేరదు. అనగా విశాలసంగమ మందుంచదగిన కుడ్యమును తులాంత్యమునుండి తులామధ్యభాగపర్యంతము వ్యాపింపజేయవచ్చును.

నాన్యస్మిన్. ४३

రెండవభుజమునకు సంబంధించిన విశాలసంగమమందు గృహ రచనాదు లెంత వ్యామోహపరచినను కుడ్యము నుంచరాదు. అనగా రెండవ భుజము కుడ్యాదులనుండి కాపాడవలయునని భావము. లేనిచో గృహధర్మ మంతరించును. అనగా విశాల మవ్యక్తమగును. విశా లావ్యక్తతయందు గర్భమే యంతరించునని భావము.

తద్దైవ గృహ ధర్మోఽస్తి. ४४

అపుడే గృహ ధర్మముండును. ప్రయత్నముగా నొక భుజమును గాపాడవలయును.

తులాయాః ఉభయపార్శ్వభాగానాం క్రమ తుల్యత్వమ్. ४५

తులా మధ్యభాగమున కుభయపార్శ్వచరభాగములకు క్రమముగా సమానత్వముండును. అనగా నొక భుజమందలి సంఖ్యాపూర్వకమైన భాగమాన మెంతయుండునో రెండవ భుజమందలి యదే సంఖ్యాపూర్వక మైన భాగమాన మంతేయుండవలయునని భావము.

తద్దైవ తులాశబ్దస్య సార్థక్యమ్. ४६

అపుడే 'తులా' శబ్దము సార్థకత జెందును. ఉభయపార్శ్వ చర భాగమానముల తుల్యత్వమే తులాశబ్ద ప్రయోజన మగుచున్నది.

తస్మిన్నేవ గణిత ధర్మః. ४७

తులా భాగమాన సమత్వమందే గణిత ధర్మము కలదు.

తులా మధ్యేచ ద్వారమ్. ४८

తులామాన మధ్యబిందువునకు ద్వార విస్తారమాన మధ్యబిందువును తుల్యముజేసి ద్వారము నుంచవలయును. 'తులామధ్య' మనగా తులా భాగములయందలి మధ్యభాగమనిగూడ పూర్వోక్తము. అపుడును తులా మధ్యభాగమునకు ద్వారవిస్తార మధ్యభాగమునుజేర్చి ద్వారము నుంచవలయును. ఇది గృహమున ముఖ్యమైన ద్వారము.

తదపి మూల సూత్రమ్. ४८

ఆయామ మధ్యప్రదేశమునందు ద్వారము నుంచుట యను విషయము గృహరచనా విధానమునందు ముఖ్యాతిముఖ్యమైన విషయముగా గుర్తించవలయును. కావున నీ విషయమును మూల సిద్ధాంతముగా గుర్తింపవలసియున్నది.

మధ్యద్వారం సింహద్వార మితి. ४०

తులా మధ్యమునం దుంచెడి ద్వారము గృహ ద్వారములలో ప్రధాన ద్వారమనియు సింహద్వార మనియు తెలియబడుచున్నది. ఈ ద్వారమును గృహమందలి ద్వారములకంటె నధిక మానమునను 'ప్రధాన, సింహ' శబ్దములకు దగినట్లును నమర్పవలయును.

తులార్ధమాన స్సమభుజ ఇతి. ४१

తులామానమునొక్క యర్ధమానము సమభుజ మగుచున్నది. దీనికే సమభుజన్యాయమని పేరు. గృహము వృద్ధిజెందినపుడు సమభుజ న్యాయమున గృహమానము ఋజువు గావలయును.

తులావృద్ధౌ తద్ధీనభుజ ఇతి. ४२

తులనొక్క వృద్ధియందు తులయర్ధమానమును 'హీన' భుజమనియు 'అల్ప' భుజమనియు గుర్తించవలయును. దీనికే హీనభుజ న్యాయమని పేరు. హీనభుజన్యాయము గృహ తులామానమును ధృవపరచుటకు నేకైక సాధనము. దీని సహాయ మొకైనను గృహరచనయందు కావలసియున్నది.

తదపి మూలసూత్రమ్. ౫౩

పూర్వోక్తములైన సమభుజ, హీనభుజ న్యాయములు గృహవిషయ మున మూలసిద్ధాంతములని భావము.

హస్తద్వయంచ పురుషమానమ్. ౫౪

హస్తద్వయమాన మొక పురుష ప్రమాణమగుచున్నది. ఈ పురుష ప్రమాణ మనేకములుగా నున్నను ప్రతి మనుజుని ప్రమాణ మా మనుజుని హస్తద్వయమునసే యుండునుగాన హస్తద్వయమునే పురుష మానముగా గ్రహించుటయైనది. అనగా డెబ్బదిరెండంగుళములొక పురుషమానమని భావము.

దంపత్యోః ప్రమాణం హస్తచతుష్టయమ్. ౫౫

భార్యా భర్త లిద్దరి ప్రమాణములు నాలుగు హస్తము లగుచున్నవి. అనగా నిద్దరి ప్రమాణములు రెండు పురుష ప్రమాణము లగుచున్నవి. స్థూలముగా రెండు పురుష ప్రమాణ మానములు దంపతుల మాన మగుచున్నదని భావము.

తతో గర్భమానం హస్త చతుష్టయాత్మకం. ౫౬

దంపతులిద్దరి పురుష ప్రమాణమానము నాలుగు హస్తము లగు చున్న కారణమున గృహమానమును తన్మానమునసే జేయుట యుక్త మైనది.

దంపత్యో రేవ కర్తృత్వ మస్తీతి. ౫౭

దంపతులకే గృహ నిర్మాణాధికారము గలదని పూర్వోక్తము.

తతస్తయో ర్గృహ విశాలం
పురుషద్వయ మానాచ్చ. ౫౮

ధర్మదంపతు లిరువుర కెప్పుడును గృహవిశాలమును పురుషద్వయ మానమునసే చేయవలయును. ధర్మదంపతులనగా వివాహధర్మముల ననుసరించి వివాహమాడిన భార్యాభర్తలని భావము. వివాహధర్మము

కాల మతాశ్రయము కావచ్చును. కావుననే గృహగర్భమును నాలుగు హస్తములతో గల్పించుట ప్రసిద్ధమైనది.

షట్త్రింశ దంగుళమానో హస్తః. ౫౯

ముప్పదియారంగుళముల మానమొక హస్తమగును.

స దనురితి. ౬౦

సై హస్తము ధనుర్వాస్తమగుచున్నది. 'షట్త్రింశద్ధనురిత్యాహుః' అను ప్రమాణ మనుసరింపబడినది.

యతస్స రాజమానో గ్రాహ్యస్తతః. ౬౧

ఏకారణమున ధనుర్వాస్తము రాజమానముకూడ నగుచున్నదో నా కారణమున హస్తమానములయందు వ్యత్యాసములున్నను ముప్పదియా రంగుళముల మానముగల ధనుర్వాస్తమే గ్రహణార్హమైనది.

గణిత సూత్రైస్తులా. ౬౨

గణితసూత్రముల ననుసరించి గృహాయామమును నిర్ణయింపవలయును.

హస్త తద్విభాగై ర్గణితమ్. ౬౩

గృహగణితమును హస్తమానములచేతను, హస్తమునందైన యంత ర్విభాగములచేతను చేయవలయును. ఇతరమార్గములు గావని భావము. హస్తమునందలి యంతర్విభాగములు వీసములు, కానులు, ఘెరలు, సురలు, గోకరకాను లగుచున్నవి.

హస్త తద్విభాగై స్తులా. ౬౪

తులామానమును హస్త తదంతర్గత భాగమానములచేత నిర్ణయింప వలయును. అనగా తులయందుమాత్రమే హస్తాంతర్గతభాగములు వ్యక్త మగుచుండునని భావము.

హస్తైర్దీర్ఘః ౬౫

కేవల హస్తమానములచేతనే గృహగర్భములను కల్పింపవలయును. విశాలమునందు హస్తాంతర్గతభేదరూపము లుండరాదని భావము.

గర్భాధిక గృహేష్వపి. ౬౬

గర్భాధిక గృహములయందును విశాలమును హస్తములచేతనే గల్పింపవలయును. గర్భాధికగృహములనగా రాజ మందిరములు, నాట్యశాలలు, మల్లశాలలు, గజాశ్వాదిశాలలు, కర్మాగారములు, నగ్ని గృహములు మొదలగునవి యని యూహించుకొనవచ్చును. గార్హస్థ్య గృహము కాని గృహము లన్నియు నని భావము.

గుణయే దాయామేన విశాలమేవ. ౬౭

ఆయామముచేత విశాలమునే గుణింపవలయు నని సిద్ధాంతము. 'విశాలమేవ' అని యనుటలో గృహవిశాల మింతయని నిర్ణయమైనట్లు సిద్ధాంతమగుచున్నది. అనగా గృహ మేయదియో, దానికి విశాల మెంతయో ననునది ప్రత్యేకింపబడినట్లును, సువ్యక్తమైనట్లును తెలియుచున్నది. 'విశాలత్వా ద్విశాలం' అని పూర్వోక్తము. విశాలమనినను, గర్భమనినను గృహమనినను నొకటియే ననిగూడ పూర్వోక్తము. కావున నాయామముచేత నాలుగు హస్తములు మానముగలిగిన గర్భమును మాత్రమే గుణింపవలయును కాని, పూర్వోత్తరముల యందేర్పడు వృద్ధి భాగములతోడ విశాలమని భావించి నామొత్తమును గుణింపరాదు. 'ఏవ'కారముచేత ప్రత్యేక నియమములచేత నిర్ణయింపబడిన గర్భ మనియే తెలియుచున్నది.

గృహవృద్ధి భాగములు కాలానుసరణములై యుండును. గృహముతో వృద్ధులను రచియించినను రచియింపకుండినను ప్రమాదములేదు. వృద్ధులను రచియింపకుండినపుడు వృద్ధులతో జేయబడిన గణితమేమగుచున్నది? వ్యర్థమగుచున్నది. వ్యర్థమగునపుడు గర్భమునకైన గణితముకూడ వ్యర్థమగుటలేదా? అగుచున్నది. అటులవ్యర్థమైనపుడు గర్భరచనయెట్లు ?

గర్భమునకు వృద్ధులకుగల తారతమ్యమేమి? గర్భము భిత్తిసంవృత్తము గావలయునుగదా! వృద్ధి కా నియమములేదు. గుణములలోను కొలతల లోను వ్యత్యాసముగల వృద్ధులను గర్భముతో తుల్యముచేయుట యస మంజసముగానున్నది. వృద్ధులు గర్భనూన్యానములని క్రమముగా దెల్పియ నగును.

అదియునుగాక 'ఆయామేన విశాలమేవ గుణయేత్' అను ప్రమాణము ననుసరించి విశాలమును యథేచ్ఛగా గ్రహించుటయు జరుగు చున్నది. అనగా పొడవు వెడల్పులను గుణింపగావచ్చెడి పదమునకు గల గణితగౌరవము ననుసరించి పొడవు వెడల్పుల కింతయని సిద్ధాంతము లేదని కొందరి సిద్ధాంతము. ఆయామ మనగా పొడవనియు, విశాల మనగా వెడల్పనియు గ్రహింపవలయును. పొడవు వెడల్పులవలనగైన పదము ననుసరించి ధన ఋణాద్యంశము లేర్పడును. సత్యమే. గృహ విశాలమున కొక నియమ ముండవలయును. సర్వమానవుల కొక మానవత్వ ధర్మము తుల్యముగా నుండినట్లు గృహములకుగూడ నొక ధర్మమైనను తుల్యముగా నుండవలయును. అటులగానిచో గృహనిర్మా ణములు పరస్పర విరోధములుకలిగి గృహముల మధ్యనుండదగిన శ్రుతి జెడగలదు. పదము ననుసరించియే గృహముల గుణదోషము లుండిన, ననగా పొడవు వెడల్పు లెట్లుండినను ప్రమాదము లేదనియే సిద్ధాంత మైనచో నొక గృహ పదము విచారణీయము. ఎట్లనగా :

ఒక గృహపదము 48 హస్తము లగునపుడు :

	ఆయామము లేక పొడవు.		విశాలము లేక వెడల్పు.		పదము.
1.	48 హస్తములు	×	1 హస్తములు	=	48 హస్తములు
2.	24	×	2	=	48
3.	16	×	3	=	48
4.	12	×	4	=	48
5.	8	×	6	=	48

	ఆయామము లేక పొడవు.		విశాలము లేక వెడల్పు.		పదము.
6.	6 హస్తములు	×	8 హస్తములు	=	48 హస్తములు
7.	4	×	12	=	48
8.	3	×	16	=	48
9.	2	×	24	=	48
10.	1	×	48	=	48

పై పదమునకు పొడవు వెడల్పులు పదిరూపముల సాధింప వీలగు చున్నది. ఈ పదిరూపములలో నే రూప మాచరణపాత్రమో తెలియ వలసియున్నది. అన్నియును నాచరణపాత్రములగుటకు వీలుపడదు. నిజముగా నన్నియు నాచరణపాత్రములేయైన కొన్ని పదాంతర్భూత మైన పొడవు వెడల్పులు గృహసృష్టికే వ్యర్థములగుచున్నవి. కావున పదమును సాధించుటయే పరమ లక్ష్యముగాదని తెలియుచున్నది. యథేచ్ఛానుగతమైన గర్భమానమున సర్వసమానత్వము, రూపసిద్ధి, గృహాంతర్భూతమైన శృతి గట్టిగా వ్యర్థమగునని పూర్వోక్తము.

అదియునుగాక నాలుగు హస్తముల ప్రమాణము గృహవిశాలము నకు సిద్ధాంతము కానిపక్షమున ప్రమాణమానమునకు న్యూనాధిక మానములయందు గృహవిశాలమునుంచిన వృద్ధుల నెట్లుజేయవలయునో? గృహములయందలి భాగనిర్ణయ మెట్లుండునో? 'అధికం గర్భన్యూనంచ కర్తృహానిర్భవిష్యతి' అను ప్రమాణప్రయోజన మేమగునో? యను ప్రశ్నల కుత్తరము లనుత్తరము గావలసినదేనని గట్టిగా దెలియనగును. కావున 'చతుర్హస్త ప్రమాణేన కర్తవ్యం గృహ గర్భకం' అను ప్రమా ణమునే ప్రమాణముగా దెలియుచు 'విశాలమేవ' అను ప్రమాణమున కొక స్థిరమానమున్నదనియును, నా స్థిరమానము నాలుగు హస్తము లనియు, నా నాలుగు హస్తములే విశాలమై పొడవుతో [illegible] వలయుననియును సిద్ధాంతము.

సఏవ గణిత నియమః. ౬౮

వృద్ధి రహితముగా నిర్ణయింపబడిన విశాలమును తులామానముచేత హెచ్చించుటయే గణితమునకు పరమ నియమ మగును.

హతాత్ప్రాప్తం యద్గృహపదమ్. ౬౯

పూర్వోక్తవిధానమున పొడవు వెడల్పులను హెచ్చింపగా నేర్పడు వైశాల్యమునకు క్షేత్రీకృత పదమని పేరు. గృహక్షేత్రమునకై చేయ బడిన పదమని భావము.

పదం తన్నవవిధానై ర్శోధితమ్. ౭౦

ఆ క్షేత్రీకృతపదమును తొమ్మిదిరీతుల శోధించి గుణ దోషములను నిర్ణయింపవలయును.

పరిశుద్ధపద ముచిత మితి. ౭౧

పరిశుద్ధమైన పదమును గ్రహింపవలయును.

పదం నవాఽష్ట త్రిషడ్భిః
పర్యాయేణచ గుణితమ్. ౭౨

పదము 9, 8, 3, 6 సంఖ్యలచేత వరుసగా గుణింపబడవలయును.

తత్ప్రథమస్యాఽష్టహరణ శిష్ట ఆయుః ౭౩

పదమును తొమ్మిదిచే గుణింపగా నేర్పడిన మొత్తమును యెనిమిదిచే భాగింపగా మిగిలినది గణితమున కాయమగును.

యోగ్యోఽనమః. ౭౪

అసమాయముులైన ధ్వజ సింహ వృషభ గజాయములు యోగ్యము లైనవనియును, సమములైన ధూమ శునక ఖర కాకాయము లయోగ్య ములైన వనియును భావము. యోగ్యములనే గ్రహింపవలయును.

వింశత్యుత్తర శతాదాయుః. ౭౫

గుణింపగా నేర్పడిన మొత్తమును నూటయిరువదిచే దది గణితమున కాయుర్దాయ మగును.

నీ రెండు నక్షత్రములు చాల దుఃఖకారణము లగుటచే నగ్రాహ్యము లైనవి. మిగిలినవన్నియు గ్రాహ్యము లని భావము. 'యథా జాతక ముహూర్తయోః బుక్షం ముఖ్యం తథా గృహేపి' జాతక ముహూర్త ములయందు నక్షత్ర మెట్లు ముఖ్య మగుచున్నదో గృహ విషయమున గూడ నక్షత్రము ముఖ్యమగుచున్నది. నక్షత్రములేక పూర్వోక్తము లాచరణపాత్రములుగావని భావము.

తత్తృతీయస్యాఽష్టహరణశిష్టం బుణమ్. ౮౨

పదమును మూడుచే హెచ్చింపగా నేర్పడిన మొత్తమును యెనిమి దిచే భాగింపగా మిగిలినది గణితమునకు బుణమగుచున్నది. గణితము నందు బుణమును ధనముకంటె తక్కువగా నుండునట్లు జూడవలయును. ఇంతయుండవలయునను నియమము లేదు. 'బుణాధిక్యేన నాశనమితి.'

తచ్చతుర్థస్య నవహరణ శిష్టోఽంశః. ౮౩

పదమును నారుచే హెచ్చింపగా నేర్పడిన మొత్తమును తొమ్మిదిచే భాగింపగా మిగిలినది గణితమునకు అంశ యగుచున్నది.

సత్వేకాబ్ధి బాణషడ్భిర్వినాచ. ౮౪

అంశలు తొమ్మిది: నష్టాంశము, వృద్ధ్యంశము, లక్ష్మ్యంశము, దహ నాంశము, మరణాంశము, చోరాంశము, సంతానాంశము, గోధనాంశము పుష్ట్యంశము అని. 'నష్టో వృద్ధిశ్శ్రియశ్చైవ దాహోమృ మరణ చోరగః సంతానం గోధనం పుష్టిః' అను ప్రమాణము ననుసరించుట యైనది. పై యంశములలో 1, 4, 5, 6 అంశములుగల గణితమును విడువ వలయును. శేషించిన 2, 3, 7, 8, 9 అంశలు శుభ సంజ్ఞకములుగాన గ్రాహ్యములు.

త్రింశతా తిథిః. ప్రథమాంత్యే పర్జ్యే. ౮౫

మొత్తమును ముప్పదిచే భాగింపగా మిగిలినది గణితమునకు తిథి యగుచున్నది. మొదటిదైన పాడ్యమిని చివరి తిథియైన యమావాస్యను గణితమున నిషేధింపవలయును. మిగిలిన తిథుల నన్నిటిని గ్రహింపనగును.

న ఫలదా స్త్వితరే. ౮౬

గణిత విధానమున ఉక్తేతరములైన రాశి, యోగ కరణాదులు ప్రయోజనకారులుగావని భావము. గణితమున నవవర్గగణితము జాలును. 'తుదకు షడ్వర్గశుద్ధియు జూడవలయు' అనుప్రమాణము ననుసరించి ముఖ్యాతి ముఖ్యమైన షడ్వర్గ శుద్ధమైనగణితములు జాలునని వ్యక్త మగు చున్నది. షడ్వర్గములనగా ఆయము, ఆయుర్దాయము, వారము, ధనము, ఋణము, నంశములు. ఇవియైనను శుద్ధమై యుండవలయునని భావము.

అష్టాశీ త్యుత్తర శతద్వయ తంతుభి 'ర్హస్తః'. ౮౭

రెండువందల యెనుబదియెనిమిది తంతువులు 'హస్త' ప్రమాణమగును. తంతువనగా నూలని యర్థము. నూలు అంగుళములో యెనిమిదవ వంతు.

అష్టాదశ తంతు భి'ర్వీనమ్'. ౮౮

పదునెనిమిది తంతువులు 'వీస' మగును.

హస్తాచ్ఛోడశం 'వీసమ్'. ౮౯

'వీసము' హస్తములో షోడశాంశ మగుచున్నది.

సార్ధచతుర్భిః 'పాదమ్'. ౯౦

నాలుగున్నర ($4\frac{1}{2}$) తంతువు లొక పాదమగును. 'పాదము' వీసమున చతుర్థాంశ మగుచున్నది.

త చ్చతుర్థాంశో 'ఘెరః'. ౯౧

పాదప్రమాణములో నాల్గవవంతు 'ఘెర' యగును.

త చ్చతుర్థాంశ 'స్సురః' ౯౨

ఘెరప్రమాణమున నాల్గవవంతు 'సుర'యగును.

తచ్చతుర్థాంశో 'గోకరః.' ౯౩

సురప్రమాణమున నాల్గవవంతు 'గోకర'మగును.

అష్టతంతుభి రంగుళమ్. ౯౪

ఎనిమిది తంతువు లంగుళమానమగుచున్నది. 'తిర్యగ్వ్యో దరాణ్యష్టా వంగుళం' అనుప్రమాణము ననుసరించుటయైనది. తంతువు తిర్యగ్వ్యోదర ప్రమాణమునకు ప్రమాణమని భావము.

వీతన్మానాచ్చ గృహమ్. ౯౫

పై మానములచేతనే గృహమును జేయవలయును.

భిత్తిపరివృతం గృహమ్. ౯౬

యథాయోగ్యముగా గోడలచే నొప్పునదియే గృహ మగుచున్నది.

భిత్తిపరివృతగర్భం పూర్ణగృహ మితి. ౯౭

గృహమున ప్రధానభాగమైన గర్భమును కుడ్యముచే నావృతము చేయవలయును. గృహరచనయం దిది ముఖ్యధర్మము. అపుడిది పూర్ణ గృహమగుచున్నది. క్వాచిత్కముగా గృహము బహు విశాలాపేక్ష గలదై భిత్తికాష్ఠముల సహాయమున పృష్ఠమున వృద్ధి చెందుచున్నది. అపుడును వృద్ధ్యనంతరము భిత్తిచే గర్భ సంరక్షణమునకు పూరింపవల యును. అపుడును నీషన్న్యూనమున పూర్ణగృహ మగుచున్నది. ఇది పక్షాంతర ధర్మమగును. వృద్ధికాలమున, వృద్ధి సహజముల మధ్య భిత్తి కాష్ఠమును విధిగా నుంచవలయును. లేనిచో గర్భాధిక దోషము గలుగును.

గణిత సంశోధిత తులాసంయుతం గృహమ్. ౯౮

గణిత సంస్కారములచే నుచితమైన తులామాన సంయుతమైన గృహమే గృహ మగును.

తులామధ్యే ద్వార సంయుతం గృహమ్. ౯౯

తులామానమున మధ్య బిందువునందు సింహద్వార మధ్యము సం యుత మగునపుడే గృహ మగును.

పృష్ఠేఽపి ద్వార సంయుతం గృహమ్. ౧౦౦

పృష్ఠభాగమున తులామధ్య బిందువునందు ద్వారముంచినపుడే గృహమగును. లేనిచో పృష్ఠహీనమగును.

సామ్యేఽచ్ఛాదితం గృహమ్. ౧౦౧

కుడ్య ధర్మముల ననుసరించి గృహాచ్ఛాదనముండవలయును. భిన్నముగా కప్పువేయరాదు. అనగా పూర్ణముగా గృహరచనా సూత్రముల ననుసరించి దార్ఢ్యమైన గోడలుగల గృహమును తృణాదులతో నాచ్ఛాదింపరాదనియు, శక్తివంతముకాని గోడలుగల గృహమును దార్ఢ్యమైన విధానములతో నాచ్ఛాదింపరాదనియుభావము. తుల్యమగునపుడే గృహమగుచున్నది.

లంబకోణ సంయుతం గృహమ్. ౧౦౨

నాలుగు దిశలయందును ననగా గర్భమున నాలుగు కోణముల యందును లంబకోణము లుండవలయును. అపుడే గృహమగును.

పృద్ధి సంయుతం గృహమ్. ౧౦౩

గర్భమునకు ముందు వెనుక వృద్ధియున్నపుడే గృహమగుచున్నది. ఇది గృహమునకు సహజాతిసహజమైన ధర్మము. 'వృధ్యా వృద్ధిః' అనుప్రమాణము ననుసరించి యీ పూర్వోత్తర వృద్ధులుండదగిన వగుచున్నవి. 'క్వచిత్పార్శ్వేపి గృహవృద్ధిం కుర్యాత్' గృహ రచనా వైదుష్యము ననుసరించి గృహమున కుభయపార్శ్వవృద్ధులుగూడ నావశ్యకము లగుచుండును. పర్యవసానముగా గర్భమునకు నాలుగు దిక్కులను వృద్ధిభాగములచే గృహమును వృద్ధిజేసెనను జేయవచ్చును. నాలుగుదిశల యందును గృహమును వృద్ధిజేయుట దోషమని జనశ్రుతిగలదు. యిది ప్రమాణమైన విషయముకాదు. గృహవృద్ధులలో కొన్ని మము లున్నవి. పుర్వోత్తర వృద్ధులలో పూర్వవృద్ధిని భిత్తి ములచే పూరింపరాదు. క్వాచిత్కముగా పూరించినను భాగమును విడిచి మిగిలిన భాగములను పూరిం

గృహోత్తరవృద్ధిని భిత్యాదులచే పూరించుకొనవచ్చును. పిహితేతు ముఖద్వారే కులనాశో భవేత్' అను ప్రమాణము ననుసరించి ముఖ ద్వారము పిహితము కాకూడదుగాని పృష్ఠద్వారము పిహితము గావచ్చును. పృష్ఠవృద్ధినిగూడ తెరచియుంచినను యుంచుకొనవచ్చును.

పార్శ్వవృద్ధుల విషయమున, నొక పార్శ్వమున వృద్ధిని విధిగా తెరచి యుంచవలయును. రెండవ పార్శ్వమున వృద్ధిని భిత్యాదులచే మూసినను, తులామానమునం దంతర్లీనము జేసినను జేయవచ్చును. ఒక పార్శ్వమును మూయకుండుటయే 'హీనభుజ న్యాయమ'గుచున్నది. రెండవ పార్శ్వము వందుగూడ భిత్యాదులచే పూరించిన పై న్యాయము భంగమగును. న్యాయభంగమున తులాధర్మము వ్యర్థమగును. తులాధర్మ వ్యర్థమున గర్భము జెడిపోవును. గర్భవిఘాతమున గణితమర్యాదలు కృశించును. నష్ట గృహమగునని భావము. పర్యవసానముగా నుభయపార్శ్వములు తెరచియుంచవచ్చునుకాని, యుభయ పార్శ్వములను మూయరాదు. ఒక పార్శ్వ వృద్ధినైనను తెరచియుంచవలెను. అపుడే గణిత సంయుత మైన తులాధర్మము నిలుచును.

గృహవృద్ధులలో నింత వ్యంగ్యధర్మములుండుటచే వ్యక్తపరుచుట కష్టమని నాలుగు దిక్కులయందు వృద్ధిజేయుట తగదనియు, వృద్ధిజేసిన నది గృహముకాక ధర్మశాల యనిపించుకొనుననియును, జనశ్రుత్యధీన మైనది. వృధ్యాదులకు గణితసంస్కారములతో బనిలేదని పూర్వోక్తము. గణిత సంస్కారములతో నిమిత్తము లేదుగావున గృహవృద్ధి ప్రధాన మైనది కాదనిగాదు. అనగా ప్రధానమేనని భావము. గర్భమేర్పడినగదా వృద్ధికవకాశము. గర్భానంతర ప్రాధాన్యమనియు గర్భాంగములనియు [illegible]ము.

ఈశాభిముఖం గృహమ్. ౧౦౪

[illegible]ు నీశాభిముఖముగా నుండునట్లు రచియింపవలయును. ఇట్ల [illegible]ము. క్వాచిత్కముగా గ్రామము పూర్ణముగా విదిక్కుల [illegible]డును. విదిగభిముఖమునం దీశాన్యమైన ప్రమాదము

లేదు. ఆగ్నేయమైన ప్రయత్నించి మార్పుజేయవలయును. 'కోణే ద్వారం న కర్తవ్యం' అనుసూత్ర మిచ్చట మాత్రముగాదు. ద్వారస్థితి గృహకోణముల ననుసరించునేని. ఈశాభిముఖ మనగా సింహద్వారమును తదాశ్రయమైన భిత్తిని యీశాభిముఖము జేయుట యని భావము. గృహ పార్శ్వములతో బనిలేదు. ముఖభిత్తి కితరభిత్తులు గృహమునందు లంబ కోణమున నుండవలయును. గృహము మార్గానుసరణ మగుట యుక్తమము. క్వాచిత్కముగా మార్గానుసరణ మాగ్నేయాభిముఖ మగును. అపుడు గృహము నన్యదిగభిముఖముజేసి నిర్మింపవలయును. ఆగ్నేయాభిముఖమైన దిశలకు పార్శ్వదిశలు సర్వదా యీశాభి ముఖములై యుండునుకాన. పర్యవసానముగా గృహము నీశాభి ముఖముగాజేసి గృహరచనాసౌష్ఠవమును జెరుపక నిర్మింపవలయును.

దిగభిముఖేఽపి గృహమ్. ౧౦౫

పూర్ణముగా దిక్కుల కభిముఖముజేసి గృహమును నిర్మింపవచ్చును. పూర్ణముగా దిగభిముఖము జేయుటయందు లక్ష్యశుద్ధి యుండదేమోనని యీశాభిముఖమును గ్రహించుటయైనది.

గృహన్యూనాఽగ్న్యభిముఖం యోగ్యమ్. ౧౦౬

గృహమున కాగ్నేయాభిముఖము పనికిరాదు.

ప్రాగభిముఖగృహే ఈశవీవ ఈశాన్యమ్. ౧౦౭

తూర్పు సింహద్వారముగల గృహమున కీశాన్యమే యీశాన్య మగును.

తద్వైవో దీచ్యామ్. ౧౦౮

ఉత్తర సింహద్వారముగల గృహమునకుగూడ నీశాన్యమే యీశాన్య మగును.

యమాభిముఖే దనుజ దిగీశాన్యమ్. ౧౦౯

దక్షిణాభిముఖ గృహమునకు నైరృతి దిశ యీశాన

ప్రతీచ్యా మపి ౧౧౦

పశ్చిమాభిముఖ గృహమునకుగూడ నైరృతియే యీశాన్యమగును 'అభిముఖే తుల్యత్వ మస్తీతి న్యాయేనైతదుక్తమితి జ్ఞాతవ్యం'.

ఈశాభిముఖ్యం వృద్ధి దిగారోహణ మేవ. ౧౧౧

ఈశాభిముఖ్య మన గృహమును వృద్ధి దిక్కులకధిరోహించుట యని భావము. తద్వ్యతిరేకాభిముఖమునకు వ్యతిరేక మగుచున్నది. అనగా వృద్ధ్యవరోహణ మని భావము.

గృహవృద్ధి రధికార దిక్షుచ. ౧౧౨

తన వర్గము ననుసరించి యే దిక్కులకు గృహవృద్ధిని జేయుట కధికారముకలదో నా దిక్కులయందు మాత్రమే గృహమును వృద్ధిజేయవలయును. అనగా శత్రు ధనహీనవర్గులను విడిచి మిత్ర ధనవృద్ధి వర్గులకు గృహమును వృద్ధిజేయవలయును. గృహము శత్రువర్గ స్థానమునకు దూరమగుటయే పర్యవసాన మగుచున్నది.

అనధికారేషు గృహయుత స్థలవృద్ధిః. ౧౧౩

అనధికారదిక్కులయందు ననగా శత్రువర్గములకు గృహముండిన స్థలమును వృద్ధిజేయవలయును. అనగా గృహము శత్రువర్గమునకు దూర స్థముగావలయు నని భావము. ఉక్తేతరవిధమున గృహ స్థలముల వృద్ధి యందు గృహము శత్రువర్గగత మగుచున్నది.

గృహాభావేతు వృద్ధిః సర్వత్ర. ౧౧౪

గృహములేని యావరణము నన్నిదిక్కులకును వృద్ధిజేసికొనవచ్చును. ఇచ్చట శత్రుత్వమిత్రత్వములతో బనిలేదు. గృహముండిన పక్షమున విధులను పాటింపవలయును.

గృహాభిముఖస్య న వర్గ వర్ణ కాలాదయః. ౧౧౫

ముఖవిషయమున వర్గ వర్ణ కాలాములు లేవు. అనగా ఏ వర్గాలు, ఏ కాలమునందు గృహముకు లేక సింహద్వార

మును జేయువారు నే దిశకభిముఖముజేసి గృహమును గట్టవలయు ననునియమము లేదు. అన్ని వర్ణములవారును నన్ని వర్గములవారును నన్ని కాలములయందును గృహమును గట్టువారును, నన్ని దిశలకు గృహము నభిముఖముజేసి గట్టవచ్చును. ధనాధిక స్వవర్గ మిత్ర వర్గముల కభిముఖము జేయవలయుననినియమమాత్రము కాదు. చేయకపోయినను ప్రమాదము లేదు. ఒప్పే యగును. ఉక్త వ్యతిరిక్తములు సామాన్యములు.

ఈషదుత్తుంగ గర్భో శ్రేష్ఠః. ౧౧౬

గర్భగృహమును వృద్ధిభాగముకంటె కొలదిగా నున్నతముగా నుంచి గృహమును కట్టవలయును. వృద్ధులు గర్భమునకు భిత్త్యభ్యంతరములైన వృద్ధిభాగములు నిమ్నముగానున్నను నుండవచ్చును. లేనిచో తుల్యముగా నుంచవలయును. ఈ విషయము స్థలసంబంధమైన దగుచున్నది.

గృహవృద్ధి స్సమాఽనమత్వాచ్చ. ౧౧౭

గృహమునకు పూర్వోత్తర వృద్ధులుగాని, పార్శ్వవృద్ధులుగాని పరస్పర తుల్యములైన విశేషమే. క్వాచిత్కముగా లేకున్నను ప్రమాదము లేదు. అనగా వృద్ధులు న్యూనాధికములుగా పరస్పర ముండినను నుండవచ్చును. గృహ వృద్ధిభాగములు గృహ విస్తారమునకు న్యూనములై యుండవలయును. వృద్ధి యనగా 'పంచ' యని యర్థము.

భాగవిధానాదేషా. ౧౧౮

గృహవృద్ధులను గర్భమానమునకు తక్కువగా జేయుచు భాగధర్మములను పాటించిన విశేషమే యగును. అనగా వృద్ధి నొక భాగమునగాని, రెండు భాగమానములగాని జేయవచ్చును. భాగద్వయవృద్ధియందు వృద్ధి గర్భమున కీష న్న్యూనత గలిగియుండవలయునని పూర్వోక్తము.

వృద్ధిష్వాచ్ఛాదనం నమం వా న్యూనమ్. ౧౧౯

గృహాచ్ఛాదనమును గృహవృద్ధి భాగములయందు గర్భముతో సమముగా జేసినను, కొలదిగా తక్కువగా జేసినను జేయవచ్చును. వృద్ధు

లని సిద్ధాంతముగా తగ్గింప బనిలేదు. ఆచ్ఛాదనమునందు వృద్ధులను ప్రత్యేక చిహ్నములతో జూప పనిలేదు. 'యో విస్తారస్సఉచ్ఛ్రియః' అను న్యాయమున గృహ తద్వృద్ధులను తత్తద్విస్తారమానములతో నుచ్ఛ్రియమును గల్పించి యాచ్ఛాదనము జేయవచ్చును. సమత లాచ్ఛాదన గృహాములయం దూర్ధ్వభూమి కల్పనమునకు సౌకర్య మగుటలేదు. విషమ తలాచ్ఛాదన గృహాములయం దూర్ధ్వభూమి కల్పన కవకాశములేను. ఆచ్ఛాదన విషయమున క్వాచిత్కముగా గృహాము దర్శనీయము గావచ్చును.

భిత్తిమధ్యే గృహం కుర్యాత్. ౧౨౦

భిత్తిమధ్యమునందే గృహమును గట్టవలయును. అనగా నొక భిత్తిస్థాల్య మధ్యబిందువునుండి, యభిముఖభిత్తిస్థాల్య మధ్యబిందువు వరకు గృహమానముల నుంచవలయునని భావము. గృహాములకు గృహాములకైన మానములను భిత్తులుకాక నుంచవలయునని రెండవ వాదము కలదు. విస్తారాష్టాంశమానమున గృహభిత్తిస్థాల్యమును గల్పింపవలయునని ముందు జెప్పబడును. అనగా విస్తారాష్టాంశము న్యూనమై భిత్తికి భిత్తికి నడుమ లేక మధ్య సప్తాంశము లుండవలయు నని భావము. అనగా భిత్తులకై రెండవభాగమనియును, గృహవిశాలము నకై సప్తభాగములనియును సిద్ధాంతమగుచున్నది. అష్టభాగ పరిమితమైన విస్తారమునంతయు గృహవిశాలమునకై వినియోగించుట శాస్త్రసమ్మ తము రచనాసౌకర్యము గూడ గాదు. గృహమును గృహముగానే యనగా పూర్వోత్తర పార్శ్వవృద్ధి రహితముగా నిర్మించుకొనిన, భిత్తి భాగమును విడువకయే విస్తారమునంతయును విశాలమునకై యుంచ వచ్చును.

వృద్ధి రహితముగా గృహము లుండుట యెట్లు? కరచరణాద్యవయవ ములు లేక శరీర మెట్లుండును? కావున నంగ[illegible]గీభావమున గృహము తద్వృద్ధులతో విధిగా నుండవలయునని సిద్ధాంత మగుగున్నది. విస్తా రమును పూర్తిగా గృహ విశాలమునకైయుంచి, గృహమూలములైన

భిత్తుల నన్యప్రదేశములయం దుంచిన నా భిత్తుల సర్వస్థాల్యము నా గృహాధీనమగుచున్నది కదా! అపుడు గృహాంగములైన వృద్ధులను పరాధీనమైన భిత్తుల నాశ్రయించి చేయవీలగునా? భిత్తులు లేకయే గృహమును రచియించుటయెట్లు? కావున గర్భాధీనభిత్తులుగాక వృద్ధులకు వేరుగా భిత్తులను గల్పింపవలయును. ఈ కల్పన మెట్లు జేయవలయును? గర్భాధీనభిత్తుల కనుబంధించి వృద్ధులకై భిత్తులను జేయవలయునా? ప్రత్యేకముగా జేయవలయునా? అను ప్రశ్నగలదు. అనుబంధమునకు గర్భాధీనభిత్తు లంగీకరించునా? ఒకవేళ యనుబంధమున కంగీకరించిన నుభయభిత్తులు కలిసిపోవును గాని భిత్తిద్వయముగా భేద మెట్లుండును? అనగా గర్భ, వృద్ధులకైన రెండు భిత్తులు కలిసి యేకమగుటచే భిత్తిస్థాల్యము పెరుగును గాని భిత్తిద్వయమున కవకాశము గలుగుట లేదు. భిత్త్యేక్యమున గర్భ, వృద్ధుల కేకభిత్తియగుచున్నది గదా! ఏక భిత్తి యనగా రెండు గృహ ఖండముల కొకే భిత్తి యగుచున్న దని భావము. రెండు గృహభాగముల కొకభిత్తియగునపుడు రెండు గృహ భాగములకు సమముగా నొక భిత్తిమీద యధికారము లేక హక్కు గలుగుచున్నదనుట సామాన్యజ్ఞానము కదా! ఒకే భిత్తిమీద రెండు గృహ ఖండముల కధికారము గలదనుట, భిత్తిమధ్యబిందువునుండి యభిముఖ భిత్తి మధ్యబిందువువరకు నొక గృహభాగమాన ముండుననియు, తిరిగి భిత్తి మధ్యబిందువునుండి యభిముఖ భిత్తి మధ్యబిందువు వరకు మరియొక గృహభాగ ముండుననియు, నిట్లుండుటయే విస్తారాష్టాంశ ముభయభాగ సమ్మతముగా సంయుక్తభిత్తియగుటయనియు, సంయుక్త భిత్తి సృష్టియందు గృహవిశాలమును సమస్తముగా నుంచ వీలు గాదనియు, ననగా సప్తాంశలకే యవకాశ మున్నదనియు, గావుననే గృహ మానములను భిత్తిమధ్యనుండి భిత్తిమధ్యపర్యంతమే చేయవలయు ననియు సిద్ధాంతమగుచున్నది.

అదియునుకాక, గృహమానములను భిత్తులుగాక రచియించుచున్నా మనునది గట్టిగా భ్రాంతి కాకపోదు. భిత్తులతో పనిలేకయే గృహమాన ముల నుంచుట యన, నిర్ణీతమానము లట్లుగానే యుండక వృద్ధిజెందు

చుండుననియు, నపుడు నిర్ణీతమానముల నిర్ణయించుట వ్యర్థమనియును, నిర్ణీతమానములు వేరు, గృహమున ప్రవర్తకములగు మానములు వేరు ననియును దెలియుచున్నది. నిర్ణీతమానములను దర్శింపని సమయమున గృహ రచనకై నిర్ణయించిన శాస్త్రము వ్యర్థ మగుచున్నది. తత్సంబంధమగు గుణదోషములుగూడ శూన్యము లగుచున్నవి. ఇంత మానముతో గృహరచన చేయుచున్నామని యనుకొనుట స్వప్నము నకు దుల్యమగును. కావున భిత్తి మధ్యబిందువునుండి యభిముఖభిత్తి మధ్యబిందువువరకే గృహమాన ముండుననియును, నిది మార్పుజెందుట కసాధ్యమనియును, కేవల సహజమనియును సిద్ధాంతము.

ఇక గర్భాధీనమైన భిత్తులతో ననుబంధముజేయక వృద్ధిభాగముల కైన భిత్తులను వ్యస్తముగా రచియించిన, గృహములకై నిర్ణయించు కొనిన మానములను విస్తారాష్టాంశ న్యూనతలతో బనిలేకయే గృహ విశాలమునకై యుంచవచ్చును. అనగా నొక గృహభాగభిత్తికిని మరి యొక భిత్తికిని మధ్య కొంత విరామ ముంచవలయునని తెలియుచున్నది. కావున గర్భము వేరు. తదంగములైన పూర్వోత్తర పార్శ్వవృద్ధులువేరు. వీటికి భిత్తిచే పరస్పరానుబంధము లేదని తెలియుచున్నది. సరే! యిట్టి గృహ రచన యెంతైనను గాంచగలుగుచున్నామా? పోనీ! యిట్టి విధానము సౌకర్యమునకు ముఖ్య లక్షణమా? ఏ ఫల మాశించి యిట్టి గృహరచన జేసికొనవలయునో విజ్ఞు లూహింతురుగాక!

కావున గృహములనుగాని, గృహేతరములనుగాని, దేవాలయములను గాని, సర్వవిధములైన కట్టడములను 'భిత్తిమధ్యే గృహం కుర్యాత్' అను సూత్రము ననుసరించియే రచియింపవలయుననియును, నటులనే వీలగు ననియును తెలియుచున్నది. తద్భిన్నముగా గృహ రచనయే లేదనియును, రచనకై మానముల నిర్ణయ మనవసర మనియును తెలియవలయును.

తద్దైవచ ద్వారమ్. ౧౨౧

భిత్తిస్థౌల్య మధ్యబిందువునందే ద్వారములు జాలకములు నుండునట్లు జూడవలయును. అనగా భిత్తిమధ్యమునందే ద్వారాదికముల నుంచవలయును.

విస్తారాష్టాంశం భిత్తిస్థాల్యమ్. ౧౨౨

గృహ విస్తార మాన మున నెనిమిదవవంతుమానమున గృహభిత్తి స్థౌల్యము లేక మందము నుంచవలయును.

గర్భభిత్తిష్వపి తన్మానమ్. ౧౨౩

విస్తారాష్టాంశమాన విధానమును గర్భభాగమును జుట్టిడు భిత్తుల యందైన ననువర్తింప జేయుట ముఖ్యము.

పృష్ఠన్యాయా ద్ద్వారమ్. ౧౨౪

భిత్తిమధ్యమునందు ద్వారాదికముల నుంచవలయునని పూర్వోక్తము. దానిని పృష్ఠన్యాయమున నుంచుట విశేషమగుచున్నది. భిత్తిస్థౌల్యము రెండు సమభాగములుగావలయును. భిత్తిమధ్యబిందువునకు సరిగా ద్వారపృష్ఠమును గురిజేసి యుంచవలయును. అనగా ద్వారమును భిత్తి పూర్వభాగమున మధ్యనుండి యుంచవలయును. ద్వారపృష్ఠమునుండి యభిముఖద్వారపృష్ఠమునకు మధ్య గృహమానములను దర్శింప వీలగును. ఈ విధానమునగాక యన్యవిధానమున గృహసంబంధమైన మానములను బుజువు చేయుటకుగాని, స్పష్టముగా నుంచుటకుగాని యలవిగాదని ధృవమగుచున్నది. గృహమానములు ద్వారపృష్ఠముల ననుసరించుటచే 'పృష్ఠన్యాయ' మని తెలియుట యైనది.

తచ్చ గృహే మూలమ్. ౧౨౫

'పృష్ఠన్యాయ' మను విధానము గృహముల యందలి మానములను స్పష్టపరచుటకు మూల సూత్రమగుచున్నది.

సమభాగద్వయంచ స్థాల్యమ్. ౧౨౬

భిత్తిస్థౌల్యము రెండు సమభాగములు కావలయును.

ద్వారస్యైకమ్. ౧౨౭

ఆ రెండు భాగములలో నొక భాగము ద్వారమున కగును.

కవాటస్యాఽన్యమ్. ౧౨౮

రెండవభాగము కవాటమున కగుచున్నది. అనగా నొక భాగము ద్వారమున కనియును, రెండవభాగము కవాటమున కనియును భావము.

ద్వార పృష్ఠే కవాటమ్. ౧౨౯

ద్వార పృష్ఠభాగమునందు కవాటము నుంచవలయును. పృష్ఠభాగ మనుటలో ద్వారమునకు ముఖభాగముగూడ గలదని తెలియుచున్నది.

విస్తార ద్విగుణోచ్ఛ్రాయం ద్వారమ్. ౧౩౦

విస్తారమునకు ద్విగుణమానమున ద్వారమునకు నుచ్ఛ్రియ ముంచవలయునని భావము.

గర్భపాదా ద్విస్తారమ్. ౧౩౧

గర్భమానమున నాల్గవవంతు ద్వారమునకు విస్తారము గావలయును. గర్భమానమెంత యనునది తెలియనగును. 'చతుస్త్రింశశ్చవిస్తరం' అను ప్రమాణము ననుసరించి ద్వారముయొక్క విస్తారము ముప్పది నాలు గంగుళములని వ్యక్తమగుచున్నది. 'ప్రాజాపత్యం చతుస్త్రికం' అను ప్రమాణము ననుసరించి ముప్పది నాలుగంగుళముల ప్రమాణమును 'ప్రాజాపత్య'హస్తముగా నిర్వచించిరి.అనగా 'ప్రాజాపత్య'హస్తమానము నకును, ద్వారమునకై నిర్ణయించిన మానమునకును భేదములేదని భావము. 'షట్త్రింశ ద్ధనురితి' అనుప్రమాణము ననుసరించి ముప్పది యారంగుళముల మానమును గృహమునకనువైన 'ధను' ర్హస్తముగా దెలియఁటయైనది. మతవైవిధ్యమున 'ప్రాజాపత్య' హస్తమునకును, 'ధను' ర్హస్తమునకు నీషద్వ్యత్యాసముండినను, ద్వారమునకై నిర్ణయించిన మానమునకు పూర్వ హస్తప్రమాణములు నీషద్వ్యత్యాసమున సరిపోవు చున్నవి. గర్భపాదముచేత ద్వారమును జేయవలయు ననుటలో ద్వార విస్తారము హస్తప్రమాణమగుటచేత గర్భపాదము హస్త ప్రమాణము గల దగుచున్నది. పాదమనగా హస్తమగునపుడు, విస్తారము నాలుగు పాదములు గావలయునుగాన, గృహవిస్తారము నాలుగు హస్తములని

గర్భితముగా సిద్ధాంతమగుచున్నది. ప్రాసంగికముగా గర్భ ప్రమాణమును వ్యక్తపరచుటయైనది. గర్భమున నాల్గవవంతున ద్వారవిస్తారమును, రెండవవంతున ద్వారోచ్ఛ్రాయమును చేయవలయునని దెలియుచు, ద్వారోచ్ఛ్రాయమును పురుషప్రమాణనకు గురిజేయుటయైనదని గూడ గ్రహణార్హమగుచున్నది. అనగా

గర్భపాదం = ద్వారవిస్తారం.
ద్వారవిస్తారం = 34 అంగుళములు.
హస్తప్రమాణం = 36 అంగుళములు.
ద్వారవిస్తారం = హస్తప్రమాణం.
గర్భపాదం = హస్తప్రమాణం.
గర్భం = 4 హస్తములు. అనిభావము.

'చతుస్త్రింశశ్చ విస్తరం' అను ప్రమాణము ననుసరించిన ముప్పది నాలుగంగుళములు సంస్కార దూరములుగాన వానినే ప్రత్యక్షముగా గ్రహింపరాదు. సంస్కరించినపు డొక యంగుళమున హానివృద్ధులు జెందును. ఇటులనే 'ధను' ర్హస్తమానము గూడ నని భావము. అనగా స్థూలముగా నీయబడిన ప్రమాణములని భావము. సంస్కారముల కెప్పుడును బద్ధములుగావలసినదే. అపుడు 'ప్రజాపత్య' 'ధను' ర్హస్తములకు వ్యత్యాసము గనుపడుటలేదు.

అదియునుగాక 'గర్భపాదేన విస్తారం' అను ప్రమాణము ననుసరించి గర్భము నాల్గుహస్తములు గానపుడు ననగా విస్తారాధికమైనపుడు ద్వార విస్తారముగూడ వృద్ధియగుచున్నది. దాని ననుసరించి యెత్తును వృద్ధి జెందును. ఇట్టి ద్వారములు గృహములలో గానరావు. గృహేతర ములలో గానవచ్చును. కావున గర్భమున కొక స్థిరమానమున్నదని యును, దాని పాదప్రమాణము ద్వారవిస్తారము గావలయుననియును భావము. గర్భప్రమాణము హీనమైన దాని ననుసరించి ద్వారములు కుబ్జములగును. 'నాఽత్యుచ్చం నాఽతినీచం ద్వారం' అను ప్రమాణము

ననుసరించి ద్వారముల స్వరూపములే జెడిపోవును. కావున గృహ విషయమున నొకదాని కొకటి సంబంధము గలిగియున్నదని భావము.

చతుర్ధిక్షుచ వృద్ధి ర్న దోషాయ. ౧౩౨

గృహ వృద్ధిని గృహమునకు నాలుగు దిక్కుల యందును జేయవచ్చును. చేయుటలోగల దోషమేమియును లేదు. ఈ సూత్రమునందలి విశేషములు పూర్వోక్తములు.

న పార్శ్వ వృద్ధౌ విధిః. ౧౩౩

గృహమునకు పార్శ్వభాగములయందలి వృద్ధివిషయమై వృద్ధి తప్పక యుండవలయునను నియమములేదు.

ముఖ పృష్ఠయోర్విధిః. ౧౩౪

గృహమునకు ముఖభాగమునందును పృష్ఠభాగమునందును విధిగా గృహవృద్ధి జరుగవలయును.

తృణ కాష్ఠగృహాణాం నాఽయాదినియమః. ౧౩౫

పర్ణశాలలకును కర్రలు మొదలగు వానితో నిర్మించు గృహములకును నాయాది నియమములతో బనిలేదు.

ధృఢగృహాణాంతు సర్వః. ౧౩౬

కుడ్యసంయుతమైనట్టియు, ధృఢమైనట్టియు గృహముల విషయమున నాయాదికముల నన్నిటిని విచారింపవలయును.

తృణ కాష్ఠమయేషు కాల వర్గయోర్నియమః. ౧౩౭

పర్ణశాలాది గృహములకు కాలశుద్ధి వర్గశుద్ధులను విచారింపవలయును.

అచ్ఛాదనం ద్వివిధమ్. ౧౩౮

గృహాచ్ఛాదనములు రెండు విధములుగా దెలియబడుచున్నవి.

సమతల మిత్యేకమ్. ౧౩౯

ఒకటి 'సమతలా'చ్ఛాదన మగుచున్నది.

విషమతల మన్యత్. ౧౪౦

రెండవది 'విషమతలా'చ్ఛాదన మగుచున్నది.

విషమతలే విస్తారమధ్యే తదర్ధ
తృతీయ చతుర్థాంశైరుద్ధృత్య
జలస్రవార్థం యథారుచికార్యమ్. ౧౪౧

'విషమతలా'చ్ఛాదన గృహములయందు విస్తారమధ్య భాగమున, విస్తారమానము నం దర్ధ తృతీయ చతుర్థాంశమున పైకెత్తవలయును. ఇట్లు చేయుటవలన గృహోపరిభాగము విషమతలమై వర్షజలము కారిపోవుట కుపయుక్తమగును. ఈ 'విషమతల' విధానమున నాచ్ఛాదన ద్రవ్యముల ననుసరించి యథారుచిగా వాటముల నుంచవలయును. వాటములకై యర్ధ తృతీయ చతుర్థాంశములు పూర్వోక్తములు. 'సమతలేషు జలస్రావం సర్వదిక్షు చ యోగ్యం, యథావిషమతలేషు'.

సమతలేషు సోపానానాంచ భాగనియమః. ౧౪౨

'సమతలా'చ్ఛాదన గృహములయం దుపర్యుపరి గృహరచనమున కవకాశము గలదు. తత్సంబంధమైన భూములకు గమనార్హముగా సోపానము లుండవలయును. ఈ సోపానములస్థితి గృహ భాగముల ననుసరింపవలయును. భాగవ్యతిరిక్తముగ సోపానముల నుంచరాదు. భాగ నియమమును సోపానాగ్రమున నుపరిభూమి ప్రవేశమునందు ద్వారాశ్రయమైనపుడు పూర్తిగా పాటింపవలయును.

న గణితభాగే సోపానమ్. ౧౪౩

గణితసంస్కారనిబద్ధమైన గృహ భాగము నందు సోపానముల నుంచరాదు.

ఆయ సంయుతానిచ ద్వారాణి. ౧౪౪

ధ్వజాది శుభాయసమ్మతములైన ద్వార జాలకాదులను గృహార్థమై చేయవలయును. ద్వారశాఖలను విసర్జించి శాఖాంతర్గతభాగము నంగు

శము లొనర్చి యెనిమిదిచే భాగింపగా శేషము నాయసంఖ్యకు గురిజేయ వలయును. 'చతుస్త్రింశశ్చ విస్తరం' అను ప్రమాణమానము నా విధము గానే ననగా నాయాది సంస్కార రహితముగా గ్రహింపరాదని పూర్వోక్తము.

గృహే కాష్ఠ సమం శ్రేష్ఠమ్. ౧౪౩

గృహమునందు తులాకాష్ఠములను సమసంఖ్యాకములుగా నుంచుట శ్రేష్ఠమగును. కాష్ఠసమత్వమున గృహమున విషమభాగము లేర్పడును. విషమభాగ కారణమున మధ్య భాగమునందు సింహద్వారము నుంచుట కవకాశము గలుగుచున్నది. క్వాచిత్కముగా గృహములకు పార్శ్వ వృద్ధి గలుగుచుండును. అపుడు మరియొక కాష్ఠము, తదాశ్రయముగ మరియొక గృహభాగము గృహమున నేర్పడుచున్నది. ఇపుడు గృహ మున కాష్ఠ భాగసంఖ్యలు సిద్ధాంతమునకు పూర్తిగా వ్యతిరేకించుచున్నవి. అనగా గృహభాగములు సమసంఖ్యగాను, కాష్ఠములు విషమసంఖ్య గాను నగుచున్నవి. గృహమున కగు సహజధర్మ మిపు డేమగుచున్నది? ఇట్టి గృహరచన దోషమా? గృహమునకు పార్శ్వవృద్ధులుగూడ నావ శ్యకములనియును, నవి లేనిదే గృహరచనయందు వైచిత్రి సౌకర్యము నిలిచిపోవునని యును భావము కదా!

గృహమునకు ప్రాణము సింహద్వారము. సింహద్వారమును తులా మధ్యమున నుంచవలయుననునది పూర్వోక్తము. సింహద్వారము నుచితస్థానమునం దుంచుటచేత గృహమున ముఖ్యమైన సమభుజన్యాయ మున గృహధర్మములు రక్షింపబడుచున్నవి. అపు డొక పార్శ్వవృద్ధి జరిగినను జరుగవచ్చును. అనగా హీనభుజమున గృహధర్మమైన తులా మాన మింతయని సువ్యక్తమగును. హీనభుజమానమును ద్విగుణము జేయగా తులామాన మింతయని వ్యక్తమగుచున్నది. అనగా నొక భుజము ననుసరించి రెండవ భుజముయొక్క వ్యాప్తిని దెలియ వీలగు చున్నదని భావము. రెండవ భుజముయొక్క వ్యాప్తిస్థానమును లేక పరిసమాప్తబిందుస్థానము నతిక్రమించియుండు గృహభాగము వృద్ధిభాగ ముగా దెలియబడుచున్నది. కావున, నింతవరకు గణితబద్ధమైన గృహ

మనియును, నిది వృద్ధిభాగమనియును నను విషయములు గృహమునందలి సింహద్వారము తదాశ్రయమైన హీనభుజన్యాయమున దెలియ వీలగు చున్నది. గృహమున సింహద్వారమునకు గల ప్రాముఖ్యము వ్యక్తమగు చున్నది. సింహద్వారము గృహమునకు జీవము. దాని యోగ్యస్థితి ననుసరించి గృహము జీవముగల దగుచున్నది. అయోగ్య స్థితివలన గృహము నిర్జీవమగును. సింహద్వారమును గణితమున కొలదిగా ప్రక్కకు పెట్టవలయుననియును, దేవతలకు మధ్యయనియును, మానవు లకు శుక్రస్థాన మనియును, తులామానమును యెనిమిది భాగములు జేయవలయుననియును, తొమ్మిది భాగములు జేయవలయుననియు నను వాదములు శుష్కములని సిద్ధాంతము. మానవుని శక్తినంతయు నుప యోగించి సింహద్వారమును తులామానమున మధ్యబిందువునం దుంచ వలయును. నిరాశ్రయ వాదముల ననుసరించి సింహద్వారమును భంగ పరచిన పార్శ్వవృద్ధులు నిలిచిపోవును. గృహ రచన కృశించును. కావున సింహద్వారమును తదాశ్రయమైన 'హీనభుజ'మును గృహరచన యందు సంరక్షింపవలయును.

ఇక వృద్ధియందు కాష్ఠములు బేసిగాను, భాగములు సమముగా నగు నని పూర్వోక్తము. కాష్ఠ మనగా దూలమనియును, భాగమనగా దూలమునకు మరియొక దూలమునకుగల మధ్య ప్రదేశము లేక గది యనియు నర్థమగును. దూలమనగా విషమ తలాచ్ఛాదన గృహమునందు గుజ్జునాటబడినదని భావము. సమ తలాచ్ఛాదన గృహమునందు దూల మున గుజ్జునాటుట యుండదు. గుజ్జునాటిననా? నాటకుండిననా? దూల మనునది యొక ప్రశ్న. గృహాచ్ఛాదనరీతుల ననుసరించి గుజ్జులు మొద లగునవి కాలానుసరణములైనవనియును, గుజ్జులున్నను లేకున్నను దూల మగుట కభ్యంతరములేదనియు దెలియుచున్నది. దూలములు భాగసంగ మములయం దుండవలయును. పార్శ్వవృద్ధికి తులాంత్యమున నొక కాష్ఠముండును. దీనియందు గుజ్జునాటరు. దీని ననుసరించియే గుజ్జు నాటిన దూలమనియును, నాటకుండిన దూలము గాదనియు గాలాను సరణమైన వాడుకగలదు. వృద్ధికొరకై తులాంత్యమున నుండెడి

దూలము 'భిత్తికాష్ఠ' మగుచున్నది. భిత్తికాష్ఠమును తులాకాష్ఠముల కంటెను స్థూలమైనదానినిగా నమర్పవలయును. తులధర్మము భిత్తి కాష్ఠపర్యంతమే యగుచున్నది. తదనంతరము గృహ వృద్ధియని సువ్యక్త మగుచుండును. తుల ధర్మములు తులాంత్యభిత్తికాష్ఠపర్యంతము లగు నపుడు గృహమున కాష్ఠ భాగముల సంఖ్యను శంకించుట యసమంజసము. తులాంత్యకాష్ఠములు తులాకాష్ఠములు కావుగావునను, తులాంత్య మందగు గృహవృద్ధిభాగములు, తులాభాగములగుట కవకాశములేదు కావునను, స్థూలముగా గోచరించు భాగసమత్వము కాష్ఠవిషమత్వము గృహధర్మవిరుద్ధములుగావు. అపుడు గృహభాగసంఖ్యయు, కాష్ఠ సంఖ్యయు నెట్లున్నను, సింహద్వారము గృహధర్మ మిట్టిదని తెలుపు చుండునుగాన గృహరచన ప్రమాదమగుటలేదని దెలియుచు తులా మానమును విషమముగా విభజించి మధ్యవిషమభాగమున సింహ ద్వారమునుంచి హీనభుజమును గాపాడుకొనుచు గృహరచన జేసికొన వలయును. అసమతలాచ్ఛాదనగృహములయందు ఆచ్ఛాదన సౌకర్య ముల కొరకు ననేకవిధములుగా కాష్ఠ, తత్తుల్యములతో గృహరచనా విధానము పెరిగినది. వాటి నన్నిటిని గుణదోషకములైనవని దెలియ రాదు. కేవల సంగమస్థాన తద్గతవస్తువులనే పాటింపవలయును. ప్రస్తుత కాలమున సమతలాచ్ఛాదనగృహములయందు దూలములుకూడ విసర్జింప బడి యాచ్ఛాదనము జరుగుచున్నది. దూలములులేక గృహభాగముల నెట్లు గుర్తింప వీలగుచున్నదను నంశము చర్చనీయాంశము.

భాగములయందు ద్వార జాలకాదుల నుంచవలయునని పూర్వోక్తము. వాటిని నిర్ణయభాగమధ్యమునం దుంచవలయును. ఇచ్చటను హీనభుజ న్యాయమున నే భాగ మెంత యను విషయమును తెలియవచ్చును. భాగ నిర్ణయము భిత్తిగతములైన ద్వారాదికములు నిర్ణయించును. అపుడు దూలములతో బనియేమి? దూలములు లేకున్నను యే వస్తువు నెంత దూరమున నెంత మానమున నమర్పవలయు ననువిధానము ననుసరించి గృహ రచనకు ప్రమాదమగుట లేదు. కావున దూలములు ప్రప్రథమ మున విస్తారమధ్యభాగమున భూగతమై, కొంత విజ్ఞానము వృద్ధియయిన

యనంతరము భూమిని వదలి కుడ్యములనాశ్రయించి, గుజ్జుల నాధారము జేసికొన్నవి. కొంతకాలమునకు దూలములు పూర్తిగా నదృశ్యమగు చున్నవి. ఆచ్ఛాదనాసౌకర్యములు వ్యర్థమగుటగాని, యాగిపోవుటగాని జరుగుటలేదు. దూలములు లేకున్నను గృహరచన కుంటువడుట లేదు. అనగా దూలములు ప్రధాన ద్రవ్యములుగావని తెలియుచున్నవి. ప్రథమమున నాధారమైనను, దూలముయొక్క యప్రధానత వ్యక్తమగు చున్నది. భాగములు, తత్సంగమస్థానములు గృహరచనకు ముఖ్యమని తెలియుచున్నది. కావున 'కాష్ఠ'శబ్దమునకు దూలమనికాక, సంగమ స్థానమని తెలియవలసియున్నది. అపుడు కాష్ఠ సమత్వ మేమైనది? భాగవిషమత్వము సింహద్వారముచే సమన్వయింపబడుచున్నది. ఐదు దూలములున్నను, వాటి నన్నిటియందును గుజ్జులనాటినను, దానివలన నైన ప్రమాదములేదనియు, నాచ్ఛాదనమెట్లున్నను, సింహద్వారము యొక్క యునికి గృహసహజత్వమును కాపాడు [illegible] సిద్ధార్థము.

కాష్టం త్రివిధమ్. ౧౪౬

కాష్ఠములు లేక దూలములు త్రివిధములైయున్నవి.

భిత్త్యాయా మాచ్ఛాదన మితి. ౧౪౭

భిత్తికాష్ఠములనియు, ఆయామకాష్ఠములనియు, ఆచ్ఛాదన కాష్ఠము లనియు దెలియబడుచున్నవి.

భిత్తిస్థానే భిత్తిరితి. ౧౪౮

భిత్తి విధిగా నుండదగిన స్థానములయందు క్వాచిత్కముగా వృద్ధుల ననుసరించి కాష్ఠముల నుంచవలసివచ్చును. అవియే భిత్తికాష్ఠము లగుచున్నవి. కుడ్యములు విధిగా నుండదగిన స్థానములు గర్భమునకు ముఖపృష్ఠములయందును, గర్భమున కుభయపార్శ్వములయందనగా తులాగ్రములయందును నగుచున్నవి. కావున నీ ప్రదేశములయందు కాష్ఠములు భిత్తికాష్ఠము లగుచున్నవి.

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

ఆయామే తులేతి. ౧౪౯

ఆయామమునందు భాగవిభాజకములుగా నుండు కాష్ఠములు తులా కాష్ఠము లగుచున్నవి. తులాసంగమములయందు భిత్తి గృహసౌకర్యముల ననుసరించి వచ్చుచుండును. కాని యిచ్చట భిత్తికి విధిలేదు. కావుననే యిచ్చటి కాష్ఠములు తులాకాష్ఠము లగుచున్నవి.

ఆచ్ఛాదనే చాచ్ఛాదనమ్. ౧౫౦

గృహాచ్ఛాదనమునకై సంభవించుకాష్ఠము లాచ్ఛాదనకాష్ఠములుగా తెలియబడుచున్నవి.

భిత్త్యుపరిచ తులా మితిక్రమమ్. ౧౫౧

భిత్తి తులా చ్ఛాదనకాష్ఠరచన యెట్లనగా ప్రథమమున భిత్తికాష్ఠమును, దానిపై తులాకాష్ఠమును, దానిపై నాచ్ఛాదన కాష్ఠ ముండు నటుగా రచియింపవలయును.

నాఽద్యంతయో స్సంఖ్యానియమః. ౧౫౨

భిత్తికాష్ఠములయందును ఆచ్ఛాదన కాష్ఠములయందును సంఖ్యా నియమము లేదు.

సోఽస్తి చాన్యస్మిన్. ౧౫౩

తులాకాష్ఠములయందు సంఖ్యానియమ మున్నది. ఈ విషయము ప్రాసంగికము. దీనివివరము విపులముగా పూర్వోక్తము.

స్తంభా స్సమసంఖ్యాకాః. ౧౫౪

స్తంభములు సమసంఖ్యగా నుండవలయును.

గృహా స్సవిషమాయాః. ౧౫౫

గృహాములు విషమాయములైన ధ్వజ, సింహ, వృషభ, గజాయ సంయుతములు కావలయును. ఇదిసర్వులకు సర్వమునకు ముఖ్యధర్మము.

ఆచ్ఛాదన కాష్ఠమళిందమితి
విషమసంఖ్యాకా శ్శ్రేష్ఠాః. ౧౫౬

ఆచ్ఛాదనకాష్ఠము లళిందములగుచున్నవి. సమతలాచ్ఛాదన గృహములయందు అళిందములను బేసి సంఖ్యగా నమర్చిన శుభమే యగును. ఈ విషయము నుభయగృహముల కన్వయింపవచ్చును. అసమతలాచ్ఛాదన గృహమున అసంఖ్యాకములుగను, సమతలాచ్ఛాదన గృహమునందు విషమసంఖ్యాకములుగను ఆచ్ఛాదన కాష్ఠముల నమర్పవచ్చునని భావము. ఇది సహజమే. అసమతలమునం దాచ్ఛాదన కాష్ఠములసంఖ్యాకములు గావున. సమతలములయందు సంఖ్యను పాటింపకున్ననుప్రమాదముకాదు.

నాఽసమతలే పృష్ఠే కాష్ఠశేషమ్. ౧౫౭

అసమతలగృహ పృష్ఠభాగమునందు దూలముల మిగులునట్లుంచరాదు. అనగా ముఖభాగమునందు దూలములను భిత్తియందంతర్లీనముజేసి, పృష్ఠభాగమున నధికముగా నుండునట్లమర్చుట యని భావము. దీనివలన పుత్రశోకమగును.

విస్తారా ద్ఛ్రాయాహీనా చ్ఛ్రాయాః. ౧౫౮

గృహవిస్తారమానమున గృహమునకెత్తు గల్పింపవలయును. ఈ కొలతనాచ్ఛాదనమునకథఃప్రదేశమునకుగాని, పై భాగమునకుగాని జేయవచ్చును. గృహోచ్ఛ్రాయము గృహవిస్తార సదృశత్వకారణమున నుచ్ఛ్రాయముగూడ భాగద్వయ ప్రమాణమున 'ఉపర్యుపరివిధానమున' క్వాచిత్కముగా వస్తుద్వయమున కవకాశము గలిగినదగుచున్నది. కావుననే భాగము హస్తద్వయ మగుచున్నదని భావము.

వీష. ఆయసమ్మతః. ౧౫౯

గృహోచ్ఛ్రాయము గణితమర్యాదాంతర్గతమైన
సంయుతము గావలయును.

పంచభాగాత్మకాచ వృద్ధిః. ౧౬౦

వృద్ధి పంచభాగాత్మకము కావలయును. గృహమున స్థిరమానమైన విస్తార మష్టభాగాత్మకమైనదని పూర్వోక్తము. గృహవృద్ధు లష్టభాగ ములలో నైదుభాగములు గావలయునని భావము. ఈ 'పంచ' శబ్దము క్రమముగా 'పంచపాలు' 'పంచపాళి' యైనది. అనగా నైదుపాళ్లుగలిగి యుండవలయునను భావమై యుండవచ్చును. 'పంచ' శబ్దమువల్ల విస్తారములో నైదవపాలు హీనముకాగా మిగిలిన నాలుగు పాళ్లు పంచ గావలయునను భావముగూడ గలుగుచున్నది. అనగా గర్భము పూర్ణమైన దనియు, పంచ హీనమైనదనియు నటుల హీనమగుట పంచమాంశమనియు భావమగుచున్నది. ఏదియెట్లయినను వృద్ధి పంచభాగాత్మకముగా నుండుట శ్రేష్టము. గర్భమానమున కెంతైనను న్యూనమైయుండుట సామాన్య మనియు భావము. పర్యవసానముగా పంచ లేక వృద్ధి విస్తారమునకు నెంతై నను తగ్గియుండవలయును. ఆ న్యూనమానము సుస్పష్టమైనదిగా నుండ వలయును. 'పంచపాళి' 'పంచహీన' అను రెండుశబ్దములలో 'పంచపాళి' అనుశబ్దము వ్యాప్తి జెందినది.

కోణేషు న ద్వారజాలకే. ౧౬౧

గృహకోణములయందు ద్వారములనుగాని, కిటికీలనుగాని యుంచ రాదు. ముఖ్యముగా గర్భభాగము నందైనను జేయకుండవలయునని భావము.

ద్వారస్య బహిఃపతనా చ్చాంచల్యమ్. ౧౬౨

ద్వారములను జాగ్రతగా తూకమునకు సరిజూచి యమర్పవలయును. ద్వారము వెలుపలకు వంగిన గృహమం దుండువారలకు చిత్తచాంచ ల్యము గలుగుచున్నది.

అంతఃపతనా న్నాశః. ౧౬౩

ద్వారము లోపలకు వంగియుండిన గృహమునకు నాశన హేతువగును. [illegible] వెలుపల యని యనుటలో ముఖము వెలుపల యనియును, [illegible]ల యనియును భావము.

మానాధిక్యే చాఽగ్ని భయమ్. ౧౬౪

అధికమానమున ద్వారమునుంచిన, ద్వార మగ్ని భయకారణమగును.

హీనేతు క్షుధాభయమ్. ౧౬౫

అల్పమానమున ద్వారమునుంచిన దారిద్ర్యమునకు కారణమగు చున్నది. కావున నత్యధికమానమునగాని, యత్యల్పమానమునగాని ద్వారముల రచియింపక యథారుచిగా నమర్పవలయును. సింహద్వా రము కంటెను నితర ద్వారములు నీచముగా నుండవలెను.

గర్భా న్యూ నా వృద్ధిః. ౧౬౬

గృహ వృద్ధులను గర్భమానముకంటె తగ్గించి యుంచవలయును. అనగా నాలుగు గజములకు రెండు వీసములైనను తగ్గియుండవలయును. న్యూనముకాగా మిగిలిన మానమును భాగప్రమాణమునకు సరిజూడ వలయును. వృద్ధి యనగా పంచే యని భావము.

గృహారంభో నామ శంకుస్థాపనమ్. ౧౬౭

గృహారంభ మనగా శంకుస్థాపన మగుచున్నది. గృహారంభమనినను, శంకుస్థాపనమనినను నొకటియే యగును.

శంకు ర్దారు మయ స్స వితస్తిమాత్రః. ౧౬౮

శంకువు దారుమయమైన దగుచున్నది. ఆ శంకువు 'వితస్తిర్ద్వాద శాంగుళః' అను ప్రమాణము ననుసరించి పదిరెండంగుళము లుండ వలయును.

ఉక్తదారుభి రేవ. ౧౬౯

ఆ శంకువును నిర్ణయింపబడిన దారువులచేత చేయుట శ్రేష్ఠమగును. 'పాలాశైర్ఖదిరైర్బిల్వైః శంకుం కుర్యా త్ప్రయత్నతః' అను ప్రమాణము ననుసరించి మోదుగ, చుండ్ర, మారేడు, మేడి, చందనము వెం[illegible] గల వృక్ష సంబంధముగా శంకువును జేయవలయును.

శంకుస్థానే ఇష్టకా అపి. ౧౭౦

శంకువునకు బదులు పక్వేష్టకలనుగూడ శంకుస్థాపన మను కర్మకలాప మున కుపయోగింపవచ్చును. వేదకాలమునుండియు యిష్టకల కొక ప్రత్యేక స్థానము గలదు. పక్వేష్టకలు శుభద్రవ్యములుగా గ్రహింప బడినవి. కొన్నిప్రాంతములలో పాషాణములుగూడ నుపయోగింపబడు చున్నవి. 'తావత్కాల గృహస్థితి ర్గృహపతే ర్యావచ్చ శంకుస్థితిః' అను ప్రయోగము ననుసరించి దారుమయమైన శంకువుకంటెను నధికకాలము లేక శాశ్వతకాలము ఇష్టక లుండగలవని తెలియవచ్చును. 'పాషా ణాది లభేత్సుఖంచఖననే' అనియు 'ఇష్టకాసు ధనాగమః' 'ఇష్టకాయాం సమృద్ధిస్స్యాత్' అనుప్రమాణముల ననుసరించి భూఖననమునందు పాషా ణేష్టకలు గనుపించిన శుభప్రదములుగాను, మంగళ ద్రవ్యములుగాను దెలియబడుచున్నవి. కావున నీ ద్రవ్యములతో శంకుస్థాపనార్థమై యిష్ట కాన్యాసమును జేయవచ్చును. శంకువును గ్రహించుటలో చాల కష్టము గలదు. శంకువును స్థాపించునపుడు తూకము చెడకుండ జూడ వలసియున్నది. శంకువును స్థాపించకుండుటలో గల న్యూనత యేమియు లేదనిగూడ తెలియవలయును. ఇష్టకాన్యాసములో సుఖము గలదు.

నాభౌ చాఽరంభః. ౧౭౧

శంకుస్థాపనముగాని, యిష్టకాన్యాసముగాని గృహ నాభిస్థానమున జేయవలయును. ఇది ముఖ్యము. 'నవభాగం గృహక్షేత్రం కుర్యా న్మధ్యం త్రిధావునః భాగధ్వయ మధోభాగం శేషం నాభేశ్చ లక్షణమ్' అను ప్రమాణము ననుసరించి గృహ గణితభాగమును తొమ్మిదిభాగ ములు జేయవలయును. మధ్య భాగమును తిరిగి మూడు భాగములు జేయవలయును. మధ్య భాగత్రయములో రెండు భాగములను వాస్తు పురుషుని పాదములుండు నధో భాగమునకు విడువవలయును. మిగిలిన మధ్య భాగము వాస్తుపురుషుని నాభి యగుచున్నది. ఆ భాగ మధ్య [illegible]ందు శంకుస్థాపనమును చేయవలయును. అట్లు చేసిన లక్ష్మీ

పక్షాంతరా దీశేపి. ౧౭౨

రెండవ పక్షముగా గణితభాగమున నీశాన్య దిశయందును శం
నము జేయవచ్చును. 'ఈశాన్యాం మనుజాలయే' 'భిత్తి మధ్
ఈశాన్యే' 'ఈశదేశ వివరే' అను ప్రమాణముల ననుసరించి
తేశాన్య ప్రదేశమునందు గృహారంభాంగముగా స్థాపనముల నాచరింప
వచ్చును.

భిత్యంతరేచ శంకుః. ౧౭౩

శంకుస్థాపనమును గణితాంగభిత్తులక్రిందనే జేయవలయును. భిత్యర్థో
భాగమునగాక గర్భ విశాలప్రదేశమున జేయవలయు ననువాదము
కలదు. కాని యయ్యది యనుచితము. నిర్మాణమునకై నిర్ణయించు
కొనిన గృహ స్వరూపమును భూమిపై ప్రస్తరించుకొనవలయును. అట్లు
ప్రస్తరింపగా సంకల్పించుకొనిన గృహము సర్వ సౌకర్యములతో దృష్ట
మగును. కావున సరిగా గణితభాగమున గృహభిత్తులక్రిందనే త్రవ్వి
శంకుస్థాపనమును జేయవలయును. కాక యెచ్చటనో శంకుస్థాపనము
జేసి, యెచ్చటనో గృహాంగముగా భిత్తులను గల్పించుటవలన పరస్పర
సంబంధమే చెడిపోవుచున్నది. 'ఖాత్వా గర్తమరత్నిమాత్ర మథతాం
మృత్తాన్నం పునః పూరయేత్' అను ప్రమాణము భూపరీక్షకై వినియో
గింపబడినది. అట్లుగా వినియోగబడదగిన గర్తమును గృహాంగ భిత్తుల
యందే జేసి పూర్వ పరీక్షానంతర మా గర్తమునందే శంకుస్థాపనము
జేయవచ్చును. ఆరంభమును కొనసాగించుట నారంభ లక్షణముకాని,
యారంభమునకును నిర్మాణమునకును సంబంధము లేకపోవుటుచితము
కాదు గావున శంకుస్థాపనమును భిత్తులక్రిందనే జేయవలయును.

అదియునుగాక, వాస్తు పురుషుని ప్రమాణము గర్భమానములకు
బద్ధమగుచున్నది. అనగా గణితబద్ధ గర్భభాగ మంతయును వాస్తు పురు
షునిగా తెలియవలయును. 'వాస్తుపురుషో వామశాయీ భవేత్' అను
ప్రమాణము ననుసరించి వాస్తుపురుషు డెడమ భాగము నాశ్రయించి
శయనించుచుండును. అపుడు వాస్తుపురుషుని నాభిస్థానము భిత్తిగత
మగుచున్నది. వామశాయిత్వమున సామాన్యముగా నాభి ప్రదేశము

త్తియందే యగును. అనగా వాస్తుపురుషుని శరీర స్థాల్యము విస్తార పరిమిత మగుచున్నది గావున. కాక వాస్తు పురుషుని శయన మూర్ధ్వ దృష్టితో నుండిన నాభిస్థానము విశాల మధ్య ప్రదేశమునకు ననగా భిత్యాదులతో సంబంధములేని భాగమున కగుటకు వీలగుచున్నది. కావున వామశాయిత్వమున వాస్తుపురుషుని నాభి భిత్తియందే యుండు నని సిద్ధాంతము. అనగా శంకువును గృహభిత్తులయందే నని భావము.

నాభిః కదాచి ద్విశాలేచ. ౧౭౪

వాస్తు పురుషుని స్వరూపమే గృహ మగుచున్నది. వాస్తుపురుషుని నాభియే గృహనాభి యగును. వాస్తు పురుషుడు కాలానుసరణముగా శయనించుచుండును. కావున గృహనాభి కాలాశ్రయముగా విశాల గత మగుచుండును. తలాగతము గాకుండుట కవకాశమే లేదు. అనగా వాని ననుసరించి నాభిని నిర్ణయించుకొనవలయును.

ఈషజ్జలగర్తే చారంభః. ౧౭౫

శంకుస్థాపనమును కొలదిగా జలముతో గూడియుండిన గర్తమునందే జేయవలయును. 'తత్ర్పాతస్నుఖదంజలం త్వనశనంపంకో రజోమృత్యు కృత్' అను ప్రమాణము ననుసరింపవలయు ననుట.

అనార్ద్రత్వే గర్తే నారంభః. ౧౭౬

అనార్ద్రమైన గర్తమునందు శంకువు నుంచరాదు. వృద్ధిచిహ్నము కాదని భావము.

ప్రధానేచ శంకుః. ౧౭౭

శంకువును ప్రధాన గృహమున నుంచవలయును. అనగా గర్భమని భావము. గర్భ బహిర్భాగమునందు సింహద్వార ముండుగర్భమునందే జేయవలయును. ఈశాన్య పక్షమునను నిర్ణయ మూహించుకొనవలయును. చతుశ్శాలాదులయందు వాస్తుపురుషుని ననుసరించియు, నీశాన్యము నకు సంబంధించియు నూహింపవలయును.

సతు గృహాంతరేషు. ౧౭౮

ఆవరణమునం దన్యగృహములకు శంకుస్థాపనము జేయ పనిలేదు. ప్రధాన గృహమునకైన పిమ్మట నన్యగృహములకు లేదని భావము.

నాఽయామ విశాలయో స్తుల్యత్వమ్. ౧౭౯

గృహధర్మమున నాయామ విశాలములలో ననగా పొడవు వెడల్పులలో ననగా తులార్జులలో సమానత్వ మెన్నడును నుండదనియు, నుండ గూడదనియు గుర్తింపదగినది.

గృహరచనాయాం పరిసరదృష్టి ర్గ్రాహ్యా. ౧౮౦

గృహ రచనావిధానమున పరిసర గృహములయొక్క దృష్టిని గ్రహించి సంచరింపవలయును. అనగా నాలుగు గజముల విరామము వరకునైన పాటించుట కనిష్ఠ ధర్మ మగుచున్నదని భావము.

దృష్టి ర్భిత్తి స్తంభ కాష్ఠేభ్యశ్చ. ౧౮౧

గృహ మూలాంగములైన భిత్తి కాష్ఠ స్తంభములనుండి దృష్టి పుట్టుననియును దృష్టి యనగా 'పారు' అనియును గుర్తింపడగినది.

సా తు లంబా ఽలంబ కోణా. ౧౮౨

దృష్టిని లంబ కోణమునందు గాని, దీర్ఘాల్పకోణములయందు గాని గ్రహింపవచ్చును.

గృహస్యోచిత స్థితి స్తతః. ౧౮౩

అన్య గృహములయొక్క భిత్తి కాష్ఠ స్తంభాదులదృష్టిని పూర్వోక్త రీతిని గ్రహించుటచే స్వగృహమున కుచిత స్థితి సిద్ధించుచున్నది. లేనిచో లేదని భావము.

గృహ భాగేషుచ కూపో హి. ౧౮౪

కూపము గృహ భాగములయందు, గృహ బహిఃప్రదేశమున నుచిత దిశలయం దుండును.

నతు సంగమేషు. ౧౮౩

కూపములను గృహ సంగమస్థానములయం దుంచరాదు. గృహాము లకు వెలుపలయని పూర్వోక్తము. వెలుపల యని యనుటలో కూప ములు గృహాములయం దుండరాదని భావము.

మార్గాంతరితే దృష్టి దోషో నాస్తి. ౧౮౬

మార్గాభ్యంతరమునందుగాని, తటాక ప్రవాహ పర్వతాభ్యంతరము నందుగాని దృష్టి దోషము లేదు.

విశాల మధ్యే న క్వచిదపి ద్వారమ్. ౧౮౭

విశాల మధ్యప్రదేశమున నెప్పుడును ద్వారము నుంచరాదు. విశాల మధ్యము భాగసంగమ మని పూర్వోక్తము.

న కూపముఖే భిత్తి స్తంభ కాష్ఠాదయః. ౧౮౮

కూపములయందు స్తంభ కాష్ఠ భిత్తుల నుంచరాదు. అనగా కూప ముల వ్యాసమున పై వస్తువు లుండరాదని భావము.

న సింహద్వార భాగే కూపః. ౧౮౯

సింహద్వార భాగమునందు కూపముల నుంచరాదు.

ద్వారముఖే మార్గ గృహకోణ వృక్ష
కూప స్తంభ మఠాః వేధా కారకాః. ౧౯౦

ద్వారముఖమున మార్గముగాని, గృహకోణముగాని, వృక్షముగాని, కూపముగాని, స్తంభముగాని, దేవర మఠములుగాని యున్న యెడల ద్వారమునకు వేధను గల్గించుచున్నవి.

హస్తచతుష్టయ విరామా న్నవేధా. ౧౯౧

అట్టుల జనించిన వేధ, ద్వార వేధాద్రవ్యములమధ్య నాలుగు గజ ముల విరామముండినచో లేదు. 'ద్వారోచ్చ ద్విగుణమితాం భూమిం త్యక్త్వా న దోషాయ' అను ప్రమాణ మనుసరణపాత్రమగును.

క్వచి త్తులాపృష్ఠే సింహద్వార ద్వయమ్. ౧౯౨

సమాన మానమున రెండు సింహద్వారముల నుంచదగిన యవకా
శము క్వాచిత్కముగా జనియించుచుండును. తుల తులగా నుండక
వృద్ధియగుచుండును. తుల నిశ్శేషముగా, విషమ సంఖ్యాకముగా
భాగ సమానత్వముగా విభాజితమై, భాగము వృద్ధిభాగతుల్యమైనపుడు
మధ్యభాగద్వయమునందు రెండు సింహద్వారముల నుంచవచ్చును.
తులను తులగా నుంచినపుడును, తుల సమవిభాజితముగాలేనపుడును,
వృద్ధిభాగమానము భేదమైనపుడును సింహద్వారద్వయము నుంచరాదు.
అనగా తుల్యమాన సింహద్వారద్వయము కూడదని భావము.

తులాగ్ర త్తదా తులామానమ్. ౧౯౩

సింహద్వారద్వయమునందు తులామానము నుభయ తులాగ్రముల
నుండి దర్శింపవచ్చును. అపుడు తులాగ్రములనుండి 'హీనభుజన్యాయము'
వర్తించుచుండును. హీనభుజన్యాయమున నొకటి సింహద్వారమైన,
రెండవది తుల్యమానముగలదయ్యును స్వధర్మమును గోల్పోవుచుండును.
ఇటులనే రెండవ యగ్రమునుండి తులను నిర్ణయించుకొనవచ్చును. ఇచట
నొక విశేషమును గుర్తింపవలసియున్నది. క్వాచిత్కముగా నొక ద్వార
మును సింహద్వారముగా భావించి, రెండవదానిని సౌకర్యములకొరకు
మూయవచ్చును. అపుడు ప్రధాన ద్వారమునుమూసిన దోషము
జనించుటలేదు. మూయబడినపుడును నా ద్వారము ప్రధాన ద్వార
మానమున నుండినను నుండవచ్చును.

ప్రధానం త్వధిక మానాత్. ౧౯౪

గృహమునం దన్యద్వారములకంటె ప్రధానద్వారము నధిక మాన
మున జేయవలయును. ప్రధానత్వ చిహ్నితములగుట ముఖ్యమే. అనగా
లతాదులతో నని భావము.

యథారుచి తద్భాగమధికం వా న్యూనమ్. ౧౯౫

సింహద్వారభాగమును తులలో నితరభాగములకంటె నధి
నున్నను, నల్పముగానున్నను, సమముగా నున్నను ను
ద్వార విస్తారమునకు భాగము సరిపోవుటయే ముఖ్యము

ఊనద్వాదశాంశ విస్తార
స్తూపర్యుపరి గృహోచ్ఛ్రాయః ౧౯౬

ఉపరి గృహ కల్పనమునందు ననగా సౌధాదులయందు, విస్తార ద్వాదశాంశహీనమానమున, ఉపరి గృహోచ్ఛ్రాయముల గల్పింప వలయును.

చతుర్థా త్తృతీయ మానాచ్చ
పాదహీనా దధికం న. ౧౯౭

చతుర్థ భూమికనుండి తృతీయభూమిక మానమునసే యుపరిగృహోచ్ఛ్రాయముల గల్పింపవలయును. గృహోచ్ఛ్రాయము లెప్పుడును పాదాధికముగా హీనమై యుండరాదు. అనగా మూడు హస్తములకు గృహోచ్ఛ్రాయము న్యూనము గారాదని భావము.

గర్భపృష్ఠం క్వచి ద్భిత్త్యభావం న దోషాయ. ౧౯౮

గర్భమునకు పృష్ఠభిత్తి క్వాచిత్కముగా నభావమైనను దోషమునకు కారణమగుట లేదు.

భిత్తికాష్ఠ మత్ర స్ఫుటం దృఢం చ. ౧౯౯

పృష్ఠభిత్తిస్థానమునందు భిత్తికాష్ఠము స్ఫుటముగాను, దృఢముగాను నుంచవలయును. కాని యొక విశేషము. వృద్ధ్యనంతరమైనను భిత్తికల్పనముజేసి గర్భ మర్యాదను జూడవలయును.

న కదాపి ముఖభి త్త్యభావః. ౨౦౦

సింహద్వార ముండు కుడ్యమును యెప్పుడు నభావము జేయరాదు. సురూపత్వసిద్ధికొర కెప్పుడైనను జేసిన నొక భుజమునందు మాత్రమే కుడ్యాభావము జేయవలయును. భుజ మనగా సింహద్వార భాగము కాదనియు, తత్పర్యంతమే ననియు భావము. ఇది యుత్తమ విధానము. ద్వారకుడ్యమును సాకల్యముగా నుంచుట యుత్తమోత్తమమగును. భావ విషయమున సింహద్వార భాగపర్యంతముగా భుజ హద్వార స్థాపన విషయమున, తులామాన మధ్యబిందు

పర్యంతముగా సమభుజ, హీనభుజ న్యాయమును గ్రహించుట విశేష మగుచున్నది.

న పార్శ్వయో రభావే దోషః. ౨౦౧

ఉభయపార్శ్వములయందును భిత్యభావముజేసిన గృహ రచన మధ్యమ మగుచున్నది.

ముఖభిత్తౌచ సింహద్వారమ్. ౨౦౨

ముఖభిత్తియందే సింహద్వారము నుంచవలయును. సింహద్వార మేభిత్తియం దుండునో యా భిత్తి ముఖభిత్తి యనబడుచున్నది. ఒక విశేషము. సింహద్వార ముండినమాత్రమున ముఖభిత్తి కానేరదు. ముఖభిత్తినుండి పృష్ఠమున హస్తచతుష్టయమానముండినపుడే అనగా గర్భముండినపుడే ముఖభిత్తియనియు, సింహద్వారమనియు దెలియ బడును. తదభావమున సర్వము వ్యర్థము. అదియునుగాక సింహద్వార భిత్తివీడ సమ భుజముననో, హీన భుజముననో తులను దర్శింప వలయును.

తన్నాన్యభిత్తౌ. ౨౦౩

ఇతరములైన కుడ్యములకు సింహద్వారము నుంచుకొను నధికా రము లేదు.

సింహద్వారం న కదాపి పిహితమ్. ౨౦౪

సింహద్వారము నెప్పుడును మూయరాదు. సింహద్వారమును మూయుట యన సదాద్వారభిత్యంతరారోపణ మని తెలియవలయును. 'పిహితేతు ముఖద్వారే కులనాశో భవేత్' అను ప్రమాణానుసార మని భావము.

సురూపస్యాప్యత్ర భంగః. ౨౦౫

దోషమునకుదోడు గృహమున కుండెడు సహజ సౌందర్యముగూడ సింహద్వారపిహితమునందు భంగ మగుచున్నది.

ఏత దేకశాలాయాం మహాన్నియమః. ౨౦౬

సింహాద్వారమును మూాయకుండుట ఏకశాలాగృహ విధానమున మహానియమ మగుచున్నది. అనగా సింహాద్వారమును మూాయకుంచుట ముఖ్యమైన విషయము.

మానాధి కాన్యావరణ ద్వారాణ్యపి న దోషాని. ౨౦౭

గృహావరణద్వారములు సింహాదారముకంటె నధికమానమున నుండినను నుండవచ్చును. దోషమగుట లేదని భావము.

గజాద్యై రచిహ్నిత ముచితమ్. ౨౦౮

ఆవరణ ద్వారములు గజ సింహ మకరాది చిహ్నములతో చిహ్నిత ములగుట కూడదు. ఇది మహారాజ మందిరములకే యుచితము. సామాన్యుల కనుచిత మని భావము.

గృహేష్వపి. ౨౦౯

గృహద్వారములయందును నా చిహ్నము లుంచరాదు. అనగా మహారాజ మందిరములకే యోగ్యము లగుచున్నవని భావము.

సమాని ద్వారాణి. వినా దశమమ్. ౨౧౦

గృహమునందలి ద్వారములను దశమసంఖ్యా రహితమైన సమసంఖ్యయం దుంచవలయును. ద్వాశేతరములయందును నియమము తుల్యము.

గృహాణాం చతుర్దిక్షుచ ముఖమ్. ౨౧౧

గృహముల నన్నిదిక్కులకభిముఖముజేసి నిర్మింపవచ్చును. విదిక్కులకు గాదని భావము. 'త్రిషు త్రిషు చ మాసేషు నభస్యాదిషుచ క్రమాత్' అను ప్రమాణము ననుసరించి వాస్తుపురుషుడు భాద్రపద మాసమునుండి మూడు మాసముల కొకసారి శిరస్సును దృష్టిని దిశలకు మార్చుకొనుచు శయనించుచుండును. ఈ క్రమములో భాద్రపదాశ్వయుజ కార్తిక మాసములయందు తూర్పు శిరము దక్షిణమునకు దృష్టి

యగుచుండును. మార్గశిర పుష్య మాఘమాసములయందు దక్షిణ శిరము పశ్చిమదృష్టి యుండును. ఫాల్గుణ చైత్ర వైశాఖ మాసముల యందు పశ్చిమశిర ముత్తర దృష్టియుండును. జ్యేష్ఠాషాఢ శ్రావణము లయం దుత్తరశిరము తూర్పు దృష్టియుండు నని తెలియుచున్నది.

'యద్దిఙ్ముఖో వాస్తుపురుషః సదనం తన్ముఖం శుభం' అను ప్రమా ణము ననుసరించి వాస్తుపురుషుని ముఖముండు దిశకు గృహాముఖమును గురిజేయవలయు నను నియమము గలదు. ఈ విధాన మాచరణ పాత్రము గాదని తెలియుచున్నది. ఎట్లనగా: 1. భాద్రపదాశ్వయుజ కార్తికములయందు మొదటి రెండు మాసములు గృహారంభమునకు నిషిద్ధములు. 2. మార్గశిర పుష్య మాఘ మాసములయందు పుష్యము నిషిద్ధము. 3. ఫాల్గుణ చైత్ర వైశాఖములయందు నిషేధమే లేదు. జ్యేష్ఠాషాఢ శ్రావణములయందు మొదటి రెండును నిషిద్ధములు. నిషేధానిషేధములు దిశలకు తుల్యములుగావు. మాసత్రయ క్రమము సమానమైనను నని భావము.

అదియునుగాక తూర్పు ముఖముగా గృహ ముంచవలసిన, నొక శ్రావణమాసమునకే యవకాశము గలదు. దక్షిణ ముఖమునకు కార్తిక మునకే యవకాశము గలదు. పశ్చిమ ముఖమునకు మార్గశిర మాఘ ముల కవకాశ మున్నది. ఉత్తర ముఖమునకు ఫాల్గుణ చైత్ర వైశాఖ ములు మూడు మాసముల కవకాశము కలుగుచున్నది. పూర్వోక్తాభి ముఖ్యములకు నా మాసములయందే ఆరంభార్హముగా ముహూర్తము లుండవలయు నని భావము. దాని ననుసరించియే మార్గముల సౌకర్య ములుగూడ నుండవలయును. పై రెండువిషయములకు గృహము దిగభి ముఖత్వముగలది కావలయును. పై మూడు విషయములు దుస్సా ధ్యము లగును. గృహము నిర్మింపవలయు నను సంకల్పము, దాని కను గుణముగ ముహూర్తములను కాల నియమముండుటయేగాక, మాస మను కాలము ననుసరించుటచేత ముహూర్తము లుండియు ముఖసమన్వ యము లేక విరమింపవలసివచ్చును.

కాక తూర్పుముఖముగా గృహము కట్టుటకు శ్రావణమాస మను కూలింపని సందర్భమున తిరిగి శ్రావణ మాసమువరకు నాగవలసి యున్నది. ఈ విషయము లన్నియు పరస్పరానుబంధము లేక యున్నవి. కావున గృహము నేముఖమునకైనను ముహూర్త, మార్గ, దిక్సాధ నముల నాశ్రయించి జేయవలయు నని భావము. వాస్తుపురుషుని శయ నము ననుసరించి నాభిస్థానముమాత్రము తెలియవచ్చును. ఇతరము లకు ప్రాధాన్యములేదని భావము.

నైమిత్తికగృహం రాజ్ఞామేవ. ౨౧౨

ఒక్కొక్క ప్రయోజనమున కొక్కొక గృహమును నిర్మించుట నైమి త్తిక గృహనిర్మాణ మగుచున్నది. ఇట్టి విధానము రాజులకే సహజము. సామాన్యులకు కొన్నిమాత్రము కావచ్చును.

తద్వ్యసతిః ప్రధానేచ. ౨౧౩

నైమిత్తిక గృహములయొక్క సర్వ సౌకర్యములను, సామాన్య లేక శాలయందే దర్శింపనగును.

క్వచి న్నైమిత్తి కేపి విరోధః. ౨౧౪

నైమిత్తికగృహవిషయమున క్వాచిత్కముగా కర్తృవశమున విరోధ మగుచుండును. ఎట్లనగా 'ప' వర్గజులు పాకగృహమును తదుచితస్థాన మైన నాగ్నేయమున నిర్మించిన విరోధ మగుచున్నది. అధిక శత్రువర్గ మగుటచేత నని. కావున నైమిత్తిక గృహరచనయందు గూడ వర్గ విరోధాదుల బాటింపవలయునని భావము.

కోణేష్వ ప్యావరణ ద్వారమ్. ౨౧౫

ఆవరణద్వారముల నావరణకోణములయం దుంచినను నుంచవచ్చును.

విశాలాద్దశ ద్వాదశ షోడశాంశై
రుపరి గృహాణాం భిత్తి స్థౌల్యమ్. ౨౧౬

ఉపర్యుపరిగృహములయొక్క భిత్తి స్థౌల్యమును క్రమముగా విస్తార మానమున దశ ద్వాదశ షోడశాంశ మానముల జేయవలయును.

గృహేతరేషు విస్తార ాయామయో
స్తుల్యత్వం న దోషాయ. ౨౧౭

గృహేతర గృహములయందు విస్తారాయామములు సమముగా నున్నను దోషమగుటలేదు.

నాట్యాది శాలా స్వాచ్ఛదనం వా
భూమిం యథా యోగ్యమ్. ౨౧౮

నాట్యశాలలు మల్లశాలలు కర్మాగారములు మొదలగు గృహముల యందు భూమినిగాని, ఆచ్ఛాదనమునుగాని రుచి సౌకర్యముల ననుసరించి కల్పింపవలయును. అనగా నిమ్నోన్నతములైనను ప్రమాదము లేదని భావము.

తాస్వపి తులామధ్యే ద్వారం, హస్తచతుష్టయాద్భాగః. ౨౧౯

నాట్యాది శాలలయందును తులామధ్యమునందే ప్రధాన ద్వారమును గల్పింపవలయును. ఇట్టి గృహములయందు భాగములను హస్తచతుష్టయమానపర్యంతము గల్పింపవచ్చును.

న విశాల సంగమేషుచ ద్వారమ్. ౨౨౦

విశాలసంగమస్థానములయందు ద్వారాదికముల నుంచరాదను నియమము నాశాలలయందును గలదు.

న విశాలనియమో గృహేతరేషు. ౨౨౧

గృహేతరనిర్మాణములయందు విశాలమునకు మాననియమము లేదు. కావలసినంత యుంచవచ్చును.

అన్యగృహకాష్ఠేష్టకాదయ
స్స్వగృహస్యాన యోగ్యాః. ౨౨౨

ఇతర గృహములకు వాడబడిన కాష్ఠములు యిటుకలు మొ
గృహోపకరణములు నూతన గృహముల కుపయోగింపరాదు
నే నూతనమ్' అను ప్రమాణము ప్రమాణమని భావము.

క్వచిదిష్టకాః న తు కాష్ఠాని. ౨౨౩

నూతన గృహమునకు క్వాచిత్కముగా పురాతన గృహసంబంధమైన పాషాణేష్టకల నుపయోగింపవచ్చును. కాని కాష్ఠములనుమాత్ర ముప యోగింపరాదు. కర్రలయందలి జీవశక్తి వేరు. పాషాణాదులయందుండు జీవశక్తి వేరు. పాషాణములయం దధికమని భావము.

అన్యద్రవ్యాని శల్య సదృశాని. ౨౨౪

అన్యగృహ ద్రవ్యములు శల్యసదృశములు గాన వివర్జ్యములైనవి.

జీర్ణేచ జీర్ణమ్. ౨౨౫

జీర్ణగృహోద్ధారమునందు జీర్ణద్రవ్యములవాడినను ప్రమాద మగుట లేదు. వస్తుజీవశక్తితుల్యమగుచున్న దని భావము.

క్రీతగృహపస్తూనాం న దోషః. ౨౨౬

పురాతన గృహములను కొనినపుడు నా గృహసంబంధమైన ద్రవ్యము లంతగా దోషదములగుట లేదు. ఏలనన కేవల వస్త్వపేక్షచే కొనినది కాదు గావున. అనగా జీర్ణవస్తువులను కేవలముగా గొని స్వగృహమున నుపయోగింపరాదు. ఏ వస్తువులనైనను వాని దార్ఢ్యముల ననుసరింప వలయును.

సంఖ్యార్థం కాష్ఠస్తంభయో ర్నభాగవిరోధమ్. ౨౨౭

సంఖ్యా సంతృప్తికొరకు కాష్ఠస్తంభాదులను భాగవిరోధముగా జేయరాదు. అనగా దూలము ప్రక్కగా దూలమును, స్తంభము ప్రక్కగా స్తంభమును నని భావము. ఒక సంగమ స్థానమునం దెన్ని వస్తువులున్నను నొకటియే యగును.

గర్భన్యా ద్విధా నాచ్ఛాదనమ్. ౨౨౮

[illegible]ర్భభాగమును రెండు విధములుగా నాచ్ఛాదింపరాదు. వృద్ధులు [illegible]ములైన, భిన్నమార్గముగా నాచ్ఛాదింపవచ్చును. వృద్ధులు [illegible]గానియెడల గర్భముతో సమానముగా నాచ్ఛాదింపవలెను.

ఆచ్ఛాదన కాష్ఠే పరస్పర విరోధేపి న దోషాయ. ౨౨౯

ఆచ్ఛాదన కాష్ఠములు పరస్పరము విరోధముగా నమర్పబడినను దోషమగుట లేదు.

తులాకాష్ఠేష్వపి. ౨౩౦

తులాకాష్ఠముల విషయమునను పరస్పరము విరోధముగా నమర్పబడినను దోషమగుట లేదు.

అత్ర భాగసమన్వయం ముఖ్యమ్. ౨౩౧

తులాకాష్ఠముల విషయమున భాగ సమన్వయము ముఖ్యము. కాష్ఠములు పరస్పర విరోధముగానుండినట్లున్నను దోషము కాదని భావము.

విరుద్ధే గృహద్వయే
విశాలమధ్య దోషోఽస్తీతి కేచిత్. ౨౩౨

'విరుద్ధే గృహద్వయే' అను సూత్రము ననుసరించి ద్విశాలా గృహ మని తెలియుచున్నది. ఇట్టి గృహములకు కాష్ఠములు పరస్పర విరోధముగానుండును. ఇట్లుండుట 'వెన్నుపోటి' యని ప్రాంతీయముగా నొక జనశ్రుతి గలదు. ఇది కాలాశ్రయమున వచ్చినదేగాని, మరి వేరు గాదు. ఎట్లనగా ద్విశాలాది గృహములు శాస్త్రబద్ధములు. ద్విశాలాది గృహనిర్మాణములలో శాలాంత్యభాగద్వయమును మరియొక శాలకు గర్భముగా జేయవలయును. వీని నిర్మాణక్రమ మిట్టిదై యుండగా నన్య శాలలకు నీ విధముగా దూలములను గ్రహించుటను 'వెన్నుపోటి'యని తెలియుట గృహరచనావిధానమును సూటిగా తెలియకే అని తెలియు చున్నది. నిజముగా వెన్నుపోటియుండిన ద్విత్రిశాలా నిర్మాణములే లేవనవచ్చును. అసమత లాచ్ఛాదన గృహనిర్మాణములలో శాలాంత్య భాగద్వయమునుగాక యన్యభాగద్వయమును గ్రహించుట యాచ్ఛా దనమున జాల కష్టమగుటచేత నిట్లు గ్రహించుట 'వెన్నుపోటి' యని విసర్జించుటయైనది. అంత్యభాగద్వయమునకు దోషములేక తదన్యభాగ ద్వయమునకు దోషము గల్పించుట శాస్త్రసటివుకు, నిర్మాణకౌశల్య

మునకు లక్షణముగాదనియు, 'వెన్నుపోటి' లేక 'విశాలమధ్య' దోష ములు అసమన్వయమున దోషములనియు, సమన్వయ విధానమున దోషములేదనియు సిద్ధాంతముగా తెలియదగినది.

కాష్ఠాగ్రేషు ద్వారం న దోషాయ. 133

కాష్ఠాగ్రములయందు ద్వారముండుట దోషముకాదు. కాష్ఠాగ్రము లనగా గర్భభాగమును దాటి వెలుపలకుండు కాష్ఠభాగములని భావము. ఇవి ద్విశాలాదులయం దుండును. క్వాచిత్కముగా నేకశాల యందు సంభవించినను ద్వారముంచుట కభ్యంతరము లేదు.

వామేచ కవాటమ్. 134

ద్వారములకు వామభాగమునందు కవాటముల నుంచవలయును. 'ద్వార పృష్ఠా ద్వామం కుర్యాత్' అను న్యాయమున ద్వారములకు వామబాగములను, ద్వారపృష్ఠములనుండి నిర్ణయింపవలయును. అనగా ద్వార పృష్ఠములనుండి వామ మేదియో నదియే వామమనియును, నా వామమునందే కవాటము నుంచవలయుననియును భావము.

కవాట మేకం యోగ్యమ్. 135

ద్వారమునకు కవాట మొకటియైయుండుట యోగ్యమగుచున్నది. ఆచారమున కవాటములు రెండుగానున్నవి. కాని సింహద్వారమున నైనను నొక కవాట ముంచుట శ్రేష్ఠము.

ద్వయం తు మధ్యమమ్. 136

కవాటములు రెండుగానుండుట దోషముగాదు. సౌకర్యాశ్రయము లైనవి.

నైకభిత్తౌ గృహద్వయమ్. 137

ఒకే భిత్తిమీద గృహద్వయమునుంచుట చాల దోషమగుచున్నది. అనగా నుంచరాదని భావము. గృహద్వయమనగా గర్భద్వయము. 'గర్భమాత్రం భవేద్గేహమ్' అను ప్రమాణము ననుసరించుటయైనది. "ఏకభిత్తౌ కృతం గృహద్వయం యమతుల్యమితి' 'యత్రగేహయో

భిత్తిరేకః తత్సంఘాతమితి' అను ప్రమాణముల ననుసరించి యేకభిత్తి మీద గర్భద్వయ ముండుట గృహకర్తలకు నాశకారణ మగుచున్నది. గృహముయొక్క గుణదోషములు పదముమీద నాధారపడినవను సూత్రము ననుసరించి గర్భమును యథేచ్ఛగా నుంచు దురాచారమును గూర్చి ప్రాసంగికముగ విచారణీయము. 'సగర్భం సర్వసంపదాం' అను ప్రమాణము ననుసరించి నవ్యమైన గర్భరచన సంపదల కాలవాల మగు నని తెలియుచున్నది.

'గర్భమాత్రం భవేద్గేహం' అను ప్రమాణము ననుసరించి గర్భమే గృహ మగుచున్నది. 'ఏకభిత్తౌ కృతం గృహద్వయం యమతుల్య మితి' అను ప్రమాణమున 'గృహద్వయం' అను ప్రయోగమునందలి 'గృహ' శబ్దమునకు గర్భమని తెలియవలసియున్నది. గృహద్వయ మనగా గర్భ ద్వయ మగును. గర్భద్వయము కూడదనుటలో గర్భ మింతయుండ వలయు నను విషయమును ఆకాంక్షించుచున్నది. గర్భమున కొక స్థిమిత మైన మానము లేకుండిన నేక భిత్తియందు గర్భద్వయము కూడదను ప్రయోగ ప్రయోజన మేమి? గర్భమున కొక స్థిరమైన ప్రమాణ ముండినపుడే 'సగర్భం' అను శబ్దము వాడబడినది. గర్భములు ఒకరి కైదు హస్తములైన ఇంకొకరికి మూడు హస్తములు గావచ్చును. ఏది ప్రమాణమని? ఏది ప్రమాణము కాదని? ఏ ప్రమాణము కూడ దని నిరసింపవలయును? ఒక సిద్ధాంతమానమునకు మరియొక మానము గర్భముగాకపోవచ్చును గదా!

అదియునుగాక నీ గర్భద్వయరచన యొక గృహమున జరుగునపు డే మానమునన్నది గర్భము? ఏ మానమునన్నది గర్భముకాదు? అను సంశయమునకు సమాధానమే లేదు. కాక యన్నియును గర్భ ములే యగుచున్నవని భావింపవలసియున్నది. అన్నియును గర్భము లగునపుడు గర్భద్వయము నేక భిత్తియం దుండరాదనునదియే లేదు గదా! అన్ని మానములయందును గర్భత్వధర్మముండిన వృద్ధుల నెట్లో ర్పరచవలయును? ఒకే గృహమున నొక గర్భము నొక మానమునను, రెండవ గర్భమును మరియొక మానమునను నున్నపుడు సింహద్వారము

నే గర్భమునకు సంబంధింపజేయవలయును? ఇట్టి వ్యత్యస్థమాన గృహమునకు, మరియొక గృహ మెట్లు సామ్యము సంపాదించుకొనును? తనయు డారాధ్యుండు తండ్రి మద్యాచారియై శ్వానపీడిత భోజన పర్ణమై గృహావిప్లవము బుట్టి, గృహ రచనయం దరాజకమగును. కావున వైదుష్యమున గర్భమున కొక ప్రమాణము బద్ధముజేయ బడినది.

న తులాయాం చ తులా. ౩౩౮

తులమీద మరియొక తుల నుంచరాదు.

న విస్తారేచ విస్తారః. ౩౩౯

విసారముమీద మరియొక విసారము నుంచరాదు.

తతస్తులాయాం విస్తారః విస్తారేతు తులా. ౩౪౦

తులమీద విస్తారమును, విస్తారముమీద తులను నుంచవచ్చును.

న వృద్ధౌ వృద్ధిః. ౩౪౧

వృద్ధిమీద వృద్ధిని జేయరాదు.

ప్రవేశాభిముఖదిశాసంబంధీచ శాలేతి కేచిత్. ౩౪౨

ఈగృహ మేదిశాసంబంధమైన దను నిర్ణయ మా గృహమును ప్రవేశించు ముఖదిశయే నిర్ణయించును. అనగా తూర్పు సింహద్వారము గల గృహమును పశ్చిమాభిముఖముగా ప్రవేశింపవలయును. గృహమును పశ్చిమాభి ముఖముగా ప్రవేశించుకారణమున, నా గృహము తూర్పుదిశయం దుండియు తూర్పు సింహద్వారముగలదయ్యును పశ్చిమ గృహమే యగుచున్నదని కొందరి వాదము. అనగా భోజనశాల లేక పడమటిల్లగుచున్న దని భావము. ఇటులనే పశ్చిమ సింహద్వారమున పశ్చిమ దిశయం దుండియు గృహము తూర్పుగృహమే యగుచున్న దనియు ననగా స్నానగృహము లేక తూర్పిల్లనియు భావము. దక్షిణ సింహద్వారమున దక్షిణదిశయం దుండియు నుత్తర గృహముగాను, నుత్తర సింహద్వారమున నుత్తరదిశయం దుండియు దక్షిణ గృహము

గాను నగునని తెలియవలసియున్నది. అసలిట్టి ప్రశ్నయందుగల యభిప్రాయమును దెలియవలసియున్నది.

'త' వర్గజునకు తూర్పధిక శత్రుస్థానమని పూర్వోక్తము. అనగా 'త' వర్గజుడు తూర్పున గృహమును కట్టరాదని భావము. స్వ వర్గమైన పశ్చిమమునందే గృహమును నిర్మించుచు, దూర్పుముఖ ముంచవలయును కాని పశ్చిమాభిముఖముగా గృహమును నిర్మించి, తూర్పుగా ప్రవేశించిన నా గృహము తూర్పు గృహమై యధిక శత్రుస్థానగతమైనట్లే యగుచున్నదని భావము. ఇది పూర్తిగా నసమంజసమైన వాదము. ఎట్లనగా గృహ నిర్మాణవిధానమున నైమిత్తిక గృహ నిర్మాణములు గలవు. అందులో పాక గృహము నాగ్నేయమున నిర్మింపవలయును. సశే. ఆగ్నేయమున నిర్మించిన పాక గృహమునకు, ద్వారము నే దిశయం దుంచవలయును ? ఏ దిశయం దుంచిన నా గృహ మాగ్నేయ గృహ మగును ? ఈ ప్రశ్నలకు సమాధానము నూహింపవలయును. ఆగ్నేయముగా ప్రవేశించుట కర్హమగునట్టుల గృహముయొక్క వాయవ్య కోణమున ద్వారము నుంచవలయునని సారాంశేముగా దెలియవలసియున్నది. గృహ కోణములయందు ద్వారముల నుంచవచ్చునా ? 'కోణే ద్వారం న కర్తవ్యం' 'విదిగ్గతం గృహద్వారం సర్వదోషకరం భవేత్' అను ప్రమాణముల ననుసరించిన గృహ కోణములయందు ద్వారముల కభ్యనుజ్ఞయే లేదు. కావున గృహనిర్ణయములకైన పూర్వ సమన్వయము పూర్వపక్ష బాధితమగుచున్నదని భావము. ఇటులనే మిగిలిన విదిక్కులయందలి గృహములకు ద్వారనిర్ణయమును గూర్చి యూహించుకొనవచ్చును.

అదియునుగాక చతుశ్శాలా నిర్మాణమునందు గోచరించెడి యూ నాలుగు శాల లాదిశలకు సంబంధింపక పరస్పర దిక్కుల కగుచున్నవి. ద్విశాలా నిర్మాణములయందు 'యామ్య పశ్చిమయోరేవ ద్విశాలా మంగళప్రదా' అను ప్రమాణము ననుసరించి ద్విశాల దక్షిణ పశ్చిమ దిశల కనుబంధము జేసిన మంగళ ప్రదమగునని తెలియుచున్నది. దక్షిణ పశ్చిమ దిశలకగు ద్విశాలలకు ద్వారము లుత్తర పూర్వముల కగునేని

సవ్య దిశాలయై, దక్షిణ పశ్చిమములకగునేని యపసవ్యద్విశాలయగు చున్నది. ద్వారముల స్థితిభేదమునచే సంపూర్ణోచితశాలా సిద్ధియగు నపుడు 'అన్య దిక్షు ద్విశాలాసు నైస్వం శోకం లభేన్నరః'అను ప్రమా ణము ననుసరించి యుక్తేతర దిక్కులయందలి ద్విశాల పనికిరాకుండు కొట్లు ? అనగా ప్రాగుత్తరముల కనుబంధముగా ద్విశాలను నిర్మించి దానికి ప్రాగుత్తరములకు సింహద్వారములుంచిన పశ్చిమ దక్షిణశాలయై యనగా సవ్య ద్విశాలయై మంగళ ప్రదము కావలయునుగదా! ఇట్టి సౌకర్యముండినపుడు 'అన్యదిక్షు' అను ప్రయోగ ప్రయోజనమేమి? కావున ప్రవేశముఖదిశకు గృహము నంటగట్టరాదని సిద్ధాంతము.

కాక నిట్టి నిర్మాణముల జేయగలుగుచున్నామా? లేదు. ఎచ్చట గృహము గట్టినను ద్వారమును మార్చిన శాలలకగు దిశలు మారునను యూహ లనాధారములు. యుక్తిదూరములు. కావున వర్గవిధానము ననుసరించిన గృహమునకు ప్రవేశ ముఖమునుండి సహజ స్థితిమారుటలేదు. మారదని సిద్ధాంతము.

కాష్ఠం కాలానుగతమ్. ౨౪౩

గృహరచనయందు దూలములు కాలానుగతములు.

భాగోసత్యః నిత్యత్వాత్. ౨౪౪

గృహమునందు భాగజ్ఞానము సత్యమైనది. నిత్యమైనదగుటవలన నని భావము. భాగజ్ఞానహీనమున గృహమే లేదు.

భాగాద్ద్వారం ద్వారాద్భాగః పరస్పరాశ్రయౌ. ౨౪౫

భాగముల ననుసరించి ద్వారములు, ద్వారముల ననుసరించి భాగ ములు గృహమునందు పరస్పరాశ్రయములగు చున్నవి.

ద్వారాదీనాం వైకృతం నేష్టమ్. ౨౪౬

గృహమునందు ద్వారజాలకాదులను వికృత రూపమున నిర్మింప రాదు. వికృతమనగా వర్తులాకారముగను, పాదమధ్యాంత భాగహాని వృద్ధులచేతను నున్నయెడల వికృతములని భావము.

తేషాం సంఖ్యానియమో నగర్భమాత్రస్యైవ. ౨౪౭

ద్వారజాలకాదులయొక్క సంఖ్యానియమ మొక గర్భమునకేకాదు. వృద్ధిభాగములతో కలసి యని భావము.

గృహస్య సింహద్వారం ప్రాణః ౨౪౮

గృహమునకు సింహద్వారము ప్రాణమగుచున్నది. ఆయామ సమ హీనభుజాదుల కాధారముగావున. సుఖాపత్వ సిద్ధిగూడ నగుచున్నది.

భిత్తివిదారణేచ దోషః ౨౪౯

గృహభిత్తులు పగులువారుట దోషమగుచున్నది. ఇది గృహస్థితికి మంచి చిహ్నముకాదు.

నచ స్వతోద్ఘాటన విధానవత్కవాటమ్. ౨౫౦

గృహమున తలుపులు వాని యంతట నవి తెరచుకొనినను, మూసు కొనినను మహా దోషమగుచున్నది. ఇది నిర్మాణ విధానమునందలి లోపమున నేర్పడును. ఇట్లుండుట నాశకారియగునని భావము.

గృహోపరితల జలప్రవాహ స్పర్శ దిక్వపి నదోషః ౨౫౧

సమతలాసమతల గృహాచ్ఛాదనోపరితలగత జల మే దిక్కునకైనను ప్రవహింపవచ్చును. దోషమగుటలేదు. ఈ విషయమున దిక్కులను నిర్ణయింపరాదు. అసమతలాచ్ఛాదన గృహోపరితలగతజలము సర్వ దిశల కనువగునపుడు, సమతలాచ్ఛాదనమునందును నియమము లేదని భావము.

ఆగ్నావేవాఽగ్ని గృహం వృత్తమ్. ౨౫౨

ఆగ్నేయ దిశయందు గుండ్రముగా గృహముండవలయును. దీని నగ్ని గృహమందురు. చతురశ్ర విధానమున నుండరాదు. చతురశ్రమున వర్గాదు లుద్భవిల్లును. వృత్తగృహము దోషభంజక కారకమగుచున్నది.

మూత్రపురీషంతు నైర్ఋత్యామ్. ౨౫౩

మూత్ర పురీషములకైన గృహములు లేక స్థానములు నైరుతి దిశ యందుంచవలయును. అభావమున నెచ్చటనున్నను నుండవచ్చును. విదిక్కులయందు శ్రేష్ఠము.

ఆవరణే గృహద్వయం శ్రేష్ఠమ్. ౨౫౪

ఆవరణమునందు గృహములను రెండుగా నుంచుకొనుట సర్వులకును శ్రేష్ఠమగును. క్వాచిత్కముగా గృహములకు పీడగలుగు చుండును. అపుడు రెండవ గృహము నివాసార్హమగును. గృహపీడలనగా మృతో లూక వాసాదులని భావము.

న్యూనాధికం గృహాచ్ఛాదనం నదోషాయ. ౨౫౫

గృహాచ్ఛాదనమును క్వాచిత్కముగా న్యూనాధికముగానైనను జేయవచ్చును. అసమతలాచ్ఛాదన గృహములయం దుభయపార్శ్వముల యందలి యంత్యభాగముల యందాచ్ఛాదనము సమముగా నుండుట లేదు. అటులనే వృద్ధులయందును ననిభావము. ఇచ్చట తులయందే రూపభేదము గలుగుచున్నది. సమతలాచ్ఛాదన గృహములయందు గర్భమును లేక తులను తుల్యముగాను, వృద్ధులను వేరుగాను జేసినను జేయవచ్చును. ఇచ్చట రూపసిద్ధి యవసరమని భావము.

ఆవరణద్వారా ణ్యనేకాని. ౨౫౬

ఆవరణ బహిఃద్వారము నొకటిగా నుంచరాదు. బహుద్వారము లుండవలయునని భావము. ఇది ఉపయోగమునకుగూడ సంబంధించిన విషయము.

వృక్షచ్ఛేదనే ఋతుత్రయాద్వా ఆబ్దభేదాద్గృహమ్. ౨౫౭

వృక్షచ్ఛేదనమైన తర్వాత నారుమాసములుండి నా ప్రదేశమున గృహనిర్మాణమును జేయవలయును. లేక నబ్దభేదముండిన దీర్ఘకాల విరామముతో పనిలేదు. ఇచ్చట రెండు విషయములు. వృక్షచ్ఛేదన మైన ప్రదేశమున గృహముంచవలసినచో, ఛ్ఛేదిత వృక్షమూలభాగ ములు భూమియందుండి యనతికాలమున జీర్ణింపవనియును, జీర్ణింపకుం డుట భూదార్ఢ్యతకు భంగమనియును, ఛ్ఛేదిత వృక్షభాగము లనతి కాలమున గృహోపయుక్తములు గావనియు భావము. అబ్దభేదము ఛ్ఛేదనకర్మసంబంధమైన దోషమునకు సమాధానమగుచున్నది.

ఖననే పాషాణదర్శనం సుఖమ్. ౨౫౮

ఖనన కలాపమునందు పాషాణములు యిటుకలు కనబడుట శుభ సూచకమగును. 'పాషాణాది లభేత్సుఖంచఖననే' అను ప్రమాణము ప్రమాణముగా గ్రహింపబడినది.

అస్థిలాభేమృతిః ౨౫౯

ఖననమునం దెముకలు తత్సంబంధములైన బొగ్గులు మసి దగ్ధదారు వులు మొదలగునవి కనుపించినయెడల నశుభ సూచకమగును. అపుడు జాగ్రతగా భూమిని శోధించి శుద్ధి జేయవలయును. 'అస్థిలాభేమృతిః' అను ప్రమాణానుసారమని భావము.

పక్వేష్టకాభిర్గృహమ్. ౨౬౦

గృహమును పరిశుభ్రమైన పక్వేష్టకలతో నిర్మింపవలయును. 'విశీర్ణ విచ్ఛిన్నైః గృహం నకుర్యాత్' అను ప్రమాణము ననుసరించి పూర్ణ మైన యిటుకలతో గృహమును కట్టవలయును కాని, ముక్కలు చక్కలు మొదలగు వాటితో నిర్మింపరాదు. పాషాణ గృహములయందు గూడ నిదే ధర్మమని భావము.

గృహేతరేష్వపి తులానియమః. ౨౬౧

గృహేతర గృహములయందుకూడ తులానియమ మున్నది. నాట్య కర్మాగారాదికములని భావము.

గణితం విశుద్ధమపి స్థానబల భోగాభ్యాం సంస్కుర్యాత్. ౨౬౨

గృహగణితము పరిశుద్ధమైనదైనను, ననగా ధనాయ బుక్షాదికములచే శుద్ధమైనదైనను, తార, స్థానబల, భోగాదుల చేతగూడ నొప్పియుండ వలయును.

కర్తృ గ్రామ నిలయ బుక్షాణాంచ సంకలనమ్. ౨౬౩

కర్తృ నక్షత్రమును, గ్రామ నక్షత్రమును, నిలయ [illegible]మును కలిపి యొక మొత్తము జేయవలయును. 'కర్త' అను [illegible]' పరముగూడ నగును.

సంకలనస్య నవహరణశేషం స్థానబలమ్. ౨౬౪

సంకలనమును తొమ్మిదిచే భాగింపవలయును. భాగింపగా మిగిలిన సంఖ్య స్థానబలమగును.

ఏక త్రి పంచ సప్త నవసంఖ్యా యోగ్యాః ౨౬౫

అట్లు మిగిలిన సంఖ్యలు 1, 3, 5, 7, 9 అయిన యెడల శుభదములు. శేషము నిశ్శేషమైన తొమ్మిదిని గ్రహింపవలయును.

శేషా అయోగ్యాః. ౨౬౬

పూర్వోక్త సంఖ్యలు గాక 2, 4, 6, 8 సంఖ్యలు మిగిలిన అయోగ్యములని భావము.

వర్జితవ్య మష్టమమ్. ౨౬౭

అయోగ్య శేషిత సంఖ్యలలో ఎనిమిదిని పూర్తిగా విసర్జింపవలయును. సందేహములేదు. 'అష్టమేనాశమితి' అను ప్రమాణమును స్వీకరించుట యైనది,

వర్ణహతపదస్య వింశోత్తరశత విభాజితశేషో భోగః ౨౬౮

కర్తలయొక్క వర్ణసంఖ్యచేత గృహపదమును హెచ్చింపగా నగు మొత్తమును నూటయిరువదిచే భాగింపగా మిగిలిన సంఖ్య భోగవత్స రములగును.

షష్ట్యాధిక్యే శుభమ్. ౨౬౯

అటుల మిగిలిన సంఖ్య అరువదికంటె నధికమైన శుభమగును. అనగా నా గృహము భోగప్రదమగునని భావము. అరువదియైనను శుభమే.

హానిరల్పేతు. ౨౭౦

మిగిలిన సంఖ్య యరువదికి తగ్గిన యశుభమగును. అనగా నా గృహము దుఃఖ ప్రదమగునని భావము.

దంపత్యోస్తు ద్విచార్యమ్. ౨౭౧

దంపతులిరువురకును విచారింపవలయును.

క్వచిత్సమష్టి జ్ఞానమ్. ౨౭౨

భోగమును క్వాచిత్కముగా సమష్టి జ్ఞానమున విచారింపవలయును. కర్తలకు వ్యస్తముగా షష్ట్యధిక భోగమేర్పడిన ఉత్తమమేయగును. క్వాచిత్కముగా నొకరికి సంఖ్యలోపించును. అపు డుభయుల సంఖ్యను అనగా వర్ణహత సంఖ్యలను గలిపి నూటయరువదిచే భాగింపగా నరువది కంటె నెక్కువైన శుభమగును. కాక, ఉభయశేషిత సంఖ్యలను గలిపి రెంట భాగింపగా మిగిలిన శేషము షష్ట్యధికమైన శుభమని భావము.

వర్ణగణితయోర్థనాధిక్యా ద్భోగం ఋణాధిక్యాన్నాశంచ. ౨౭౩

వర్ణవిచారమునందును, గణిత విచారమునందును, ధనాధికమైన భోగ మగుననియును, ఋణాధికమైన నాశమగుననియును భావము.

శాలా శ్చతుర్విధాః ౨౭౪

శాలయనగా గృహమని పూర్వోక్తము. ఆశాలలు నాలుగు విధములుగా స్థూలముగా విభజింపబడినవి.

ఏక ద్వి త్రి చతురణితి. ౨౭౫

అవి ఏకశాలయనియు, ద్విశాలయనియు, త్రిశాలయనియు, చతుశ్శాలయనియు దెలియబడుచున్నవి.

దిశి శాలా ఏకశాలా. ౨౭౬

ఒకే దిశ కభిముఖముజేసి నిర్మింపబడు గృహ మేక శాలగా దెలియ బడుచున్నది.

యా శాలా పూర్వోత్తరయోః పృష్ఠి సహితాచ. ౨౭౭

గృహమునకు పూర్వోత్తర భాగములయందు ననగా ముందు వెను కల గర్భ మానమునకు న్యూనమానమున వృద్ధితో గూడియుండునది యేదియో దాని నేకశాలయని తెలియవలయును.

ద్విగ్ద్వయే శాలా ద్విశాలా. ౨౭౮

ద్విశాలా ధర్మముల ననుసరించి రెండు దిశల కభిముఖముజేసి నిర్మింప బడిన గృహము ద్విశాల యగును.

సాతు యమ పశ్చిమయోరేవ. ౨౭౯

ఆ ద్విశాలను యమ పశ్చిమదిశల కనుబంధముజేసి నిర్మింపవలయును. ఏకశాల కీ నియమములేదు. కావున నేక శాలాగృహముల కాభిముఖ్య విషయమున ప్రాధాన్య మీయలేదు. ఈ విషయము పూర్వోక్తము. ఉక్తవిధానమున సవ్యద్విశాలయగును. సర్వవిధ శుభప్రధమగుచున్నది. యమ పశ్చిమములు విధియైనను వర్గవిరోధాదులను గమనింపవలయును.

వ్యతిరేకాచ వ్యతిరేకం ఫలమ్. ౨౮౦

ద్విశాలను పూర్వోక్త దిశలయందు గాక వ్యతిరేక దిశలయందు నిర్మించిన నది విషమద్విశాలయగుచున్నది. దాని ఫలముగూడ పూర్వోక్తమునకు వ్యతిరేకము.

దిక్త్రియేశాలా త్రిశాలా. ౨౮౧

మూడు దిశల కనుబంధముజేసి నిర్మింపబడిన గృహము త్రిశాల యగును.

సా ద్వివిధా. ౨౮౨

ఆ త్రిశాల రెండు విధములైయున్నది.

యమపశ్చిమోత్తరేష్వేకా ప్రాగ్యమపశ్చిమేష్వన్యాచ. ౨౮౩

యమ పశ్చిమోత్తర దిశల కనుబంధము జేసిగాని, ప్రాగ్యమ పశ్చిమ దిశల కనుబంధముజేసిగాని త్రిశాలలను నిర్మింపవలయును.

వ్యతిరేకా వ్యతిరేకం ఫలమ్. ౨౮౪

పూర్వోక్త విధానమునకు వ్యతిరేకముగా త్రిశాలను నిర్మించిన యశుభ ప్రధమగునని భావము.

చతుర్దిక్షుచ శాలా చతుశ్శాలా. ౨౮౫

నాలుగు దిశలకును బంధముజేసి నిర్మించిన గృహము చతుశ్శాల యగుచున్నది. నాలుగు శాలలుండుటవలన చతుశ్శాలయనియు, మూడు శాలలుండుటవలన త్రిశాలయనియు, రెండుశాల లుండుటవలన ద్విశాల యనియు, నొకే శాల యుండుటచే ఏకశాలయనియు భావము.

న ద్విత్ర్యాదిశాలానా మీశాభిముఖమ్. ౨౮౬

ద్విత్రిచతుశ్శాలల కీశాభి ముఖము జేయవలసిన బనిలేదు. ఏలనన్న శాలాబహుత్వమున నన్ని శాలలకును ప్రాధాన్య ముండుటచేత. అది యునుగాక నొక శాల కీశాభిముఖమైన పార్శ్వశాలలకు విధిగా నాగ్నే యాభి ముఖమగును. అన్ని శాలల కధికార గౌరవములు సమానములే కావున మూలధర్మమైన విధానమున, ననగా కేవల దినాభిముఖమే జాలునని భావము.

దిక్ప్రతాన్యనిచ ద్వారాణి. ౨౮౭

దిక్కుల ననుసరించి చతుశ్శాలలకు నాలుగు దిక్కులయందును ద్వారముల నుంచవలయును. నాలుగు ద్వారములు సింహద్వారములని భావము. ఇటులనే ద్విత్రిశాలలకు గూడనని భావము.

బహ రంతర్ముఖంవా ద్వారమ్. ౨౮౮

ద్విత్ర్యాది శాలలకు శాలాసంఖ్య ననుసరించి సింహద్వారముల నుంచవలయునని పూర్వోక్తము. ఆ ద్వారములను బహిర్ముఖముగా గాని, యంతర్ముఖముగా గాని యుంచవచ్చును.

ముఖేవృద్ధి : ౨౮౯

శాలాముఖ భాగములయందు ముఖవృద్ధిని జేయవలయును. ఈ వృద్ధి నన్నిముఖములయందు జేయకున్నను, నొక ముఖమునకైనను గల్పింప వలయును. అటుల వృద్ధియుతమైనది శాలలలో ప్రధానమగుచున్నది. అన్నిటికిని గల్పింపబడిన యన్నియు ప్రధానములని భావము.

చతుశ్శాలామధ్య అనాచ్ఛాదితభూమి ర్యోగ్యా. ౨౯౦

చతుశ్శాలా మధ్య ప్రదేశమునందు వృధ్యాదులుగాక ఆచ్ఛాదనా రహితమైన భూమియుండుట యుత్తమ విధానమగుచున్నది. ముఖము లంతర్ముఖములైనపుడును 'పిహితేతు ముఖద్వారే'అను సూత్ర ప్రమాద విముఖమగుచున్నది. అనగా శాలలకు మధ్య ప్రదేశమున యనాచ్ఛాదిత భూమియున్నదని భావము. ముఖములు బహిర్ముఖములగునపు డీ ప్రమా

దమున కప్రయత్నముగా గృహాములు విముఖములగుచున్నవి. అనగా పిహితత్వమున కవకాశమే గలుగుట లేదని భావము.

అభిముఖ ద్విశాలామధ్యభూమి రాచ్ఛాదితాఽపి నదోషా. ౨౯౦

అభిముఖ ద్విశాలా మధ్య ప్రదేశ మాచ్ఛాదితమైనను, దోషమగుట లేదు. అభిముఖ ద్విశాలయనగా నుభయశాలా సంబంధ ముఖద్వార ములు శాలాద్వయ మధ్య ప్రదేశమునకు గురియగుటయేనని భావము.

అత్ర సింహాద్వారం పిహితమపి నదోషాయ. ౨౯౧

అభిముఖ ద్విశాలా సృష్టియందు సింహాద్వారములు పిహితమైనను దోషమగుటలేదు. ఎట్లనగా ముఖద్వారము గణితరహితమైన అంతఃప్రదేశమునకు గురిజేయబడుచు, తత్ప్రదేశాంతమున తిరిగి శాలాసృష్టి కాబడుచున్నది. ఈ ద్వితీయశాలయొక్క ముఖద్వారముకూడ గణిత రహితమైన అంతఃప్రదేశమునకే గురియగుచున్నది. ఇట్లగుట దోషము నకు కారణమగుటలేదు. ఏకశాలా గృహమున ముఖవృద్ధిని భిత్యాదు లచే పూరించి పునఃశాలా సృష్టియుండదు గాన, నచట దోషమే యగు నని తెలియవలయును.

పునశ్శాలా స్త్రివిధాః ౨౯౩

ద్విత్ర్యాదిశాలలు తిరిగి మూడు విధములుగా విభక్తములగుచున్నవి.

పృష్ఠపార్శ్వోర్ధ్వ సంజ్ఞికా స్తాః. ౨౯౪

వానిని పృష్ఠశాలలనియు, పార్శ్వశాలలనియు, నూర్ధ్వశాలలనియు దెలియవలయును.

న తాను సంఖ్యా నియమః. ౨౯౫

ఈ శాలలయందు సంఖ్యానియమము లేదు.

ప్రథమ ద్వితీయయో శ్శాలాద్వయ మధ్యే పృద్ధిః. ౨౯౬

పృష్ఠ పార్శ్వశాలలయందు శాలకు శాలకు మధ్య ప్రదేశమున వృద్ధిని యుంచవలయును.

పృష్ఠశాలలోక శాలవెనుక మరికొన్ని శాల లుచితవృద్ధులతో ననగా నొశాకల, దాని వెనుక నొక వృద్ధి, తిరిగి శాల, వెనుక వృద్ధిక్రమమున

నిర్మించు విధానమున నేర్పడుచున్నవి. ఈ విధాన మతి దీర్ఘచతురశ్ర భూములయం దుపయోగించును. ఆయామమున గృహ సౌకర్యా భావము గలుగుచున్నది. పృష్ఠశాలాసంఖ్యయం దా సౌకర్యముల పొంద వీలగుచున్నది. ఈ విధానమున సంఖ్యానియమము లేకున్నను, నాలుగు గర్భములు తద్వ్యర్థులవరకు చేయుట విశేషమగును. అతిక్ర మించినను ప్రమాదము లేదు.

పృష్ఠ, పార్శ్వ ఊర్ధ్వశాలా విధానములలో ద్విత్రిచతుశ్శాలా సృష్టి యెట్లుండునను ప్రశ్నకు పృష్ఠన్యాయమున రెండు శాలలుండిన ద్విశాల యనియు, మూడుశాల లుండిన త్రిశాలయనియు, నాలుగుశాల లుండిన చతుశ్శాలయనియు సమాధానముగా తెలియనగును. ఇటులనే పార్శ్వ ఊర్ధ్వశాలలయందును గుర్తింపనగును. పై మూడు విధము లేకశాల నాధారము జేసికొని ప్రస్తరింపబడుచున్నవి. ఒకే శాలగానుండిన ఏక శాలయని ప్రసిద్ధము.

నోర్ధ్వేపు వృద్ధిః. ౨౯౭

ఊర్ధ్వశాలలయందు ననగా గృహోపరిగృహములయందు ననగా సౌధ నిర్మాణములయందు భూమికి భూమికి మధ్య వృద్ధు లుండవు. ఉండుట కవకాశమును లేదు. ఏలనన గృహోచ్ఛ్రాయమును విశాల మానమున నుంచవలయునని పూర్వోక్తము. కాని గట్టిగా గృహమున విశాలమునువలె నుచ్ఛ్రాయమును నాచరింపవలసిన సూత్రముగాదు. స్థూలస్వరూపమునకు సంబంధమైనదని భావము. ప్రథమ భూమియొక్క యెత్తు విశాల మంతయున్నను, ద్వితీయాదిభూములు, ద్వాదశాంశమున నెత్తు తగ్గుచుండును గావునను, నొక ప్రమాణమానముండినయెడల వృద్ధు లాచరింపబడుచున్నవి గాని, లేనియెడల వృద్ధులతో బనిలేదు గావున, భూమికి భూమికి మధ్య వృద్ధులతో బనిలేదని తెలియుచున్నది. ఊర్ధ్వశాలలయందు శాలలకు భిన్న భూము లాధారమగుటచే వృద్ధికి తావు లేదు.

పార్శ్వవిధానేతు భ్రాతృణాం
సమష్టి గృహసిద్ధిః. ౨౯౮

పార్శ్వవిధానశాలా నిర్మాణము సోదరులకు సమష్టిగృహ నిర్మాణావసరమున కత్యంతోపయుక్తమగుచున్నది. అన్నదమ్ములకు భిన్న కర్తృత్వము లని పూర్వోక్తము. భిన్న కర్తృత్వములయందు గణిత మానములుగూడ హాని వృద్ధులు గావచ్చును. స్వీయమానములతో పార్శ్వవృద్ధిసమ్మతముగా పార్శ్వశాలలను నిర్మింపవచ్చును. వీటికి సంఖ్యా నియమములేదని పూర్వోక్తము. రెండు శాలలకు మధ్య వృద్ధియుండు నపు డేకభిత్తి సంబంధ గృహద్వయముకాదు. అనగా నిట్టి గృహరచన యందు దోషములేదని భావము. ఇట్లైన్ని గృహములు పరస్పరానుబంధములై నిర్మింపబడినను, నొక గృహమునకు సంబంధించిన గృహపీడ లన్యగృహముల కగుటలేదు. అనగా నొక గృహమును విక్రయించినను, గృహమం దితర దోషము లుద్భవిల్లినను, నితర గృహములకు తత్సంబంధములైన దోషములుండవని భావము. వర్గముల బాటింపవలయును.

నేతరేపు చ. ౨౯౯

ఇతర గృహరచనా విధానములయందు గృహములు సమష్టి గృహ రూపమునసే గోచరించును గాని వ్యష్టిధర్మములతో నుండు యోగ్యత కవకాశము గలుగుటలేదు. వ్యష్టిధర్మమున గృహ మూలధర్మములైన గణిత, సింహద్వారస్థితిపూర్వకములైన గుణములు వ్యర్థములగుచున్న వని భావము.

దిక్పరత్వా స్వభిముఖా స్తుల్యాః. ౩౦౦

ద్విత్రాద్యశాలానిర్మాణమునందు అభిముఖశాలలకు పరస్పరతుల్యత్వ ముండును. అనగా శాలల నొకే తులామానమున నుంచవలయునని భావము.

క్వచి న్న్యూనాధికే. ౩౦౧

చతుశ్శాలా నిర్మాణములయందు రెండభిముఖశాల లుండును. అవి యభిముఖదిశాసంబంధములైన వగుచున్నవి. ప్రాక్పశ్చిమశాలలు పరస్పరాభిముఖములు. దక్షిణోత్తరశాలలు పరస్పరాభిముఖములు.

ఈ రెండిటి తులామానములు క్వాచిత్కముగా వ్యత్యాసముగా నున్నను నుండవచ్చును. అనగా ప్రాక్పశ్చిమ శాలామానములకు దక్షి ణోత్తర శాలామానములు న్యూనాధికములైనను ప్రమాదము లేదని భావము. రచనాసౌకర్యమును భంగమగుట లేదు.

త్రిశాలలయందు రెండు శాల లభిముఖముగా నుండును. వానిని తుల్యముగా నుంచవలయును. ఉభయశాలా మధ్యగతశాల, న్యూనా ధిక మానముగలదైనను ప్రమాదము లేదు. సమముగానున్నను నుండ వచ్చును.

ద్విశాలయందు రెండు శాలలు సమముగా నున్నను భిన్నముగా నున్నను నుండపచ్చును. ద్విశాలయం దభిముఖము లేదు కావున. అనగా నభిముఖశాలయందు వైకల్యమానము నుంచరాదని భావము.

వృద్ధిసహితాశ్చ ద్వి త్రి చతుశ్శాలాః. 302

ద్విత్ర్యాది శాలలు వృద్ధి సహితముగాగూడ నుండును. అనగా శాలలను వృద్ధిసహితముగా రచియింపవచ్చు నని భావము.

పున శ్చతుర్విధాస్తాః 303

పూర్వోక్త దిక్పరత్వశాలలయందు తిరిగి నాలుగంతర్విభాగములు గన్పడుచున్నవి.

అంతర్లీన, సంలగ్న, భాగసంలగ్న బాహ్యవర్తినస్తే. 304

అవి యంతర్లీనశాలలనియు, సంలగ్నశాలలనియు, భాగసంలగ్నశాల లనియు, బాహ్యవర్తిశాలలనియు దెలియబడుచున్నవి.

అంతర్లీనా చ సా నమ భుజా. 305

అంతర్లీన శాలలయందు పరస్పరశాలామానములయం దుభయాత్య భాగద్వయము అంతర్లీనమగుచుండును. ఈ విధానమున తులామాన మును సమభుజముననే దర్శింప వీలగుచున్నది. హీనభుజ బాధలేదు. అనగా నంతటను సమభుజముండు నని భావము.

సంలగ్నాతు సమ హీన భుజే. 30౬

సంలగ్నశాలలయందు శాలలన్నియు రచనావిధానమున గలియును కాని, శాలాంత్యభాగద్వయము శాలలయందు విలీనమగుటలేదు. ఈ విధానమున సమభుజ హీనభుజముల రెండిటిని ప్రవర్తింపజేయవలయును. ఒక యభిముఖశాలాద్వయమును సమభుజన్యాయమునను, రెండవ యభిముఖశాలాద్వయమును హీనభుజ న్యాయమునను రచియింపవలయును. హీనభుజ న్యాయమున వృద్ధియుండునని పూర్వోక్తము. సమభుజమున వృద్ధియుండదను నంశముగూడ పూర్వోక్తము. కావున నొక విధానమున, నొక యభిముఖమునందు వృద్ధిని గల్పింపవలయును. ఈ వృద్ధులు భిత్తిపూరణములు కాగూడదు. క్వాచిత్కముగా విశాల మధ్యపర్యంతము భిత్తి పూరణముగావచ్చును. వృద్ధిని భాగమునగాని భాగద్వయమునగాని జేయవచ్చును. అపుడు శాలలు మానసమ్మితములై యొప్పును. వృద్ధియందు విశాలమధ్యపర్యంతము భిత్తినుంచవలసినయెడల ముఖార్ధభాగములను తెరచియుంచవలయును. ఎప్పుడును పృష్ఠార్ధ భాగములను మూయవచ్చును. వృద్ధులను సమముగా నుంచవలయును. తులోభయాంత్యభాగద్వయమును వృద్ధి తుల్యముగా జేయవలయును. అపుడు సింహద్వారభాగములు పరస్పరాభిముఖములు లేక తుల్యము లగును. హీనభుజ రచకములైన వృద్ధులనుగాక రెండవ యభిముఖ విదిగ్గతమనైన వృద్ధులను భిత్తిచే పూరింపవచ్చును. ఈ విధానమున రచనావైదుష్య మవసరమగుచున్నది.

భాగ మాత్రసంలగ్నాచ భాగసంలగ్నా. 30౭

భాగసంలగ్నమనగా శాలయం దొక భాగమువాత్రమే సంలగ్న మగుచుండును. ఈ విధానమున నొక యభిముఖశాలాద్వయమును రెండవ యభిముఖశాలాద్వయమునకు భాగమాత్రము బహిర్గతము లగు చుండును. అనగా నాలుగు దిక్కులయందును నాలుగు భాగములు మిగులుచున్నవని భావము. ఈ నాలుగు భాగములను పిహితము గాకుండ నుంచుట శ్రేష్ఠవిధానమగును. అనగా నీ విధానమున సురూప సిద్ధి, హీనభుజన్యాయముండును కాన. క్వాచిత్కముగా యభిముఖ విది

గ్నతభాగములను భిత్తిచే పూరింపవచ్చును. అపుడును హీనభుజము రఱితమై శాలాధగ్నములు యథాతథముగ నుండును. అభిముఖశాలలు తుల్యములు గావలయు ననునది పూర్వోక్తము. భాగమనగా విశాలార్ధ మాన మని భావము.

బాహ్యభిత్తిసామ్యాచ బాహ్యపర్తిశాలా. 30౮

బాహ్యావర్తిశాల లనగా నభిముఖ శాలాద్వయము రెండవ యభి ముఖశాలాద్వయమునకు బాహ్యప్రదేశమున వర్తించుచుండును. ఈ బాహ్యావర్తిత్వమున శాలాంత్యభిత్తులు పరస్పరము దృష్టి సామ్యమున నుండును. భాగసంలగ్నమునందువలె నిచటను నాలుగు విదిక్కుల యందును భాగద్వయమానమున, లేక విశాలమానమున ప్రదేశము మిగిలియుండును. ఈ ప్రదేశములు భిత్తిపూరణములు కాకూడదు. వృద్ధులుగా కోణ వేధారహితములుగా నుంచవలయును. క్వాచిత్కముగా నభిముఖకోణదిక్కులయందు భిత్తి పూరణము జేసినను, హీనభుజ న్యాయమున శాలాధర్మములు నిలుచుచున్నవి. అభిముఖశాలలు తుల్యమానములుగలవి కావలయునని పూర్వోక్తము. ద్విత్రిశాలల యందు పై నాలుగు విధానములలో నేదియును హీనభుజ న్యాయమున భంగమగుట లేదనియు, శాలాధర్మములు వర్తించుచున్నవనియు దెలియు చున్నది.

బహధా ఽవ్యాప్తా స్తాః. 30౯

పూర్వోక్తవిధానములయందలి రచనావైవిధ్యము ననుసరించిన నిర్మా ణము లెక్కడుగా వ్యాప్తిలో లేవు. గ్రంథములయం దసంఖ్యాకము లుగా జేసిన నామపూర్వకములైన గృహములకు ప్రయోజనము గను పడుట లేదు. కావుననే ప్రత్యక్షము ఆచరణపాత్రమునైన విషయమే నిర్వచింపబడినది. వ్యాప్తిలో లేనికారణమున నాచరింపరాదని భావము కాదు.

అంత్యభాగద్వయయో ర్ద్వి త్ర్యాదయః కార్యాః. 310

ద్విత్ర్యాదిశాలలను, తులాంత్యభాగద్వయమును నన్యశా[illegible]ర్భ మానమగునట్లు రచియింప వలయును. గర్భమనగా నాల[illegible]

న్యూనాధికములులేకయుండవలయు నని పూర్వోక్తము. గృహేతర ములయందు నధిక మానమున గర్భములనుంచినను నుంచవచ్చు నని పూర్వోక్తము. దాని ననుసరించియే తులాంత్యభాగద్వయమును సరి జేసికొనవలయు నని భావము.

క్వచి న్మధ్యభాగ పర్యంతాః. ౩౧౧

క్వాచిత్కముగా సురూపసిద్ధికొరకుగాని, ఇతర సౌకర్యములకొరకు గాని సింహద్వారభాగపర్యంతము ద్విత్ర్యాది శాలలను జరిపి రచియింప వచ్చును. ద్విత్ర్యాదిశాలల కుచితములైన దిశాధర్మములు వ్యర్థమగుట లేదు. సింహద్వారపర్యంతము నన్యశాలాగమనమున కుచితమగుచున్న దని భావము. ఇట్టి విధానమున 'వెన్నుపోటి' లేదని పూర్వోక్తము.

న తాసాం గణితాంతరమ్. ౩౧౨

ద్విత్ర్యాదిశాలలకు ప్రత్యేకమైన గణితవిధానము లేదు.

సర్వత్రైకశాలా గణిత మేవ. ౩౧౩

ఏశాలారచనకైనను ఏకశాలాగణితమే ఆధారమగుచున్నది.

తత స్సర్వత్ర సర్వేషాం సా యోగ్యా. ౩౧౪

ఏ శాలానిర్మాణము జేయుదలచినను, నేకశాలాగణితముకంటె నాధారములేదో, నా కారణమున నేకశాల సర్వవర్ణములవారికిని, సర్వశాలలకును ముఖ్యమైన దగుచున్నది. కావుననే దీని కింత ప్రచార మబ్బినది.

తస్యాః బహుధా శాస్త్ర నియమోఽస్తి. ౩౧౫

ఏకశాలకు నితరశాలలకంటె శాస్త్రనియమ మధికము. 'సర్వ సాధారణత్వాత్ ముఖ్యమితి'. 'ఏకాదశకరాదూర్ధ్వం యావద్ద్వాత్రింశ హస్తకం - తావదాయాదికం చింత్యం' అను ప్రమాణము ననుసరించి గృహ[illegible]నకు గణితమర్యాదలు పదనొకండు హస్తములలోపుగను, [illegible]కు హస్తముల యనంతరమును లేవనిరి. ఇది యసమంజ [illegible]శమునకు పూర్వమున బహు గణితపూర్వక గృహ

మానము లున్నవి. ముప్పదిరెండు హస్తములను గ్రహించుటనుబట్టి మన మొక యూహను గ్రహింపవచ్చును. ఎట్లనగా : నాలుగు గర్భముల వరకును పదియారు హస్తములును, నాలుగు గర్భములు అయిదు వృద్ధుల నాకాంక్షించును గాన, నా వృద్ధులకు పదియారు హస్తము లును కలసి ముప్పదిరెండు హస్తము లగుచున్నటుల దెలియుచున్నది. దీని వలన యేకశాలను నాలుగు గర్భములు తదవృద్ధులవరకే నిర్మింప వలయుననియును, దీనినే చతుశ్శాలావిధానమున ప్రస్తరించిరనియును భావ మగుచున్నది.

శాలాద్వయ మధ్యభాగో గణిత సంస్కృతశ్చే త్సర్వాయః. 3౦౬

రెండు శాలలకు మధ్యనుండు వృద్ధి గణితసంస్కారములచే సంస్కరింపబడినపుడు సర్వాయ సిద్ధిగలుగును. సర్వాయ గణితమునందును గర్భములు నాలుగు హస్తముల మానమునననే యుండవలయును. అనగా నుభయగర్భ ప్రమాణమైన యెనిమిది హస్తములుగాక మిగిలిన భాగము సర్వాయ భాగమగుచున్నది. అనగా నీ మొత్తము సర్వాయ సమ్మితమైన దగుచున్నదని భావము. ఈ సర్వాయార్ధమైన భాగములేక గర్భద్వయ మధ్య ప్రదేశము నాలుగు హస్తములకు నీషన్న్యూనమై యుండవలయును.

భోగాఽభావాచ శాలా సర్వాయానక్తా క్వచిత్. 3౦౭

ఏకశాలయందు క్వాచిత్కముగా భోగాఽభావ మగుచుండును. దానిని పూరించుటకు సర్వాయము జేసి భోగాదులను గ్రహించుట యగుచున్నది. ఇది సామాన్య విషయము. సర్వాయ మను పేరుతో వృద్ధులతో గూడిన గృహభాగమునంతను గలిపి హెచ్చించుటయు గలదు. ఇది ప్రయోజనకారిగాదు. సర్వాయమును జేయుచు, గర్భద్వయ మధ్య భాగము నధికముగా ననగా గర్భముకంటె నధికముగానుంచుటయుగలదు. ఇదియు గృహసూత్రములకు విరుద్ధము.

అత్రాఽపి గర్భ ధర్మః. 3౦౮

మొత్తమునకు గణితసంస్కార ముండిన కారణమున, సర్వాయ

విధానమునందును గర్భమును యథేచ్ఛగా నుంచరాదు. అనగా గర్భము స్వీయధర్మముతో నుండవలయును.

శాలానాం మధ్యభాగో బహుభాగీచే న్నాఽ చ్ఛాదనమ్. 3౧౯

ద్విత్ర్యాదిశాలల మధ్య ప్రదేశము బహుభాగాత్మక మైనచో కప్పు వేయరాదు. శాలాద్వయ మధ్య ప్రదేశము భాగద్వయమునకు నీపనూన్యనముగా నుండవలయునని పూర్వోక్తము. భాగద్వయ ప్రమాణమున కప్పువేయవచ్చును. అధికమున కప్పువేసిన గృహధర్మములు చెడును.

తులానామ కాష్ఠం సింహ ద్వారంచ. 3౨౦

తుల యనగా కాష్ఠమని పూర్వోక్తము. సింహద్వార మనిగూడ ప్రసిద్ధము. సింహద్వారము తులామానమును తుల్యముగా తూచు చున్నదిగావునను, తులకు తుల్యత్వసిద్ధి నేర్పరచుచున్నది గావునను సింహద్వారమును తులగాగ్రహించుట యైనది.

గృహేతరేష్వపి సమసంఖ్యాకం విశాలభాగమ్. 3౨౧

గృహేతర గృహములయందుగూడ విశాలమును సమభాగములుగా నుంచవలయును. సమసంఖ్యవలన విశాలమధ్య ధర్మము సిద్ధించును. 'సమ' శబ్దమునకు, సమమాన సమసంఖ్యాత్వములు రెండును నన్వయింప వలయును.

విశాలే విషమా స్సంగమాః. 3౨౨

సర్వగృహములయందును విశాల సంగమస్థానములను విషమసంఖ్యాక ములుగా నుంచవలయును.

ఆయామేతు సమాః. 3౨3

ఆయామమునందు సంగమస్థానములను సమసంఖ్యాకములుగ నుంచ వలయును.

నర్వేషా మేకశాలా. 3౨౪

సర్వవర్ణములవారికి నేకశాల యుచిత మగుచున్నది.

సర్వేషాం విషమాయః. 329

సర్వవర్ణముల వారికిని విషమాయ ముచితమగును.

సర్వేషాం సర్వవర్ణా భూమిః. 330

సర్వవర్ణములవారికిని నన్నిరంగులుగల భూమి యోగ్యమగుచున్నది.

సర్వేషాం సర్వదిక్షు చ ద్వారమ్. 331

అన్నివర్ణములవారికిని, నన్నివర్ణులవారికిని నన్నిదిక్కులకు సింహ ద్వారము నుంచవచ్చును. దిక్కనగా విదిక్కుగాదని భావము.

సర్వేషాం చతుర్హస్తో గర్భః. 332

సర్వవర్ణములవారికిని గర్భము చతుర్హస్తప్రమాణముగలదియై యుండ వలయును.

సర్వేషాం తులా విషమభాగసంయుతా. 333

సర్వవర్ణములవారికిని తులామానమును విషమభాగములుగా భాగింప వలయును. ఇట్లగుటచే మధ్యభాగమున సింహద్వారమున కవకాశము గలుగును. సింహద్వారమును మధ్యభాగమున నిర్మింప నవసరము శాస్త్రమునకు లేనియెడల సమభాగయుతమై యుండెడిది. తులభాగములు సమసంఖ్యాకములైన, తులామధ్యము భిత్తికాష్ఠస్తంభాదుల కాస్పదమైన దగును. అనగా సింహద్వారమున కనాస్పద మగుచున్నదని భావము.

సర్వేషాం విశాలభాగం సమసంఖ్యాకమ్. 330

సర్వవర్ణములవారికిని, సర్వగృహములకును విశాలము సమభాగములు కావలయును. దీనివలన విశాలమధ్యము [illegible] నిర్మాణముల కవకాశము గల్పించుచున్నది. భిత్తిస్తంభాదులకు నవకాశము గలుగుచున్నది. ఈ విధానమువకు భిన్నమైన గృ వక్రరూపములు దాల్చును. వక్రత్వమే [illegible] విషమభాగయుతమై యుండెడిది.

MEMORIAL ... LIBRARY ... Acc

సర్వేషాం తులామధ్యే సింహద్వారమ్. 330

సర్వవర్ణములవారికిని, సర్వవిధ గృహములకును తులా మధ్యబిందువు నందే సింహద్వారము నుంచవలయును. "మధ్యద్వారమనిందితం" అను ప్రమాణ మనుసరణయోగ్యమైనది.

సర్వేషాం సింహద్వార మధికమానమ్. 331

సర్వులకు, సర్వగృహములకు సింహద్వారమును నధికమానమున జేయవలయును.

సర్వేషాం వర్ణనియమః. 332

సర్వులకు, సర్వగృహములకు గృహ మూలధర్మమైన 'అ క చ ట త ప య శా' ది వర్ణవిధానమేయగును.

ఏకదారు కృతగేహం దోషహరమ్. 334

గృహము నొకేదారువున నిర్మించిన నా గృహము దోషహరమగు చున్నది.

స్వగృహే యామ్యశిరా శ్శయీత. 33౩

స్వగృహమున దక్షిణశిరముగా శయనింపవలయును.

శ్వశురాలయే పూర్వే. 33౬

శ్వశుర గృహమున తూర్పుశిరముగా శయనింపవలయును.

ప్రవాసే పశ్చిమే. 33౭

ప్రవాసమునందు పశ్చిమశిరముగా శయనింపవలయును.

నకదాచి దుత్తరే. 33౮

ఎప్పు డెక్కడ నుత్తరశిరముగా శయనింపరాదు.

చతుశ్శాలామధ్యభాగే పూర్వముఖగృహం గృహరాడితి. 33౯

లా మధ్యప్రదేశమున పూర్వముఖముగా గృహముండిన ...యు గృహరాజనిపించుకొనును. అంతర్గృహ నిర్మాణము

నకు సామాన్యముగా శాలామధ్యభాగమున నెంత విరామముండవలయు ననునది తెలియవలసియున్నది. గృహమనగా మూడు భాగములతో తులయు, రెండు భాగములతో గర్భమును, పూర్వవృద్ధికొరకు సామాన్య ముగ నొకభాగమును, పృష్ఠమున నొక భాగమును కలిగియున్నదని భావము. అనగా మధ్యప్రదేశ మెబుచూచినను నారుభాగములుగలిగి యుండవలయునని సారాంశము.

తత్సర్వ సంపదా మాస్పదమ్. 3౪౦

పూర్వముఖయుత మధ్యగృహముతోగూడిన చతుశ్శాలా గృహము సర్వసంపదల కాస్పదమగుచున్నది.

యామ్యముఖం కుబేరమితి. 3౪౧

చతుశ్శాలా మధ్యప్రదేశమున దక్షిణాభి ముఖముగా గృహమును నిర్మించిన నాగృహము కుబేరనామక గృహమగుచున్నది. ఇదియు సంప దల కాలవాల మగుచున్నది.

ప్రత్యఙ్ముఖం మహేంద్రమితి. 3౪౨

పశ్చిమాభిముఖముగా గృహమునుంచిన నది మహేంద్ర గృహ మగుచున్నది. ఇదియు భాగ్యప్రదమగుచున్నది.

ఉదఙ్ముఖం వారుణమ్. 3౪3

ఉత్తరాభిముఖముగా గృహముండిన నది వారుణ గృహమగుచున్నది. ఇది రత్నములకు నిలయమగుచున్నదని భావము. ఈ యంతర్గృహ ముఖ ముల ననుసరించియే గృహముఖములకు దిశానియమములేదని గ్రహింప బడినది.

ఇత్థం సౌధం మంగళ ప్రదమ్. 3౪౪

ఈవిధముగానైన సౌధము మంగళప్రదమగునని భావము.

భిత్తిరక్షకాచాఽచ్ఛాదనవృద్ధిః. 3౪౫

గృహాచ్ఛాదనము గృహమువరకేగాక, గృహబహిర్భాగమునకు

గూడ ప్రసరించుచుండును. ఇట్లగుట దోషముగాదు. విశేషించి గృహ బహిర్భిత్తుల రక్షకమగుచున్నది. ఇట్టివృద్ధికి మాననియమముగలదు.

సాష్టాంశాత్సర్వత్ర. 3౮౬

ఆచ్ఛాదనవృద్ధి నన్ని దిశలకును గర్భాష్టాంశము వరకే జేయవలయును. శత్రువర్గ దిశకైన అష్టాంశమునకు గట్టిగా మించరాదని తెలియవలయును.

క్వచి దధికాపి స్వ మిత్రాదిషు. 3౮౭

వృద్ధి స్వ మిత్రాదిదిశలకైన నిర్ణయ మానాధిక మైనను పనికివచ్చును.

ద్వారే పీఠా ఽ భావేచ దోషః. 3౮౮

ఏ ద్వారమైనను పీఠము లేక గడప లేక మండిగము లేనిదియైన నిజముగా ద్వారమగుట లేదు. ఈ పీఠహీనత గృహేతరములయందు గానవచ్చుచున్నది. ఇది వాటియందు సౌకర్యము గలిగించునేమోగాని, గృహములయం దసౌకర్యమునే గలిగించును. ఎట్లన- గృహమునందలి గదులు మొదలగు నంతర్భాగము లంతర్భిత్తులచే పరివృతమగును. అంత ర్భాగములకు పరస్పర సంబంధము ద్వారములు. ఆరోగ్యసూత్రముల ననుసరించి గృహములను నీటిచే కడిగి శుభ్రపరుచుచుండును. ఒక భాగమును శుభ్రపరుచుచుండ మరియొక భాగమునకు జలసంబంధము గలిగి కశ్మలమగుచుండును. ఇట్టిపని గృహేతరముల కరుదు. గృహము లకు సామాన్య సౌకర్యములనైనను విడువక గృహములను రచియించు కొనుచు, పీఠహీనద్వారములవలననైన కురూపత్వమునకు గురిగాక యుండవలయును.

వృత్త గృహేష్వపి పూర్వోక్త గృహధర్మాః. 3౮౯

గృహములను బాహ్యమునకు వృత్తముగాగూడ రచియింపవచ్చును. కాని వాటియందలి యంతర్భాగములను ఆయామ విశాలాది లక్షణము లకు గురిజేయవలయును.

గృహపారస్పర్యే భాగద్వయా త్సంబంధః. 3౯౦

ఆవరణమందలి గృహ బహిర్భిత్తునందు పరస్పర సంబంధ మేర్ప

రుపవలెనన్న, భాగద్వయవిస్తారముచేతనే జేయవలయును. కాక నొక భాగప్రమాణమున సంబంధమేర్పడిన అది సంబంధముగాదని తెలియవల యును. ఈ విషయము ఏకత్వసిద్ధియందును, ద్వారాదికముల సంఖ్యా సిద్ధియందును ప్రయోజనము జెందును.

సోఽపి భిత్తి పరివేష్టనేచ. 3౫౧

అట్టి సంబంధము భాగద్వయయుతమైనను, సంబంధ గృహభాగము భిత్తిపరివేష్టనము గావలయును. లేనిచో సంబంధములేదని తెలియవల యును. సంబంధాభావమునందు గృహాంతరత్వము నిలుచును.

పాదాధికసమా ధ్వజాఽయః. 3౫౨

సమసంఖ్య పాదాధికమైన ధ్వజాయము వచ్చును. సమసంఖ్య యనగా తుల. పాదమనగా హస్తమానమున చతుర్థాంశము.

పాదహీనా ధ్వజస్సమేచ. 3౫3

సమసంఖ్య పాదహీనమైనపుడు గజాయమగును.

తద్వైప విషమా ధ్వరిః. 3౫౪

అటులనే విషమసంఖ్య పాదహీనమైనపుడు సింహాయమగును.

సపాద విషమా ధ్వృషః. 3౫౫

విషమసంఖ్య పాదసహితమైనపుడు వృషభాయమగును.

కేవల సమాధ్వాంక్షః. 3౫౬

కేవల సమసంఖ్య కాకాయమును పొందును.

సార్ధ విషమాధ్వరః. 3౫౭

విషమసంఖ్య అర్ధసహితమైనపుడు ఖరాయమగును.

విషమాచ్చ శ్వాయః. 3౫౮

విషమసంఖ్య శ్వానాయమును గడించును.

సార్ధసమాధూమః. 3౫౯

సమసంఖ్య అర్ధమానసహితమైనపుడు ధూమాయమగును. 352-359 వరకైన ఎనిమిది సూత్రములు ఆయ సముపార్జనమున కుపయుక్తము లగుచున్నవి. 'పాదాధిక్య సమో' అను శ్లోకమునుండి పై సూత్రములు గ్రహింపబడినవి. సమవిషమసంఖ్యలు తులామానములగును. ఈ పాదాధిక పాదహీనాది సంఖ్యలను విశాలమానముచేత హెచ్చించి, ఆయసంఖ్యయైన ఎనిమిదిచేత భాగించిన ఆయము ధ్రువమగును. విశాలమును యథేచ్ఛగా పొందవచ్చు ననువాదమునకు ఈ శ్లోకార్ధము పూర్వపక్షము. యథేచ్ఛగా గ్రహించిన విశాల సంఖ్యచే పూర్వ తుల సంఖ్యలను యథోక్తముగా శోధించిన, శాసించినవిధముగా నాయముల పొందవీలుగాదు. అనగా క్రమ సమత్వ భంగమగునని భావము. కావున విశాలము లేక గర్భమున కొక స్థిరమానము గలదనియు, అది నాలుగు హస్తములే యనియు నీ శ్లోకమునుండియు తత్ప్రాప్తసూత్రముల నుండియు సిద్ధాంతముగా గ్రహింపవలసియున్నది. 'పాదాధిక్య సమో' అను శ్లోకము పూర్వార్ధముచేత శుభాయములను, ఉత్తరార్ధముచేత అశుభాయములను నిర్ణయించినది. అనగా నాయముల క్రమముగా నిర్ణయింప లేదు. విశేష మేమన, 'సింహే జయం' 'సింహే భయం' అను వైవిధ్యమునుండి సత్యమైన విషయమును గ్రహించుట కుపయోగ పడుచున్నది. అనగా సింహాయమును యోగ్యమైనదానినిగా గ్రహింప వలయు నని భావము.

గృహాంతర్భాగేషు ద్వారాత్సంబంధః. 3౬౦

గృహములయందలి పరస్పరాంతర్భాగములకు సంబంధము ద్వారము లగుచున్నవి.

తద భావాద్దోషః. 3౬౧

[illegible]గ సంబంధపూర్వకమునైన ద్వారహీనత దోష మగును. [illegible]లాధర్మమును భంగపరుచును. దాని నలన గృహ [illegible]టలేదు.

యథాజాతకే యోగో భాసతి
తథా గృహేపి గృహరచనాచ. 3౬౩

• ఎట్లుగా జాతకమునందు యోగముప్రకాశించునో అట్లుగా గృహము నందు సవ్యగృహరచనావిధానము ప్రకాశించునని భావము,

అస్మిన్ శ్రీ పోతుకూచి వేంకటేశ్వరదైవజ్ఞ విరచితే
వాస్తువిద్యామహోదధౌ 'కథం గృహం కుర్యాత్'
ఇతి తృతీయః ప్రశ్నః.

ఓం

వాస్తు విద్యా మహోదధి

(సాంధ్ర వివరణ వాస్తుశాస్త్ర సూత్రములు)

*

కదా గృహం కుర్యాత్

*

ఉడగయనస్య దివాసంజ్ఞా. ౧

ఉత్తరాయణకాలము దివాకాలముగా తెలియబడుచున్నది. "దివావై చోత్తరాయణం" అను ప్రమాణము ప్రమాణమైనదని భావము.

దక్షిణాయనస్య రాత్రిరితి. ౨

దక్షిణాయనకాలము రాత్రికాలముగా తెలియబడుచున్నది. 'దక్షిణం శర్వరీజ్ఞేయా' అనుప్రమాణము ప్రమాణమైనదని భావము.

చరలగ్నే ప్యారంభః. 3

గృహారంభమనగా శంకుస్థాపనము. గ్రహబల పూర్వకమైనచో చర లగ్నమునైనను గృహారంభమునకు గ్రహింపవచ్చును.

శీఘ్రత్వ మిత్యత్ర. ౪

చరలగ్నమునం దారంభింపబడిన గృహము శీఘ్రకాలములో పూర్తి కాగలదు. కావున నారంభమునకు చరము నుచితమర్యాదలతో గ్రహింప యునని భావము.

అష్టమం శుద్ధిం కుర్యాత్. ౫

గ్నమున కష్టమస్థానము శుద్ధిగా నుండవలయును. శుద్ధిగా ఏ గ్రహములు లేక యుండవలయునని భావము.

సౌమ్యాశ్శుభసదాః కేంద్రకోణేషు. ౬

సౌమ్య గ్రహములైన గురు, శుక్ర, బుధ చంద్రులు నిర్ణయలగ్నము నకు కేంద్రకోణముల యందుండిన శుభమును జేయువారగుచున్నారు. 'శుక్రార్క సౌమ్యేందవ స్సౌమ్యాః' అనుప్రమాణము ప్రమాణమైనది.

క్ష్మారాస్తు త్రిషడాయేషు. ౭

'క్ష్మారాభాను తమశ్శనిధ్వజ కుజాః' అను ప్రమాణము ననుసరించి క్ష్మారగ్రహములైన శని, కుజ, రవి, రాహు, కేతువులు లగ్నమునకు త్రిష డాయములయం దుండిన శుభమునుజేయు వారగుచున్నారు.

లగ్నస్య సౌమ్యదృష్టిర్యోగ్యా. ౮

లగ్నమునకు సౌమ్యగ్రహ దృష్టిమాత్రమే యోగ్యమగుచున్నది.

తత్రాపి నవ్తమీ. ౯

ఆ సౌమ్యగ్రహ దృష్టియు లగ్నాత్సప్తమస్థాన దృష్టియేయని గ్రహిం పవలసియున్నది. అనగా నీషత్తుదానికే బలమున్నదని భావము.

ముహూర్త ఇతరాదృష్టిర్నాస్తి. ౧౦

ముహూర్తభాగమున గ్రహములకు సప్తమేతర స్థానములయందు దృష్టిలేదు. అనగా పాదార్ధ త్రిపాదదృష్టు లగ్రాహ్యములు. సర్వగ్రహ ములకు సాధారణమైన సప్తమదృష్టియే బలముగలదగుచున్నది.

అభిజత్పర్యంతం లగ్నమ్. ౧౧

సూర్యోదయమునుండి నాల్గవలగ్నమైన యభిజల్లగ్నము వరకునైన కాల మారంభ కార్యములకు లగ్నముగా గ్రహింపబడుట కర్హమగు చున్నది. యోగ్యమని భావము.

కదాచి త్పంచమమ్. ౧౨

ముహూర్తా భావమునం దొకప్పుడు పంచమలగ్నమునైనను గ్రహబలా పూర్వకమైన గ్రహింపనగును. దోషముగాదు.

శుద్ధౌ సౌమ్యా అపి మహాదోషదాః. ౧౩

గ్రహరహితమై యనగా శుద్ధిగానుండదగిన యష్టమస్థానమునందు సౌమ్యగ్రహములుండినను మహాదోష కారకులగుచున్నారు. అట్లుండిన ముహూర్తము ముహూర్తమే కాదనిభావము.

కింవక్తవ్య మన్యేషు. ౧౪

అటుల క్రూరగ్రహములుండిన నింక చెప్పునదేమున్నది. అనగా క్రూరులు మహాదోష ప్రవర్ధకులని భావము.

రాహుకేతు విషయేపి నాఽదరః. ౧౫

రాహుకేతు గ్రహముల విషయమున నెట్టి యాదరములేదు. రాహు కేతువులు ఛాయాగ్రహములని ప్రసిద్ధము. కాని ముహూర్తభాగమున క్రూరత్వమున నీషన్మాత్రమైనతయులేదు. అనగా గట్టిగా క్రూరులని తెలియ నగును.

ముహూర్తే గ్రహాస్సౌమ్యాః క్రూరాశ్చేతి. ౧౬

ముహూర్తభాగమున గ్రహములు సౌమ్యులనియు, క్రూరులనియు దెలియబడుచున్నారు. వారిఫలములు శుభపాపములు గావచ్చును.

గృహే నామబుక్షం తద్రాశిశ్చ. ౧౭

గృహవిషయమున నామనక్షత్రమును, తత్కల్పిత రాశిని గ్రహింప వలయును.

నైధస జన్మయోర్నారంభః. ౧౮

కర్తకు నైధన నక్షత్రమునందును, జన్మనక్షత్రమునందును గృహా రంభము కూడదు.

కదాచి దష్టమలగ్నే ప్యారంభః. ౧౯

ఒకానొకప్పు డష్టమ లగ్నమునందును గ్రహబలముల ననుసరించి గృహారంభమును చేయవచ్చును. కదాచిదనుటలో యష్టమలగ్నమును గ్రహింప కుండుటయు నుచితమే యగుచున్నది. ముహూర్తములు కాలాశ్రయములు. ఒక్కొకసారి యొక్క లగ్నమాత్రమే లభ్యమగు

చుండును. ఆ లగ్న మష్టమలగ్నమగును. మరియొక లగ్నమునకు కార్యా రంభములను గురిజేయుటకు గ్రహబలము ముహూర్త మర్యాదలుండవు. అపుడు 'అష్టమంతున కర్తవ్యం యది సర్వగుణాన్వితం' అని యున్నను, గ్రహబలమునకు బద్ధమై యష్టమలగ్నము నందైనను నారంభముల నాచరింపవచ్చును. అనగా సర్వమునకు గ్రహబలము ముఖ్యమనిభావము. కర్తనకష్టమ లగ్నమునందైనను కార్యారంభముల జేయవచ్చును కాని, యష్టమశుద్ధిలేని లగ్నమున కార్యారంభములను నిషేధింపవలయును. ముహూర్త మర్యాదలలో నష్టమశుద్ధి గలిగియుండుట యొకటి. ముహూర్త మర్యాద లేవియన, 1. అష్టమశుద్ధియుండుట. 2. లగ్నాస్త ములు కౄరగ్రహాభావములగుట. 3. ముహూర్తధర్మముల ననుసరించి దివారాత్రములకు గురియగుట. 4. ముహూర్తము వ్యవహార శుక్లపక్షా శ్రయమగుట. 5. గ్రహబలము లైదింటికి తగ్గకయుండుట. 6. పగటి కాలమున పంచమలగ్నమునుగూడ నతిక్రమించి గ్రహింపకుండుట. 7. ముహూర్తప్రయోజన మనుసరించి తదుచితమాసమునకు బద్ధమగుట మొదలగునవి యని భావము.

న చంద్రాష్టమ దినేము. ౨౦

చంద్రాష్టమ దినములయందు కార్యారంభముల నాచరింపరాదు. చంద్రాష్టమదినములనగా కర్కరాశికి చంద్రుడష్టమ స్థానమునందుండు కాలమని భావము. పక్షభేదములతో బనిలేదు. కావున చంద్రాష్టమ కాలము వర్జ్యము. 'జన్మానలబుతౌ సప్తదశ మైకాదశే శుభః అబ్ధ్యష్ట ద్వాదశే కృష్ణే, శుక్లేద్వినవపంచమే, యథామాతాసుతాన్ రక్షే త్తథా రక్షతి చంద్రమాః' అనుప్రమాణము ననుసరించి కర్కకు 1, 3, 6, 7, 10, 11 స్థానములయందు చంద్రుడు పక్షభేదములతో నిమిత్తము లేక శుభుడగుచున్నాడు. అనగా నీ విషయము మాసమున కంతకును నుద్దే శింపబడినది. పక్షభేదమున 'అబ్ధ్యష్ట ద్వాదశేకృష్ణే' అను ప్రమాణము ననుసరించి కృష్ణపక్షమున చంద్రుడు 4, 8, 12 స్థానగతుడై శుభుడగు ననియు, శుక్లపక్షమున శుభుడు కాడనియు దెలియుచున్నది. ద్వినవపంచమే" అనుప్రమాణము ననుసరించి, చంద్రు

పక్షమున 2, 5, 9 స్థానగతుడై శుభుడగుననియు, కృష్ణపక్షమున యశుభుడగుననియు దెలియుచున్నది.

కాని కృష్ణపక్షమున ద్వినవపంచమ స్థానములందుండు చంద్రుడును, శుక్లపక్షమున చతుర్థస్థాన మందుండు చంద్రుడును దోషిగా దెలియ బడుటలేదు. ఇక నుభయపక్షములలో 8, 12 స్థానములందలి చంద్రుని దోషిగా దెలియుటయైనది.

ముహూర్తమున శుక్ల కృష్ణ పక్షభేదములతో నంతగా ప్రయోజనము లేదనియు, ముహూర్తములకు గ్రహింపబడు కాలమునంతయు శుక్ల పక్షముగా దెలియుటచే కర్తకు చంద్రుడొక యష్టమస్థాన గతుడు గాకుండిన శుభుడే యగుచున్నాడనియు, చంద్రు డష్టమస్థానగత కాలము నకు చంద్రాష్టమకాలమనియు, నా చంద్రాష్టమకాలము దోష కాల మనియు గుర్తింపబడినది. వ్యయస్థాన గతచంద్రు నీషద్దోషిగా గుర్తింప వచ్చును. ప్రమాదమైనదిగాదని భావము. కావున పర్యవసానముగా, పక్షభేదములతో బనిలేక చంద్రుడు అష్టమగతుడై యశుభమును చేయువాడగుచున్నాడని భావము. చంద్రాష్టమమును జన్మరాశివశమున తెలియనగును.

గ్రహచారమున నొక చంద్రుని బలమునే గ్రహించుటకు గారణమేమి? అనుప్రశ్నగలదు. "బలయుక్తే హిమకిరణే బలినోభవంతి నిఖిలఖగాః" అనుప్రమాణము ననుసరించి, కర్తకొక చంద్రబలముండిన గ్రహచారము వలననైన నితరగ్రహముల బలాబలములతో నిమిత్తములేదు. అనగా చంద్రబలముండిన నితరగ్రహములు బలవంతులగుదురని భావము. కావున నొక చంద్రాష్టమ కాలమును విసర్జించి, శేషకాలమును కార్యారంభ ములకు గ్రహింపవచ్చును. చంద్రాష్టమ కాలగతుడుకాని చంద్రుడు "బలయుక్తె హిమకిరణే" అనుప్రమాణాను గతుడని భావము. అనగా బలవంతుడని యర్థము.

న లగ్నా చ్చంద్రాష్టమమ్. 21

భార్తలగ్నమున కష్టమస్థానమునందు చంద్రుడుండిన కార్య

129

రంభముల నాచరింపరాదు. అష్టమస్థానమునం దేగ్రహమ
దని పూర్వోక్తమైనను చంద్రునియునికి ప్రత్యేకించుటయై
శీఘ్రగ్రహము. ఆకారణమున చంద్రాష్టమస్థితిని సుళువు
వీలగును. అనగా రెండుదినముల విరామమున చంద్ర
దప్పింపవచ్చునని భావము. ఇతరగ్రహముల కీయ
లగ్నమున కష్టమస్థానమునందన్ని గ్రహము లొకటియే
భేదము ననుసరించి 'అష్టమస్థే నిశానాథే యది యోగశతైరపి తథా
నిష్ఫలా జ్ఞేయా వృషా వజ్రహతా యథా' అనుప్రమాణముచే బలీయ
దోషమును చంద్రున కనుసంధించిరి. అనగా శీఘ్రగ్రహమునకే యింత
ోషముండిన, దీర్ఘకాల సంచారముగల యితర గ్రహసంబంధమైన దోష
లుచ్చి భావము. కావుననే యీ విషయమును ప్రత్యేకించుటయైనది.

అటుల
స్థితినియం షష్ఠవ్యయాష్టమక్షచి దారంభః. 31
గల హానివృద్ధులకు 'ఇదమిద్ధ' మని నిర్ణ ోక
నిషేధించి యుండవచ్చును.

అదియునుగాక షష్ఠాష్టమ వ్యయములలో చంద్రుడు తనధర్మమును గోలోప్పవుచు లగ్నమున తన యునికి దోషమున కెట్లు కారణమగును? నిజముగా చంద్రుడు తన ధర్మమును గోలోప్పుట యన, నేదో విశిష్టత్వ ముండియుండవలయునుకదా! చంద్రుడు నిజముగా క్రూరుడైన షష్ఠమున ఏల నిషేధింపబడెను ? కావున నెన్నియో యంశములు పరస్పర విరోధము లగుచున్నవి. స్థూలముగా చంద్రుడు సౌమ్యుడుగాన, లగ్నస్థితి నాతనికి నిషేధింపరాదని భావము. ముహూర్తవిషయకముగా ఇట్టి విషయములు వివరముగా చర్చింపబడును. ఇచట ప్రాసంగికముగా చర్చింపబడినది.

ప లగ్నస్థితి యేల నిషేధింపబడినది? 'శుక్రార్క సౌమ్యేందవః
ప్రమాణము ననుసరించి చంద్రుడు సౌమ్యుడని వ్యక్త
ప్రమాణానుసారముగ సౌమ్యులలో నొకడైన చంద్రునకు
గహత్వముగూడ నిషేధింపబడినదిగదా! అనగా నితర
ప నధికసౌమ్యుడనియా? అయినచో లగ్నస్థితి కభ్యంతర
గురుశుక్రాదుల కంటెను నధికముగా దోషభంజకు
నుకదా!

అదియునుగాక 'శుక్రః పంచ సహస్రాణి, బుధః పంచ శతానిచ,
లక్షమేకంతు దోషాణాం గురుః కేంద్రే వ్యపోహతి' అను ప్రమాణము
ననుసరించి, నిశ్శేష దోషహరణమునందు సౌమ్యులకు సౌమ్యత్వాతార
తమ్యముండినట్లున్నది. సౌమ్యులుగాని, క్రూరులుగాని కొలదిగానైనను
తారతమ్యములేక యుండిరా? ఈషత్ క్రూరత్వమ్యముండిన మాత్రమున
సౌమ్యులు సౌమ్యులుగాను, క్రూ[illegible]ము గాకపోవుమరా?
అల్పముగా దోషభంజకుడయ్యుంభ ఇతి కేచిత్. 23
[illegible]రింపబడ లేదా!
[illegible]ంద్రునకు లగ్న
ముహూర్తాపద్గుణ తారతమ్య[illegible]ద్రుడుండుటయు నిషేధింపబడినది. 'ఏ చంద్రునకు
నైధన రిపు లాభగీకరిష్ణుసంయుతే యత్ర తుహినకరే' అను ప్రమాణ[illegible] చంద్ర
ననుసరించి షష్టాష్టమ వ్యయములతో సమానముగ లగ్నము గూడ
చంద్రునకు నిషేధింపబడినది. లగ్నము కేంద్ర కోణోభయ సంజ్ఞలు
గలదని ప్రసిద్ధము. కావున లగ్నము షష్టాష్టమ వ్యయములతో సంబంధము
లేని దగుచున్నది. అపుడు చంద్రుని శని కుజాది క్రూరగ్రహతుల్యునిగా
లగ్నమున నుండగూడని వానినిగా దెలియుటెట్లు? చంద్రుడు నిజముగా
క్రూరుడైన క్రూరసగ్రహాదులేల నిషేధింపబడినవి? క్రూరుడైన క్రూరునితో
గలియవచ్చునుగదా! కాక సౌమ్యుడైన, సౌమ్యులతో సమానముగ

ంద్రునకు లగ్నస్థితి యేల నిషేధింపబడినది? 'శుక్రార్క్య సౌమ్యేందవః
్యః' అను ప్రమాణము ననుసరించి చంద్రుడు సౌమ్యుడని వ్యక్త
న్నది. ప్రమాణానుసారముగ సౌమ్యులలో నొకడైన చంద్రునకు
గ్రహసగ్రహత్వముగూడ నిషేధింపబడినదిగదా! అనగా నితర
్యులకంటెను నధికసౌమ్యుడనియా? అయినచో లగ్నస్థితి కభ్యంతర
డును ? గురుశుక్రాదుల కంటెను నధికముగా దోషభంజకు
కదా!

ియునుగాక 'శుక్రః పంచ సహస్రాణి, బుధః పంచ శతానిచ,
కంతు దోషాణాం గురుః కేంద్రే వ్యపోహతి' అను ప్రమాణము
ంచి, నిశ్శేష దోషహరణమునందు సౌమ్యులకు సౌమ్యత్వాతార
ుండినట్లున్నది. సౌమ్యులుగాని, క్రూరులుగాని కొలదిగానైనను
మ్యములేక యుండిరా? ఈషత్తార తమ్యముండిన మాత్రమున
్యలు సౌమ్యులుగాను, క్రూరులు క్రూరులుగాను గాకపోవుదురా ?
ుగా దోషభంజకుడయ్యును బుధుడు లగ్నస్థితి కంగీకరింపబడ లేదా!
నీషద్గుణ తారతమ్యముగల గురు శుక్రాదులవలె చంద్రునకు లగ్న
ుంగీకరింపవచ్చును బుధుని యనంతరము కావచ్చును. చంద్రునకు
నివృద్ధులు 'ఇదమిద్ధ' మని నిర్ణయించుట కలవిగాక చంద్రుని
ంచి యుండవచ్చును.

ియునుగాక షష్టాష్టమ వ్యయములలో చంద్రుడు తనధర్మమును
వుచు లగ్నమున తన యునికి దోషమున కెట్లు కారణమగును?
గా చంద్రుడు తన ధర్మమును గోలోవుట యన, నేదో విశిష్టత్వ
యుండవలయునుకదా! చంద్రుడు నిజముగా క్రూరుడైన షష్ఠమున
పేధింపబడెను ? కావున నెన్నియో యంశములు పరస్పర విరో
లగుచున్నవి. స్థూలముగా చంద్రుడు సౌమ్యుడుగాన, లగ్నస్థితి
కి నిషేధింపరాదని భావము. ముహూర్తవిషయకముగా ఇట్టి
ములు పిపులముగా చర్చింపబడును. ఇచట ప్రాసంగికముగా
పబడినది.

కదాచి ద్భృగుషట్కా ప్యారంభః. ౨౪

'కుజేష్టమే షష్ఠగతేభృగౌవా షష్ఠాష్టమ ద్వాదశగేచ చంద్రే, తద్దో షనాశం రవి రాయ సంస్థో లగ్నేయదా కేంద్రగతే సురేజ్యే' అను ప్రమా ణము ననుసరించి లగ్నమున కారవ స్థానమున శుక్రుడుండుట భృగు షట్కమను మహా దోషమైనను, నా దోషమునందు కార్యారంభ ముల కవకాశము గలుగుచున్నది. ఎట్లనగా రవి యేకాదశమమునను౦డి, గురువు లగ్నమునందుండిన భృగుషట్క దోషము హరింపబడుచున్నది. కావున నొకానొకప్పుడు భృగుషట్కమునందు కార్యారంభముల నాచరించినను నాచరింపవచ్చును. అనగా మహాదోషమునకు గూడ నేదో విధముగ పరిహార ముండియుండినటుల దెలియుచున్నది.

న కుజాష్టమేతు. ౨౫

కుజాష్టమ దోషమునందు కార్యారంభముల నిషేధింపవలయును. ఈ దోషమునకు పరిహారములేదు. అష్టమస్థానము శుద్ధిగా నుండకుండుట మహా మహాదోష మగుచున్నది. సామ్యులకే యచట స్థానములేనపుడు క్రూరుడైన కుజగ్రహమునకుండునా? ఉండినను దోషభంజక మగుచున్న దని తెలియు ప్రమాణముల వెదకుట యసమంజసము. 'కుజేష్టమే' అను ప్రమాణము ననుసరించి, కుజు డష్టమస్థానము నందుండినను, రవి గురు ఏకాదశ లగ్నముల యందుండిన కుజాష్టమదోషము భంగము కాగలదను ప్రమాణము కుజాష్టమదోషమున జాలదని తెలియవలయును. అనగా అష్టమస్థానమునందు గ్రహముండుట యను మహా మహాదోషమునకు పరిహారములు లేవనియు, చాలవనియు తెలియుచున్నది. అష్టమస్థానము శుద్ధిగా లేకపోవుట ముహూర్తమేకాదని గుర్తింపదగిన యంశము.

క్వచిన్మన్వాది త్రిద్యున్న్యృ గవమతుషారే ష్వారంభః. ౨౬

క్వాచిత్కముగా మన్వాదుల యందును, త్రిద్యున్యృగవముల యందును, తుషారము మొదలగు సామాన్యదోషముల యందు కార్యా రంభముల జేయవచ్చును. లగ్నము గ్రహబలాధీన మగుచున్నపుడని భావము.

కటక మకర సంక్రమణ దినేపు. ౨౭

కటక, మకర సంక్రమణ దినములు కార్యారంభములకు ననగా సుముహూర్తములకు బనికిరావని భావము.

క్వచి దితరేపు. ౨౮

క్వాచిత్కముగా నితర సంక్రమణ దినములు సుముహూర్తముల కుపయోగపడును. సంక్రమణ కాలములకు పూర్వోత్తర కాలముల యం దుచితకాలములను విడిచి, కార్యారంభముల నాచరింపవచ్చునని భావము.

ముహోర్తే గ్రహణా మాధిపత్యం నాఽస్తి. ౨౯

ముహూర్త భాగమున గ్రహముల కాధిపత్యములు లేవు. ఎట్లనగా ఆధిపత్యమున గ్రహములు శుభులు పాపులు నగుదురు. ముహూర్తమున గ్రహములు సౌమ్యులు క్రూరులుగా దెలియబడుచున్నారు. ఆధిపత్యమున సంప్రాప్తమైన శుభత్వము ననుసరించి వృషభ తులా లగ్నములకు శని శుభుడని, ఆ లగ్నముల నాగ్రహమునుంచి ముహూర్తముల నాచరింప వలసివచ్చును. ఈ విధానము ముహూర్త మర్యాదల కనుచితమగుచున్నది. ప్రతిశాస్త్రశాఖకు కొన్ని మూలసిద్ధాంతములు ప్రత్యేకముగా నుండును. వాని నగౌరవించుట శాస్త్రపటిమను తృణీకరించుటయే యగును. వివరములు ముహూర్త గ్రంథమున తెలియబడగలవు. ఇచట ప్రాసంగికము.

నాఽప్యుచ్చ, నీచ, శత్రుత్వ, మిత్రత్వ, వక్ర, వికల,
స్వర్భానుసంసర్గ స్తంభనాఽతిచారాదయః. ౩౦

ముహూర్తభాగమున ఉచ్చ నీచ శత్రుత్వ మిత్రత్వ వక్ర వికల స్వర్భానుసంసర్గ స్తంభన అతిచారాదులు గ్రహములకు లేవు.

యత స్సర్వేపు మిత్రం గ్రాహ్యతే. ౩౧

ఏకారణమున అనూరాధా నక్షత్రము సర్వకర్మలకు గ్రహింపబడదగిన దగుచున్నదో నాకారణమున గ్రహములకు నీచోచ్చాదులులేవని

భావము. అనూరాధా గతుడైన చంద్రుడు వృశ్చికమున నీచను బొందునుకదా! అపు డనూరాధా నక్షత్రమెట్లు గ్రహింపబడుచున్నది. చంద్రునకు మాత్రము నీచస్థితి గ్రహింపబడదగినదై నితర గ్రహములకు గ్రహింపబడదగనిది కావలయునా? సౌమ్యత్వ క్రూరత్వములతో నిమిత్త ములేని యీ నీచత్వము గ్రహము లన్నిటికి తుల్యము గావలయునుగదా! తుల్యము లగునపుడు చంద్రునకు నీచ లేనట్లే యితర గ్రహములకును లేదని స్పష్టమగుచున్నది. గ్రహములకు నీచలేనపు డుచ్చస్థితితో మాత్ర మేమిప్రయోజనము? కావున గ్రహముల కుచ్చనీచాదులు లేవని తెలియుచున్నది. ఇట్లితరావస్థలనిగూడ భావము.

తతో గ్రహాణా ముచితస్థితిరేవ. 32

ఏకారణమున గ్రహముల కుచ్చ నీచాదులులేవో, నా కారణమున నిర్ణయలగ్నమునకు సౌమ్యత్వ క్రూరత్వముల ననుసరించి గ్రహముల కేస్థానస్థితి యుచితమో దానినే గ్రహింపవలయును. అదియే ముహూర్త మున ముఖ్యము. అదియే ముహూర్తము.

క్రూరార్గళే నారంభః. 33

లగ్నమునకు క్రూరార్గళమును సృష్టింపరాదు. క్రూరార్గళ మనగా లగ్నమునకు ద్వితీయ ద్వాదశస్థానములయందు క్రూరగ్రహము లుండుట యని భావము. ఈ విషయమున ద్వితీయమున వక్రక్రూర గ్రహముండ రాదనియు, ద్వాదశమున ఋజుక్రూరుడుండరాదనియు నిరుక్తమైనది. గ్రహములకు వక్రత్వాదులు గ్రహింపబడలేదని పూర్వోక్తము. కావున వక్రగ్రహములనగా రాహుకేతువులని మాత్రమే తెలియనగును. రాహుకేతువులు సహజవక్రులని భావము. ఎప్పుడును వీరివక్రత్వమునకు భంగములేదు. ఎప్పుడును నితరగ్రహములకు వక్రత్వముండదు. అపుడు ద్వితీయమున రాహుకేతువులలో నొకరును, ద్వాదశమున సహజగతి గలిగిన క్రూరగ్రహమును నుండిన దోషమగుచున్నది. అనగా నదియే నిజమైన యర్గళమని భావము. కావున నిట్టిక్రూరార్గళమునందు గృహా రంభము జేయరాదు.

దంపత్యోర్లగ్నబలం ముఖ్యమ్. 34

లగ్నబలమును దంపతులిరువ్వురకు విచారణీయము. అనగా నష్టమ లగ్నము, చంద్రాష్టమదినములు మొదలగునవి యని భావము.

నగ్రహణదూషిత బుకేపు. 3౫

రవి చంద్ర గ్రహణ దూషితబుకుముల యందు శంకుస్థాపనము జేయరాదు. అనగా శుభారంభముల కనుచితములని భావము. ఈదోష మున కారుమాసములు విరామము గావలయును. ఈ మానము పూర్ణ గ్రహణములకు నిర్ణయింపబడినది. పాదార్ధ త్రిపాద గ్రహణములకు తదుచితముగా కాలమును విరమింపవలయును. వత్సరభేదముగూడ నీదోషము నకు పరిహారమగుచున్నది.

నమౌఢ్యే ష్వారంభః. 3౬

గురు శుక్ర చంద్ర మూఢత్వములయందు శంకుస్థాపనము జేయరాదు. చంద్ర మూఢకాలమనగా బహుళత్రయోదశి మొదలు శుద్ధ ద్వితీయ పర్యంతమని భావము. మూఢమియందు గ్రహము లదృశ్యములగుట సహజధర్మమై యున్నది. గణితవిశేషము ననుసరించి మూఢమిగా నిర్ణయించిన కాలమునకు నీషద్వ్యత్యాసముగా పూర్వాపరములయందు గురు శుక్రాదులు గోచరించు చున్నటుల చంద్రుడుగూడ నిర్ణయకాలము నకు ననగా నమావాస్యకు పూర్వాపరములయందు గోచరించు చుండును. అటుల గోచరించినను గురు, శుక్ర, చంద్రులు ఫలదాతలుగాలేరు. ఎట్లనగా బహుళచతుర్దశియందు చంద్రుని కొలదిగా జూడగలుగుచున్నను సుఫలదునిగా నెట్లుగ్రహించుటలేదో నటులనే కొలదిగా గురుశుక్రులు నిర్ణయ కాలమునకు పూర్వాపరములయందు దృగ్గోచరులైనను మూఢులనియే భావము.

నైవ సంధ్యాయామ్. 3౭

'సంధ్యాయాం నైవ కారయేత్' అను ప్రమాణము ననుసరించి ఉదయాస్తమయ కాలములయందు శంకుస్థాపనము జేయరాదు.

నరాత్రావపి. 3౮

'రాత్రౌ స్తంభం న కర్తవ్యం' అను ప్రమాణము ననుసరించి రాత్రి కాలములయందు గృహారంభము లేక శంకుస్థాపనము జేయరాదు.

న సూర్యే ద్విస్వభావే. 3౯

'మృత్యుస్థా ద్విశరీరగః' 'ద్విస్వభావేతు నిందితః' అను ప్రమాణముల ననుసరించి సూర్యుడు ద్విస్వభావ రాసులైన మిథున కన్యా ధనుర్మీనములయందు సంచరించుకాలమునందు గృహారంభము జేయరాదు.

న సూర్యే చాఽగ్నౌ. ౪౦

సూర్యు డగ్నినక్షత్రమైన కృత్తికయందు సంచరించునపుడు గృహారంభము జేయరాదు. 'అగ్ని నక్షత్రగే సూర్యే చంద్రేవా సంస్థితే యది దారుకర్మ న కుర్వీత కృషికర్మ న కారయేత్' అను ప్రమాణమును గ్రహించుటయైనది. ఈ కృత్తికా నక్షత్ర సూర్య సంచార కాలమే కర్తరిగా దెలియబడుచున్నది. భరణీ, రోహిణులయందు కర్తరికి వ్యాపకము గలదు. కాని యవి యగ్ని నక్షత్రములు కాకపోవుటచే కృత్తికా నక్షత్ర సంచారముమాత్రమే గ్రహింపబడినది. పూర్వోత్తర నక్షత్రములయం దతివ్యాప్తిగా గ్రహింపబడినదిగాని వేరుకాదని భావము.

ఇతర గ్రహచారా స్త్వనావశ్యకాః. ౪౧

గ్రహ సంచారము ననుసరించి సర్వగ్రహములకు నిషేధకాలము నిర్ణయింపబడినది. ఇతర గ్రహసంచారపూర్వక నిషేధకాల మంత ప్రమాదమైనది గాకపోవుటచే నిషేధానిషేధము లెంచక గ్రహింపబడినది. అనగా నొక సూర్య సంచారమే ప్రధానమైనదిగాను ప్రమాణమైనది గాను గుర్తింపబడినదని భావము.

అనుక్తర్క్షేషు నారంభః. ౪౨

గృహారంభమునకై నిర్ణయింపబడని నక్షత్రములయం
భము జేయరాదు. భరణి, కృత్తిక, ఆర్ద్ర, ఆశ్లే

విశాఖ, జ్యేష్ఠ, పూర్వాషాఢ, పూర్వాభాద్రలు శంకుస్థాపనమునకు నిషేధములని భావము.

న విషకాలేపి. ౪౩

నక్షత్రసంబంధమైన వర్జ్యకాలమునందు శంకుస్థాపనము జేయరాదు. 'విషనాడికాహ్యుదధయో లగ్నస్పృశో మృత్యుదాఃఅను ప్రమాణము ననుసరించి విషఘటికాకాలము లగ్నము నెచ్చట స్పృశించినను, దోషమే యగును. అట్లుగా స్పృశింపబడిన లగ్నము కార్యారంభము లకు పనికిరాదు.

న రవి కుజ వారయోస్తు. ౪౪

'ఆదిత్య భౌమవారౌ వర్జ్యౌ' అను ప్రమాణము ననుసరించి ఆది మంగళవారములయందు గృహారంభము జేయరాదు.

పంగ్వంధాదయ స్త్వవిచార్యాః. ౪౫

పంగ్వంధాదులుగా నక్షత్రముల విభజించు జ్ఞానము ప్రయోజనకారి గాదు. అనగా కర్మారంభముల కంత బాధకములు గావని భావము.

సాంఘాతిక వైనాశికాశ్చాపి. ౪౬

సాంఘాతికవైనాశికాది సంజ్ఞాపూర్వక జ్ఞానముగూడ నంత ప్రయో జనకారి గాదు. అనగా కర్మారంభములయందు గ్రహింపబడదగినవే యగును.

శని దుర్ముహూర్తే నాఽరంభః. ౪౭

శనివారజనితమైన దుర్ముహూర్త కాలమునందు గృహారంభము జేయ రాదు. లగ్ననిర్ణయము కూడదని భావము.

ఇతర వారజనితాస్త్వ విచార్యాః. ౪౮

వారముగాక మిగిలిన వారములయందలి దుర్ముహూర్తములు ములు గావు. గ్రహచారములలో రవిచారమును, వార ములలో శని దుర్ముహూర్తమును మాత్రమే విసర్జింపవల ను మహాదోషముగలవని భావము.

మాసాంత దినత్రయే నారంభః. ౪౯

'మాసాంతేతు దినత్రయం' అను ప్రమాణము ననుసరించి మాసాంతమునందు మూడు రోజులు శుభారంభములకు పనికిరావు. అనగా బహుళ త్రయోదశి, చతుర్దశ్యమావాస్యలయందు గృహారంభము జేయరాదు.

న చంద్రోదయా త్పూర్వే. ౫౦

చంద్రు డస్తమించియుండగా గృహారంభము జేయరాదు. బహుళ త్రయోదశినుండి శుద్ధ విదియవర కస్తమాన కాలము. చంద్రోదయము శుద్ధ విదియయం దగును. అనగా నంతపర్యంత కాలము గృహారంభమును నిషేధింపవలయును.

నాష్టమ్యామ్. ౫౧

శుక్లపక్షాష్టమియందును, కృష్ణపక్షాష్టమియందును గృహారంభము జేయరాదు. అనగా నుభయాష్టమ దినములు వర్జ్యములని భావము.

'మధ్యమ తిథి' అనియు 'సుమధ్యమా' అనియు నష్టమతిథి తెలియ బడుచున్నది. అనగా పక్షమధ్యత్వమున మధ్యమతిథియైనదని భావము. మాసచక్ర మధ్యత్వమున పూర్ణిమాఽమావాస్యలును నట్టివే. మాసము రెండు పక్షములగుటకు పూర్ణిమా, యమావాస్యలు కారణములైన ట్లుభయాష్టమ దినములు పక్షము రెండు సమ భాగములగుటకు కారణము లగుచున్నవి. అనగా నుభయాష్టమీ తిథులు, పూర్ణిమాఽమావాస్యలు తిథి చక్రసంధులని భావము. ఇవి పర్వదినములుగా గుర్తింప బడుచున్నవి. వీనియం దేకర్మారంభముల జేయరాదు. అనగా నీ నాలుగు తిథులు సంపూర్ణముగా ముహూర్తములకు త్యాజ్యములని భావము. 'అష్టమ్యా రుభయోశ్చ, పక్షసంధిత్వా దష్టమ్యా రుభయో శ్చేతి ప్రమాణం కృతమితి భావః.'

నందా భద్రాది విభాగాస్త్ర్య విచార్యాః. ౫౨

తిథులయందు నందా భద్రాది విభాగములతో [illegible]

అనగా తిథులకు ఆ విభాగములవలన నైన గుణదోషము లంతగా లేవని భావము.

న జ్యేష్ఠాషాఢ భాద్రపద పుష్యమాసేషు. శ్లో 3

జ్యేష్ఠేతు మరణం ధ్రువం, ఆషాఢే గోకులం హంతి, భాద్రపదే ప్రజాపీడా, పుష్యేచాఽగ్నిభయం' అను ప్రమాణముల ననుసరించి చాంద్రమాసములైన జ్యేష్ఠాషాఢ భాద్రపద పుష్యమాసములయందు గృహారంభము జేయరాదు. 'ఆశ్వయుజే కలహ' మిత్యాది ప్రమాణముల ననుసరించి సామాన్యదోషములను పాటింపక గ్రహించుటయైనది.

న క్షీయ మాసే. శ్లో 4

'రవి సంక్రమణద్వయాత్ క్షీయః' అను ప్రమాణము ననుసరించి రవి సంక్రమణద్వయముండు క్షీయమాసములయందు గృహారంభము జేయరాదు.

నాఽధి కేపి. శ్లో 5

'సంక్రమణాఽభావా దధికః' అను ప్రమాణము ననుసరించి రవి సంక్రమణమే లేని యధికమాసమునందు గృహారంభము జేయరాదు.

న వత్సరాంతేతు. శ్లో 6

'వర్షాంతే వర్జయే త్పక్షం' అనియు 'వర్షాంతే దినపంచకం' అను ప్రమాణముల ననుసరించి వత్సరాంతమునందు పక్షకాలమును శుభములకు విడుచుట యుత్తమమగును. 'దినపంచకం, పక్షం' అను ప్రమాణముల ననుసరించి వత్సరాంతమున దినపంచకము, పక్షముగాక పది దినముల కాలమును శుభములకు కూడని కాలముగా విడువవలయును.అనగా వత్సరాంతమున బహుళ షష్ఠినుండి గట్టిగా విడువదగినకాలమని భావము.

న ఋక్షాం తేచ. శ్లో 7

'ఋక్షాంతే ఘటికే ద్వేచ' అను ప్రమాణము ననుసరించి నక్షత్ర
చివరి భాగమున రెండు ఘటికల కాలమును శుభములకు
యును.

వా స్తు వి ద్యా మ హో ద ధా

ఆ విభాగములవలన నైన గుణదోషము లంతగా లేవని

జ్యేష్ఠాషాఢ భాద్రపద పుష్యమాసేషు. శ3

ణం ధృవం, ఆషాఢే గోకులం హంతి, భాద్రపదే ప్రజా
ఒగ్నిభయం' అను ప్రమాణముల ననుసరించి చాంద్ర
ష్ఠాషాఢ భాద్రపద పుష్యమాసములయందు గృహారం
. 'ఆశ్వయుజే కలహ' మిత్యాది ప్రమాణముల ననుస
ోషములను పాటింపక గ్రహించుటయైనది.

న క్షయ మాసే. శ4

ాద్వ్యాత్ క్షయః' అను ప్రమాణము ననుసరించి
యముంచు క్షయమాసములయందు గృహారంభము

నాధి కేపి. శ5

భావా దధికః' అను ప్రమాణము ననుసరించి రవి సంక్ర
ైకమాసమునందు గృహారంభము జేయరాదు.

న వత్సరాంతేతు. శ6

'యే త్పక్షం' అనియు 'వర్షాంతే దినపంచకం' అను
యసరించి వత్సరాంతమునందు పక్షకాలమును శుభము
ుత్తమమగును. 'దినపంచకం, పక్షం' అను ప్రమాణ
వత్సరాంతమున దినపంచకము, పక్షముగాక పది దిన
శుభములకు కూడని కాలముగా విడువవలయును.అనగా
ుహూళ షష్ఠినుండి గట్టిగా విడువదగినకాలమని భావము.

న ముహూం తేచ. శ7

ుటికే ద్వేచ' అను ప్రమాణము ననుసరించి నక్షత్ర
భాగమున రెండు ఘటికల కాలమును శుభములకు
ు.

నతిథ్యంతే ప్యారంభః. ౫౮

'తిథ్యంతే ఘటికాం' అను ప్రమాణము ననుసరించి తిథియొక్క చివరిభాగమునందు నొక ఘటికా కాలమును విడువవలయును. ఆ చివరి ఘటికయందు గృహారంభము జేయరాదు.

గ్రహణీయా స్తిథి బుక్షణా మాదికాలాః. ౫౯

తిథులయొక్కయు, నక్షత్రములయొక్కయు ప్రారంభకాలములు కార్యారంభములకు గ్రహణయోగ్యము లగుచున్నవి. ఆరంభకాలముల యందు దోషమునకు తావులేదు. ఏలనన నారంభమునైన తిథి నక్షత్ర ములు కొంతకాలమువరకు వృద్ధి రూపమున వ్యాపించుచుండును. వృద్ధి కారణమున కర్మారంభములుగూడ వృద్ధియగు నని భావము. అపు డారబ్ధములకు తిథి బుక్షములు పరిసమాప్తమగునని భయమే లేదు. అనగా నారబ్ధములు తిథి నక్షత్రముల యాదికాలగతమైనను, తిథి నక్షత్రములతోడ వ్యాపించుచునే యుండునుగాన యారబ్ధములకు విఘాతము గలుగదని భావము.

నపంచగ్రహబలాఽభావాత్. ౬౦

లగ్నమునకు గ్రహబలము చాల ముఖ్యాతిముఖ్యమని తెలియవల యును. నవగ్రహములయొక్క బల ముండునట్లు లగ్నమును నిర్ణయిం చుట విశేషమే. అసాధ్యమునందు పంచగ్రహబలమైన నుండునట్లు జూడవలయును. ఐదు గ్రహముల బలమైనను లేని లగ్నమునందు గృహారంభము జేయరాదు. అనగా నే కర్మారంభములకును బనికి రాదని భావము.

యోగ కరణా నాఽవశ్యకాః. ౬౧

పంచాంగములలోని యోగకరణములు పెద్దగా ప్రయోజనకారులు గావు. తిథి వార నక్షత్రములు క్రమముగా నొకదానికంటె నొక ముఖ్యము లగుచున్నవి.

ముహూర్తే గ్రహబలం ముఖ్యమ్. ౬౨

ముహూర్త లగ్నవిచారణమునందు గ్రహబలము గ

మగుచున్నది. అనగా నితరముల విచారింప బనిలేదని భావము కాదు. ఉక్తదోషములను విచారింపవలయు నని భావము. ప్రధానేతర విషయ పరామర్శ, ముఖ్యవిషయ విముఖకారణ మగును.

నో పప్లవేతు. ౬౩

రవి చంద్రుల గ్రహణ దినములయందు గృహారంభముల జేయ రాదు. 'పూర్ణే దిన సప్తకం' అను ప్రమాణము ననుసరించి పూర్ణ గ్రహణమున నేడు దినముల విడువవలయును. 'పశ్చా దుపప్లవాత్' అను ప్రమాణము ననుసరించి గ్రహణమున కనంతరమే దోషముగాని పూర్వమున దోషము లేదు. పాదార్ధ త్రిపాద గ్రాసములయందు తత్తదనుకూలమైన కాలమును నిషేధింపపలయును.

న గృహదాహే చాఽరంభః. ౬౪

పూర్వ ముండిన గృహము దహనమైనయెడల మరల నా ప్రదేశము నందు వెంటనే గృహారంభము జేయరాదు. ఋతుత్రయ విళంబన ముండవలయును. ఋతుత్రయ విళంబనమున దగ్ధప్రదేశమునందలి దగ్ధ చిహ్నము లంతరించును. స్మశానతుల్యముగానుండు భూమియందు వెంటనే గృహముల నిర్మింపరాదు. తృణకాష్టగృహములకు కాలవిరామము లేకపోయినను ప్రమాదము లేదు. వత్సరభేదమున క్వాచిత్కముగా గ్రహింపవచ్చును.

న విప్లవేఽపి. ౬౫

రాజ విప్లవ కాలమునందు గృహారంభము కూడదు. విప్లవమనగా దేశమున సాముదాయకముగా మహాకల్లోలముగాని, రాజు మృతిగాని యని యర్థము.

న మహా దుశ్శకునేపు. ౬౬

మహాదుశ్శకునములయందు గృహారంభము జేయరాదు. ఆరంభా రురుగునపు డేర్పడు శ్రవణ దర్శనపూర్వక చిహ్నములని

న గురు మహాపండిత ప్రాణసఖానాంచ మృతౌ. ౬౭

గురువు, గ్రామమునందున్న మహాపండితుడు, ప్రాణమిత్రుడు మొద లగువారి మృతియందు గృహారంభము జేయరాదు. అనగా నారంభ దినమునందే పై మృతి జరుగరాదని భావము. అనంతరము దోషము లేదు.

న రజస్వలా కాలే. ౬౮

భార్య రజస్వలయై యుండగా గృహారంభము జేయరాదు.

న చాఽశౌచే. ౬౯

జాతాశౌచమునందును, మృతాశౌచమునందును గృహారంభము కూడదు. అనగా నా కాలములయందు గృహమును తమకై యన్యులచే నారంభింపజేయరాదని భావము.

న దుర్వార్తాశ్రవణే చ. ౭౦

దుర్వార్తాశ్రవణమునందు గృహారంభము కూడదు.

న వత్సరాఽశౌచేతు. ౭౧

మాతా పిత్రాదులయొక్క వత్సరాశౌచకాలమునందు గృహారంభము జేయరాదు.

న పుత్రీ పుత్ర వివాహానంతరం
ఋతుత్రయాత్పూర్వమ్. ౭౨

పుత్రికాపుత్రులయొక్క వివాహానంతరమునందు నారు మాసములకు పూర్వము గృహారంభము జేయరాదు. అనంతరము జేయవచ్చునని భావము.

న ముండనానంతరం ఋతుత్రయాత్పూర్వమ్. ౭౩

పుత్రుల కుపనయనము జేసిన యనంతరము నారు మాసములకు పూర్వము గృహారంభము జేయరాదు. గృహారంభమనగా శంకుస్థాపనము.

సపుత్రక మృతకళత్రస్య
పునర్వివాహానంతరం న కాలనియమః. ౭౪

సపుత్రకుడైన భార్యాహీనుడు తిరిగి వివాహమాడి గృహారంభము నెప్పుడైనను చేయవచ్చును. కాలనియమము లేదు.

అపుత్రకః పున ర్వివాహానంతరం
వత్సర విరామా దారంభః. ౭౫

మృతకళత్రకుడు, పుత్రులు లేనివాడై తిరిగి వివాహమాడినను, ప్రథమ కళత్ర సాంవత్సరికమునకు పరమందే గృహారంభము జేయవల యును. పూర్వమున జేయరాదని భావము.

కర్త్రభావే భ్రాతృణాం మృతౌ
యజ్ఞనిర్వహణస్య వత్సరవిరామా దారంభః. ౭౬

అన్నదమ్ముల మృతియందు కర్త్రభావమై యంత్యక్రియాదికముల కర్తృత్వముగల సమయమున గృహారంభమునకు వత్సరవిరామ ముండ వలయును. సాంవత్సరికము పూర్తికావలయునని భావము.

భార్యాఽస్తిచే న్నతస్య కాలనియమః. ౭౭

మృతభ్రాతలకు భార్యయుండినపక్షమున భ్రాత్రాదుల మృతియందు యజ్ఞనిర్వాహకులైనను, తమకు గృహారంభమునకు కాల నియమము లేదు.

గృహే పుత్రపుత్రికాదీనాంచ మండనే కాలనియమో న. ౭౮

నూతన గృహమునందు పుత్రపుత్రికలయొక్క వివాహములు జేయ వచ్చును. కాలనియమము లేదు.

ముహూర్తేతూక్త దోషా స్త్యాజ్యాః. ౭౯

ముహూర్తవిషయమున పూర్వోక్తములైన దోషములను త్యజింప వలయును. ఉక్తేతరదోషములకు విలువలేదని భావము.

యతో ముఖ్య మేవో క్తమ్. ౮౦

ఏ కారణమున ముఖ్యమైన గుణదోషములు చెప్పబడినవో నా కారణమున చెప్పబడని వాటినిగూర్చి ప్రసక్తిలేదు.

గ్రహబలే ప్రతిలగ్నం యోగ్యమ్. ౮౧

గ్రహబలములనుసరించి మేషాదిగా ప్రతి లగ్నమును శంకుస్థాపనమునకు గ్రహింపవచ్చును.

దక్షిణాయనేపి గృహారంభః. ౮౨

దక్షిణాయనమునందును శంకుస్థాపనము జేయవచ్చును. అనగా గృహ నిర్మాణము జేయవచ్చును.

వ్యవహార శుక్లపక్షే చాఽరంభః. ౮౩

వ్యవహార శుక్లపక్షమునందు గృహమునకు శంకుస్థాపనము జేయవచ్చును. వ్యవహార శుక్లపక్షమనగా శుద్ధ తదియ మొదలు బహుళ ద్వాదశి వరకు నని భావము. ఈ కాలమునందు నందా భద్రాది విభాగములతోనైన ప్రయోజనము లేదు. వ్యవహార కృష్ణ పక్షము నందు గృహారంభము లేదు. అనగా కార్యారంభములే లేవని భావము.

లగ్నే చంద్రే ప్యారంభః. ౮౪

లగ్నమునందు చంద్రుడుండుట దోషముకాదని పూర్వోక్తము. కావున లగ్నమునందు చంద్రుడుండినను శంకుస్థాపనము జేయవచ్చును. అనగా సర్వకార్యారంభములకు పనికివచ్చునని భావము.

గ్రహబలే సామ్యానాం పరస్పరం తుల్యత్వమ్. ౮౫

గ్రహబలముల విషయమున సామ్యులందరు నొకరికొకరు తుల్యులగుచున్నారు. ఈషద్వ్యత్యాసము లుపేక్షితములు.

క్రూర గ్రహాణా మపి. ౮౬

క్రూర గ్రహములనుగూడ నిట్లే యూహించుకొనవలయును. వారి వారి స్థితుల ననుసరించి సమానమైన ఫలములనే యిత్తురనియు నందరు దోషభంజకులు గుణవర్ధకులే ననియు భావము. బల తారతమ్యము నీషద్వ్యత్యాసముండినను, గుణదోషప్రదాతృత్వమునకు లోపము

ముహూర్తే పంచకస్యాఽప్రాధాన్యమ్. ౮౩

ముహూర్తవిషయమున పంచకరహితము చేయుట యను నొక కలాపము గలదు. దీనిని తిథివారనక్షత్ర లగ్నములయొక్క సంకలనము ననుసరించి గ్రహించుట జరుగుచున్నది. నందా భద్రాది విభాగముల ననుసరించి తిథిని, అటులనే యుచితములైన వార నక్షత్ర లగ్నములను గ్రహించి పంచకవిధానమున సంస్కరించిన పూర్వ ముచితములని గ్రహింపబడిన తిథి వారాదుల యోగ్యత యేమగును? పంచకవిధాన మున కుచితములైన వాటిని గ్రహించుట యనవసరము. అనవసరమున నప్రధానతయు వెలువడుచున్నది. కాక తిథి వారాది గ్రహణమున ప్రాధాన్యముండుటవలన పంచకవిధానము ననుసరించుటయు ప్రయోజన కారి కాకున్నది. పరస్పర విరోధము లగుటచే ననగా నొకదానినుండి మరియొకదానికి ప్రాధాన్యము లేదనియు దెలియుచున్నది. అదియును గాక నీ పంచకవిధానమునకు బహిరీతు లుండుటచేతను, నే విధానము చేతనైనను పంచకము ననువర్తింపజేయ వీలగుచుండుటచేతను ప్రాధా న్యము గనుపడుటలేదు. విపులములకు నా ముహూర్తగ్రంథమునందు జూడనగును.

చంద్ర సగ్రహే ప్యారంభః. ౮౪

చంద్ర సగ్రహదోషమునందును గృహారంభము జేయవచ్చును. ఈ దోషముకూడ నంత ప్రధానమైనది కాదు. ఇది రాశి, నక్షత్ర, పాద భేదములవరకు సమన్వయింపబడినది గావున.

న పక్షగ్రహణ మధ్యేతు. ౮౫

పూర్ణిమ కొక గ్రహణమును, అమావాస్య కొక గ్రహణమును సంభవించిన నా పక్షము గ్రహణమధ్యమై దోషభూయిష్టమైన దగు చున్నది. అటుల నుభయగ్రహణ మధ్యమైన పక్షకాలమునందు గృహా రంభము జేయరాదు. ఇతరములకును నయోగ్యమే నని భావము.

లగ్న బలస్థితయన నియమో నాస్తి. ౮౦

గ్నబలములను విచారించుట కుత్తరాయణ దక్షిణాయణముల

భేదముతో బనిలేదు. అయన మేదైనను గ్రహబలముండిన గ్రహింప వచ్చునని భావము

కృతో దుష్టశ్చే త్పునరారంభః. ౯౧

ఒకసారిచేసిన శంకుస్థాపనమును, ముహూర్తము నిజముగా బలరహితమై లేక గృహాంగభిత్తుల కనుబంధము గానిదై దుష్టమైనదైన విసర్జించి తిరిగి శంకుస్థాపనమును మంచి ముహూర్తమున భిత్తుల కనుబంధమగునటుల జ్యేయవచ్చును. పూర్వముజేసిన శంకుస్థాపనము యొక్క ప్రయోజనము తిరిగి చేయుటచే వ్యర్థమగుచున్నది. అదియునుగాక మొదటి శంకుస్థాపనమును గృహమున కనుబంధము జేయనియెడల నా దోషము లేదు. ఆవరణమున నది గృహ బహిఃప్రదేశమునన్నను ప్రమాదము లేదు. కాక, గృహాంగభిత్తులలోగాక గృహమునం దెచ్చటనున్నను ప్రమాదము లేదు. అనగా గృహవృద్ధి భాగములలో నెచ్చటనున్నను ప్రమాదము లేదని భావము. శంకుస్థాపనము జేసినపిదప నింతకాలము వరకు దాని గుణముండుననియు, నింతకాలమైనపిదప దాని గుణముండదనియు లేదు. నిజముగా నంత స్వల్పకాలమునకే గుణమును పోగొట్టుకొనునదియైన ముహూర్తము యొక్క ప్రయోజన మేమి? కావున కృతారంభమును గృహమున కనుబంధము జేయుటలో గుణదోషములుండును గాని, లేకున్న లేదని తెలియవలయును.

మంగళవాద్యయుత శ్శంకుః. ౯౨

మంగళవాద్యముతో నూతన గృహాంగమైన శంకువును స్థాపింప వలయును.

నవరత్న యుత శ్చాపి. ౯3

యథాశక్తి నవరత్న నవధాన్య సహితముగా శంకువును స్థాపింప వలయును.

ప్రవేశా స్త్రివిధాః. ౯౪

గృహప్రవేశములు మూడు విధములుగా నున్నవి.

నప నద్మని ప్రథమప్రవేశోఽపూర్వః. ౯౫

నూతన గృహమునందు ప్రప్రథమ ప్రవేశ మపూర్వ ప్రవేశమగు చున్నది. అనగా నంతకుపూర్వ మా నూతన గృహము గృహప్రవేశ సంస్కారము లెరుగదు కావునను, గృహ కర్తయు నా గృహమున నిదివరకు ప్రవేశించియుండలేదు గావునను నా ప్రవేశము గృహమునకు కర్తకుగూడ నపూర్వమైన దగుచున్నదని భావము.

యాత్రావసానే సుపూర్వః. ౯౬

'యాత్రావసానే సుపూర్వః' అను ప్రమాణము ననుసరించి పుణ్య క్షేత్ర పుణ్యనదుల దర్శించుటకై వెళ్ళి పవిత్రుడై కొంతకాలమునకు తన గృహమును ప్రవేశించుట సుపూర్వప్రవేశముగా దెలియబడుచున్నది.

భయానంతరే ద్వంద్వః. ౯౭

'మృతభయే న వాఽగ్నిభయే న వా' అను ప్రమాణము ననుసరించి యగ్నిభయము, చోరభయము, మరణభయము మొదలుగాగల విపత్తుల వలన విసర్జింపబడిన గృహమునందు, తిరిగి కొంత శాంతిభద్రాదులచే ప్రవేశించుట ద్వంద్వప్రవేశముగా దెలియబడుచున్నది.

ప్రథమే కాలశుద్ధి ర్విచార్యా. ౯౮

ప్రథమ నూతనగృహప్రవేశ విషయమున కాలశుద్ధినిగూర్చి విచారింప వలయును. అనగా నుచిత మాస లగ్న బలాదులని భావము.

అన్యథా సామాన్యా. ౯౯

సుపూర్వ ద్వంద్వప్రవేశముల విషయమున కాలశుద్ధిని సామాన్యముగా విచారించిన చాలును. అనగా నూతన గృహప్రవేశమునకు విచారింపదగినంత విచారింప బనిలేదని భావము.

దివైచ ప్రవేశోత్తమః. ౧౦౦

నూతనగృహప్రవేశము పగటికాలమున జరిగిన యుత్తమ ప్రవేశముగా దెలియబడుచున్నది.

రాత్రౌచ మధ్యమః. ౧౦౧

నూతన గృహప్రవేశము రాత్రికాలములయందైన మధ్యమ మగు చున్నది. 'దివావా యదివా రాత్రౌ ప్రవేశో మంగళప్రదః' అను ప్రమా ణము ననుసరించి పగటికాలమునకు రాత్రి కాలమునకు వ్యత్యాసము లేకపోయినను 'దివా వైచోత్తరాయణం' అను ప్రమాణము ననుసరించి పగటికాల ముత్తరాయణ సంజ్ఞగల దగుటచేతను, ప్రతి కార్యారంభమును పగటికాలమున కనుబంధించి యుండుటచేతను, పగటికాలము నుత్తమ కాలముగా గ్రహింపవలయును. ఒక్క గర్భాధానమును మాత్రము రాత్రి కాలమున కనుబంధించుట యైనది. కారణములు నా ముహూర్త గ్రంథమున దెలియనగును.

గ్రహబలా ద్గృహం విశేత్. ౧౦౨

సంపూర్ణమైన గ్రహబలముండు కాలమున నూతనగృహప్రవేశమును నిర్వర్తింపవలయును. చివరకు నైదు గ్రహముల బలమైనను నుండవల యునని పూర్వోక్తము.

జీవ సిత చంద్రాణాం చ బలాత్. ౧౦౩

గురు శుక్ర చంద్రులయొక్క బలమున్న కాలమున గృహప్రవేశమును నిర్వర్తింపవలయును. అనగా గురు శుక్రులు మూఢులైయుండగాను, చంద్రుడు బహుళ త్రయోదశి మొదలు శుద్ధ విదియనరకు నైన కాలము నందు గురు శుక్రులవలె మూఢుడగును గాన నా కాలము నందును గృహప్రవేశమును నిర్వర్తింపరాదు. కావున గురు శుక్రులు ప్రకాశ వంతులై యుండగాను, చంద్రుడు వ్యవహార శుక్లపక్షగతు డగునప్పుడును గృహప్రవేశము జేయవలయును.

ఉభయాఽయనయో ర్యోగ్య. ౧౦౪

ఉత్తరాయణ దక్షిణాయనములయందు సమానముగా గృహ
మును జరుపవచ్చును. 'రాత్రౌ' అని ప్రమాణించియుండుటచే
దక్షిణాయనపరమగుటచేత దక్షిణాయనమునుగూడ గ్రహించు

ఉక్త ఋక్షేష్వపి. ౧౦౩

ఉక్తనక్షత్రములయందే నూతన గృహప్రవేశమును జేయవలయును. ఉక్తనక్షత్రములు రోహిణి, మృగశిర, ఉత్తర, అనూరాధ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శతభిషము, ఉత్తరాభాద్ర, రేవతి అగుచున్నవి.

ప్రవేశ స్సామ్యవారేషు. ౧౦౬

సౌమ్యవారములైన సోమ బుధ శుక్ర గురువారముల యందు గృహ ప్రవేశము యోగ్యమగుచున్నది.

స్థిరవారేషి. ౧౦౭

'సూర్యసూను దివసే స్థిరప్రదః' అను ప్రమాణము ననుసరించి స్థిర వారమైన శనివారము నందును నూతన గృహమును ప్రవేశింపవచ్చును.

వ్యవహార శుక్లేచ ప్రవేశః. ౧౦౮

నూతనగృహప్రవేశములు వ్యవహార శుక్లపక్షమునందు జేయవల యును. ముహూర్తభాగమున చంద్రుని సహజ క్షీణవృద్ధు లొకే విధాన మున సిద్ధాంతము జేయపడలేదు. నిజముగా కష్టమైనదిగా నీ నిర్ణయము గన్పడుచున్నది. శుద్ధ ప్రతిపత్తు మొదలు పూర్ణిమ వరకు శుక్లపక్షమనియు, కృష్ణ ప్రతిపత్తు మొదలు దర్శతిథివరకు కృష్ణపక్షమనియు సామాన్య నిర్ణయమైయున్నది. ఏలనన, 'అష్టమ్యా రుభయోశ్చ' అను ప్రమాణము ననుసరించి శుక్లాష్టమి నుండి బహుళాష్టమి వరకు శుక్లపక్ష మనియు, బహుళాష్టమినుండి శుక్లాష్టమి వరకు కృష్ణపక్షమనియు, 'శుక్ల తృతీయామారభ్య యావత్ కృష్ణాతు సప్తమీ' అను ప్రమాణము ననుస రించి శుద్ధ తదియ మొదలు బహుళ సప్తమి వరకు శుక్లపక్ష మనియు, బహుళాష్టమి నుండి శుక్లవిదియ వరకు కృష్ణ పక్షమనియు, 'మాసాంతే పంచకం' అను ప్రమాణము ననుసరించి చంద్రోదయ దినమునుండి దశమి పర్యంతము శుక్ల పక్షముగాను, బహు శ్రీ కాదశి మొదలు వరకు కృష్ణపక్షముగాను, 'మాసాంతేతు దినత్రయం' అను ననుసరించి చంద్రోదయ దినము నుండి బహుళ ద్వాదశి

వరకు శుక్లపక్షముగాను, బహుళత్రయోదశి నుండి శుక్ల విదియ వరకు కృష్ణపక్షముగాను ననేక విధముల కార్యారంభములకై వ్యవహార శుక్ల కృష్ణ పక్షములు నిర్వచింపబడినవి. ఎవరికివారు సిద్ధాంతమార్గము కుదు రక నిచ్చవచ్చినట్లు పక్షముల గ్రహించుట విసర్జించుట జేసియుండిరి. 'మాసాంతే దినపంచకం' అను ప్రమాణమునకు 'కృష్ణపక్ష త్రయోదశీ మారభ్య శుక్లపక్ష ద్వితీయాపర్యంతం దినపంచక మిత్యుక్తత్వాత్' అనగా బహుళ త్రయోదశి మొదలు శుక్లవిదియ వరకు నైన కాల మును దినపంచకమునకు వ్యాఖ్యానించుట చేతను 'కృష్ణపక్షేపి తత్త్రయాంశే త్రయోదశ్యపికేనచ' అను ప్రమాణము ననుసరించి నాప ద్ధర్మముగా బహుళ త్రయోదశిగూడ గ్రహింపబడుటచేతను, శుద్ధతదియ మొదలు బహుళ ద్వాదశివరకు నైనకాలము వ్యవహార శుక్లపక్ష మనియు, తదపరమైన బహుళ త్రయోదశి మొదలు శుద్ధ విదియవరకు వ్యవహార కృష్ణపక్షమనియు దెలియవలసియున్నది. బహుళ త్రయోదశి పూర్ణపక్ష దూరమగుటచే గ్రహింపబడలేదు. శుద్ధ విదియను, చంద్రుడు రవినుండి విముక్తుడై యుండిన గ్రహింపవచ్చును. లేకున్న విదియను విసర్జింపవలయును. అనగా రవి చంద్రు లేకరాశిగతులై యున్నంత కాలము బనికిరాదనియు, చంద్రుడు రవిని వదలి భిన్నరాశిని ప్రవేశించి నది మొదలు గ్రాహ్యకాలమనియు భావము. కావున విదియ క్వాచిత్కమైనది. వ్యవహార శుక్లపక్షమంతయు చంద్రునకు సమానమైన కాలమగుచున్నది. అనగా శుద్ధతదియ దినమున కెంతబలుడో బహుళ ద్వాదశి దినమునకు చంద్రుడంతేబలముగలవాడని భావము. సూర్యాధికములు సమన్వయింపబడిన సమానమైన కాలమని యర్థము. వ్యవహార కృష్ణ పక్షమును కర్మారంభములకు పూర్ణముగా విసర్జింపబడినది. అనగా నా కాలములోని చంద్రుని బలాబలములతోడ సంబంధములేదని భావము. ఈ పక్షనిర్ణయము ముహూర్తవిధానమున కత్యంతోపయుక్తమైన దగు చున్నది. ఈ నిర్ణయము పంచకరహితాది విధానములకుకాదు. తిథిగ్రహ ణమునకు వ్యాప్తికాలమగును. ఈ కాలమున పూర్ణచంద్రుడనియు క్షీణ చంద్రుడనియు చర్చలు లేవు. చంద్రుడంతటను సమానుడనికనే

ప్రవేశే చాంద్రమానం ముఖ్యమ్. ౧౦౯

'నసార మిష్టం ఖలు సన్ని వేశే'అను ప్రమాణము ననుసరించి నూతన గృహప్రవేశమునకు చాంద్రసంబంధమైన మాసాదికములు ముఖ్యము లగుచున్నవి. సౌరము కూడదనిభావము.

మాఘ ఫాల్గుణ వైశాఖ జ్యేష్ఠే మూత్తమః. ౧౧౦

గృహప్రవేశము మాఘ ఫాల్గుణ వైశాఖ జ్యేష్ఠమాసములయం దుత్తమమగుచున్నది.

చైత్ర శ్రావణ కార్తిక మార్గశీర్షేషు చ మధ్యమః. ౧౧౧

చైత్ర శ్రావణ కార్తిక మార్గశిర మాసములయందు నూతన గృహప్రవేశము మధ్యమమగుచున్నది.

నాఽపరేషు. ౧౧౨

మిగిలిన యాషాఢ భాద్రపదా శ్వయుజ పుష్యమాసములయందు నూతనగృహప్రవేశము కూడదు. క్వాచిత్కముగా నాశ్వయుజమున గ్రహబలానుసారముగా ప్రవేశము జేయవచ్చును.

స్థిర ద్విస్వభావే యోగ్యే. ౧౧౩

గృహప్రవేశమునకు స్థిరలగ్నములు ద్విస్వభావలగ్నములు యోగ్య ములగుచున్నవి.

గ్రహ బలా చ్చరలగ్నేపి. ౧౧౪

గ్రహబలముల ననుసరించి క్వాచిత్కముగా చర లగ్నములయందును గృహప్రవేశము జేయవచ్చును. 'అగుణోపి వృషశ్రేష్ఠః' అను ప్రమాణము ననుసరించి 'అగుణోపి గ్రహబల రహితోఽపి వృషః స్థిర త్వాత్ శ్రేష్ఠో భవతి' అనగా వృషభరాశి స్థిరసంజ్ఞ గలదగుటచేత గ్రహబలాభావమైనను గ్రహణార్హ మగుచున్నది. అటులనే చరరాశి, స్థిరత్వాభావమయ్యును గ్రహబలవిశేషమున క్వాచిత్కముగా గ్రహింప బడ[illegible]ము. 'అగుణోపి వృషశ్రేష్ఠః' అని ప్రమాణించినను గ్రహబలము

లేనిదే గ్రహింపబడుటలేదు. సర్వత్ర గ్రహబలము ముఖ్యమని తెలియుచున్నది: కావున గ్రహబలమున చరమును గ్రహింప క్వాచిత్కముగా వీలగుచున్నది. అదియునుగాక చరమును పూర్తిగా నిషేధించుటకును వీలులేదు. చరధర్మము ద్విస్వభావమున స్థిరధర్మముతోడ సాంగత్యము జేసినది. అనగా నుభయధర్మములుగల ద్విస్వభావము గ్రహణార్హమగునపుడు చరమునకుకూడ లగ్నమర్యాదల నిర్వహించుటకేష దధికారము గలుగుచున్నది. కేవల మా యధికారమునన్నేగాక గ్రహబలాధిక్యమున క్వాచిత్కముగా చరరాశిని లగ్నముగా గ్రహింప వచ్చునునని సారాంశము. చరరాశిని గ్రహించునపు డారు గ్రహముల బల ముండవలయును.

ప్రవేశేఽష్టమశుద్ధిః కార్యా. ౧౧౫

నూతనగృహప్రవేశలగ్నమర్యాదల ననుసరించి యష్టమస్థానశుద్ధి యుండవలయును. అష్టమశుద్ధి లేనిదే ముహూర్తమే లేదు. ఏ మహా దోషమునకైనను పరిహారమును దర్శింపవచ్చును కాని, యష్టమ శుద్ధ్యభావమునకు పరిహారమే లేదు. ప్రతి ముహూర్తమునకు, తత్తదుచితములైన శుద్ధు లుండినను, ఉండక సౌమ్యులుండినను ప్రమాద మగుట లేదు. 'శుద్ధిస్థానే శుభయుతే శుద్ధిదోషో న విద్యతే' అను ప్రయోగములు సామాన్యశుద్ధుల కగును. అష్టమస్థానమున సౌమ్యులున్నను, 'విశేషా నైధనస్థానే నేష్యంతే సర్వదా గ్రహాః' అను ప్రమాణము ననుసరించి ప్రమాదమే ననియు, ప్రమాదమే కాదు ముహూర్తమేకాదని భావము. విపులమును నా ముహూర్త గ్రంథమున జూడవచ్చును.

చతుర్థ ద్వాదశయో ర్శభావాఽపి ప్రవేశః. ౧౧౬

చతుర్థ ద్వాదశస్థానములు శుద్ధులు కాకుండినను, సౌమ్యులుండినను ప్రవేశము నాచరింపవచ్చును. అష్టమశుద్ధివలె కాదని భావము.

చతుర్థం గృహమితి. ౧౧౭

చతుర్థస్థానము గృహస్థానముగా నిర్ణయింపబడియుండుటచే చతుర్థ శుద్ధిని వాంఛించుట యగుచున్నది.

అనస్నత్వా ద్వ్యయమ్. ౧౧౪

లగ్నమునకు జాలసన్నిహితస్థానమగుటచే వ్యయస్థానముగూడ శుద్ధిగా నుండవలయునని భావింపబడినది. వ్యయమందుండు క్రూరులు లగ్న భావారోహకులు గావున వారిని పూర్తిగా నిషేధింపవచ్చును. సౌమ్యులుండిన నంగీకరింపవచ్చును. కేవల స్థితి కే ముహూర్తమున ప్రాధాన్యము కలదు గావున నీవిషయ మంతప్రధానమైనది గాదని భావము. సామాన్యముగా సూచింపబడినది.

చక్రశుద్ధావితికేచిత్. ౧౧౫

నూతన గృహప్రవేశమునకు వృషభ కలశ చక్రశుద్ధులను జూడ నగును. రవి సంచరించు నక్షత్రమునుండి, ముహూర్తమునకై నిర్ణయించిన నక్షత్రమురొక్క సంఖ్య ననుసరించి వృషభ కలశ చక్రములకు గుణదోషము లగుచున్నవి. ఈ విధానము గూడ పంచకరహితము వలె నంత ముఖ్యమైనది కాదు. తిథికంటెను వారము, వారము కంటెను నక్షత్రము నధికమైనదగుచున్నది. తిథి వార నక్షత్రములరొక్క సామఫ్ట్యమును లగ్నమునకు, తిథి వార నక్షత్ర లగ్నములన్నియు గ్రహబలమునకు బద్ధమై దోహదము జేయును. ఈ సంపూర్ణజ్ఞాన మితరశక్తులచే శోధింపబడుట యసమంజసముగా గన్పడుచున్నది. ఇట్టి శోధనకు తావిచ్చిన, మతవైవిధ్యముల ననుసరించియు, దేశమున భిన్నాచారముల ననుసరించి యనేకము లుద్భవిల్లును. తిథి వార నక్షత్ర లగ్న గ్రహబలములచే పరిపూర్ణమైన శక్తి రొక సామాన్య శోధన ననుసరించి విచ్ఛిన్నమగుట శాస్త్రతత్వముకాదనియు దెలియుచున్నది. అనగా పూర్వోక్తచక్రశుద్ధులు లేకున్నను ప్రమాదము లేదని భావము. దేశ కాల మతభేదము లెన్నియున్నను మూల సిద్ధాంతమునకు భంగము గలుగరాదు.

చంద్ర తారాబలయోః ప్రవేశః. ౧౧౬

చంద్ర, తారాబలముల ననుసరించి నూతనగృహప్రవేశము నాచరింప వలయును. ఈ రెండును గృహకర్తల ననుసరించును. కర్తలకు 1, 2,

3, 4, 5, 6, 7, 9, 10, 11, 12 స్థానములయందుండు చంద్రుడు శుభుడే యగుచున్నాడు. అనగా నష్టమ చంద్రుడు పక్షభేదములతో బనిలేక గట్టిగా దోషి యగునని భావము.

తారాబలవిషయమున నైధనతారను పూర్తిగా విడువవలయును. 'ప్రథమే ప్రథమం త్యాజ్యం, ద్వితీయేతు తృతీయకం, తృతీయే పంచమం' అను ప్రమాణము ననుసరించి ప్రథమావృత్తిలో ప్రథమనక్షత్రము, ద్వితియావృత్తిలో తృతీయనక్షత్రము తృతీయావృత్తిలో నయిదవ నక్షత్రము నైధనతుల్యముగాన విడువబడవలెను. క్వాచిత్కముగా ప్రథమమును, ద్వితీయమునందలి తృతీయమును, తృతీయమునందలి పంచమనక్షత్రమును గ్రహించినను ప్రమాదము లేదు. 'నైధనం త్రిషు వర్జయేత్' అను ప్రమాణము ననుసరించి నైధననక్షత్రమును సర్వదా విడువవలయును. ఈ విషయమున పరిహారాదుల వెదకుట యష్టమశుద్ధి వంటి దగునని భావము. తారాబలమునకు పక్షభేదములు లేవు.

కదా చి త్పుష్యమ్యామ్. ౧౨౧

పుష్యమీ నక్షత్రమునందు నూతనగృహప్రవేశము మధ్యమమగును. 'వారేషు యధాస్థిరం ఋక్షేషు తధా పుష్యః' వారములయందు స్థిర వారము మధ్యమమైనట్లు, నక్షత్రములలో పుష్యమియు నట్లేయని భావము.

గర్భధారణేపి ప్రవేశః. ౧౨౨

భార్య గర్భవతియైయున్నను గృహప్రవేశమున కభ్యంతరము లేదు. అనగా జేయవచ్చును. మాస నియమము లేదు.

నాకవాటేతు. ౧౨౩

కవాటరహితమైన గృహమున ప్రవేశింపరాదు. 'అకవాటం' అను ప్రమాణ మనుసరణమైనది. కవాటముతోగాని ద్వారము సంపూర్ణము గాదు. సంపూర్ణములైన ద్వారములనుండియే ప్రవేశింపవలయునని భావము.

NARLA MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. Acc. No.

నాఽనాచ్ఛాదనేపి. ౧౨౪

'అనాచ్ఛన్నం' అను ప్రమాణము ననుసరించి యనాచ్ఛాదిత గృహమునందు ప్రవేశింపరాదు. ఆచ్ఛాదనము గృహోచితమై యుండవలయును.

నాఽరంభా త్ప్రవేశస్య కాలనియమః. ౧౨౫

శంకుస్థాపనమునుండి యింతకాలములోపల గృహమును ప్రవేశింప వలయునను నియమము లేదు. అనగా నెప్పుడైనను కావచ్చునని భావము.

న గ్రామే పుర శ్శుక్రాదయః. ౧౨౬

ఏకగ్రామే చతుశ్శాలే వివాహే యజ్ఞకర్మణి దుర్భిక్షే రాజకలహే ప్రతిశుక్రం నవిద్యతే' అను ప్రమాణము ననుసరించి యొక గ్రామమున పురశ్శుక్రాది దోషములు లేవు. గృహప్రవేశార్థమైన ప్రయాణమునకు దక్షిణాది దిక్కులకు వెళ్ళవచ్చునా? యను శంకలు నిర్హేతుకములు.

ప్రవేశో జన్మ ఋక్షేష్వపి. ౧౨౭

జన్మనక్షత్రములయందుగాని, జన్మనక్షత్రానుసరణముగాగాని ప్రవేశమును జరుపవచ్చును. జన్మనక్షత్రము లొకప్పుడు నామనక్షత్రములే యగును. జన్మఋక్షము లర్వ్యణాదులయందు ప్రయోజనకారులు గావని భావము. ఇది పూర్వోక్తము.

న పరహస్తగామి ఋక్షేషు ౧౨౮

గృహము పరహస్తగతమగు నక్షత్రములయందు గృహప్రవేశము నాచరింపరాదు. అశ్వని, పునర్వసు, హస్త, స్వాతి శ్రవణములు పర హస్తగామి నక్షత్రములు. ఈ నక్షత్రములయందు నూతన గృహ ప్రవేశము జరిగిన, నా గృహము కారణాంతరముల పరహస్తగతమగు నని భావము.

ప్రవేశోఽపి న చాఽగ్నౌ. ౧౨౯

కర్తరియందు శంకుస్థాపనమునకువలె గృహప్రవేశమునకుగూడ కూడదని భావము.

ఉక్తవిధానేచ యోగ్యః. ౧౩౦

గృహకర్తలైన దంపతులు నూతనగృహమును ప్రవేశింపవలయును. క్వాచిత్కముగా తల్లిదండ్రులు ప్రవేశింపవచ్చును. ఇది గౌరవమునకు సంబంధించినది మాత్రమే యగును. తారా చంద్రబలాదులు కర్తలకు సంబంధించును. నిర్వాహకులకుగూడ తారాచంద్రబలాదులు విరోధములు కాగూడదు. పూర్వోక్తవిధానములను పరిశీలించి గృహమును ప్రవేశింప వలయునని భావము.

ప్రవేశే గ్రహబల మారంభవచ్చ. ౧౩౧

సౌమ్య గ్రహములు కేంద్రకోణములయందును, క్రూర గ్రహములు త్రిషడాయములయందును బలవంతులై సుఫలములగుట ప్రవేశారంభము లయం దొకటియేనని సారాంశము.

లగ్న సప్తమయోర్న కదాపి క్రూరో యోగ్యః. ౧౩౨

లగ్న సప్తమస్థానములయందు క్రూరగ్రహము లుండుట యెప్పుడును యోగ్యము కాదు. అయోగ్యమే గాదు, ముహూర్తమేగాదని తెలియ దగినది.

ఆరంభ ప్రవేశయో రేకయేవ కర్తా. ౧౩౩

గృహారంభమున కెవరు అనగా నే దంపతులు కర్తలగుచున్నారో గృహప్రవేశమునకుగూడ వారే యగుదురని భావము.

నానుక్తవారే రాత్రావపి ప్రవేశః. ౧౩౪

గృహప్రవేశమునకు గూడదని నిషేధింపబడిన వారములయందు ననగా రవి కుజ వారముల రాత్రికాలములయందైనను గృహప్రవేశము నాచరింపరాదు. 'నవారదోషాః ప్రభవంతి రాత్రౌ' అను ప్రమాణము నీ విషయమున గాదనియు నది వారశూలాదులకు సంబంధించినదనియు భావము. వారశూలలకు శుభవారములు నిషేధములు.

న రాహుకేతూ చ్ఛాయా గ్రహాఽతి. ౧౩౫

ముహూర్తమర్యాదలననుసరించి రాహుకేతువులు ఛాయా

లని ఆదరింపరాదు. 'లగ్నాస్త సంస్థా రాహుకేతూ' అను ప్రమాణములకు ప్రమాణబుద్ధిలేదనియు, వాఁడు రవి కుజాదులతో తుల్యులనియు గట్టిగా దెలియదగిన యంశమగుచున్నది. అనగా రవి కుజాది గ్రహముల కెట్టి యోగ్యతగలదో రాహుకేతువులకుగూడ నట్టి యోగ్యతగలదని భావము.

సూర్యే ద్విస్వభావస్థేపి ప్రవేశః. ౧౩౬

సూర్యుడు ద్విస్వభావరాసులయం దుండినను నారంభములకువలె ప్రవేశమున దోషముకాదు. అనగా ప్రవేశమునకు పనికివచ్చునని భావము. కాని ఆ స్థితి శూన్యత్వమునకు కారణము కాగూడదు. అనగా మిథు నాపాథము, కన్యా భాద్రపదము, ధనుఃపుష్యము, మీన చైత్రమాసములు కాగూడదు. 'వింధ్యస్య దక్షిణే దేశే మీన చైత్ర శ్శుభావహాఃా' అను ప్రమాణము ననుసరించి మిగిలిన శూన్యకాలముల వలెగాక మీన చైత్రమునందు వింధ్య దక్షిణదేశస్థులు శుభముల నాచరింపవచ్చునని భావము.

నూతన గృహే ముండనం ద్యుత్రయానంతర మేవ. ౧౩౭

నూతనగృహమునం దుపనయనము నారు మాసములకు పూర్వకాలమున జేయరాదు. అనంతరము జేయవచ్చునని భావము.

శ్రాద్ధాదీ నపి. ౧౩౮

నూతనగృహారామునం దారుమాసములకు పూర్వము మాతాపిత్రాదులయొక్క శ్రాద్ధముల నిర్వర్తింపరాదు. మాతాపిత్రులకే యధికారము లేనపు డితరుల విషయమును గ్రహింపనగును. ఆచారమున శ్రాద్ధాదులు మంగళాంగకర్మలుగా గోచరించుట లేదు గావున పరిహార్యములు.

అశనిపాతా ఽగ్నిదగ్ధోలూకవాస హస్తోత్పత్తి
త్యాదీనాం సమయే గృహ మీషత్కాలం వర్జయేత్. ౧౩౯

పడుట, యగ్నిసోకుట, గుడ్లగూబ్రాలుట, హస్తములు మొల
గు యమంగళములు సంభవించినపుడు కొంత కాలమా

గృహమును వదలివేయవలయును. కాలము కానీస మొక ఋతుకాల మునకు తగ్గరాదు.

ప్రత్యాప్నాయేచ శాంతిః. ౧౪౦

గృహ విసర్జనమునకు వీలుపడనియుడల తత్ప్రత్యామ్నాయముగా శాంతి జేయవలయును. దానివలన యమంగళ చిహ్నములవలనైన దోషము లుప్తమగునని భావము. పూర్వోక్తములు గృహ నివాసమునకు తాత్కాలికాభ్యంతరకారణములని భావము.

ద్విత్ర్యాదిపాదబుక్షేపువా
ధనిష్ఠా పంచకేపువా మృతేః
యధోక్తం గృహం త్యాజ్యమ్. ౧౪౧

ద్విపాది త్రిపాది ఋక్షములయందుగాని, ధనిష్ఠాపంచకమునందుగాని గృహమునందు మృతిగలిగిన వాని భేదములచే నిర్ణయింపబడినకాలము వరకు గృహమును విడువవలయును. ఆ గృహము పూర్వోక్తచిహ్న కారణమున కొంతకాలమువరకు నివాసయోగ్యముగాదని భావము.

అనుక్తం సర్వ మారంభవచ్చ. ౧౪౨

ప్రాసంగికముగా జెప్పబడని గుణదోషములను సర్వమును శంకుస్థాపనాంగముగా జెసిన విధానముగా ప్రవేశవిషయమునగూడ జెయ్యవగును.

సింహద్వారాచ్చ ప్రవిశేత్. ౧౪౩

సింహద్వారమునుండియే గృహమును ప్రవేశింపవలయును. సింహద్వారమువలె భాసించెడి ద్వారములనుండి కాదని భావము.

విశేన్మంగళవాద్యైః. ౧౪౪

సమస్తములైన శుభ ద్రవ్యములతోడను, పుణ్యాంగనలతోడను, మంగళవాద్యములతోడను నూతన గృహము ప్రవేశింపవలయును.

కూష్మాండ బల్యనంతర మేవ. ౧౪౫

సింహద్వార సమ్ముఖమున కూష్మాండాది బలుల నిర్వర్తించి యనంతరము గృహమును ప్రవేశింపవలయును.

వాస్తు విద్యా మహోదధౌ

దంపతీ ప్రథమ మసంతరం పరీవారః. ౧౪౬

నూతన గృహ్ము ప్రప్రథమమున కర్తలైన దంపతులు, బంధు పరివారముల వనుక నిడుకొని ప్రవేశింపవలయును. ముందుగా నితరుల కధికార ములేదని భావము.

విశేదీష త్కవాట బాధితమ్. ౧౪౭

నూతన గృహప్రవేశమునకు పూర్వము గృహ కవాటములను తాత్కాలికముగా మూసియుంచవలయును. అటుల మూయబడిన కవాటములను పుణ్యదంపతులు తెరచి, దక్షిణ చరణములనుంచి గృహ మును ప్రవేశింపవలయును. 'అకవాట మనాచ్ఛన్నం' అనియు 'విమూ పంచ న విశేత్' అను ప్రమాణముల ననుసరించి కవాటములు లేన ట్టియు, రూపసిద్ధి లేనట్టియు గృహములను ప్రవేశింపరాదు. అనగా తలుపులను పూర్తిగా తెరచి యుంచరాదనియు, తాత్కాలికముగా మూయబడిన తలుపులను ప్రథమముగా పుణ్యదంపతులు తెరువవలయు ననియును భావము.

విశేత్సర్వాలంకార శోభితమ్. ౧౪౮

సర్వాలంకారశోభితమగు గృహమును ప్రవేశింపవలయును. యథా శక్తిగా నూతన గృహము నలంకరింపవలయునని భావము.

నవిశేద్దుష్ట బుక్షేషు. ౧౪౯

భరణి, కృత్తిక, ఆర్ద్ర, ఆశ్లేష, మఘ, పుబ్బ, విశాఖ, జ్యేష్ఠ పూర్వాషాఢ, పూర్వాభాద్రలు దుష్టనక్షత్రములు. ఈ నక్షత్రము లారంభ ప్రవేశములకు నిషేధములు. అనగా గృహప్రవేశమునకు పనికి రావని భావము.

పుష్యవన్మూలేఽపి. ౧౫౦

'మూలే శత్రువినాశం' అను ప్రమాణము ననుసరించి క్వాచిత్క ముగా మూలానక్షత్రమునందు ప్రవేశారంభముల నాచరింపవచ్చును. ప్రమాదము కాదు. మధ్య తరగతికి సంబంధించిన పుష్యమివంటిదని భావము.

ఆలయ నిర్మాణే గ్రామః కర్తా. ౫

దేవాలయ నిర్మాణమునకు గ్రామము కర్త యగుచున్నది. అనగా నాలయముయొక్క గుణదోషములను గ్రామమునకు విచారించి దేవాలయమును నిర్మింపవలయునని భావము.

తాత్కాలిక కర్తా గ్రామవాసీ. ౬

ఆలయ నిర్మాణమును గ్రామమంతయు నొక్కసారిగా నిర్వహించుట కసాధ్యము గాన, గ్రామములోని రొక పుణ్య దంపతులు నైమిత్తిక కర్తలుగా నియమింపబడవలయును. అనగా నిత్యకర్తృత్వము గ్రామమునకు, కార్యనిర్వహణమున కగు కర్తృత్వ మొక పుణ్య దంపతులకు నగునని భావము. మిగిలిన గ్రామ మీ కార్యమునకు దోహదపడును.

తేషాం మిత్రత్వే పారస్పర్యమ్. ౭

ఆలయ నిర్మాణమునందు గ్రామమునకు, నాలయమునకు, నిర్వహణ కర్తలకు పరస్పరము మిత్రత్వముండునట్లు విచారింపవలయును. అనగా 'స్వగణం చోత్తమం' అనియు 'నైధనం త్రిషు వర్జయేత్' అను ప్రమాణముల ననుసరించి గణ తారాదులయందు మిత్రత్వముండునట్లు యోచింప వలయునని భావము.

వృద్ధి కారణ స్సవ్యాలయః. ౮

ఆలయమును గ్రామమున కవిరోధముగా విచారించి నిర్మించిన ఆలయము గ్రామవృద్ధికి కారణ మగుచున్నది. 'సవ్య' శబ్దముచేత వక్ష్యమాణ నిర్మాణ విధానముల ననుసరించుట యని భావము.

నాపసవ్యేతు. ౯

'దైవతారాం సమారభ్య పరతారాభి గణ్యతే' అను ప్రమాణము ననుసరించి, దైవనక్షత్రమునుండి గ్రామ నక్షత్రమును, తిరిగి దైవనక్షత్ర మునుండి తాత్కాలిక కర్తృనక్షత్రమును నవిరోధముగా నుండునట్లు విచారింపవలయును. అపసవ్య విధాన ము కూడదని భావము. అపసవ్య మునందు వృద్ధి యుండదు.

తత స్సవ్యః ౧౦

ఆ కారణమున వృద్ధిహేతువైన సవ్యాలయమును నిర్మింపవలయును. ఆలయ నిర్మాణమునకు నిస్స్వార్థముగాను గ్రామమున పరస్పర భేద బుద్ధులులేక పరమేశ్వర ప్రీతికొరకు సంకల్పింపవలయును.

నిర్మాణే గృహ దీషద్భేదః. ౧౧

ఆలయ నిర్మాణము గృహనిర్మాణవిధానముకంటె కొలదిగా భేదము గలిగియున్నది.

గ్రామేవా బహిర్వాచ స్థితిః. ౧౨

ఆలయమును గ్రామమునందుగాని, గ్రామ బహిఃప్రదేశమునందుగాని నిర్మింపవలయును.

అస్య దృఢభూమి ర్యోగ్యా. ౧౩

దేవాలయమునకు దృఢమైనట్టియు, గ్రామమునకు విరోధము గానట్టియు భూమి యోగ్యమగును.

గృహస్యేవ భూ పరిక్షాచ. ౧౪

గృహభూములను పరీక్షించినటుల, దేవాలయముల కగు భూములను గూడ పరీక్షింపవలయును. అనగా సార జలముల జూడవలయునని భావము.

పర్వతాగ్ర పాదసమీపే ష్వాలయః. ౧౫

పర్వతాగ్రములయందుగాని, పర్వత పాదప్రదేశములయందుగాని, పర్వత సమీపములయందుగాని నాలయముల నిర్మింపవచ్చును.

నదీ తటాక మార్గసమీషే ష్వపి. ౧౬

నదీతీరములయందుగాని, తటాకసమీపములయందుగాని, మార్గ సమీపములయందుగాని నాలయములను నిర్మింపవచ్చును.

దేవాలయార్థం సువిశాలభూమి ర్యోగ్యా. ౧౭

దేవాలయ నిర్మాణమునకు సువిశాలమైన భూమి మిక్కిలి యోగ్య మగుచున్నది. ఆలయమును సంకుచితభూములయందు నిర్మింపరాదు.

దీర్ఘ చతురశ్రాఽపి. ౧౮

దేవాలయములకు దీర్ఘచతురశ్ర చతురశ్ర భూములు యోగ్యములగు చున్నవి. తద్భిన్నముగా వికారభూముల నాలయ నిర్మాణమునకు గ్రహింపరాదు.

ఆలయ పార్శ్వభూమీ తుల్యే. ౧౯

ఆలయమున కుభయపార్శ్వములయం దుండు భూమిని సమమానము గానుంచవలయును.

పార్శ్వప్రమాణాచ్చ పృష్ఠా. ౨౦

పార్శ్వప్రమాణమానమున నాలయమునకు వెనుక నుండు భూమిని నుంచవలయును. అనగా నాలయమునకు వెనుక, ప్రక్కల నున్న భూములు సమముగా నుండవలయునని భావము.

తులా మానాచ్చ విశాలమ్. ౨౧

ఆలయమునం దాయామ విశాలములు సమముగా నుండును. మానాధిక న్యూనము లుండరాదని భావము.

భిత్తి మధ్యేచై వాలయోఽపి. ౨౨

గృహములకు వలెనే భిత్తిస్థాల్య మధ్యబిందువునుండి, యభిముఖ భిత్తిస్థాల్య మధ్యబిందువు వరకు నాలయ మానముల నుంచవలయును. ఈ విధానమునకు భిన్నముగా దేవాలయములగాని, గృహములగాని, మరి వేర్వేరు కట్టడములగాని రచియించుటకు సాధ్యము కాదు. పూర్వోక్త నిర్మాణముల కొక మానములుండిన, నా మానములు నిజముగా నాచరణపాత్రములు గావలయుననిన పూర్వోక్త సిద్ధాంతము నకు భిన్నముగా నే యితర మార్గము లేదని తెలియవలయును.

బాహ్యేచ దేవానా మితి పరంపరాఽయాతమ్. ౨౩

దేవాలయములకు మానముల నుంచుట భిత్తులకు వెలుపలనుండి వెలుపలకని దెలియుట కేవలము పరంపరాయాతమగును. ఈ విధాన ముతో దేవాలయముల కనుబంధములైన, ఉపాలయ, మంటపములు

సర్వము నదృశ్యమై కేవల మాలయము మాత్రము నిలుచును. ఇట్టి విధానము సర్వాంగసుందరమైనదిగా దెలియుటకును సాధ్యముకాదు. ఉపాలయ మంటపాదులులేని యాలయమునకు సూత్రార్థము సరి పోవచ్చును. అనగా వాని ప్రయోజనము గర్భాలయదృష్టితో నంతగా నుండదను ఊహగాని, గర్భాలయముకంటె నధికముగా నిర్మింపలేని దేశకాలములుగాని, 'భిత్తి బాహ్యేచ దేవానాం' అని ప్రమాణించి యుండవచ్చును. ఇట్టి రచనావైదుష్యదూరమైనట్టియు, నిర్మాణముల సృష్టి నెరుగనట్టియు ప్రమాణముల నాదరించుట కశక్యమగుచున్నది. కావున దేవాలయములకైనను 'భిత్తిమధ్య' విధానమే విధానమగును.

పంచ సమభాగాత్మక మాలయమానమ్. ౨౪

ఆలయమానమును ననగా తుల నైదు సమభాగములుగా విభజింప వలయును. దీనినే పంచసూత్రీకరణ మందురు. ఈ భాగవిధానముననే నిర్మాణవిధానమంతయు గలదు.

భాగమానమేవ భిత్తిస్థాల్యమ్. ౨౫

తులామాన మైదు సమభాగములు కాగా, నందొక భాగమానమున నాలయభిత్తి స్థౌల్యమును చేయవలయును. అనగా భాగప్రమాణమున కుడ్యము లుండును.

భిత్త్యోర్వ్యయమ్
దేవానాం భాగత్రయమితి పరంపరాఽయాతమ్. ౨౬

భిత్తులకొరకు రెండు భాగములు, దేవతలకు మూడు భాగములు నుండవలయుననుట పరంపరాయాత మగుచున్నది. ఈ విధానమున నిజముగా నాలయము లోపలిభాగము చాల సంకుచితమగుచున్నది.

భిత్త్యేకం
దేవానాం చతుర్భాగ ముచితం, రచనా సౌకర్యంచ. ౨౭

దేవాలయ నిర్మాణమున భిత్తుల కొక భాగమును, ఆలయ విశాల మునకు నాలుగు భాగములు నుండుట యుచితమును, రచనాసౌకర్య

మును గూడ నగుచున్నది. దేవాలయ భిత్తిస్థాల్య మెంతయుండవలయు నను విషయమునకు పంచసూత్రీవిధానమున భాగమానము ధృవమైనది గాని, రెండు భాగములు భిత్తులకు విడువవలయునని కాదు. 'భిత్తిమధ్యే' అను సూత్రము ననుసరించి భిత్తులకు భాగద్వయముంచిన యాలయ మానమే వ్యర్థమగుచున్నది. కావున నుభయభిత్తుల కొక భాగమని దెలియుచు, భిత్తిమధ్య నే దేవాలయమునై నను నిర్మించుచు, ఆలయ విశాలమునకు నాలుగు భాగల నుంచుచు, ఆలయాంగవృద్ధుల కవకాశము గల్పించుచు, ఆలయమానములను కాపాడుచు, ఆలయ నిర్మాణము జేయవలయును.

తులామానా దుచ్ఛ్రాయః. 29

తులామానముచేత నాలయముయొక్క యెత్తును గల్పింపవలయును. అనగా నాలయముయొక్క పొడవు వెడల్పు ఎత్తులు నొకదాని కొకటి సమానము లగుచున్నవి.

కోణ విధానా దాచ్ఛాదనమ్. 29

దేవాలయముయొక్క యాచ్ఛాదనమును కోణవిధానమున జేయ వలయును. అనగా నాలుగు మూలలనుండి మూలబండల ననగా త్రికో ణాకారముగల పెద్ద పాషాణములతో నాచ్ఛాదనము జేయవలయును. ఇటుల మూడావృతులుగా నమర్పగావలయును.

తన్మధ్యం బ్రహ్మకపాల మితి. 30

ఆలయముయొక్క యాచ్ఛాదనమును కోణ విధానమున జేయగా మధ్యభాగము మిగులును. ఆ మధ్యభాగమును బ్రహ్మకపాల మందురు. దానిని సుముహూర్తమున నొక పెద్ద పాషాణముతో మూతవేయవల యును. ఈ బండనుగూడ బ్రహ్మకపాల మందురు.

అచ్ఛాదనోపరితలేచ విమానమ్. 31

ఆచ్ఛాదనోపరితలమునందు విమానమును నిర్మింప
మును గుర్తించుట కిది ప్రధాన చిహ్నములలో నొ

తత్తులామానాచ్చ. 32

విమానమును తులామానముచేతనే జేయవలయును.

న న్యూనమానాత్. 33

తులామానమునకు తక్కువ మానమున విమానమును నిర్మింపరాదు.

తులా ద్వయమానాదపి విమానమ్. 34

విమానమును తులాద్వయమానమునగూడ నిర్మింపవచ్చును. క్వాచి త్కముగా తులాత్రయ మానమునను నిర్మింపవచ్చును. ఇవి ద్వితల త్రితలములుగా దెలియబడుచున్నవి.

పాద వృద్ధితః. 35

విమాన రచనయందు పాదవృద్ధితో విమానములను నిర్మింపవచ్చును. అనగా నొక తులామానము దాటిన తర్వాత తులామానమునందలి పాదవృద్ధితో విమానములను నిర్మింపవచ్చును.

చతుర్దిక్ష్వాలయ ముఖమ్. 36

ఆలయములయొక్క యభిముఖమును నాలుగు దిక్కులకును జేయ వచ్చును. దిగ్గతత్వమునందు ప్రత్యేకత లేదని భావము.

న విచారయే దత్రపర్గమ్. 37

గృహములకువలె నాలయములకు అ క చ ట టా ది వర్గసంబంధమైన విచారణముతో బనిలేదు.

చతుర్దిక్ష్వపి నాళమ్. 38

ఆలయములకు ముఖ్యచిహ్నములలో నొకటియైన సోమసూత్రమును నాలుగు దిక్కుల కుంచవచ్చును. ఈ సూత్రము ననుసరించి నాలుగు దిక్ [illegible] యముఖమునుంచుటకు వీలగుచున్నది.

భాగ మానాచ్చ విగ్రహః. 39

[illegible]నముచేత విగ్రహముల కెత్తును కల్పింపవలయును.

కథం దేవాలయం కుర్యాత్

అనగా పంచసూత్రీ విధానము ననుసరించి భిత్తి ప్రమాణమున ప్రమాణమును నిర్ణయించుట యైనది.

విగ్రహా త్పీఠం చతురశ్రమ్. ४०

విగ్రహప్రమాణముననే పీఠమును చతురశ్రముగా జేయుఁ పొడవు వెడల్పులని భావము.

తేనాఽప్యుచ్ఛ్రియుఃం. ४०

పీఠముయొక్క యెత్తుగూడ భిత్తిమానముననే యుండవ అనగా విగ్రహమునకైన పీఠమును భిత్తిప్రమాణమున పొడవు, యెత్తు లుండునట్లు నిర్మింపవలయును.

।తిపీఠ విధానా త్పీఠమ్. ४१

పీఠమును త్రిపీఠములతో నుండునట్లు జేయవలెను.

తద్వ త్తదర్ధమానా న్నాళమ్. ४३

నాళ మనగా సోమసూత్రము. సోమ సూత్రముయొక్క పీఠమానములో సగముండవలయును. ఈ సోమసూత్రమును లతో నిర్మింపవలయును.

పీఠనాళయో రుపరీతలంచ సమమ్. ४४

నాళోపరితలమును పీఠోపరితలమును సమానముగా నుండున వలయును. ఇందొక విశేషము గలదు. 'పూర్వపీఠే యశః మధ్యమే ధన సంపదా, ఊర్ధ్వపీఠే మహాభోగాః సోమసూత్ర ప్ర అను ప్రమాణము ననుసరించి సోమసూత్రమును పూర్వపీ సమతలముజేసిన కీర్తి యగుననియు, మధ్యపీఠమునకు సరిజేసిన ధ దలు గలుగుననియు, నూర్ధ్వత్రిపీఠమునకు సరిజేసిన మహాభాగ గ్రామమున కగుననియు దెలియుచున్నది.

వామేచ నాళమ్. ४५

ప్రతిమకు లేక విగ్రహమునకు వామభాగమునందు సోమసూత్

ంపవలయును. 'వామే నాళం ప్రకర్తవ్యం' అను సూత్రము ననుస
ుట యైనది.

భిత్తి బాహ్యపాదే ష్వపి త్రిపీఠమ్. ౪౬

ఆలయభిత్తులకు వెలుపల భిత్తిపాదములయందు త్రిపీఠములను
ింపవలయును.

పాదే బ్రహ్మపీఠమ్. ౪౭

త్రిపీఠములలో మొదటి పీఠము బ్రహ్మపీఠ మగును. మొదలు
ాతలమునుండి యని భావము.

మధ్యే వైష్ణవమ్. ౪౮

మధ్య పీఠము విష్ణుపీఠ మగును.

అగ్రేచ శైవమ్. ౪౯

అగ్రభాగమందలి పీఠము రుద్రపీఠ మగును.

భాగ తృతీయాంశా త్త్రిపీఠాని. ౫౦

పై మూడు పీఠముల ననుసరించి భిత్తి స్థౌల్యప్రమాణమును మూడు
మభాగములుగా విభజింపగా నొక్కొక పీఠమున కొక్కొక భాగ
ుగును. అనగా నీ త్రిపీఠములు భిత్తిస్థౌల్యమానమునే యుంచవల
ును. క్వాచిత్కముగా యథేచ్ఛమానముల నుంచుటయు గలదు.
ాని యిది ప్రమాణము కాదు.

గర్భో మూర్తినిలయః ప్రధానశ్చ. ౫౧

గర్భము విగ్రహముండు ప్రదేశమగుచున్నది. గర్భ మనగా నాలయ
ునిగూడ నర్థమగుచున్నది. అనగా గర్భ మూలయమున ప్రధానభాగ
ుని భావము.

తత్పురశ్చాంతరాళం ద్వితీయమ్. ౫౨

గర్భమునకు ముందు భాగమున నంతరాళ మను నాలయభాగ ముం
ును. ఇది గర్భమునుండి రెండవదగుచున్నది.

తదగ్రే **ముఖ**మంటపం తృతీయమ్. ౫3

అంతరాళమునకు ముందు భాగమున నాలయాంగములలో మూడవ దైన ముఖమంటప ముండును. అనగా గర్భమునుండి మూడవ భాగము ముఖమంటప మగును.

తస్యోపరి నందికం, చతుర్థమ్. ౫౪

ముఖమంటపమునకు ముందు భాగమున నందిమంటప ముండును. గర్భమునుండి నందిమంటపము నాల్గవది యగును.

తదగ్రే మధ్యరంగం పంచమమ్. ౫౫

నందిమంటపమునకు ముందు భాగమున మధ్యరంగమంటపముండును. గర్భమునుండి మధ్యరంగ మయిదవదగును.

తత్పురశ్చ సుభద్రం, షష్ఠమ్. ౫౬

మధ్యరంగమునకు ముందుభాగమున సుభద్రమంటప ముండును. గర్భమునుండి సుభద్రము నారవదగును.

పర్యవసానేచ గౌరీమంటపం సప్తమమ్. ౫౭

సుభద్రమంటపమునకు ముందు భాగమున గౌరీ మంటపముండును. గర్భమునుండి గౌరీమంటప మేడవది యగును. దేవాలయము సప్తమం టప సంయుక్తముగా నుండునపుడు పూర్ణాలయ మగుచున్నది.

క్వచి చ్చతుర్భాగమానా దంతరాళమ్. ౫౮

గర్భమునుండి రెండవదైన యంతరాళమును, గర్భార్ధమానమున గాని, భాగత్రయమునగాని, రచియింపవలయును. పంచసూత్రీవిధానము ననుసరించి క్వాచిత్కముగా నాలుగుభాగల ప్రమాణముగూడ రచియింపవచ్చును.

అంతరాళా దాలయవృద్ధిః. ౫౯

రెండవదైన యంతరాళమునుండియే ఆలయము ఇచ్చటను వృద్ధిని దర్శింపనగును.

అత్రోపాలయౌ క్వచిత్. ౬౦

అంతరాళములయం దుపాలయములు క్వాచిత్కముగా సృష్టింపబడు చుండును. అనగా నవుడంతరాళము చతుర్భాగమాత్రమై యుండునని భావము. అంతరాళములయం దుపాలయములుండిన విమాన రచన కుంటువడును. కావున నుపాలయముల నంతరాళములయందు జేయ రాదు. గర్భాలయమునకు ముం దుభయ పార్శ్వములయం దుపాలయ ములు రెండుగా నుండును.

ముఖే పార్శ్వయో శ్చతుర్భాగ
మానా చ్చతురశ్రౌ ఉపాలయౌ. ౬౧

మూడవదైన ముఖమంటపమునం దుపాలయములను సృష్టింపవల యును. ఉపాలయములను ముఖమంటపమునం దుంచవలసినపుడు ముఖ మంటపమును చతుర్భాగసహితముగా జేయవలయును. ఉపాలయముల గర్భాలయమున కుభయపార్శ్వములయం దుంచవలయును. ఉపాలయము లనుగూడ చతురశ్రముగా నిర్మింపవలయును. ఉపాలయము ముఖమంట పమునం దుండినపుడు, నంతరాళమును గర్భార్ధమానమునగాని, భాగ త్రయమునగాని రచియింపవలయును. ఉపాలయములు లేని యంతరా ళము గర్భమానముతోగాని, ముఖమంటపముతోగాని సమముగా నుండ రాదు. అంతరాళమునం దుపాలయము లుండిన, నంతరాళము నాలుగు భాగలమానముగలదై గర్భమున కుభయపార్శ్వములయందు చతు రశ్రముగా నుపాలయములను భరించును. అపుడు ముఖమంటపము భాగహీనముగాక గర్భమానమునసే యుండును. గృహ విషయమున, గర్భము తన్యూనమున వృద్ధిని వాంఛించినట్లు, దేవాలయవిషయమున [illegible]గర్భము తన్యూనమానమున నంతరాళమను వృద్ధిని వాంఛించు [illegible]వము.

గర్భవ దుపాలయస్యో చ్ఛ్రాయః ౬౨

యుచ్ఛ్రాయము గర్భోచ్ఛ్రాయముతో సమముగా

ఉపరితలేచ విమాన ముపాలయ మానాత్. ౬౩

ఉపాలయములయొక్క యుపరితలమున, నుపాలయమానమున విమానములను నిర్మింపవలయును. అనగా చతుర్భాగమాన ముపాలయ విమానమాన మగునని భావము.

విమానాఽగ్రే శిఖరమ్. ౬౪

విమానాగ్రమునందు శిఖరము నుంచవలయును. శిఖర మాలయము నకుగల ముఖ్య చిహ్నములలో నొకటి.

త త్పంచమాంశాత్. ౬౫

గర్భాలయముమీది విమానాగ్రమునందు పంచసూత్రీ విధానమున నైదవ భాగమానమున శిఖరమును నిర్మింపవలయును. ఉపాలయముల మీది విమానాగ్రములయం దుపాలయముల పంచమాంశముచేత శిఖరమును ప్రతిష్ఠింపవలయును.

సశిఖరవిమానం యోగ్యమ్. ౬౬

శిఖరములతో గూడిన విమానములు యోగ్యములైనవని భావము.

పంచమాంశా ద్భిత్తి స్సర్వత్ర. ౬౭

గర్భమానమునందు పంచమాంశమానముచేత గర్భాలయములకును, నుపాలయములకునుగూడ సమముగా భిత్తిస్థౌల్యమును గల్పింపవలయును. ఉపాలయములకుగూడ గర్భమాన భిత్తి యగునపు డుపాలయములయందుండు విగ్రహములుగూడ గర్భాలయ విగ్రహప్రమాణమునసే యుండునని భావము.

ఉపాలయ పార్శ్వయోః
ప్రదక్షిణ మంటప మంతరాళాచ్చ. ౬౮

ఉపాలయముల కుభయపార్శ్వములయందు ప్రదక్షిణమంటపము నంతరాళమానమున నమర్పవలయును. అంతరాళమాన మర్థమైనపుడు ప్రదక్షిణ మంటపమును చతుర్భాగసమ్మితముగా జేయవచ్చును. ఈ మార్పులు ప్రదక్షిణమార్గము విశాలముగా నుండుటకే నని భావము.

తస్మా దుపాలయ మానా ద్గర్భ పరితః ప్రాదక్షిణమ్. ౬౯

కావున నుపాలయములమీద చతుర్భాగసమ్మితముగా నేర్పడిన ప్రదక్షిణమంటప మంతరాళమువరకు వ్యాపించి, గర్భాలయమునకు చుట్టు నాలుగు భాగముల విశ్రాంతితోడ నుంచును. కాక నుపాలయముల పార్శ్వములయందుండు ప్రదక్షిణ మంటపమును ఋజువుగా గర్భాలయ మును చుట్టవచ్చును. ఈ విధానమున మంటపము కొలదిగా భార మగును. యథారుచిగా జేసికొనవచ్చును. ఆలయములకు ప్రదక్షిణ మంటపముండుట పూర్ణలక్షణ మగును. ఈ ప్రదక్షిణ మంటపమును నంది మధ్యరంగాది మంటపముల కనుబంధము జేయవచ్చును. లేక బహిర్గతముగా గూడ జేయవచ్చును. బహిర్గత మగునపుడు గౌరీ మంటపమునకు సంబంధించియుండును.

అలయే సమా ఽసమాని ద్వారాణి. ౭౦

'యుగ్మాయుగ్మ చ సంఖ్యయా సురగృహే యుంజీత' అను ప్రమాణము ననుసరించి ద్వారము లాలయమునందు సమ సంఖ్య నైనను, విషమసంఖ్యనైనను నుంచవచ్చును. గృహమునకువలె సమత్వ బాధ లేదు.

అత్రా ఽపి తులామధ్యే ద్వారమ్. ౭౧

'మధ్య ద్వార మనిందితం సురగృహే' అను ప్రమాణము ననుస రించి, దేవాలయ విషయమునందును తులామధ్యమునందు ద్వారము నుంచవలయునని దెలియుచున్నది. ఈ ప్రమాణమునుబట్టి గృహములకు మధ్యద్వారము పనికిరాదేమో నను ధ్వనికి 'శేషాణామపి మధ్యమేచ విహితం తత్సంపదా మాస్పదం.' అను నీప్రమాణమును ప్రమాణముగా దెలియుటకు ప్రమాణించుటయైనది. అదియునుగాక సింహద్వారము తులామధ్యయం దుండకుండిన గృహరచనయే లేదని గట్టిగా తెలియుట యైనది. అటులనే దేవాలయమునకు గూడ నని భావము.

పృష్ఠ పార్శ్వయోర్న ద్వారాణి. ౭౨

గర్భాలయమునకు పృష్ఠ పార్శ్వములయందు ద్వారములుగాని, జాలకములుగాని యుండవు. అనగా నుండగూడదని భావము.

ఉపాలయయో రంతః పార్శ్వయో ర్ద్వాఃి ౭౩

ఉపాలయములకుగూడ తులామానమునందు సింహద్వారముల నుంచవలయును. విశేషించి యంతఃపార్శ్వద్వారముల నుంచవచ్చును. ఇది యర్చకుల సౌకర్యముకొరకును, నివేదనాదుల జరుపుటకును నేర్పచుట యైనది. సింహద్వారములు గర్భమునందును, నంతరాళము నందును, ముఖమంటపమునందును సంభవించు చుండును.

పాషాణై రాలయః శ్రేష్ఠః. ౭౪

పాషాణములచే నిర్మింపబడిన ఆలయము శ్రేష్ఠత్వము బొందును. అనగా నాలయములను పాషాణములతో నిర్మించుట యుత్తమమని భావము.

ఇష్టకాభి ర్మధ్యమః. ౭౫

పక్వేష్టకలతో నిర్మించిన దేవాలయము మధ్యమమైన దగును. దేవాలయము మానవులందరియొక్క లేక ఒక గ్రామముయొక్క సమష్టిభావసంబంధమైన దగుచున్నది. దీనివిూద తరచుగా హానివృద్ధులు సంభవింపవు. హానివృద్ధులు సంభవింపకుండునటుల నాలయమును నిర్మింపవలయును. గృహములు వ్యక్తిగతములు. గృహములుగూడ దీర్ఘ కాలముండుట కభ్యంతరము లేదుగాని, దేశకాలాభిరుచుల ననుసరించి మార్పుజెందుటకును నభ్యంతరము లేదు. కావున గృహములు తర చుగా మార్పుజెందుచుండును. ఈ భేదము ననుసరించియే పాషాణ ములు దేవాలయములకు శ్రేష్ఠమనియు, గృహములకు పక్వేష్టకలు శ్రేష్ఠములనియు దెలియవలసియున్నది. కాని యిది సామాన్యమైన ధర్మము. ఇప్పటి నిర్మాణ సౌకర్యముల ననుసరించి మార్పుజెందినను జెందవచ్చును.

తద్భిన్నై ర్ధమః. ౭౬

పూర్వోక్త విధానమునకు భిన్నముగా మృత్తికాదులచేగాని, పచ్చి యిటుకలచేగాని, సౌష్ఠవములేని పాషాణములతోగాని నిర్మించిన దేవా లయమును నధమముగా గ్రహింపవలయును. అనగా దేవాలయమును బలహీనవిధామున నిర్మింపరాదని భావము.

సర్వోపచారార్థం ధనం దాతవ్యమ్. ౭౭

దేవునకు సర్వోపచారములు లోపములేక జరుగులాగున ధనమును దానము చేయవలయును. అనగా నెట్లుగానో నాలయమును పూర్తి చేయుటగాదని భావము.

నాఽలయాఽభావే మూర్తిః ౭౮

ఆలయాభావమునందుగాని, దేవాలయము పూర్తిగాక పూర్వమున గాని, దేశకాలకారణముల ననుసరించి మూర్తిప్రతిష్ఠలను జేయరాదు.

జీర్ణోద్ధారో ప్యావశ్యకః. ౭౯

ఆలయములు దీర్ఘకాలము గడచినమీదట జీరించును. అట్టుల జీర్ణావస్థయందుం డాలయములను పునరుద్ధరించుటయే జీర్ణోద్ధార మగు చున్నది. జీర్ణోద్ధార కాలమునందు పూర్వముండిన మూర్తుల నాగమోక్త విధానమున బాలాలయములయందు భద్రపరచవలయును. దేవాలయ ముద్ధరింపబడినవెనుక మూర్తుల నుచితరీతుల నాలయమున పునఃప్రవేశము జేయవలయును.

జీర్ణోద్ధారేచ బాలాలయః. ౮౦

జీర్ణోద్ధారకాలమునందే బాలాలయ ప్రయోజనముండునని భావము.

అంతరాళమానా ద్బాలాలయః. ౮౧

బాలాలయము నంతరాళమానమున నిర్మింపవలయును.

నూతనాన్ముఖ్యో జీర్ణోద్ధారః. ౮౨

జీర్ణోద్ధారముజేయుట నూతనాలయమును నిర్మించుటకంటె ముఖ్యమైనదని భావము.

భాగమానా దేవోపాలయ మూర్తిః. ౮౩

ఉపాలయములయందలి విగ్రహములను భాగమానముచేతనే ననగా ప్రధానమూర్తిమానమునసే రచియింపవలయును.

నోపాలయ స్త్రిపీఠాఽభావో దోషః. ౮౪

ఉపాలయములకు త్రిపీఠములను రచియింపకున్నను దోషమగుట లేదు. ఇది శక్తికి సంబంధించిన దగుటచేత. ఉండిన రూపసిద్ధి యగును.

ఆయాచ్చ విగ్రహః. ౮౫

విగ్రహమునకు ప్రమాణము భిత్తియైనను, నా భిత్తిమానము నాయాదులచే సంస్కరించి విగ్రహము జేయవలయును.

పురుషస్య పాదా త్కేశపర్యంతం మానమ్. ౮౬

పురుష విగ్రహమునకు పాదాది కేశపర్యంతముగా మానమును సరి జేయవలయును. ముఖ్యమైన విధాన మిదియే నని భావము.

స్త్రీపు తస్య నాశికాంతం వా నేత్రాంతమ్. ౮౭

స్త్రీ మూర్తులను పురుష మూర్తులకు, నాశిక నేత్రాంతములకు సరి జేయవలయును. స్త్రీకే ప్రాధాన్యమైన భిత్తిమానమునసే యుంచ వలయును.

ఉదగీశాన్యయో శ్శివాలయః. ౮౮

గ్రామమున కుత్తర దిక్కునగాని, యీశాన్యమునగాని శివాలయ మును నిర్మింపవలయును.

ప్రాక్పశ్చిమయో ర్వైష్ణవః. ౮౯

గ్రామమునకు తూర్పు పశ్చిమములయందు విష్ణ్వాలయమును నిర్మింప వలయును.

యమే శాక్తః. ౯౦

గ్రామమునకు దక్షిణమున శక్త్యాలయమును నిర్మింపవలయును.

ఆగ్నే విఘ్నేశ్వరః. ౯౧

గ్రామమున కాగ్నేయ దిశయందు విఘ్నేశ్వరాలయమును నిర్మింప వలయును

క్షుద్రాణాం విధిక్షు. ౯౨

క్షుద్రదేవతాలయములను గ్రామవిదిక్కులయందు నిర్మింపవలయును.

శివ కేశవాఽభేదా ద్యత్ర క్షుత్రాఽప్యాలయః. ౯౩

శివ కేశవాభేదమున వారిరువుర యాలయముల గ్రామమున నెచ్చట నైనను నిర్మింపవచ్చును.

విదిక్ష్వపి దిగభిముఖమేవ. ౯౪

విదిక్కులయందు నిర్మింపబడు నాలయములకుగూడ దిగభిముఖమే యోగ్యమగుచున్నదని భావము.

మధ్యరంగే నందీశ్వరమ్. ౯౫

గర్భమునుండి నయిదవదైన మధ్యరంగమంటపమునందు నందిని స్థాపింపవలయును.

దేవముఖం ప్రాగితి జ్ఞాతవ్యమ్. ౯౬

దేవుని ముఖమే ప్రాగ్దిశ యగును. క్వాచిత్కముగా దేవప్రాక్ సూర్యప్రాక్ గాకపోవచ్చును.

తదీశాన్యే వాఽగ్నౌ కల్యాణ మంటపమ్. ౯౭

దేవప్రాక్కున కీశాన్యమునగాని, నాగ్నేయమునగాని కల్యాణ మంటపమును నిర్మింపవలయును. ఈ మంటప ముత్సవాదుల కుపయోగ పడును.

తద్గర్భమానాచ్చ. ౯౮

ఆ కల్యాణమంటపమును గర్భప్రమాభములతో నిర్మింపవలయును.

పీఠగోపురయో ర్మధ్యేచ ధ్వజః. ౯౯

మూర్తిపీఠ గోపురములమధ్య ధ్వజస్తంభమును ప్రతిష్ఠింపవలయును.

గోపురార్ధ మగ్రే ఆలయ పృష్ఠభూమానం త్యజేత్. ౧౦౦

గోపురము కొరకు, దేవునకు ముందు ననగా స్థలాగ్రభాగమున నాలయ పృష్ఠమునగల భూప్రమాణమును విడువవలయును. అనగా గుడి వెనుకనుండు ప్రదేశమెంతో యంత యని భావము. క్వాచిత్కముగా గుడి వెనుకప్రదేశ మల్పమైనను గోపురమున కుచితమైన భూమిని నిర్ణయింపవలయును.

పీఠగోపురయో ర్మధ్యంచ పంచసమభాగమ్. ౧౦౧

గర్భాలయమునుండి గోపురభాగమువరకు నుండు ప్రదేశమును నైదు

భాగములుగా విభజింపవలయును. ఇచట పీఠ శబ్దమునకు మూర్తి పీఠ ముండు గర్భాలయ మని యర్థము. అనగా గర్భమునుండి యని భావము.

చతుర్థ భాగే ధ్వజః. ౧౦౨

ఈ పంచభాగములలో నాల్గవభాగ మధ్యమున ధ్వజమును స్థాపింప వలయును.

స్థలాఽభావే యథావకాశాచ్చ. ౧౦3

స్థలాభావమునందు ధ్వజమును సవిమానాలయ మాన దూరమున ప్రతిష్ఠింపవచ్చును. అంతకు నభావమైన, విమానరహితాలయ మాన దూరమున ధ్వజము నుంచవచ్చును. తదభావమున యథారుచి జేయ వచ్చును. ఆలయము ధ్వజసహితము గావలయు ననుట యిందుగల ప్రాధాన్యమును గుర్తింపవలయును.

సశిఖర విమానాఽలయ మాన ధ్వజః. ౧౦౪

సశిఖర విమానముతో గూడిన నాలయప్రమాణమున ధ్వజమును నిర్మింపవలయును.

విమాన న్యూనో మోక్షః. ౧౦౫

విమానముకంటె నెత్తు తగ్గియుండు ధ్వజము మోక్షధ్వజ మగును.

అధికః కీర్తిః. ౧౦౬

విమానమానము నతిక్రమించి యధికముగా నుండు ధ్వజము కీర్తి ధ్వజ మగును.

న విమాన సమో ధ్వజః. ౧౦౭

విమానముతో సమానమానమున ధ్వజమును నిర్మింపరాదు. ఎత్తు నం దని భావము.

దృష్టిదోష భంజకో మోక్షః. ౧౦౮

మోక్షధ్వజము దేవతాసంబంధమైన దృష్టిదోషమును హరించును ధ్వజము లేనియెడల దేవతాసంబంధమైన దృష్టిదోష మధికమని భావము.

ధ్వజ స్సమ నవ విభాజితః. ౧౦౯

ధ్వజ ప్రమాణము తొమ్మిది సమభాగములు గావలయును. ధ్వజ మును సవిమానాలయమానమున సంపాదింపవలయును.

అగ్రాదేకో మేఖలానామ్. ౧౧౦

ధ్వజాగ్రమునం దొక భాగమును మేఖలములకై వినియోగింప వలయును.

పాదాదేకో భూమౌ. ౧౧౧

ధ్వజపాదమునం దొక భాగమును భూమియం దుండుటకై వినియో గింపవలయును.

పాషాణార్థం ద్వితీయః. ౧౧౨

ధ్వజపాదమునుండి రెండవ భాగమును భూమ్యుపరితలమున పాషాణ భాగముగా జేయవలయును. ఈ భాగమును దిమ్మగా గట్టుదురు.

ధ్వజస్యాఽధికభాగో భూమౌ. ౧౧౩

ధ్వజ మధిక మానముగా నుండిన నధిక మానభాగమును దార్ఢ్యము కొరకు భూమియం దుంచవలయును.

మధ్యం షడ్భాగకమ్. ౧౧౪

పాషాణ మేఖలములకు మధ్య షడ్భాగసమ్మితముగా ధ్వజ ముండును.

గర్భమానాచ్చ గోపుర తులా. ౧౧౫

గర్భమానమున గోపురమునకు తులను కల్పింపనలయును.

విశాల మంతరాళాత్. ౧౧౬

అంతరాళమానమున గోపురమునకు విశాలమును కల్పింపవలయును.

శక్తితః గోపురాణి. ౧౧౭

ఆలమునకు నాల్గు దిక్కులయందును గోపురముల గట్టవచ్చును. యథా శక్తిగా జేయవచ్చును. ఆలయమునకు నాల్గు దిక్కుల రాజ మార్గము లుండవలయునని నీ ప్రమాణమున ధ్వనితమగుచున్నది. ఈ విషయము ప్రాసంగికము.

అగ్రా న్న్యాసం పృష్ఠమ్. ౧౧౮

ఆలయమునకు ముందుండు గోపురమును పెద్దదిగా నిర్మింపవలయును. ఈ గోపుర ప్రమాణమును సవిమానాలయమునకు ద్వితల త్రితలముల తోడను నింకను శక్తిననుసరించి అధికముగాను నుంచవచ్చును. ఆలయ మునకు పృష్ఠభాగమున నిర్మింపవలసిన గోపురమును, అగ్రగోపురమునకు పాదహీనమునగాని, పంచమాంశహీనమునగాని, నవాంశహీనమునగాని యుంచవలెను.

పృష్ఠాన్న్యాసం దక్షభాగమ్. ౧౧౯

కుడిపార్శ్వమునందుండు గోపురమును పృష్ఠగోపురముకంటె న్యూన ముగా నుంచవలయును.

దక్షా న్న్యాసం వామంచ. ౧౨౦

కుడి దిశయందుండు గోపురముకంటె తగ్గి వామదిశయం దుండు గోపుర ముండును. ఈ దిశల విషయమున దేవప్రాక్కునే గ్రహింప వలయును.

కూపా ఉచిత దిక్షుచ. ౧౨౧

ఆలయావరణమునం దుండు కూపములుగూడ ప్రాగీశాన్యోత్తర వశ్చిమములయందే యుండవలయును.

ధ్వజా ద్విష్ణ్వాలయః. ౧౨౨

ధ్వజాయమున విష్ణ్వాలయమును నిర్మింపవలయును.

వృషా చ్ఛివః. ౧౨౩

వృషభాయమున శివాలయమును నిర్మింపవలయును.

సింహా చ్ఛక్తిః. ౧౨౪

సింహాయమున శక్త్యాలయమును నిర్మింపవలయును.

గజా ద్గణపతిః. ౧౨౫

గజాయమున గణపత్యాలయమును నిర్మింపవలయును.

ధ్వజాచ్చ క్షుద్ర పురుషాలయాః. ౧౨౬

క్షుద్రపురుష దేవతాలయములను ధ్వజాయమున

సింహాచ్చ క్షుద్ర శక్త్యాలయాః. ౧౨౭

క్షుద్రశక్త్యాలయములను సింహాయమున నిర్మింపవలయును.

ధ్వజ స్సర్వత్ర చ. ౧౨౮

సర్వ స్త్రీ పురుష దేవతాలయములను ధ్వజాయమున నిర్మింప వచ్చును. హనుమదాలయమును ధ్వజాయమునగాని, వృషభాయ మున గాని నిర్మింపవచ్చును. ఉభయ తెజస్సుగలవాడు కావున. 'ధ్వజస్సర్వత్ర పూజ్యతే' అను ప్రమాణము ననుసరించుటయైనది.

దేవాలయానాం శిలాశంకు ర్యోగ్యః. ౧౨౯

దేవాలయములకు శిలాశంకును శంకుస్థాపన కర్మాయం దుపయోగింప వలయును. 'తావత్కాల గృహస్థితి ర్యావచ్ఛంకుస్థితిః.' అను ప్రమా ణము ననుసరించి దేవాలయములయొక్క స్థితులు కల్పాంతములు. కావున శిలాశంకును గ్రహించుటయైనది.

ఆష్టాంగుళం పలయం షోడశాంగుళం దీర్ఘమ్
శంకుం శంఖమివ కుర్యాత్. ౧౩౦

శిలాశంకును శంఖాకృతిగా జేయవలయును. ఈ శంఖాకృతి శంకువు ఎనిమి దంగుళముల వలయమును పదియారంగుళముల దీర్ఘ మును గలిగియుండవలయును.

భిత్తిమధ్యే శంకు రీశాన్యేచ. ౧౩౧

గర్భాలయమున నీశాన్యభిత్తియందు శంఖాకారముననుండు శిలా శంకును స్థాపింపవలయును. 'ఈశాన్యే భిత్తి మధ్యేతు స్థాపయేత్' అను ప్రమాణము ననుసరించుటయైనది. ఈ విషయమున సూర్యప్రాక్కునే గ్రహింపవలయును.

స్థాపయే చ్ఛంకుం నవరత్న ధాన్యయుతమ్. ౧౩౨

వును నవరత్న నవధాన్యయుతముగా స్థాపింపవలయును.

పూర్వే సోమసూత్రం ధనధాన్య ప్రదమ్. ౧౩౩

యందు సోమసూత్రము నుంచిన ధనధాన్యప్రదమగును.

యమేచాఽయుః. ౧౩౪

దక్షిణమునకు సోమసూత్రము నుంచిన ఆయుఃప్రదమగును.

పశ్చిమే సౌఖ్యమ్. ౧౩౫

పశ్చిమదిశకు సోమసూత్రము నుంచిన సౌఖ్యప్రదమగును.

ఉత్తరే భాగ్యమ్. ౧౩౬

ఉత్తర దిశకు సోమసూత్రము నుంచిన భాగ్యమగును.

గోముఖే పశువృద్ధిః. ౧౩౭

ఆ సోమసూత్రము గోముఖాకారముననుండిన గ్రామమున పశువృద్ధి యగును.

మకరాకృతౌ జల జన వృద్ధిః. ౧౩౮

సోమసూత్రము మకరాకృతియం దుండిన గ్రామమున జలవృద్ధియు, జనవృద్ధియు నగును.

సింహే నిశ్శత్రుత్వమ్. ౧౩౯

సోమసూత్రము సింహాకృతిగా నుండిన గ్రామమునందును, నన్య గ్రామములతోడను, శత్రుత్వ ముండదని భావము. అనగా నీ గ్రామము నకు శత్రుగ్రామమే యుండదు.

ఉరగే రోగ నాశనమ్. ౧౪౦

సోమ సూత్ర ముురగాకారముగానుండిన గ్రామమున రోగబాధ యుండదని భావము.

క్రిమికీటకే సస్యవృద్ధిః. ౧౪౧

సోమసూత్రము క్రిమికీటకాకారముననుండిన గ్రామము సస్యసమృద్ధ మగునని తెలియదగినది.

ఆలయముఖా దపి తేషాంచ స్థితిః. ౧౪౨

ఆలయముఖమును ప్రాకృగా నెరిగి దాని ననుసరించియు సోమ సూత్రముల నుంచవచ్చును 'వామే నాళం ప్రకర్తవ్యం' అను సూత్రము ననుసరించుటయైనది.

పృష్ఠేవా పార్శ్వే వాహనశాలా. ౧౫౩

వాహనశాల పృష్ఠమునందుగాని పార్శ్వమునందుగాని నిర్మింప వచ్చును.

యథాపకాశా దన్యగృహమ్. ౧౫౪

ఆలయమునకు సంబంధించిన ఇతర సౌకర్య గృహముల యథా యోగ్యముగా నమర్పవచ్చును.

అర్చకానాంతు భిన్నావరణే. ౧౫౫

అర్చకులయొక్క గృహములను, దేవాలయావరణమునందుగాక భిన్నావరణమునందు నిర్మించిన యోగ్యమగుచున్నది.

ధ్వజ మంటపయోర్మధ్యేచాఽఖండమ్. ౧౫౬

ధ్వజ గౌరీమంటపములకు మధ్య ప్రదేశమున అఖండ దీపము నమర్ప వలయును.

నిత్యమీశే గర్భే. ౧౫౭

గర్భాలయమున నిత్యాఖండము ఈశాన్యమున నుంచవలయును.

ఆలయగోపురాణాంచ క్వచి
జ్జలసైకత వర్యంతం దృఢం కుర్యాత్. ౧౫౮

ఆలయ గోపురముల నిర్మాణవిషయమున భూమియొక్క దార్ఢ్యముల ననుసరించి, జలపర్యంతముగాని, సైకతపర్యంతముగాని త్రవ్వి భూమిని దృఢము జేయవలయును. గృహముల కష్టసూత్రీవిధానమున భిత్తిస్థౌల్యము నిర్ణయింపబడినది. ఇంటికంటెను గుడి పదిలముగా నుండ వలయుగాన, దేవాలయమునకు భిత్తిస్థౌల్యమును పంచసూత్రీవిధానము ననే నిర్ణయించుటయైనది. దేవాలయములయొక్క స్వరూప సంపత్తుల ననుసరించి భిత్యాదులను నిర్ణయించినట్లే దేవాలయముల శాశ్వత స్థితికి జలసైకత పర్యంతము ప్రమాణింపబడెను. అదియునుగాక దేవాలయములు వాటి పవిత్రత యెట్లున్నను, గ్రామముయొక్కగాని, పట్టణముయొక్కగాని, దేశముయొక్కగాని యౌన్నత్యమును చాటునవి యగుచున్నవి. కావున వాటికిగల సహజ యోగ్యత భంగము కాకుండు

వట్లుగా నిర్మింపవలయునని భావము. అనగా పవిత్రత లేదని గాదు. విశేషించి దేవాలయము శిల్పకళానిలయము.

గర్భమధ్యే పీఠమ్. ౧౫౯

గర్భాలయ మధ్యప్రదేశమున పీఠము నమర్పవలయును.

పీఠమధ్యేచ లింగమ్. ౧౬౦

పీఠమధ్యప్రదేశమున శివలింగమును స్థాపింపవలయును.

స స్వయంభువాం మాననియమః. ౧౬౧

స్వయంభూ లింగములకు మాననియమము లేదు. అనగా పీఠ ప్రమాణమున కధికమైనను నల్పమైనను ప్రమాదము లేదని భావము.

భిన్నేతు భిత్తిమానాచ్చ. ౧౬౨

భిన్నము లనగా కల్పితములని భావము. కల్పితలింగము లాయ సమ్మితముగా భిత్తిప్రమాణముననే యుండవలయును.

నశైవే మూర్తిః. ౧౬౩

శైవసంబంధముగా మూర్తియుండదు. అనగా కరచరణాద్యవయవ ము లుండవనియు, లింగాకారమే ప్రసిద్ధమనియు భావము.

మూర్తిస్థాపనేతు స్థాననియమః. ౧౬౪

గర్భాలయమునందు మూర్తిస్థాపన విషయమున మూర్తివైవిధ్యము ననుసరించి స్థాన నియమము గలదు.

గర్భేఽర్ధం సమ దశభాగమ్. ౧౬౫

గర్భముయొక్క లోపలి భాగమును ననగా లోపల విశాలముగా నుండు నాలుగు భాగల ప్రదేశమును ముఖపృష్ఠముల కగునట్లుగా రెండు సమభాగములుగా విభజింపవలయును. ముఖార్ధభాగమునువదలి పృష్ఠార్ధ భాగమును ననగా రెండుభాగల ప్రదేశమును పది సమభాగములగు నట్లుగా విభజింపవలయును.

తదుత్తరార్ధ మితి. ౧౫౬

ఆ పృష్ఠభాగ ప్రదేశ ముత్తరార్ధముగా దెలియబడుచున్నది.

సమూర్తిః పూర్వార్ధేతు. ౧౫౭

ముఖార్ధప్రదేశము పూర్వార్ధమగును. ఈ పూర్వార్ధ ప్రదేశమున మూర్తి ప్రతిష్ఠాపనముండదు.

భిత్తేరేకోఽనంతస్య. ౧౫౮

గర్భాలయ పృష్ఠభిత్తినుండి మొదటిభాగ మనంతభాగ మనియు, పిశాచభాగమనియు దెలియబడుచున్నది. ఇచ్చట నే మూర్తియు నుండదని భావము.

ద్వితీయ భాగేశక్తిమ్. ౧౫౯

పృష్ఠమునుండి ద్వితీయభాగమునందు శక్తిసంబంధమైన మూర్తి ననగా స్త్రీ మూర్తులను ప్రతిష్ఠింపవలయును. ద్వితీయ భాగమున గ్రామదేవత లగుదురు.

తృతీయే షణ్ముఖమ్. ౧౬౦

మూడవభాగమునందు షణ్ముఖస్వామి ననగా కుమారస్వామిని ప్రతిష్ఠింపవలయును.

చతుర్థే వినాయకమ్. ౧౬౧

నాలుగవ భాగమునందు వినాయకస్వామిని ప్రతిష్ఠింపవలయును.

పంచమ భాగే భైరవమ్. ౧౬౨

పంచమస్థానమునందు భైరవస్వామిని ప్రతిష్ఠింపవలయును.

షష్ఠే సరస్వతీమ్. ౧౬౩

ఆరవ స్థానమునందు సరస్వతీ దేవిని ప్రతిష్ఠింపవలయును. షష్ఠ భాగమున ప్రసిద్ధ స్త్రీమూర్తులని భావము.

సప్తమేఽర్కమ్. ౧౬౪

సప్తమ భాగమునందు సూర్యదేవుని ప్రతిష్ఠింపవలెను.

అష్టమే విష్ణుమ్. ౧౬౫

అష్టమ స్థానమునందు విష్ణుమూర్తిని ప్రతిష్ఠింపవలయును.

నవమే బ్రహ్మాణమ్. ౧౬౬

నవమభాగమునందు బ్రహ్మదేవుని ప్రతిష్ఠింపవలయును.

దశమభాగేతు శివమ్. ౧౬౭

దశమ భాగమునందు శివసంబంధమైన దక్షిణామూర్తిని ప్రతిష్ఠింప వలయును. దక్షిణామూర్తికి మూర్తికల్పనగలదని భావము. గర్భ మధ్యప్రదేశమునందు లింగప్రతిష్ఠ చేయవలయును.

న మూర్తినా మూర్ధ్వాఽధోదృష్టిః. ౧౬౮

మూర్తులకు నూర్ధ్వ దృష్టియు, నధోదృష్టియు గూడదు.

సమదృష్టి ర్విహితా. ౧౬౯

సమమైన దృష్టియే విహితమని భావము.

స్వయంభువాంచ మూలం కృశమ్. ౧౭౦

స్వయంభూలింగములకు మూలము కృశించియుండును.

మధ్యేచ సమమ్. ౧౭౧

మధ్యభాగము సమముగా నుండును.

ఊర్ధ్వంచ స్థూలమ్. ౧౭౨

స్వయంభూ లింగముల కూర్ధ్వభాగము స్థూలముగా నుండును.

మూర్తి స్సురూపా కార్యా. ౧౭౩

మూర్తులను వైదుష్యముగల శిల్పులచే సురూపముగ నుండునట్లు జేయింపవలయును.

మూర్తీనాం మధ్యే విపర్యస్త మంగుళత్రయమ్. ౧౭౪

మిథునమూర్తులయందును, నధిక మూర్తులయందును మూర్తులకు మధ్యప్రదేశమున భుజప్రాంతమునందు మూడంగుళముల విరామముండు

నట్లు జూడవలయును. హస్తచక్రాద్యాయుధములు పరస్పర విఘాత మగున ట్లుండరాదని భావము.

అత్ర మధ్యే ప్రధానాచ. ౧౭౫

మూర్తి బహుత్వమునందు ప్రధాన మూర్తిని పీఠమధ్యమున ప్రతి ష్ఠింపవలయును.

వామే త్వప్రధానా. ౧౭౬

అప్రధాన మూర్తులను ప్రధాన మూర్తులకు వామభాగమునందును క్వాచిత్కముగా దక్షిణ భాగమునందును నుంచవలయును.

యథావకాశాదత్రపీఠమ్. ౧౭౭

మూర్తి బాహుళ్యమునందు పీఠమును మూర్తులకు సరిపోవునట్లు పొడిగింపవచ్చును. ఎత్తు వెడల్పులను పెంచరాదు.

పీఠే పృత్తే మూర్తి రుపవిశతీతి. ౧౭౮

పీఠము గుండ్రముగా నుండిన మూర్తి కూర్చుండియున్నట్లు భావింప వలయును. దీని ననుసరించి పీఠము వృత్తముగాకూడ నుండవచ్చునని తెలియుచున్నది. పీఠస్వరూపము మూర్తుల కొసగు నవస్థల ననుసరించు నని భావము.

శయనచిహ్నాష్టకోణే. ౧౭౯

పీఠమష్టకోణమైయుండిన మూర్తి శయనించియుండు నని భావము.

చతురశ్రే తిష్ఠతీతి. ౧౮౦

పీఠము చతురశ్రముగా నుండిన మూర్తి నిలుచుండియున్నదని భావము.

న ఘంటా గర్భేవాంతరాళే. ౧౮౧

ఘంటను గర్భమునందుగాని, యంతరాళమునందుగాని యుంచరాదు. విశేషమంటపాభావమైనపుడు క్వాచిత్కముగా నంతరాళమునందుండును. ముఖమంటపమనగా 'శుకునాశిక'మునం దుండవచ్చును.

కూపే నజలాశయ వనమ్. ౧౮౨

కూపములకు పనికివచ్చు దిక్కులయందు జలాశయసంయుతముగా పుష్పవనమును నిర్మింపవలయును.

రవిభా దేక పంచ షట్సప్త నవ ద్వాదశ
ఋక్షేషు భూమే ర్నిద్రా. ౧౮౩

రవి సంచరించు నక్షత్రమునుండి 1, 5, 6, 7, 9, 12 నక్షత్రముల యందు భూమికి నిద్రావస్థయగును. 'ప్రద్యోతనా త్సూర్యనగాంక'అను ప్రమాణము ననుసరించుటయైనది.

సత్వేష్వారంభః. ౧౮౪

పూర్వోక్త నక్షత్రములయందు గృహ దేవాలయారంభములు కూడదు. ఆరంభములు పూర్ణఫలదములుగావని భావము. కాని యిది సామాన్య విషయముగా తెలియనగును.

అంతః బహిర్వాచ రథశాలా. ౧౮౫

ఆలయమునకు సరిపోగా, రథమునకుగూడ విశాలమైన ప్రదేశ ముండిన రథశాల నాలయావరణమునందే కట్టవచ్చును. స్థలాభావమైన అన్యావరణమునందు రథశాలను నిర్మింపవచ్చును. రథ ప్రమాణము ననుసరించి శాలానిర్మాణ ముండవలయును.

సందీశ భాస్కర గణేశ మాతృ పితృ వా స్కుమార
శక్తి సుబ్రహ్మణ్య కేశవ భృంగిశ భైరవ బాణాసుర
చండీశ క్షేత్రపాల రిటా శ్శివపరివారాః ౧౮౬

ఈ సూత్రోక్తనామపూర్వక దేవతలు శివపరివారకు లగుచున్నారు. వీరు వాహనాదులకును, విమానాలంకారముల కుపయుక్తులగుచున్నారు.

గరుడ విష్వక్సేనాఽక్రూర బలి నారద
క్షేత్రపాల శివ బ్రహ్మ ముకుంద గదాధర
ప్రహ్లా దాంజనేయ శౌనక విభీషణ శుకాఽ
ర్జునపారాశర శేషాః వైష్ణవాః. ౧౮౭

ఈ సూత్రోక్తనామపూర్వక దేవతలు విష్ణు పరివారకులగుచున్నారు. వాహన విమానాలంకారాదుల కుపయుక్తులగుచున్నారు.

సరస్వతీ శచీ లక్ష్మీ లోపాముద్రాఽరుంధతీ
మాత్రపసూయా చండీతి దేవీపరివారాః. ౧౮౮

ఈ సూత్రోక్తదేవతలు దేవీపరివారకులుగా దెలియబడుచున్నారు.

కుమార వీరభద్ర సుబ్రహ్మణ్య బుషీశ్వరా
దిత్యాః గణాపత్యాః. ౧౮౯

ఈ సూత్రోక్త నామపూర్వక దేవతలు గణపతి పరివారకులుగా దెలియబడుచున్నారు.

దేవ గ్రామ యజమానానాంచ మధ్యే తారా శుద్ధి ర్యోగ్యా. ౧౯౦

ప్రతిమా నక్షత్రమునుండి గ్రామ, తత్కాల కర్తృనక్షత్రమువరకు యోగ్యముగా యోచింపవలయును. నైధనాది తారలను విసర్జింపవల యును. 'దైవతారాంసమారభ్య పరతారాభిగణ్యతే' అను ప్రమాణము ననుసరించుటయైనది.

ఉత్సవ విగ్రహం మూలబేరా న్న్యూనం. ౧౯౧

ఉత్సవాదులకైన విగ్రహములను మూలబేరములకంటె తక్కువగా నుండునట్లు సృష్టింపవలయును. అనగా పదమూడంగుళములనుండి యుత్సవ విగ్రహము లుండవచ్చు నని భావము.

గృహేత్ర్యంగుళా దేకాదశ పర్యంతమేవ. ౧౯౨

గృహార్చనా విగ్రహములు మూడంగుళములనుండి పదనొకం డంగు ళములవర కుండవచ్చును.

ప్రధానాత్పార్శ్వేచ గ్రహాలయః. ౧౯౩

నవగ్రహాలయమును ప్రధానాలయమునకు పార్శ్వ భాగములయందు గాని, కోణములయందుగాని నిర్మింపవచ్చును.

స చ భిన్నావరణేఽపి. ౧౯౪

నవగ్రహాలయము భిన్నావరణమునందుగూడ నుండవచ్చును.

వీకైకస్యైకోఽప్యాలయః. ౧౯౫

నవగ్రహములకు భిన్నభిన్నముగా నాలయముల నిర్మింపవచ్చును.

భిన్నావరణే వ్యష్టి సమష్ట్యా ర్వీమాసధ్వజౌ. ౧౯౬

ప్రత్యేకావరణమునం దుండు నవగ్రహములకు భిన్నాలయములై యున్నను, సమష్ట్యాలయమైయున్నను ధ్వజ విమానాదులుండినను నుండవచ్చును.

నాన్యప్రాధాన్యే చతౌ. ౧౯౭

అన్యప్రాధాన్యమునందు నవగ్రహాలయములకు ధ్వజగోపురములులేవు.

గ్రహాలయ శ్శివాలయే ముఖ్యః. ౧౯౮

నవగ్రహాలయమునకు శివాలయము ముఖ్యమగును.

విష్ణావ పి న దోషః. ౧౯౯

గ్రహాలయము విష్ణ్వాలయమం దుండినను నుండవచ్చును. దోష మగుటలేదు.

పీఠమధ్యే సూర్యం ప్రాఙ్ముఖమ్. ౨౦౦

నవగ్రహములకు సమష్ట్యాలయము జేయునెడల సూర్య గ్రహమును పీఠమధ్యమునందు ప్రాఙ్ముఖముగా ప్రతిష్ఠింపవలయును.

పూర్వే శుక్రమపి. ౨౦౧

పీఠమున తూర్పు భాగమున ప్రాఙ్ముఖముగా శుక్ర గ్రహమును ప్రతిష్ఠింపవలయును.

ఆగ్నేచంద్రమసం ప్రత్యఙ్ముఖమ్. ౨౦౨

పీఠమునం దాగ్నేయమున పశ్చిమముఖముగా చంద్ర గ్రహము నుంచవలయును.

యమేకుజం యమముఖమ్. ౨౦3

పీఠ దక్షిణభాగమునందు దక్షిణముఖముగా కుజగ్రహమును ప్రతిష్ఠింపవలయును.

నైర్ఋత్యాం రాహుమపి. ౨౦౪

పీఠమునకు నైఋతిభాగమునందు దక్షిణ ముఖముగా రాహువును ప్రతిష్ఠింపవలయును.

పశ్చిమే శనిం పశ్చిమముఖమ్. ౨౦౫

పీఠమునకు పశ్చిమ భాగమున పశ్చిమ ముఖముగా శనిగ్రహమును ప్రతిష్ఠింపవలయును.

వాయవ్యాం కేతుం యమముఖమ్. ౨౦౬

పీఠమునకు వాయవ్య భాగమున యమ ముఖముగా కేతుగ్రహము నుంచవలయును.

ఉదీచ్యాం గురు ముదఙ్ముఖమ్. ౨౦౭

పీఠమున కుత్తరభాగమున నుత్తర ముఖముగా గురు గ్రహమును ప్రతిష్ఠింపవలయును.

ఈశే సౌమ్యమపి. ౨౦౮

పీఠమున కీశాన్యభాగమున నుత్తర ముఖముగా బుధ గ్రహమును ప్రతిష్ఠింపవలయును. ఈ విధానమున గ్రహములకైన పీఠమును చతుర శ్రముగానే యుంచవలయును.

నవష్ట్యాం ద్వారాణిచ చతుర్దిక్షు. ౨౦౯

నవగ్రహ సమష్ట్యాలయమునకు నాలుగు దిక్కులకును ద్వారముల నుంచవలయును.

భిన్నేతు ముఖేచ ద్వారమ్. ౨౧౦

భిన్నాలయమునందు విగ్రహముఖము ననుసరించియే ద్వారము నుంచవలయును.

భిన్నే పద్మాసనే ప్రాఙ్ముఖం సూర్యమ్. ౨౧౧

ప్రత్యేక సూర్యాలయమునందు పద్మాసనమున ప్రాఙ్ముఖముగా సూర్యుని ప్రతిష్ఠింపవలయును.

పంచకోణ పీఠే శుక్రమపి. ౨౧౨

ప్రాఙ్ముఖముగా పంచకోణపీఠమునందు శుక్ర గ్రహమును ప్రతిష్ఠింప వలయును.

చతురశ్రే గురుంచ. ౨౧౩

ప్రాఙ్ముఖముగా చతురశ్ర పీఠమునందు గురువును ప్రతిష్ఠించి యాలయమును కట్టవచ్చును.

పశ్చిమముఖం చంద్రమసమ్. ౨౧౪

పశ్చిమ ముఖముగా చతురశ్ర పీఠమునందు చంద్రుని ప్రతిష్ఠింపవలయును.

యామ్యముఖం త్రికోణే కుజమ్. ౨౧౫

దక్షిణ ముఖముగా త్రికోణ పీఠమునందు కుజగ్రహమును ప్రతిష్ఠింప వలయును.

శూర్పేచ రాహుమ్. ౨౧౬

దక్షిణ ముఖముగా శూర్పాకార పీఠమునందు రాహు గ్రహమును ప్రతిష్ఠింపవలయును.

ధ్వజాసనే కేతుమ్. ౨౧౭

దక్షిణాభిముఖముగా ధ్వజాసనమునందు కేతు గ్రహమును ప్రతిష్ఠింప వలయును.

ఉదఙ్ముఖం శరాసనేబుధమ్. ౨౧౮

ఉత్తరాభి ముఖముగా శరాసనమునందు బుధగ్రహమును ప్రతిష్ఠింప వలయును.

ప్రత్యఙ్ముఖం శనిమ్. ౨౧౯

ప్రత్యఙ్ముఖముగా శరాసనమునందు శనిగ్రహమును ప్రతిష్ఠించి దేవాలయమును కట్టవలయును.

ధ్వజగోపుర విమాన రహితో మఠః. ౨౨౦

ధ్వజ గోపుర విమానములు లేనియెడల నా యాలయము మఠ మగును.

తస్మిన్నపి నమూర్త్యాలయౌ. ౨౨౧

మఠములయం దుపాలయములు, మూర్తిప్రతిష్ఠాపనములు యోగ్యమలగుచున్నవి.

సధ్వజాదీనామభావే దోషఽ: క్త. ౨౨౨

ఉపాలయ ప్రతిష్ఠితమూర్తులకు ధ్వజ విమానరాహిత్యము దోషము కాదు. అనగా నుండగూడదని భావము.

యతఃప్రధానఽ భావాత్. ౨౨౩

ప్రధానమూర్తుల కభావమునం దప్రధాన మూర్తులకు ధ్వజాది కల్పనము జేయరాదని భావము.

సన్యాసీనాం నివాసోమఠః. ౨౨౪

మఠము సన్యాసులకు నివాసయోగ్యమగుచున్నది.

శిఖరం శిర ఇతి. ౨౨౫

దేవాలయమునందు విమానాగ్రమునందుండు శిఖరమును మూర్తికి శిరముగా గుర్తించుటయైనది.

గర్భఃకంఠః. ౨౨౬

గర్భాలయము కంఠభాగమగుచున్నది.

హృదయంచాఽంతరాళమ్. ౨౨౭

అంతరాళము హృదయ మగుచున్నది.

కుక్షిస్థానంతు మంటపమ్. ౨౨౮

మంటపాదులు దేవత కుక్షి స్థానమగును.

ప్రాకారం జానుజంఘమ్. ౨౨౯

ప్రాకారములు దేవునియొక్క జానుజంఘులగును.

గోపురం పాదయుగ్మమ్. ౨౩౦

గోపురము పాదయుగ్మముగా దెలియబడుచున్నది.

ధ్వజంతు జీవస్థానమ్. ౨౩౧

ధ్వజము దేవుని జీవస్థానము. జీవస్థానమనగా లింగస్థానమని భావము.

నాళాభి ముఖేచండీశ్వరః. ౨౩౨

ఆలయమునకు వెలుపల సోమసూత్ర ముఖమునందు చండీశ్వరుని ప్రతిష్ఠింపవలయును.

శివాభి ముఖేచ నందీ. ౨౩౩

శివాభిముఖమునంను నందీశ్వరుని ప్రతిష్ఠింపవలెను.

పూర్వే భాస్కరః. ౨౩౪

ఆలయాంతర్భాగమున ననగా మంటపాదులయందు తూర్పున భాస్కరుని ప్రతిష్ఠింపవలయును.

వహ్నౌ విఘ్నేశః. ౨౩౫

ఆగ్నేయమునందు విఘ్నేశ్వరు డుండును.

మాతాచ దక్షిణే. ౨౩౬

దక్షిణ దిశయందు మాతృదేవత నుంచవలయును.

నైరృత్యాం బ్రహ్మాచ. ౨౩౭

నైరృతి దిశయందు బ్రహ్మను స్థాపింపవలయును.

వాణీతు పశ్చిమే. ౨౩౮

పశ్చిమ దిశయందు వాణీదేవి యుండును.

వాయవ్యాం స్కంద వీరేశౌ. ౨౩౯

వాయవ్య దిశయందు స్కంద వీరేశు లుందురు.

సోమేశానయో ర్మధ్యే భైరవః ౨౪౦

ఉత్త రేశాన్య దిక్కులకు నడుమ భైరవస్వామిని ప్రతిష్ఠింపవలయును.

దుర్గాచ తత్సన్నిధౌ. ౨౪౧

భైరవు సన్నిధియందు దుర్గాదేవి యుండును.

కేశవ శ్చోత్తరే. ౨౪౨

ఉత్తర దిశయందు కేశవస్వామిని నుంచవలయును.

A MEMORIAL V.R.NAR D.P A

ఈశే సోమోఽంగ దేవా శ్చివే. 143

ఈశాన్యమున సోముడుండును. ఈ పూర్వోక్త దేవతలు శివుని యంగదేవత లగుచున్నారు. అనగా శివాలయమునం దుందురని భావము.

నూతనే న ప్రాచీన లింగమ్. 144

పురాతనాలయ లింగమును నూతనాలయమునందు ప్రతిష్ఠింపరాదు. ఇచ్చటను 'నూతనే నూతనం' అను ప్రమాణము గన్పడుచున్నది. అపగా స్థలాంతరమునందు కూడదని భావము.

గజచోర నదీవేగై శ్చలితం
స్థానా దుత్తరేవా పూర్వే. 145

ఏనుగులవలనగాని, దొంగలవలనగాని, నదీ ప్రవాహమువలనగాని లింగమునకు చలనము గలిగి ఆలయము దృఢముగా నుండిన పూర్వాలయమునందే ప్రతిష్ఠింపవలయును. లింగమునకుదో డాలయముగూడ వార్ధకమునం దుండిన నూతనాలయమునం దుంచవలయును. ఆ నూతనాలయము నా స్థానమునగాని, దానికి పూర్వమునగాని, యుత్తరమున గాని నిర్మింపవలయును.

ప్రాచీనం శూన్యాంగం యది నూతన మేవ. 146

ప్రాచీన లింగమున కంగవైకల్యముగలిగిన దానిని పరిత్యజించి నూతన లింగమును ప్రతిష్ఠింపవలయును.

నా ఽలయే శంకరదత్తాత్రేయౌ. 147

ధ్వజగోపురాదులుండిన యాలయములయందు శంకరాచార్య దత్తాత్రేయాది మూర్తులను ప్రతిష్ఠింపరాదు.

అపరఞ్చ తయోః ప్రత్యేకం స్థానమ్. 148

[illegible]నందు ప్రత్యేకముగా నాలయమును నిర్మించి శంకరాది [illegible]వచ్చును. ఇది శివాలయమునందే జరుగవలయును.

ఉదగీశాన్యాఽగ్నేయేషు యజ్ఞశాలా. ౨౪౯

ఉత్తరేశాన్యాగ్నేయ దిశలయందు యజ్ఞశాల యుండవలయును.

షోడశస్తం భైశ్చ సా శాలా. ౨౫౦

యజ్ఞశాల పదిహగారు స్తంభములతో నుండవలయును.

పంచముఖాంజనేయస్య చతుర్ద్వారాఽలయః. ౨౫౧

పంచముఖాంజనేయాలయమును నాలుగు దిక్కులకు ద్వారము లుండునట్లుగా నిర్మింపవలయును. అనగా నాలుగు దిక్కులకు నాలుగు ముఖము లుండునని భావము.

పంచమ ముఖ మూర్ధ్వమ్. ౨౫౨

ఊర్ధ్వ భాగమునకు నైదవ ముఖము నుంచవలయును.

ధ్వజాదయ శ్చతుర్దిక్షు. ౨౫౩

ధ్వజాదుల నాల్గు దిక్కులకు గల్పింపవచ్చును.

గ్రామదేవతాయాః గ్రామ వృద్ధిః. ౨౫౪

గ్రామములు వృద్ధియగుటకు గ్రామ దేవతలు కారణములు. అనగా గ్రామ దేవతలను ప్రతిష్ఠింపవలయు నని భావము.

తాం ప్రాగ్ముఖీం ప్రతీచ్యామేవ. ౨౫౫

గ్రామ దేవతను గ్రామమునకు పశ్చిమ భాగమున తూర్పు ముఖ ముగా, పార్శ్వ దృష్టి గలిగియుండునట్లుగా ప్రతిష్ఠింపవలయును.

గ్రామ మధ్యే చతుష్పథేచ శీతలా. ౨౫౬

గ్రామ మధ్యభాగమున చతుష్పథమునందు శీతాలాదేవతను ప్రతిష్ఠింపవలయును. ఇదియును గ్రామవృద్ధికారణమని భావము.

సర్వదేవతానాం ప్రాఙ్ముఖ ముత్తమోత్తమమ్. 139

సర్వవిధ దేవతలకు తూర్పుముఖ ముత్తమోత్తమ మగుచున్నది.

పశ్చిమద్వార ముత్తమమ్. 140

పశ్చిమద్వార ముత్తమ మగును.

దక్షిణం మధ్యమమ్. 141

దక్షిణద్వారము మధ్యమ మగును. ద్వార మనగా ముఖమని భావము.

ఉత్తర మధమమ్. 142

సర్వదేవతల కుత్తరద్వార మల్ప ఫలప్రదమగును.

శంకరస్య ప్రాఙ్ముఖ ముత్తమమ్. 143

శంకరునకు తూర్పుముఖ ముత్తమము.

విష్ణోః ప్రత్యఙ్ముఖత్వమ్. 144

విష్ణువును ప్రత్యఙ్ముఖముగా నుంచుట యుత్తమ మగును.

భాస్కరస్య ప్రాఙ్ముఖత్వమ్. 145

భాస్కరునకు తూర్పుముఖ ముత్తమ మగుచున్నది.

వామే వింధ్యవాసిన్యాః ప్రాఙ్ముఖత్వమ్. 146

వామభాగమునందు వింధ్యవాసినిని తూర్పు ముఖముగా నుంచ వలయును.

కపోతవేదికా చ భిత్తి తృతీయాంశే కార్యా. 147

కపోతవేదిక భిత్తి తృతీయాంశమున నుండవలయును. ఈ వేదిక కప్పునకు సంబంధించినది.

ద్వారోచ్ఛ్రాయం గర్భార్ధమేవ. ౨౬౬

దేవాలయములయందు ద్వారములను గర్భార్ధ భాగము నుచ్ఛ్రాయ మున కుంచవలయును.

తదర్ధం చ విస్తారమ్. ౨౬౭

ద్వారోచ్ఛ్రాయమునందు సగము ద్వారమునకు విస్తారమగును. ద్వారశాఖలను విస్తారార్ధమునగాని, భిత్త్యర్ధమానమునగాని జేయవల యును. ద్వారశాఖలు పాషాణ రూపముననే యుండును. ఇచ్చటను 'గర్భపాదేన విస్తారం ద్వారం ద్విగుణ ముచ్ఛ్రితమ్' అను ప్రమాణ ప్రయోజనము గన్పడుచున్నది.

స గౌరీమంటపే భిత్తిః. ౨౬౮

గౌరీమంటపమునందు భిత్తిని నుంచరాదు.

అత్ర స్తంభా వీవ. ౨౬౯

గౌరీమంటపమును తెరమంటప మందురు. దీనిని గోడలచే పూరింప రాదు. స్తంభాదులచే నలంకరించి సురూపత్వసిద్ధి కలుగజేయవలయును.

మధ్యరంగే పార్శ్వయో ర్ద్వారే. ౨౭౦

ఐదవదైన మధ్యరంగమున కుభయ పార్శ్వములయందు పార్శ్వ ద్వారముల నుంచవలయును. అనగా రెండు ద్వారములని భావము.

సుభద్రేచ బహిర్ద్వారమ్. ౨౭౧

ఆరవదైన సుభద్ర మంటపమునందు నాలయప్రవేశ నిష్క్రమణా ర్థమై దేవతాభిముఖముగా బహిర్ద్వారము నుంచవలయును.

గర్భాంతరాళ ముఖేచ ద్వారాణి. ౨౭౨

గర్భమునుండి యంతరాళమునకును, అంతరాళము

మంటపము లేక శుకునాశికమునకును దానినుండి నందిమంటపమునకు ప్రవేశ నిష్క్రమణార్థమై దేవతాభిముఖముగా ద్వారముల నుంచ వలయును.

విమానం విషమ భాగాత్మకమ్. ౨౩౩

దేవాలయములమీద నిర్మించు విమానములను విషమభాగ సమ్మిత ముగా నిర్మింపవలయును.

తథైవ గోపురమ్. ౨౩౪

గోపురములనుగూడ నట్లే విషమ సంఖ్యాకముగా నంతస్తులతో నిర్మింపవలయును. గోపురములను సవిమానాలయ ప్రమాణమునకు రెండు మూడు రెట్లుగా కాని నింకను నధికముగా కాని నిర్మింపవచ్చును.

మాఘ ఫాల్గుణ చైత్ర వైశాఖ జేష్ఠ శ్రావణాశ్వయుజ కార్తికేషు శైవానా మారంభః. ౨౩౫

శివాలయముల శంకుస్థాపనము మాఘ ఫాల్గుణ చైత్ర వైశాఖ జ్యేష్ఠ శ్రావ ణాశ్వయుజ కార్తిక మాసములయం దుత్తమ మగును.

నాషాఢ భాద్రపద మార్గశిర పుష్య మాసేషు. ౨౩౬

ఆషాఢ భాద్రపద మార్గశిర పుష్య మాసములయందు శివాలయ మునకు శంకుస్థాపనము జేయరాదు.

శంకు రభిజిత్పర్యంత లగ్నేషు. ౨౩౭

శంకుస్థాపన మభిజిత్పర్యంతలగ్నమువరకు యోగ్యమగుచున్నది. అనగా నుదయ లగ్నముగాక, రెండు మూడు నాలుగు లగ్నములయం దని భావము.

కదాచి త్పంచమేపి. ౨౩౮

ఒక్కొక్కపుడు పంచమ లగ్నమునందును జేయవచ్చును. అనగా ముహూర్తాభావమునందని భావము.

నమూర్తి ప్రతిష్ఠాఽపి రాత్రౌ. ౨౯౪

మూర్తి ప్రతిష్ఠలనుగూడ రాత్రులయందు జేయరాదు. రాత్రుల యందు యామపూర్వకమైన విశేషములు లేవు.

స్థిర ద్విస్వభావయోః ప్రతిష్ఠా. ౨౯౫

మూర్తి ప్రతిష్ఠలకు స్థిర ద్విస్వభావములు యోగ్యములు. అనగా నవియే ముఖ్యములని భావము.

గ్రహబలాచ్చరేపి. ౨౯౬

గ్రహబలాధిక్యమున చరలగ్నమునైనను గ్రహింపవచ్చును. ముహూర్తాభావము నందని భావము.

అష్టమే శుద్ధే ప్రతిష్ఠాఽపి. ౨౯౭

అష్ట మస్థానము శుద్ధిగానుండు లగ్నమునందే దేవతారంభ ప్రవేశములు జరుగ వలయును.

సర్వదేవానాంచ ఫాల్గుణవైశాఖ జ్యేష్ఠేషు. ౨౯౮

సర్వదేవతలకు ఫాల్గుణ వైశాఖ జ్యేష్ఠమాసముల యందు మూర్తి ప్రతిష్ఠలు యోగ్యములగుచున్నవి.

చైత్రేఽపిచ కదాచిత్. ౨౯౯

ఒక్కొకపుడు చైత్రమాసమునందుగూడ మూర్తిప్రతిష్ఠ జేయవచ్చును.

ఫాల్గుణ వైశాఖ చైత్ర పుష్య జ్యేష్ఠేషుచ విష్ణోః ప్రతిష్ఠా. ౩౦౦

ఫాల్గుణ వైశాఖ చైత్ర పుష్య జ్యేష్ఠమాసములు విష్ణు ప్రతిష్ఠ కుత్తమ మగుచున్నవి.

శ్రావణాఽశ్వయుజ కార్తికేషు మధ్యమా. ౩౦

శ్రావణా శ్వయుజ కార్తిక మాసములు విష్ణు

కదాచి ద్భాద్రపదాఽ షాఢయోరపి. 301

ముహూర్తాభావములయందును, నితర కారణముల ననుసరించియు నొక్కొకపుడు భాద్రపదాషాఢ మాసములయందు విష్ణు ప్రతిష్ఠ జేయ వచ్చును.

మాఘమార్గశీర్షయో ర్నకదాపి విష్ణోః ప్రతిష్ఠా. 303

మాఘు మార్గశీర్ష మాసములయం దెప్పుడును విష్ణు ప్రతిష్ఠల జేయరాదు.

మాఘ ఫాల్గుణ వైశాఖ జ్యేష్ఠాఽ షాఢమార్గశిర
శ్రావణ భాద్రపదేషు శివప్రతిష్ఠా. 304

మాఘు ఫాల్గుణ వైశాఖ జ్యేష్ఠాషాఢ మార్గశిర శ్రావణ భాద్రపద మాసములయందు శివప్రతిష్ఠ ఉత్తమ మగుచున్నది.

మాఘాఽ శ్వయుజ యోర్దేవీచ. 305

మాఘా శ్వయుజ మాసములయందు దేవీ ప్రతిష్ఠను చేయవలయును.

సాచ పంచాంగ శుద్ధౌ. 306

పంచాంగ శుద్ధ దినమునందు ప్రతిష్ఠల నిర్వర్తింపవలయును. పూర్వోక్త దోషములను విసర్జించి గుణములను గ్రహించుటయే పంచాంగ శుద్ధమగునని భావము.

అనుక్త మిదానీం పూర్వోక్తమితి. 308

ప్రాసంగికముగా నిపుడేమైనను జెప్పబడనియెడల నది పూర్వోక్త మైనదని భావము.

దేవానా ముత్సవార్థం రథః కార్యః. 307

దేవతలకుండు నైమిత్తికోపచారములలో రథోత్సవ మొకటి. ఈ [illegible] రథముండవలయును. అనగా దేవతలకు రథ ముచిత [illegible]ర్మాణము యథాశక్తిగా విరింపబడును.

సోఽప్యాలయ మానాత్. 307

రథ మూలయ మానమునగాని, యంతరాళ మానమునగాని రచి యింపబడవలయును. అనగా భాగ నియమములను పాటింపవలయును.

అస్మి న్నాయా మాద్విస్తార మధికమ్. 308

రథ నిర్మాణమునం దాయామముకంటె విస్తారము నధికముగా నుంచవలయును.

అధికం తచ్చ ద్వాదశాంశాత్. 309

ఆ విస్తారాధిక్యము రథమునకైన తులామానమునకు ద్వాదశాం శమై యుండవలయును.

చక్రాణాం వ్యాసం తులార్ధమ్. 310

రథచక్రమును తులార్ధమానమున వ్యాసముంచి రచియింపవలయును.

పీఠపాతాళమపి తులార్ధమ్. 311

పీఠమనగా నుత్నవ విగ్రహముండు స్థానము. పీఠమున కధోభాగము తులార్ధమానమున నుంచవలయు నని భావము.

పీఠోపరితలం తు లామానాచ్చ. 312

పీఠోపరితలమును తులామానమున చేయవలయును.

ఉపరి పాతాళేచ చతురశ్రే. 313

పీఠమున కుపరిభాగమునందును, పాతాళమునందును చతురశ్రముగా జేయవలయును. ఈ చతురశ్ర విధానము తులార్ధులనుబట్టి యుండును.

పీఠోపరి పాదవృధ్యా తులామానాచ్చ విమానమ్. 314

పీఠోపరిభాగమునందు తులామానమునగాని, పాదవృద్ధి విధానమున గాని విమానమును చిత్రింపవలయును.

చక్రేషు చక్ర పంచమాంశా దక్షః. 315

చక్రమధ్యమందుండు అక్షము చక్రవ్యాసములో నైదవభాగ ముండ వలయును.

అక్షోపర్య క్షార్ధమాన షోడశదండాః చతుర్థిక్షు. 3౧౮

అక్షములకు పైభాగమునం దక్షిమానములో నర్ధప్రమాణమున పదియారు సింహదండములను నాలుగు దిక్కులకు సమముగా నుంచ వలయును.

తదుపరి రజ్జుపీఠమ్. 3౧౯

సింహదండములకు పైభాగమున రజ్జుపీఠముండును. ఇది తుల పంచ మాంశోచ్ఛ్రాయము గలిగి యుండవలయును. రజ్జుపీఠముమీద వీథ ముండును.

విమానోచ్ఛ్రాయ చ్చతుర్థాంశేనవా
పంచమాంశేన, వింశతిర్వాఽధికావా
సమ సంఖ్యాకాః స్తంభాః. 3౨౦

విమానోచ్ఛ్రాయమానమున నాల్గవవంతు మానమునగాని, అయి దవవంతు మానమునగాని, ఇరువదిగాని, అధికముగాగాని సమసంఖ్యగా స్తంభముల నుంచవలయును.

రథం సర్వ ముక్తదారుణాచ. 3౨౧

రథము ప్రసిద్ధమైన దారువికారమై యుండవలయును. ప్రసిద్ధ దారు వనగా చేకు మొదలగునవియని భావము. రథకారులు యథావకాశ ముగా ననుక్త భాగముల పూరించుకొనవలయును.

గ్రామాశ్చ నవవిధాః. 3౨౨

గ్రామములు తొమ్మిది విధములు.

గ్రామాఽగ్రహార నగర పట్టణ ఖర్వట
కుటిక సేనాముఖ రాజధానీ శిబిరాస్తే. 3౨3

అవి గ్రామమనియు, అగ్రహారమనియు, నగరమనియు, పట్టణ మనియు, ఖర్వటమనియు, కుటికమనియు, సేనాముఖమనియు, రాజధాని యనియు, శిబిరమనియు చెప్పబడుచున్నవి.

విప్రాణాం భృత్యానాం నివాసార్థకో గ్రామః. 329

సాధారణమైన విప్రులు తత్సంబంధముగా నితరవర్ణస్థులుండు నివాస ప్రదేశము గ్రామమగును.

విప్రముఖ్యానా మగ్రహారః. 330

విప్రశ్రేష్ఠు లధికముగానుండు గ్రామ మగ్రహారమగుచున్నది.

అనేక జన సంబంధ మనేక శిల్పిజన క్రయ విక్రయాధిష్ఠితం
సర్వదేవతా సంయుక్తం నగరమ్. 331

అనేకజన సంబంధముగలట్టియు, అనేక శిల్పులతోడను, క్రయవిక్రయ ములకధిష్ఠితమైనట్టియు సర్వ దేవాలయ సంయుక్తమైనట్టియు ప్రదేశము నగరముగా దెలియబడుచున్నది.

ద్వీపాంతరాగత ద్రవ్య క్రయ విక్రయా ధిష్ఠితం పట్టణమ్. 332

ద్వీపాంతరాగతద్రవ్యములతోడను, తత్సంబంధముగా క్రయ విక్రయాధిష్ఠితమైయుండు ప్రదేశము పట్టణమగును.

భయసమ్మిశ్రం ఖర్వటమ్. 333

భయముతోగూడియుండునది ఖర్వటమగును. అనగా నే పర్వత ప్రాంతమునకో అటవీ ప్రాంతమునకో ఉండు ప్రదేశము లేక గ్రామమని భావము.

సపరి వారైక గ్రామీణకం కుటికమ్. 334

సపరివారముగా మరియొక గ్రామాధీనమైయుండు గ్రామము కుటిక మగుచున్నది. శివారని భావము.

సర్వజాతి సమాకీర్ణం నృపవేశ్మ సమాయుతం సేనాముఖమ్. 335

సమస్త జాతులతోడను, రాజమందిరములతోడను నొప్పారు ప్రదేశము సేనాముఖ మగును.

చతురంగ సమాకీర్ణా నృప తద్భృత్యజుష్టా రాజధానీ. 330

చతురంగ బలములతోడను, నృప సామంతులతోడను గూడియుండు ప్రదేశము రాజధాని యగును.

నృప సేనా చమూనాధ నివేశనం శిబిరమ్. 331

రాజులు, సైన్యము, సేనానాధులు నివసించు ప్రదేశము శిబిర మగు చున్నది.

సామాన్య మన్యతః. 333

